ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, ఫిబ్రవరి 27, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- III సంబరు -- 1

శక సంవత్సరము – 1929, ఫాల్గుణం – 8

WEDNESDAY, THE 27TH FEBRUARY, 2008

12 L.A. XIII S. VOL-- III No. - 1

8 - Phalgun, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి
ఉప సభాపతి	ః	డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ
అధ్యక్షుల పేర్ల పట్టిక	ః	శ్రీ గురునాధ రెడ్డి శ్రీ బి. వేదవ్యాస్ శ్రీ నాదెండ్ల మనోహర్ శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి శ్రీ డి.నరేంద్రకుమార్ శ్రీ ఎ. గోవింద నాయక్
కార్యదర్శి	ః	శ్రీ కె. తుల్జాసంద్ సింగ్
ప్రత్యేక కార్యదర్శి	ః	శ్రీ కె. గోపాలకృష్ణయ్య
సంయుక్త కార్యదర్శులు	ః	శ్రీ ఎన్. అంజయ్య శ్రీ డి.శివరావు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం. పాండురంగాచార్య శ్రీ పి. సీతారాములు శ్రీ కె.ఎ.నర్సింహరాజు శ్రీ డి. నర్సింహులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి. సత్యనారాయణ శ్రీ కె. సుభాష్ చంద్రబోసు శ్రీ డి. సత్యనారాయణ శ్రీ ఎ. రామిరెడ్డి శ్రీ ఎస్. జయరాం శ్రీ కె. జగన్నాధరావు శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ శ్రీమతి ఎ.సాయిలక్ష్మి శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి శ్రీ కె. సత్యనారాయణరావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి టి. సుశీల

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ శాసనసభ)

(పదమూడవ సమావేశము : పదమూడవ రోజు)

బుధవారము, ఫిబ్రవరి **27, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము–**1**)

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు(అనుబంధము–**2**)

4. ప్రకటన

గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి

5. జీరో అవర్

6. అర్జీ సమర్పణ

7. **2008–2009** సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (ఆరవ (ఆఖరి) రోజు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. One given notice of by Sri Yanamala Ramakrishnudu garu and others 'regarding alleged constitution of the Committees for selection of beneficiaries under Indiramma Model Villages by ignoring the participation of Public Representatives for the same and to take action against the persons who attacked on Sri Ayyannapatrudu, MLA and ZPP Chairman in the Meeting' is disallowed.

The second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others 'regarding providing all facilities including payment of salaries regularly to Anganwadi Workers and Helpers' is disallowed.

The third Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others 'regarding non-availability of basic amenities, medicines and shortage of Doctors and staff in Government hospitals in the State' is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu 'regarding the need to adopt a Resolution for allotment of more funds to the State in the Railway Budget which was not allocated in the Railway Budget for this year' is disallowed.

The fifth and last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu 'regarding the need to adopt a Resolution for laying a Railway Line from Metpally, Korutla, Kammarapalli, which was not included in the Railway Budget for this year' is disallowed.

(ఇందిరమ్మ ఆదర్శ గ్రామమా? ఇందిరమ్మ ఎమర్జెన్సీ పరిణామమా అని రాసి ఉన్న ప్లకార్డులు గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: కేశవ్‌గారూ, ఈ రోజు అజెండాలో బడ్జెట్‌పై చర్చ పూర్తిగా సమాప్తమైతే రేపు మంత్రిగారి సమాధానం ఉంటుంది. ఈరోజు పూర్తిగా దీనిపై చర్చకు అవకాశముంది కాబట్టి మీరు లేవనెత్తిన అంశాలన్నింటిపై మాట్లాడడానికి బడ్జెట్ ఉపన్యాస సమయంలో మీరు ఉపయోగించుకోండి.

(తెలుగుదేశం, సీపీఐ, సీపీఐ(యం)సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

(అంతరాయం)

శ్రీ పి.కేశవ్(ఉపకొండ): అధ్యక్షా, అయ్యన్నపాత్రుడుగారు చాలా సీనియర్ సభ్యులు. వారిని చొక్కా పట్టుకొని లాగి కొడితే ఎలా? వారు అయిదు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన వ్యక్తి. వారికి ఇంత అవమానం జరిగితే మీరు మా రక్షణకు రావాలి.

("ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ నేతలకే సౌభాగ్యం, ప్రజలకు అది దౌర్భాగ్యం'', ''ఆదర్శ గ్రామాల ఎంపిక, ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు పాతర'', ''గిరిజన ప్రజాప్రతినిధులపై దాడులు, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం స్ఫూర్తి'' అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకొని తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారూ, నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారూ, రాములుగారూ, మీరు కూర్చోండి.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, ఇది ఖచ్చితంగా దుర్యోధన సభ. ద్రౌపది వలువలు వలచినట్లు.....

(శ్రీ నర్సింహయ్యగారు, శ్రీ వెంకటరెడ్డిగా రు, శ్రీ రాములుగా రు కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్ః పేరు పిలవగానే కూర్చున్నందుకు ధన్యవాదాలు. పభావతి అప్పీల్‌పై వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు. What we will do is that the option of taking up the matters raised is very much available today itself. From 09.30 onwards, we will take up the Budge. On the Budget, వెంకటరెడ్డిగారు మాట్లాడతారు, కేశవ్ గారూ, మీ పార్టీ నుంచే వైండ్ అప్ చేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఒక మీటింగ్ ఏర్పాటు చేయమనండి.

మిస్టర్ స్పీకర్ః అంగన్‌వాడీ సమస్యపైన, డాక్టర్ల సమస్యపైన మీరు బడ్జెట్‌లో మాట్లాడవచ్చు. అప్పుడు మీరు వాటిపై ప్రెస్ చేయండి. తరువాత మంత్రిగారి స్పందన ఉంటుంది. ఏ అంశంపైన అయినా మాట్లాడడానికి మీకు అవకాశమున్నప్పుడు ఇప్పుడు ఎందుకు పట్టుపడతారు? ఈ రోజు చక్కగా వివరించడానికి, మీ డిమాండును ప్రభుత్వ దృష్టికి తీసుకరావడానికి మీకు అవకాశముంది కావున మీరు ఉపయోగించుకోండి. The Government will reply and they will react.

(శ్రీ పి.కేశవ్‌నుంచి అంతరాయం)

నేను ఎందుకు అప్పీల్ చేస్తున్నాను? There are five Adjournment Motions on different issues. So, the only way we can react is through Budget. ఈరోజు బడ్జెట్‌పై ఉపన్యాసం ఉంది కాబట్టి kindly avail that opportunity. Every minute lost now you will be the loser. అటువంటి అవకాశాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ ఎం .ఏ.గఫూర్(కర్నూలు)ః అధ్యక్షా, మంత్రిగారిని స్పందించమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః గఫూర్ గారూ, మంత్రిగారు మాట్లాడితే తరువాత మీరు ఏమి మాట్లాడతారు?

(INTERRUPTIONS)

As far as Members' issue is concerned, there are ways and means of handling it. That you can leave it to me.

(INTERRUPTIONS)

Now the Question Hour. బడ్జెట్‌పై ఈరోజు మీరే మాట్లాడి, మీరే వైండ్ అప్ చేస్తారు. కళా వెంకటరావుగారూ, ఈ రోజు ముగింపు మీరే చేస్తారు. కావున ఆ అవకాశాన్ని ఉపయోగించుకోమని చెబుతున్నాను. You kindly avail that. ఈ రోజే మాట్లాడే అవకాశం మీకుంది. ఏ అంశం మీద ఎప్పుడు మాట్లాడాలో మీకు తెలుసు. మరలా నేను చెప్పడం ఏమిటి? You are well-versed. You use that opportunity. You avail that opportunity. మీరు యాక్షన్ తీసుకోమని నన్ను అంటున్నారు. I will

come to your rescue, but not in this form. మీరు వైండ్ అప్ చేసే సమయంలో మీరు మాట్లాడండి. Beyond this, there is nothing more I can add.

(శ్రీ చెంగల వెంకటరావునుంచి అంతరాయం)

You want to take action. How can I do that?

శ్రీ పి.కేశవ్: ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పోలీసులకు ఎక్కడ పడితే అక్కడ ప్రతిపక్షాలపై దాడిచేయమని ఆదేశాలిచ్చింది. అందుకే ఆదిలాబాద్, శ్రీకాకుళం, విశాఖపట్నంలలో ప్రజాప్రతినిధులపై దాడులు జరుగుతున్నాయి.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావునుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నేను మాట్లాడే సమయంలో మీరు వినండి. ఇప్పుడు రెండు వేరు వేరు ఇస్యూలున్నాయి. ఒకటి ఇందిరమ్మ గ్రామ కమిటీలపైన, రెండోది అయ్యన్నపాత్రుడుగారిపై దాడి జరిగిన విషయం మాట్లాడారు. అయ్యన్నపాత్రుడిగారి విషయం you leave it to the Chair. We will take necessary course of action on that. As far as Committee are concerned, మీరు ఈరోజు బడ్జెట్‌పై మాట్లాడే సమయంలో చెప్పవచ్చు. Kindly avail that.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, ఆదిలాబాద్‌లో జడ్పీ ఛైర్మన్‌ను కొట్టారు. ఇందిరమ్మ గ్రామాల గురించి ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను చితకబాదమని హోంశాఖనుంచి ఖచ్చితమైన ఆదేశాలున్నాయి.

మిస్టర్ స్పీకర్: గౌరవసభ్యులకు నా విన్నపం ఏమంటే మీరు వాయిదా తీర్మానాలద్వారా ఆ అంశాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. నేను చదివి వినిపించాను. మీరు మీ సీట్లకు వెళ్లి బడ్జెట్‌పై మాట్లాడే సమయంలో మాట్లాడండి. Kindly avail that opportunity.

శ్రీ డి.నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, అయ్యన్నపాత్రుడుగారిమీద, రమేష్ రాథోడ్‌గారిమీద దాడులకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలి.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్ : మీరు వాయిదా తీర్మానం రూపంలో సభ దృష్టికి తీసుకు వచ్చారు. నేను చదివి వినిపించాను. ఆ అంశాన్ని ఈరోజే మాట్లాడండి, మాట్లాడటానికి అవకాశం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని తమ సీట్లలో లేచి నిలబడి నినాదాలు చేయసాగారు)

మీరు అల్లరి చేస్తే ఎట్లా మాట్లాడతారు? మీ సీట్లలో కూర్చుని మాట్లాడమని చెబుతున్నాను. You avail that opportunity.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

వెంకటరెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) : మీటింగ్ పెట్టించండి.

మిస్టర్ స్పీకర్ : మీరు కూడా ఈరోజే మాట్లడటానికి అవకాశం వస్తుంది.

శ్రీ పి.కేశవ్ : ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రతిపక్ష నాయకుల మీద పోలీసులు జులుం చూపిస్తున్నారు.

(బిజెపి పార్టీ సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, కూర్చోండి. అసెంబ్లీలో మీ రైలు పెద్దగా లేదు, అయినా మీకు మాట్లాడటానికి సమయం దొరుకుతుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): ఒక తీర్మానం ప్రవేశ పెట్టండి సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేటప్పుడు ఆ విషయం చెప్పండి.

శ్రీ పి.కేశవ్ : తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు శ్రీ అయ్యన్నపాత్రుడు ఎందుకు రాజీనామా చేసారో హోం మినిస్టర్ గారి చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : కేంద్ర రైలు బడ్జెట్‌లో అన్యాయం జరిగింది.

(అంతరాయం)

MR.SPEAKER : Minister for Municipal Administration.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మీరు చెప్పదలచుకున్నది, మీకు మాట్లాడటానికి సమయం ఇచ్చినప్పుడు మాట్లాడండి. మీకు అవకాశం ఉంది. Winding up మీద మాట్లాడతారు. Why do you continuously stall the House? We have lost 15 minutes. లక్షకోట్ల బడ్జెట్ అని మీరే అంటారు. దాని పైన మీరు వివరంగా మాట్లాడండి ఈరోజు. Avail that opportunity. దాంట్లో ఏమి డిమాండ్లు ఉన్నాయో మీరు చెప్పండి. Minister for Legislative Affairs.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మనకు మామూలుగా బడ్జెట్ మీద కార్యక్రమం ఉన్నది, మాట్లాడాలి. మాట్లాడిన వారు కొద్దిమంది, మాట్లాడవలసిన వారు ఎక్కువ మంది ఉన్నారు. మీరు మాట్లాడటానికి ఎవరికి అవకాశం ఇస్తే వారు ఏ సమస్య మీద నైనా సంపూర్ణంగా మాట్లాడవచ్చు. నేను ప్రత్యేకంగా కేశవ్ గారికి, మిగిలిన స్నేహితులకు వినయపూర్వకంగా చేసే విజ్ఞాపన ఏమిటంటే బయట ప్రభుత్వం, ప్రతిపక్షం తాలూకు ఎం.ఎల్.ఏ.లను లాఠీ ఛార్జీ చేయమని చెప్పారని వారి ఆరోపణ. అది కేవలం ఆరోపణ, దాని పైన విచారణ చేస్తే గానీ నిజం తెలియదు. కానీ సభలో 294 మంది ఉంటే 10 మంది లేచి సభను నడవనీయకుండా మా అందరి మీద లాఠీచార్జ్ చేస్తున్నది ఎవరు అధ్యక్షా? మేమంతా మౌనంగా కూర్చున్నాము. కేశవ్ ఒక్కరు చాలు. అందరి మీద పడి సభను నడవడానికి వీలు లేదని 10 మంది ప్రతి రోజు ఇదే కార్యక్రమంగా పెట్టుకొని వస్తున్నారు. బయట ఎక్కడో ఆదేశం ఇచ్చారట, ఇదేమిటి సార్, నాకేమి అర్థం కావడం లేదు. ఇది నిత్యకృత్యం అయిపోయింది. సభలో మా మంచితనం అనండి, లేకపోతే ఓపిక అనండి, ఈరకంగానా ప్రవర్తించేది?

(అంతరాయం)

MR.SPEAKER : That's enough. Question No.9399.

(Interruptions)

మినిస్టర్ గారి అప్పీల్ అంతా సభను సజావుగా నడిపేందుకే. మీకు మాట్లాడే అవకాశం ఉంది. మీరు అప్పీల్ చేస్తున్నారు, ఆ అప్పీల్‌కు స్పందించి I made it very clear, మీరు ఏ అంశం మీద మాట్లాడాలన్నా ఈరోజే మాట్లాడటానికి అవకాశం ఉందని చెబుతున్నాను. Now leave it. That's enough.

(Interruptions)

శ్రీ పి.కేశవ్ : సార్, మీ సాక్షిగా శాసనసభా వ్యవహారాల మంత్రి గారు సభలో బెదిరిస్తున్నారు.

MR.SPEAKER : It is only an appeal. సభలో సమయాన్ని కోల్పోతున్నామనే మాటను చెప్పారు.

శ్రీ పి.కేశవ్ : బయట పోలీసులతో తన్నులు తింటున్నామని అంటే, మీ సాక్షిగా బెదిరిస్తున్నారు.

MR. SPEAKER : There is nothing like that. Don't worry. You want to continuously stall the House, then nothing I can do. మీకు మాట్లాడే అవకాశం ఉందని చెబుతున్నాను. దేవేంద్రగౌడ్ గారు, please sit down. I am sorry. There is no confusion. How can you discuss on Adjournment Motiong when it is disallowed. There is no confusion at all. You will be given an opportunity. The appeal of the Legislative Affairs Minister is also that the House should continue.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): ఒక శాసన సభ్యుడు తనను అవమాన పరిచారని స్టేట్‌మెంట్ ఇస్తే .....

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడ్ గారూ, మీరు వినండి, this is not the way. Everything cannot be generalized. The House has to run. Every Member has definitely certain privileges. వారికి హక్కులు ఉన్నాయి. ఆ ప్రివిలేజెస్ కాపాడే బాధ్యత సభాపతి పైన ఉంది. ప్రివిలేజెస్ ఏవి వయొలేట్ అయ్యాయో ఒక నోటీస్ ఇవ్వాలి. నోటీస్ ఇచ్చిన తరువాత definitely we will take course of action. ఎం.ఎల్.ఏ. గారు రాజీనామా ఇచ్చారు. You want me to accept it. నేను దీన్ని accept చేయనంటున్నాను. ఆ ఆర్డర్ అతనికి పాస్ చేయమని చెబుతున్నాను. How can I take action on that, I cannot. వారితో మాట్లాడిన తరువాత ఇవ్వండి. రెండవ విషయం మీరు కమిటీల పైన అడుగుతున్నారు. బడ్జెట్‌లో మాట్లాడేటప్పుడు కమిటీల పైన మీరు మాట్లాడండి.

(అంతరాయం)

కళా వెంకట్రావు గారూ, you are a senior Member. You are well versed with the conventions. If any privilege matter is involved, write to me. The matter is pending about resignation.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఉ. 8.50

(INTERRUPTIONS FROM THE TELUGU DESAM PARTY MEMBERS)

I don't see any reason. Confuse అవడానికి వీలు లేదు. మీరు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. వారి రాజీనామాను నేను ఆమోదించనని చెప్పాను. Now the matter is very clear. ఇంకా మీకు ఫర్‌దర్‌గా రిప్లై ఏమి కావాలి? బడ్జెట్ మీద వెంటనే మీరు మాట్లాడడానికి స్కోప్ ఉంది. అప్పుడు మాట్లాడండి. Already 20 minutes we have lost. You please avail that opportunity . మీరు అవకాశం ఎందుకు కోల్పోతారు? మీరు తప్పకుండా మాట్లాడే అవకాశం వస్తుంది.

శ్రీ పి. కేశవ్ ః ప్రభుత్వం ఈ విధంగా బెదిరిస్తుంటే మేము ఏం మాట్లాడతాము సార్?

MR. SPEAKER: Budget winding up is done by the Main Opposition. Why do you lose that opportunity?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః సార్, ఇది హౌస్‌కి సంబంధించింది. దయచేసి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Devendar Goud garu you are a senior Member. I need not tell you for Members' privileges. There is a way of taking up the matter. You have to give a notice on that. It cannot be like this. Kindly understand.

(INTERRUPTIONS)

మీకు ఈ రోజే మాట్లాడే అవకాశం వస్తుంది. I am seized of the issue relating to a Member. On MLA's resignation, you want me to take action. I said, I won't take action till I speak to him. As far as Member's privilege is concerned, you give a notice. That will be examined.

(INTERRUPTIONS)

You have the option. Within the scope you avail that opportunity. These are the three issues. It is not right on my part to convert this into a debate. Chair is absolutely clear. There is no ambiguity. Rules are very clear. Conventions are there. Instructions are clear. I am very much clear in my mind. So, I will be advising. We have already lost 22 minutes.

శ్రీ యనమల రామకృష్ణుడు(తుని) ః మేము అప్పీలు చేస్తున్నాం సార్.

Mr. SPEAKER : Why should you appeal? There is a scope of discussing. It is not proper. ప్రతి రోజు హౌస్ ఈ విధంగా అంతరాయాలతో నడిపిస్తే ఎలా? You see, the House has to run through a certain set of practices and set of rules. మనకు రూల్స్ లేవు, ప్రాక్టీసెస్ లేవు, ప్రతి ఒక్కళ్లు మేము మాట్లాడి కూర్చుంటామంటే it is not good. It is not right on my part also to allow the House to go out of track. So, please ……

శ్రీ యనమల రామకృష్ణుడు ః ఒక చిన్న రిక్వెస్టు సార్.

డా. నాగం జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూల్)ః ఒక పని చెయ్యండి సార్. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి కిరీటాలు, భుజకీర్తులు పెట్టండి. ఈయన రాజ్యంలో ఇంక మాట్లాడేది ఏమీ ఉండదు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: These are the comments you are making. You are a Deputy Leader. If you go on record, you will lose your Member-ship. What is this? When I am not allowing, continuously this is not the way.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)ః మీ సాక్షిగా, మీ సమక్షంలో బెదిరించారాయన. మేము ప్రజలు ఎన్నుకుంటే వచ్చాము. ఎవరి దయాదాక్షిణ్యాలపైనా రాలేదు.

Mr. SPEAKER : See, whatever options are there, I will inform the House.

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 08.56 AM)

విరామానంతరం సభ తిరిగి ఉ. 9.13 నిమిషాలకు ప్రారంభమయ్యింది
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

MR. SPEAKER : Let us try to complete the Question Hour now.

(సార్, మేము బాధతో అడుగుతున్నాము సార్, అవేదనతో అడుగుతున్నాము సార్. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, ఇవాళ గాని, రేపు గాని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సార్ అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అనసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీకు కావలసింది.. డిమాండ్స్ ఏవైతే వున్నాయో, మీరు మాట్లాడే సమయంలో దాని పైన స్ట్రెస్ చేయండి, దానిపైన ఏం కావాలో చర్చకు చేపడితే బాగుంటుంది.

శ్రీ పి. కేశవ్ : సార్ మాట్లాడటం వేరు, ప్రివిలేజ్ మోషన్ వేరు, జరిగిన సంఘటన వేరు, తమరు మూడూ కలిపి మా హక్కులను రక్షించడానికి మీరు రావాలి.

మిస్టర్ స్పీకర్ : అదే దాని కొరకే చెబుతున్నాను కదా. మీరు ప్రివిలేజ్ ఇస్యూ చెబుతున్నారు. ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించి నాకు ఇంత వరకూ నోటీసే రాలేదు. ఆ సబ్జెక్టుపైన మీకు అవకాశం వుంటుంది. You kindly avail that opportunity during the Budget. Now we will leave it here, its already 9.00 AM.

(సార్, జరిగినటువంటి సంఘటన మీద స్టేట్‌మెంట్ అడుగుతున్నాము అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అనసాగారు)

డా. కె. రోశయ్య : మామూలుగా సభా కార్యక్రమాలు నడుపుకున్నాము, ఇప్పటివరకూ హోం మినిస్టరు గారు వుండి బయటకు వెళ్లారు. వారు రాగానే మీరు అడిగినటువంటి స్టేట్‌మెంట్ చేయిస్తాము.

(సార్, దయాకర్ రావు గారికి ఇవ్వండి అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, సార్, దయాకర్ రావు గారికి చేయండి, బయట ఉండటం బాగాలేదు అంటూ శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, సార్, మొదటి తప్పుగా భావించి క్షమించండి, రెండవ తప్పు చేస్తే ఊరుకోకండి అంటూ శ్రీ నోముల నర్సింహయ్య మరియు ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు స్పీకరును అభ్యర్థిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

డా. కె. రోశయ్య : సార్, ఒక్కమాట సార్...

(ప్రతిపక్షాల నుంచి అంతరాయం)

మామూలుగా వారిని బయటకు పంపించేటపుడు కూడా ఏదో ఉత్సాహంగా వారిని బయటకు పంపడం కానే కాదు. సభా కార్యక్రమాలు నడిపించడానికి దోహదపడే విధంగా, దురదృష్ట వశాత్తూ ఆ చర్య తీసుకోవలసి వచ్చింది. నేనేమంటున్నానంటే, నర్సింహయ్య గారు గాని, దేవేందర్ గౌడ్ గారు గాని, మరొకరు గాని, మొదట వారు పశ్చాత్తాపపడుతున్నారనే మాట, రెండు ఫ్యూచర్‌లో సభా కార్యక్రమాల నిబంధనల ప్రకారంగా వుంటారు అనే మాట వుంటే చెప్పండి అలోచిద్దాం. అంతేగాని, మామూలుగా మీరు లిబరల్‌గా వుండి వారిని లోపలికి తీసుకురండి, మళ్లా ఆయన అలాగే మాట్లాడుతుంటాడు, అనంటే మేము ప్రపోజ్ చేసిన చర్య తప్పని మేమే

ఒప్పుకున్నట్టు. సార్, వారు అలాగే మాట్లాడతారట, కనుక దయచేసి మమ్మల్ని మన్నించండి, ఆ తీర్మానాన్ని ఉపసంహరించే ప్రశ్నే లేదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR. SPEAKER : Question No. 9399, yes, Ramakrishnudu garu...

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, ఒక మెంబర్‌కు వుండేటువంటి డెమోక్రటిక్ రైట్స్ ప్రకారంగా ఆయన చేయడం జరిగింది, సస్పెండ్ చేశారు. ఒక వేళ రివోక్ చేయాలా, లేదా అనేటువంటిది గవర్నమెంట్ ఇష్టం గాని, మీరు పశ్చాత్తాప పడండి, మీరు సారీ చెప్పండి అనేటువంటి ప్రసక్తే లేదు అధ్యక్షా. మీరు సస్పెండ్ చేశారు, O.K. let it go on.

MR. SPEAKER : Yes, Minister for Municipal and Urban Development.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

పురపాలక సంఘాలలో కలుషిత త్రాగు నీరు

ప్రశ్న నెం. 111(9399-హెచ్)

సర్వశ్రీ ఎ.ఎస్. మనోహర్(చిత్తూరు), డి. రమేష్(మదనపల్లి), కె. సుబ్బారాయుడు(నర్సపూర్), సిహెచ్. సత్యనారాయణ మూర్తి(పాలకొల్లు), ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట), జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాः

(అ) రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన్నంగా వున్న విషయం వాస్తవమేనా,

(ఆ) త్రాగునీరు కలుషితమవుతున్న విషయం, దీని వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనా,

(ఇ) రాష్ట్రంలో రక్షిత త్రాగునీరు సమకూర్చని మునిసిపాలిటీల సంఖ్య ఎంత,

(ఈ) ఆ మునిసిపాలిటీలలో రక్షిత త్రాగునీటిని సమకూర్చడానికి, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ः

(అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో రక్షిత నీటిని సరఫరా చేయడమవుతున్నది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ.ఎస్. మనోహర్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో వాస్తవదూరాలు చాలా వున్నాయి. ఎందుకంటే ఈ రోజు అన్ని మునిసిపాలిటీలలో పారిశుధ్య పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి . ఉదాహరణకు, మా చిత్తూరు మునిసిపాలిటీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారమే వుంది. చిత్తూరు పట్టణంలో మధ్యలో వున్నటువంటి కట్టమంచి చెరువులో డ్రెయినేజి నీళ్లు నిలిచి, అక్కడ పురుగులు నిలిచి, వచ్చిపోయే వాళ్లందరిని కుట్టడం వల్ల చాలా జబ్బులు వస్తున్నాయి. ఆ పక్కన వున్నటువంటి స్లమ్ ఏరియాలో ఈ మధ్య ఒక బాలుడు చనిపోయాడు. అలాంటి పరిస్థితులలో మున్సిపాలిటీలు అన్ని కూడా పారిశుధ్యంగా వున్నాయనేది

వాస్తవ దూరం అధ్యక్షా. అలాగే ఈ రోజు చాలా మున్సిపాలిటీలు వున్నాయి. ఉదాహరణకి కొత్తగా చాలా మునిసిపాలిటీలు ఏర్పడ్డాయి. ఆ మునిసిపాలిటీలలో హెల్ ఆఫీసర్లు గాని, హెల్త్ ఇన్స్పెక్టర్లు గాని, స్టాఫ్ గాని లేనటువంటి పరిస్థితి వుంది. అలాగే మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ లేబర్ క్రింద కాంట్రాక్ట్ బేసిస్‌లో ఇచ్చినా కూడా పారిశుధ్యం జరగనటువంటి పరిస్థితి వుంది. అవి కాకుండా, రక్షిత మంచి నీటి పథకాలకు సంబంధించి మంత్రిగారు చెబుతూ రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు రక్షిత మంచి నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. చిత్తూరు మునిసిపాలిటీలో ముఖ్యంగా మాకు ఒక రక్షిత మంచి నీటి పథకం తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు రు. 68 కోట్లతో కట్టించిన పథకంలో ఈనాడు నీళ్లు వస్తే పట్టణమంతా కూడా ఇవ్వలేని పరిస్థితి వుంది. ముఖ్యంగా నేను వున్న ఏరియాకు కూడా నీళ్లు రావడం లేదు. అది కాకుండా వెయ్యి అడుగుల లోతులో వేసినటువంటి బోర్లలో కూడా నీళ్లు లేవు. మా చిత్తూరు పట్టణంలో గత పన్నెండు, పదమూడు సంవత్సరాలుగా వర్షాలు లేవు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. ఉదాహరణకు తీసుకుంటే పక్కన మదనపల్లి మునిసిపాలిటీకి కూడా రక్షిత మంచి నీటి పథకం మంజూరైనా కూడా ఇంత వరకూ ఏమీ లేదు. మంత్రిగారేమో కంప్లీట్ అయ్యిందన్నారు. అలాంటి మునిసిపాలిటీలు చాలా వున్నాయి. దీనిపై మంత్రి గారు చర్య తీసుకోవాలి. అలాగే మా మునిసిపాలిటీకి తెలుగు గంగ నీళ్లు తీసుకువస్తామని చెబితే ముఖ్యమంత్రిగారితో కూడా ఒకసారి మీటింగ్ పెట్టాము. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ఒక జి.ఓ. ఇచ్చారు. చిత్తూరు మునిసిపాలిటీకి ఇప్పుడు కట్టినటువంటి ప్రాజెక్టుకు తెలుగుగంగ నీళ్లు తీసుకుని వచ్చే విధంగా ఆనాడు ఇచ్చినటువంటి జిఓను కూడా తొక్కిపెట్టి, ఈ రోజు కండలేరు నుంచి తీసుకువచ్చి ఇస్తామని చెబుతున్నారు. దానికి సంబంధించి ఇంతవరకు ప్రతిపాదనలు అలాగే వున్నాయి. మేము అడుగుతున్నది కళ్యాణి డ్యామ్ దగ్గర నుంచి చిత్తూరు పట్టణానికి, చిత్తూరు వాసులకు త్రాగునీటి సమస్య తీర్చాలని చెప్పి ప్రత్యక్షంగా చాలాసార్లు అడిగాము.

ఉ.9.20

ఫస్టు బడ్జెటు మీటింగ్‌లో నేను ఈ క్వొశ్చన్ మీద మాట్లాడడం జరిగింది. ఆ రోజు మంత్రిగారు సమాధానం చెప్పారు. ఎలాగైనాసరే శ్రీనివాస్ ట్రస్టు ద్వారా కాని ఇతర ట్రస్టులతో మాట్లాడి చేస్తామని చెప్పిన వాగ్దానం ఇంతవరకు నెరవేరలేదు. దీని పైన మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.ఉమామాధవరెడ్డి(భోన్‌గిరి): అధ్యక్షా, గతంలో చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో భువనగిరి పట్టణానికి మంచినీటి ఎద్దడి తీర్చే విషయంలో 23 కోట్ల రూపాయల హడ్కో నిధులతోటి సైనికపురి నుంచి మంజీరా నీటిని భువనగిరి పట్టణానికి అందించడం జరిగింది. ఆపనులు ఈమధ్యనే 1 1/2 సంవత్సరం క్రితం పూర్తి కావడం జరిగింది. నీరు భువనగిరి పట్టణంవరకు చేరినాయి. కాని ప్రతివార్డుకు మంచినీటి సరఫరా చేసే పైపులైను లేకపోవడంవల్ల అన్ని వార్డులకు నీరు అందించే పరిస్థితి లేదు. ఆ పైపులైను పూర్తి చేసే పనులు ఎప్పటిలోగా చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా నల్గొండ జిల్లాలో 4 మున్సిపాలిటీలు వుంటే 3 మున్సిపాలిటీస్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి డెవలప్‌మెంటు నిధులు రావడం జరిగింది. భువనగిరి మున్సిపాలిటికి మాత్రం ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. అక్కడ అధికార పార్టీకి చెందినవారే మున్సిపల్ చైర్మన్‌గా వున్నారు. ఎందుకు ఈ భువనగిరి మున్సిపాలిటికి వివక్షత చూపిస్తున్నారో తెలియచేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ నిధులు

ఎప్పటికి వరకు ఈభువనగిరి మున్సిపాలిటికి తీసుకొచ్చి మున్సిపాలిటిలో డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు చేపడతారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, చిత్తూరులో మంచినీటి కొరత ఉన్న మాట వాస్తవం . కాని ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా జరుగుతోంది. అవసరం అయిన చోట్ల బోర్లు వేయడం జరుగుతోంది. నీటిసరఫరా ఇంకా ఎక్కువగా ఇంప్లిమెంటు చేయడానికి సర్వే జరుగుతోంది మీకు తెలుసు. గతంలో కూడా ఒక పెద్ద స్కీమ్‌ని దాదాపుగా 67 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన తరువాత ఆ స్కీమ్ పూర్తిగా విఫలమయింది. ఈసభలో మనం చర్చించాము. తరువాత మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటాము, సర్వే పూర్తి అవుతుంది. పూర్తి అయిన వెంటనే ఈ స్కీమ్ ప్రారంభిస్తామని చిత్తూరికి నీటి కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. శానిటేషన్ విషయంలో కూడా ఏవో చిన్న చిన్న లోటుపాట్లు వుంటాయి, కాంట్రాక్టు లేబర్‌ను పెట్టాము, పర్మినెంటు వర్కర్సు కూడా వున్నారు. శానిటేషన్ విషయంలో తగిన చర్యలు తీసుకొనే ఏర్పాటు చేస్తున్నాము. అదే విధంగా భువనగిరి మున్సిపాలిటిలో డిస్ట్రిబ్యూషన్ 15 కోట్ల రూపాయలతో యుఐడిఎస్ఎస్ఎంటి స్కీమ్ మంజూరు అయింది. అది సర్వే జరుగుతోంది తప్పకుండా అది తొందరగా పూర్తి చేసి ఆ కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తాము. 2004లో 374 కోట్ల రూపాయల వ్యయంతో 43 భారీ మంచినీటి అభివృద్ధి పథకాలు కూడా ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా దీనివల్ల అప్పటికి ఉన్న 852 ఎంఎల్‌డిల ఇన్‌స్టాల్ కెపాసిటిని 300 ఎంఎల్‌డిల అదనపు కెపాసిటితో 1157 ఎంఎల్‌డిల ఇన్‌స్టాల్ కెపాసిటి పెంచడం అయినది. 2004 నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మార్చి, 2008 మాసాంతానికి ఇంకో 258.09 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన 20 మంచి నీటి అభివృద్ధి పథకాలు పూర్తి కాగలవు. ఈ రాష్ట్రంలోయుఐడిఎస్ఎస్ఎంటి నుంచి కాని జెఎన్ఎన్‌యుఆర్ఎం నుంచి కాని గ్రేటర్ హైద్రాబాదుకు సంబంధించి , ఇవి అన్ని ఏర్పాట్లు చేసి రాష్ట్రంలో మంచి నీటి కొరత తీర్చడానికి చాలా కార్యక్రమాలు తీసుకున్నాము, చాలా పథకాలు చేపట్టాము కొన్ని అమలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనుకున్నంతగా ఈ రాష్ట్రంలో మంచినీటి సరఫరా గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. తమకు తెలుసు మంచినీటి కోసం ఆందోళనలు బజారులో జరగడం లేదు. ఒకవేళ సురక్షత మంచి నీటి పథకం ఎక్కడైనా లేకపోతే ట్యాంకర్ల ద్వారా కాని మరొక విధంగా కాని సరఫరా చేసి మంచినీటికి ఆంధోళన చెందకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మంచిగా మంచినీటి పనులు చేస్తామని చెప్పి బాధ్యత తీసుకుంటామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి.రంగనాయకులు(హిందూపూర్):అధ్యక్షా, హిందూపూర్ పురపాలక వ్యవస్థ ఎలా తయారు అయినది అంటే ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ పరిస్థితి రెండు రూపాయలకు బిందె నీరు కొంటున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వై .ఎస్.రాజశేఖరరెడ్డిగారు హిందూపూర్ వచ్చినప్పుడు ప్రస్తావిస్తూ "మా పరిస్థితి ఇలా వుంది మీరు ఏదన్నా శాశ్వతమైన త్రాగునీటిని కల్పించాలి" అని చెప్పాము. అక్కడే దివాకరరెడ్డిగారు, రఘువీరారెడ్డిగారు ఉన్నారు. వాళ్లు ఏమో పిఎబిఆర్ పథకం పెడతామని చెప్పి మొక్కుబడిగా పనులు చేస్తూ వస్తున్నారు. అంత లోపల గుక్కెడు నీళ్లు అన్నా ఇప్పించండి లేదా వలసపోయే పరిస్థితి వుంటుందని చెబితే , మేము ట్యాంకర్ల ద్వారా నీరు ఇస్తామని చెప్పి స్వయానా ముఖ్యమంత్రిగారు, రఘువీరారెడ్డిగారు, దివాకరరెడ్డిగారు చెప్పి కోటి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఒక సంవత్సరం క్రితం చెప్పారు. సంవత్సరం పైబడింది ఇంతవరకు కోటి 15 లక్షల రూపాయలు నిధులు కూడా మంజూరు

చేయలేని పరిస్థితి వుంది. ఈరోజు వాళ్ల మాటలు విని ట్యాంకర్లతో నీరు వచ్చినా డబ్బులు ఇవ్వలేని పరిస్థితి వున్నది.

మిష్టర్ స్పీకర్: మీ ప్రాంతంలో వున్న సమస్య గురించి చెప్పారు. మీ మీ నియోజకవర్గాలలోని ఇబ్బందుల గురించి చెప్పే ప్రయత్నంలో ఉన్నారు. ఓవర్‌ఆల్ స్టేట్ గురించి వారు చెబుతారు.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, 44.42 కోట్ల రూపాయలతో హిందూపూర్ మున్సిపాలిటిలో మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం చేయడానికి ఒక పెద్ద స్కీమ్ ఏర్పాటు చేశాము. ఆ స్కీమ్ ఇంప్లిమెంటు జరుగుతోంది. దీని మీద తగిన చర్యలు తీసుకుంటాము నిధులు కూడా ఉన్నాయి. వెంటనే జరిగేది కాదు, అది ప్రాసెస్‌లో వున్నది ఆ స్కీమ్ ఇంప్లిమెంటు చేసినట్లయితే మంచినీటి కోసం కరవుగా వున్న మున్సిపాలిటీలలో అది కూడా ఒకటి. అందుచేతనే దానిని శాశ్వతంగా పరిష్కారం చేయాలని, ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లిన తరువాతనే వారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ స్కీమ్ తయారు అయినది తప్పకుండా 44 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి శాశ్వతంగా మంచి నీటి సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుంది.

మిష్టర్ స్పీకర్: ఇంకా కొన్ని మున్సిపాలిటిలలో వాటర్ ప్రాబ్లమ్ వున్నది, ఎలా టాకిల్ చేస్తారు?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, కొద్ది మున్సిపాలిటీలలో ఈ ప్రాబ్లమ్ వున్నది. అయినా మంచినీటికి ఏ విధమైన ఇబ్బంది లేదు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
ఉ.9.30

శ్రీ కోనేరు రంగా రావుఃఅధ్యక్షా, ఇందుపూర్‌లో రూ. 18.42 కోట్లుతో ఒక స్కీమ్‌ను తయారు చేశాము. ఒంగోలు, పుంగనూర్, రాయచోటి, కదిరి, ఇందుపూర్, వరంగల్, మహబూబ్ నగర్ పట్టణాలలో ఈ స్కీమ్స్ పెట్టాము. ఈ స్కీమ్స్ అన్ని కూడా రూ. 18 కోట్ల 33 లక్షలు. ఇందుపూర్‌కు కూడా రూ. 18 కోట్ల 42 లక్షలతో ఈ స్కీమ్‌లు అన్ని కూడా అమలు జరుగుతున్నాయి.

శ్రీ జి. సాయన్నఃఅధ్యక్షా, ఇప్పుడు పారిశుధ్యం చాలా అధ్వాన్నంగా వుందనే విషయంలో హైదరాబాద్‌లో కూడా ఎక్కడ బాగా లేదు. గతంలో హైదరాబాద్ సిటికి క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమానికి చాలాసార్లు అవార్డులు వచ్చాయి. ఇప్పుడు ఎందుకు అవార్డులు రావడం లేదు? యంత్రాల వల్ల ఎంత మంది లేబర్‌ను తొలగించారు? వారికి ప్రత్యామ్నాయంగా ఏమైనా చూశారా? 24 గంటలు వాటర్ ఇస్తామన్నారు. 4 సంవత్సరాలు అయింది. ఈ వాటర్ ఎప్పటి నుంచి ఇస్తారని అడుగుతున్నాను?

MR.SPEAKER: Replies will be given by the Members. All of you sit down.

డా. జి. కుతూలమ్మఃఅధ్యక్షా, రాష్ట్రములో రక్షిత మంచి నీటి సరఫరా సమకూర్చని మునిసిపాలిటీల సంఖ్య ఎంత అని అడిగారు దానికి మంత్రి గారు రాష్ట్రములోని అన్ని మునిసిపాలిటీలలో రక్షిత మంచి నీటి సరఫరా చేశామని చెప్పారు. కాని, చిత్తూరు మునిసిపాలిటీకి కండలేరు నుంచి వయా చంద్రగిరి ఏరియాలో చిత్తూరు పట్టణానికి మంచి నీటి సరఫరా చేయాలనే ఒక ప్రాజెక్టు వుంది. అధ్యక్షా, అది ఇంత వరకు మొదలు

పెట్టలేదు. అది ఏ స్టేజ్‌లో వుంది? ఎంత ఎమౌంట్ అలాట్ చేశారనేది మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR.SPEAKER: Let him reply.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, తమరికి తెలుసు. రాష్ట్రములో మంచి నీటి ఎద్దడి వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్న విషయం చాలా తక్కువగా వుంది. ఎక్కడైనా ఆందోళన వుంటే ఆ ఆందోళన వున్న చోట మేము తాత్కాలికంగా ట్యాంకర్స్ పెట్టి ఏ ఇబ్బంది లేకుండా, మంచి నీటి సరఫరా చేస్తున్నాము. హైదరాబాదు విషయంలో కూడా అడిగారు. సుబ్బా రాయుడు గారు, హైదరాబాద్‌లో మంచి నీటి కోసము ఆందోళన చేసే పరిస్థితి లేదు. ఈ రోజు II ఫేజ్ పాక్షికంగా అమలు జరుపుతున్నాము. I ఫేజ్ పూర్తిగా అమలు జరుగుతుంది. మంచి నీటికి ఇబ్బంది లేకుండా ఈ రోజు చేస్తున్నాము. హైదరాబాద్‌లో మేము మంచి నీటి సరఫరా చేస్తున్నాము. చిత్తూరు మునిసిపాలిటీకి ఒక స్కీమ్ అమలు చేస్తున్నాము. ఆ స్కీమ్ పూర్తి అయితే తప్పకుండా అన్ని ప్రాంతాల వారికి మంచి నీరు రావడానికి కండలేరు నుండి చిత్తూరు, తిరుపతి మంచి నీరు తీసుకొచ్చే సర్వే జరుగుతుంది. ఈ స్కీమ్ ఖరీదు దాదాపు రూ. 900 కోట్లు అవుతుంది. అధ్యక్షా, ఇది టేకప్ చేస్తున్నాము. పూర్తి అయిన వెంటనే మంచి నీరు అతి త్వరలో ఏ ఇబ్బంది లేకుండా మేము చిత్తూరుకు చేస్తాము.

మిస్టర్ స్పీకర్ఃఅదనపు ఏరియాలో ఏమైనా ఇబ్బంది వుంటే మంత్రి గారికి ఒక లేఖ వ్రాయండి. Wherever there was a problem write a letter. The Members will write to you. You kindly take action on that. The entire House there was a problem you can request them.

విదేశీ కంపెనీలకు ఎర్ర చందనాన్ని విక్రయించుట

ప్రశ్న నెం.112(8769)

సర్వశ్రీ / శ్రీమతి దేవినేని రాజ శేఖర్(కంకిపాడు), డి. ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు), ఎన్. అమరనాధ రెడ్డి (పుంగనూరు), పి. కేశవ్, ఎల్. లలిత కుమారి(పలమనేరు), కె. అచ్చన్నాయుడు, సి హెచ్. బాబురమేష్ (ఎల్లపరం), డి. రమేష్ – గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాఃఃః

అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయ రామరాజు) ఃఃః

అ) లేదండీ. వాల్మీకి బోయలును షెడ్యూల్డు తెగలుగా రాష్ట్రంలోని ఏ జిల్లాలోను పరిగణించడం జరగడం లేదు.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) లేదండీ

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. కేశవ్: ఇది చాలా ముఖ్యమైనది. బోయ వాల్మీకి కులస్థులను షెడ్యూల్డు తెగలుగా చేర్చే విషయంపై మంత్రి గారి సమాధానము చూస్తే, లేదండీ. లేదండీ అని చెప్పారు. ఇక్కడ చిన్న టెక్నికల్ ఎర్రర్‌ను పట్టుకొని లేదని చెబుతున్నారు. బోయలు అన్నా, వాల్మీకులు అన్నా, రాష్ట్ర మొత్తం మీద ఒకటే అనే విషయం మనందరికీ తెలిసిందే. ఈ రోజు ఆంధ్ర ప్రాంతం ఏజెన్సీ ప్రాంతములోకి వెళ్లితేనెమో అక్కడ, వాల్మీకులను అంతా యస్సీలుగా గుర్తిస్తున్నారు. అదే అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాలకు వచ్చేసరికి బోయల పేరుతో వారిని బిసీ జాబితాలో చేర్చారు. ప్రక్కన వున్న కర్ణాటక రాష్ట్రానికి వచ్చేసరికి మరల యస్సీలుగా వారు గుర్తింపబడుతున్నారు. ఉదాహరణకు ఇప్పుడు మన శాసన సభ్యురాలైనటువంటి గుత్తి శాసన సభ్యురాలు ఇక్కడేమో బిసీ సార్. ఆమె భర్త కర్ణాటక నుంచి వస్తేనేమో యస్సీ. సార్ చిన్న బేధాలు ఎక్కడ నుంచి వచ్చాయంటే, ఇది కేంద్ర ప్రభుత్వము చేసిన కన్‌ఫ్యూషన్ కాదు. రాష్ట్ర ప్రభుత్వము 1956వ సంవత్సరములో మార్చినటువంటి ఒక చట్టము వల్ల, ఈ తేడాలు వచ్చి రాయలసీమలో ప్రధానముగా అనంతపురము, కర్నూలు, మహబూబ్ నగరము ఈ ప్రాంతాలలో వున్నటువంటి బోయలను యస్సీల్లో చేర్చేటువంటి లబ్ది లేకుండా పోయింది. ముఖ్య మంత్రి గారికి కూడా వాళ్లు చాలాసార్లు విజ్ఞప్తులు చేశారు.
ఉ.9.40

శ్రీ పి.కేశవ్: కేంద్రప్రభుత్వానికి ఇప్పుడు వ్రాయవలసిన అవసరం లేదు. 1936లో చాలా స్పష్టంగా వాళ్లని ఎస్‌సి ల్లో చేర్చారు. ఆ తరువాత 1940లో మద్రాసు రాష్ట్రంలో కూడా వాళ్లను ఎస్‌సిలుగా పెట్టారు. 1950 లో కూడా వాళ్లను ఎస్‌సిలుగానే కొనసాగించారు. ఆ తరువాత 1956లో రాష్ట్రప్రభుత్వం ఏజె న్సీ ఏరియాలను, ప్లెయిన్ ఏరియాలను విభజించడం వల్ల ఎస్‌సి వారు లాభాలను పొందలేకపోతున్నారు. ఈ హక్కుల కోసం ఎవరయితే పోరాడుతున్నారో, ప్రధానంగా 4,5 జిల్లాలలో రాష్ట్రప్రభుత్వము వారికి న్యాయం చేయవలసి ఉంది. కాబట్టి ప్రభుత్వం దాని మీద చర్యలు తీసుకుంటుందా అని నేను అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, రాష్ట్రంలో వాల్మీకి తెగ వారు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్న వారిని మాత్రమే ఎస్‌టిలుగా పరిగణిస్తున్నారు. కేశవ్‌గారు బోయలు, వాల్మీకులు అంతా ఒక్కటే అంటున్నారు. 1956లో, 1976లో ఇచ్చినటువంటి ఉత్తర్వుల ప్రకారంగా, ఏజెన్సీలో ఉన్నటువంటి వారిని ఎస్‌టిలుగా గుర్తిస్తూ ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి వారిని ఎస్‌టిలుగా గుర్తించలేదని అనుకుంటున్నారు. మా దగ్గర ఉన్నటువంటి సమాచారము మేరకు ఏజెన్సీ ఏరియాల్లో ఉన్నటువంటి వాల్మీకులు, బోయలకు, ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి వాల్మీకులు, బోయలకు ఆచార వ్యవహారాలలో, సంస్కృతి, సాంప్రదాయాలలో చాలా వైవిధ్యము ఉంది. మా శాఖలోని గిరిజన సాంస్కృతిక పరిశోధనా శిక్షణా సంస్థ జరిపినటువంటి సర్వే , విచారణ లలో వారి

మధ్య చాలా వ్యత్యాసము ఉన్నదని తెలిసింది. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి వాల్మీకులకు, అక్కడ ఉన్నటువంటి ఎస్‌టిలతో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. ప్లెయిన్ ఏరియాల్లో వారికి అటువంటి సంబంధ బాంధవ్యాలు లేవు.

కాబట్టి 1982 సంవత్సరములోనే వాల్మీకులు, బోయలను ఎస్‌టి కులాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు కూడా వారు పెట్టుకున్నారు. దాని మీద గిరిజన సాంస్కృతిక పరిశోధనా సంస్థ ఈ జిల్లాలకు వెళ్లి సర్వే చేసి అధ్యయనం చేయడం జరిగింది. ఆ రిపోర్టు ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి, ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి వాల్మీకులు మరియు బోయలకు చాలా వ్యత్యాసం ఉంది. ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి ట్రైబల్స్‌కు పురాతనమైనటువంటి లక్షణాలు, సంస్కృతి, బౌగోళికంగా గాని, బయట వారితో కలసి మాట్లాడటానికి, కలవడానికి జంకు, బిడియం లేవు. 1982 లో ఉన్నటువంటి రాష్ట్రప్రభుత్వం అధ్యయనం జరిపి వీరిని ఎస్‌టిలుగా పరిగణించడం జరగదని రిపోర్టు ఇవ్వడు జరిగింది. 1982 నుంచే బోయ కమ్యూనిటీ, వాల్మీకి కమ్యూనిటీ వారిని కూడా ఎస్‌టి జాబితాలో చేర్చమని డిమాండ్ చేస్తున్నారు. అందుచేత గౌరవ ముఖ్యమంత్రి గారు మరొకసారి గిరిజన పరిశోధనా సంస్థ ద్వారా సమగ్రంగా అధ్మయనం చేయించి రిపోర్టు వచ్చిన తరువాత వారి మధ్య సారూప్యత ఉంటే చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది. తప్పనిసరిగా నేను ఈ గిరిజన పరిశోధనా సంస్థ ద్వారా మరొకసారి అధ్యయనం చేయించి రిపోర్టు తెప్పించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. కేశవ్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకప్పుడు వారందరూ గిరిజన ప్రాంతంలో ఉన్నా, ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నా ఎస్‌సి లుగా ఉన్నారని రాష్ట్రప్రభుత్వం గుర్తించాలి. మధ్యలో రాష్ట్రప్రభుత్వం చేసినటువంటి రీపెర్చి కారణంగా పాలకులు నిర్ణయాలు తీసుకొని వారిని తొలగించారని ఆ సంఘం వారు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి వాల్మీకులకు, ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి వాల్మీకులకు వ్యత్యాసం ఉందని నేను మంత్రిగారితో ఏకీభవిస్తున్నాను. ఈ రోజు మంత్రిగారు, తాండాల్లో ఉన్నవారికి ఒకే సంస్కృతిలో ఉన్నారా? సమాజంలోకి వచ్చిన తరువాత మనమందరము కూడా కొన్ని మార్పులు చేర్పులకు గురి అవుతాము. వాల్మీకులందరూ కూడా అరణ్యాలలో నుండి వచ్చిన వారే. రాజుల రక్షణ కోసం, అగ్రహారాల రక్షణ కోసం సమాజంలోకి వచ్చి వాళ్లు ఇక్కడ ఉండిపోయారు. రాష్ట్రంలో ఒకప్పుడు వారు ఎస్‌సిలుగా ఉన్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఒకసారి చర్య తీసుకోకుండా, మళ్లీ రీసెర్చ్ అనే పేరుతో వాయిదా వేయడం సరయిన చర్య కాదు. ఈ రోజు వాల్మీకి, బోయ కులస్థులలో తీవ్రమైన ఆందోళన ఉంది. ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే ఆ మంచి పేరు ఈ ప్రభుత్వానికే ఉంటుంది. 1982 లో నందమూరి తారక రామారావుగారు వాల్మీకులు ఎక్కడ ఉన్నా వాల్మీకులే అని ఒక నినాదము పెట్టి ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయమని వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు లేఖ వ్రాశారు. దాని తరువాత ఫైల్ కూడా రన్ అయ్యింది. ఇప్పుడు మనము సమాచార హక్కు క్రింద ఆ ఫైల్‌ను అడుగుతుంటే అది మిస్ అయిందని అంటున్నారు. ఈ సంఘటన ఆ కులస్థులను ఎంతగా వేదిస్తుంది అనే విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, మీరు, ముఖ్యమంత్రిగారు అనుకుంటే క్యాబినెట్‌లో ఒక్క రోజులోనే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బోయలందరిని కూడా ఎస్‌టిలుగా చేర్చే అవకాశం ఉంటుంది. దయచేసి ఈ చర్యను తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో పెద్ద మనసుతో ఏ మాత్రం అవకాశము ఉన్నా బోయలను ఎస్‌టిలుగా మార్చమని ఆదేశించడం జరిగింది. పరిశోధనా సంస్థ ద్వారా తప్పనిసరిగా అధ్యయనం జరిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఆంత్రాక్స్ వ్యాధి నిర్మూలన

ప్రశ్న నెం. 114(9217)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు)– గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రామాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చిత్తూరు జిల్లాలో అంత్రాక్స్ ప్రబలి వుండి, 2008, జనవరిలో అధిక సంఖ్యలో గొర్రెలు, మేకలు, ఇతర పశువులు చనిపోయిన విషయం వాస్తవమేనా,

ఆ) అట్టి వ్యాధి ప్రకాశం జల్లాలోను, రాష్ట్రంలోని కొన్ని ఇతర ప్రాంతాలలోను వ్యాపించిందన్న విషయం వాస్తవమేనా,

ఇ) అయితే, రాష్ట్రంలో అంత్రాక్స్ వ్యాధి వల్ల చనిపోయిన పశువుల సంఖ్య ఎంత,

ఈ) రాష్ట్రంలో వ్యాధిని నియంత్రించడానికి, నిర్మూలించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామంత్రి (శ్రీ మండలి బుద్ధ ప్రసాద్)ఃః

అ) అవునండీ. కార్వేటినగర మండలం, జాండ్లపేట గ్రామంలో గొర్రెలలోను, చిత్తూరు జిల్లా, చిత్తూరు మున్సిపాలిటీలో పశువులలోను అంత్రాక్స్ వ్యాధి నమోదు అయింది. చిత్తూరు జిల్లాలో ప2008, జనవరిలో అంత్రాక్స్ వ్యాధి కారణంగా ఐదు గొర్రెలు, నాలుగు పశువులు మరణించాయి.

ఆ) అవునండీ. అంత్రాక్స్ వ్యాధి 2007, డిసెంబరులో ప్రకాశం జిల్లాలో నమోదు అయింది. అంతేకాకుండా 2007 డిసెంబరు, 2008 జనవరిలలో రాష్ట్రంలోని కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో కొన్ని చెదురుమదురు అంత్రాక్స్ వ్యాధి కేసులు నమోదు అయ్యాయి.

ఇ) 2007 డిసెంబరు, 2008 జనవరిలో రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో ఐదు గొర్రెలు, నాలుగు పశువులు, ప్రకాశం జిల్లాలో మూడు గొర్రెలు, కర్నూలు జల్లాలో ఒక గొర్రె, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎనిమిది గొర్రెలు అంత్రాక్స్ వ్యాధి వల్ల మరణించాయి

ఈ) అంత్రాక్స్ వ్యాధి వ్యప్తించిన స్థలం నుండి 5 కి.మీ.ల పరిధిలోపు అన్ని పశువులకు లైవ్ స్పోర్ అంత్రాక్స్ వ్యాక్సిన్‌తో టీకాలు వేయడమయింది. అదే వ్యాక్సినును 3 సంవత్సరాల పాటు ప్రతి 9 నెలలకు ఒకసారి మళ్లీ టీకాలు వేయడమవుతుంది.

పశువులలో అంత్రాక్స్ వ్యాధికి సంబంధించి లక్షణాలు, నివారణలు, కళేబరాల పూడ్చివేత, ఆవరణలను శుభ్రపర్చడం వంటి వాటికి సంబందిచి రైతులలో అవగాహనను కల్పించడమయింది.

జంతువుల నుండి మనుషులకు వ్యాపించే అవకాశం వున్నందున, మానవులలో అంత్రాక్స్ వ్యాధి వ్యాప్తి చెందడానికి సంబంధించి కరపత్రాలు, వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా లక్షణాలు, నివారణ, చికిత్సా చర్యలకు సంబంధించి కూడా అవగాహనను కల్పించడమయింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, గత 7,8 సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా, త మిళనాడు బోర్డర్ రాణిపేట్‌లో చర్మాల ట్యానింగ్ ఇండస్ట్రీ ఉంది. ప్రక్కనే ఉన్న చిత్తూరు, వేపంజేరి, పుత్తూరు, నగరి నియోజకవర్గాలలోని కార్వేటినగరం మండలం వెదురుకుప్పం, ఎస్ఆర్‌పురం, గంగాధర నెల్లూరు, చిత్తూరు రూరల్‌లోని యాదమర్రి, గుడిపాడు మండలాలలో అంత్రాక్స్ వ్యాధి ఎక్కువగా వస్తోంది. ఈ వ్యాధి దాదాపుగా 8 సంవత్సరాలుగా వస్తోంది. మన రాష్ట్రంలో ఒంగోలు, నెల్లూరు, కడప, అనంతపూర్ జిల్లాలలో కూడా ఈ వ్యాధి వస్తోంది.
ఉ.9.50

ఏడెనిమిది సంవత్సరాలుగా వరుసగా వర్షాలు వచ్చినపుడల్లా ఆంథ్రాక్స్ వ్యాధి సోకుతున్నది. అయితే దాని నివారణ చర్యలు మాత్రం చేపట్టడం లేదు. పైపెచ్చు గొర్రెలు చనిపోతే నష్టపరిహారం గొర్రెల పెంపకందార్లకు ఇవ్వడం లేదు. మంత్రిగారు చెప్పారు లైవ్ స్పోర్ ఆంథ్రాక్స్ వ్యాక్సిన్ వేస్తున్నామని. అయితే వ్యాధి సోకిన తరువాతే వ్యాధి వ్యాపించిన స్థలం నుండి 5 కి.మీ. పరిధి లోపు ఈ వ్యాక్సీన్ వేస్తున్నామని అన్నారు. ఆ విధంగా కాకుండా, గతంలో ఏ మండలాల్లో అయితే ఈ వ్యాధి సోకిందో అక్కడ ముందుగానే ఈ వ్యాక్సీన్ వేసే ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందా? అదే విధంగా చనిపోయిన గొర్రెలకు సంబంధించి నష్టపరిహారం ఇస్తారా?

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, దొమ్మ రోగాన్ని నెరడు వ్యాధి లేదా రక్త దొమ్మ అని, ఆంగ్లంలో ఆంథ్రాక్స్ అని అంటారు. ఇది బాసిల్లస్ ఆంథ్రాసిస్ అను సూక్ష్మ క్రిమి వలన కల్గుతుంది. ఏటా రక్తదొమ్మ రోగం వలన కడప, నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, అనంతపురం మరియు మెదక్ జిల్లాల్లో పశువులలో మరణాలు సంభవిస్తున్నాయి. అయితే వ్యాధి సోకిన గ్రామాల్లో మరియు చుట్టు ప్రక్కల 5 కి.మీ. పరిధిలోని గ్రామాలలో ఉన్న ఆవులు, గేదెలు, గొర్రెలు మరియు మేకలకు దొమ్మ వ్యాధి నిరోధక టీకాలు యుద్ధ ప్రాతిపదికన ఇవ్వడమయినది. జనవరి 20వ తేది, 2008న వైద్య, ఆరోగ్య మరియు పశు సంవర్ధక శాఖలు సంయుక్తంగా జాండ్లపేట గ్రామంలో దొమ్మ వ్యాధిపై చిత్ర ప్రదర్శన నిర్వహించారు. జనవరి 22, 2008న పశు వైద్యాధికారులందరికీ, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మరియు శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలోని శాస్త్రజ్ఞులు, జిల్లా కలెక్టరుగారు దొమ్మ వ్యాధి మనుషులలో వచ్చినపుడు రోగ లక్షణములు, కిత్స మరియు నివారణ చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే జనవరి, 24, 2008 నుండి పశు సంవర్ధక శాఖలోని ప్రతి పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సనకు రోజుకు 2 గ్రామ పంచాయితీలలో దొమ్మ వ్యాధి గురించి అవగాహన సదస్సులు నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టరు ఆదేశించారు. అలాగే, పశు వైద్యులు జిల్లాలో పశువులలో దొమ్మ వ్యాధి ప్రబలిన సమాచారాన్ని వైద్య ఆరోగ్య శాఖకు తెలపవలసిందిగా ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు. ఇక పది సంవత్సరాల డేటాను మనం చూసినట్లయితే, ఈ వ్యాధి వల్ల మన రాష్ట్రంలో 1998వ సంవత్సరంలో 102 పశువులు చనిపోయాయి. అయితే 2007 సంవత్సరం వచ్చేసరికి 17 పశువులు మాత్రమే చనిపోయాయి. అట్లాగే, 1998 నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యాధి వల్ల చనిపోయిన గొర్రెలు మరియు మేకల విషయం చూసినట్లయితే, 1998 సం.లో 146 చనిపోగా, 1999 లో 234, 2000 సం.లో 321, 2002 సం.లో 540 అంటే ఈ రకంగా చనిపోయిన గొర్రెల, మేకల సంఖ్య పెరుగుతూ పోయింది. కాని 2007 సంవత్సరం వచ్చే సరికి 220 మాత్రమే చనిపోవడం జరిగింది. ఏదేమైనప్పటికీ ఈరోజు పశుసంవర్ధక శాఖ ఈ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్లనే ఈ విధంగా తక్కువ సంఖ్యలో పశువులు చనిపోయాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు.

2007-08 సంవత్సరంలో ఆంథ్రాక్స్ వ్యాధి అదుపు కొరకు అయిదు లక్షల వ్యాక్సీన్ డోసుల్ని ఉత్పత్తి చేయడమయింది. అయితే వ్యాధి సోకక ముందే టీకాలు వేస్తే బాగుంటుందని గౌ. శాసనసభ్యులు ముద్దు కృష్ణమనాయుడుగారు చెప్పారు. అయితే, ఇది లైవ్ వ్యాక్సీన్ కాబట్టి వ్యాధి లేని చోట టీకాలు వేయకూడదని వైద్య నిపుణులు చెపుతున్నారు. అవసరాన్ని బట్టి ఇప్పటి వరకు దాదాపు 3.6 లక్షల డోసుల వ్యాక్సీన్ ఇవ్వడం జరిగింది. అలాగే వ్యాధి సోకిన ప్రాంతాల్లో ప్రతి తొమ్మిది నెలలకు ఒకసారి టీకాలు వేసే కార్యక్రమం చేస్తున్నాము.

ఇకపోతే, ఆంథ్రాక్స్ వ్యాధి వల్ల చనిపోయిన గొర్రెలు, మేకలకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని గౌ.సభ్యులు అడిగారు. మన రాష్ట్రంలో ఇప్పటికే పశువుల బీమా పథకం అమలుపరుస్తున్నాము. కాబట్టి ఈ పథకం కింద బీమా చేయించిన పశువులకు సహాయం అందుతుంది. బీమా చేయించని వాటికి మాత్రం సహాయం అందదని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా, వ్యాధి వల్ల చనిపోయిన పశువులను పూడ్చడానికి ఎంతో కొంత ఖర్చు అవుతుంది. గుంత తవ్వాలి, సున్నం వేయాలి. వీటికి కొంత ఖర్చు అవుతుంది. అయితే ఆ ఖర్చును భరించే స్థితిలో లేని గొర్రెల యజమానులు చనిపోయిన పశువుల కళేబరాల్ని అలాగే పదిలివేయడంతో వ్యాధి వ్యాపిస్తోంది. కాబట్టి పూడ్చిపెట్టడానికి అవసరమయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించే విధంగా ఏర్పాట్లు ఏమైనా చేస్తారా?

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, గౌ.సభ్యులు చేసిన సూచనను తప్పకుండా పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఇందిరమ్మ గ్రామాలకు పారిశుద్ధ్య సౌకర్యం

ప్రశ్న నెం 116 (9147)

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల) – గౌ. గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాः

(అ) ఇందిరమ్మ మోడల్ గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చిందనే విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, మురుగు కాలువ సౌకర్యాన్ని కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఇ) పారిశుద్ధ్య విషయంలో సమగ్ర ప్రణాళిక ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు) :

(అ) అవునండీ

(ఆ) లేదండీ

(ఇ) అవునండీ

శ్రీ కె. ధర్మశ్రీ : అధ్యక్షా, ఇందిరమ్మ మోడల్ గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చిందా అని అడిగితే మొదటి ప్రశ్నకు అవునండీ అని మంత్రిగారు చెప్పారు. అయితే మౌలిక సదుపాయాలంటే ఇళ్ల నిర్మాణం మరియు సంక్షేమ పరంగా చూస్తే అధిక మొత్తంలో పింఛన్లు ఇస్తున్నారు. అల్పసంఖ్యాక వర్గాలకే కాకుండా అణగారిన, జీవనాధారం చిన్నాభిన్నమైన *వారికి, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయడం, గృహ నిర్మాణాలు చేపట్టడం* మొదలైన కార్యక్రమాలన్నింటిని *ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో చేపడుతున్నప్పటికీ, వారి తాలూకు ఆరోగ్యాన్ని పరిరక్షించే విషయంలో ఈ ప్రభుత్వం కొంత ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, డ్రైయినేజ్ విషయంలో మాత్రం గత ప్రభుత్వం మాదిరిగానే కొంత నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా కనపడుతోంది. కాని మంత్రిగారు మాత్రం దానికి సంబంధించిన* రెండవ ప్రశ్నకు సమాధానంగా లేదండీ అన్నారు. ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సమస్య అధికంగా ఉంది. ముఖ్యంగా మా విశాఖ జిల్లానే తీసుకుంటే, విశాఖపట్టణం అనగానే విశాఖ నగరం చూసి చాలా అందంగా ఉందనుకుంటారు. కాని విశాఖ జిల్లాలోని గ్రామీణ వ్యవస్థలోని మురుగునీటి పారుదల సమస్య అధికంగా ఉంటోంది. దాని వల్ల గ్రామ ప్రాంతాల్లో మలేరియా, డయేరియా, టైఫాడ్ వంటి వ్యాధులు ప్రబలి చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఇందిరమ్మ మూడవ విడత కార్యక్రమంలో ఏ విధంగా ఇళ్ల నిర్మాణానికి, పింఛన్లు మంజూరుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామో, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాను. దీనికి సంబంధించి సమగ్ర ప్రణాళిక తయారుచేసామని మంత్రిగారు మూడవ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆ ప్రణాళిక వివరాలను వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : సార్, గౌ.సభ్యులు చెప్పినట్లుగా, డ్రైయినేజ్‌కు సంబంధించినంత వరకు నిర్లక్ష్యం వహిస్తున్నారా అని అడిగితే, లేదని చెప్పాను. డ్రైయినేజ్‌కు సంబంధించి, devolution of powers కింద డ్రైయినేజ్ పనులన్నింటిని గ్రామ పంచాయితీలకే అధికారాలు అప్పజెప్పడమయింది. ఆ మేరకు జి.ఓ. కూడా జారీ చేయడం జరిగింది. పంచాయితీరాజ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం, డ్రైయినేజ్‌కు సంబంధించి, వాటిని మేయిన్‌టేయిన్ చేయడం గ్రామ పంచాయితీల విధి. ప్రతి ఏటా గ్రామ పంచాయితీలు రూ. 300 కోట్లు ట్యాక్సుల రూపేణ వసూలు చేస్తున్నాయి. అందులో 20 శాతం శానిటేషన్ అంటే డ్రైయినేజ్ పనుల కొరకు ఖర్చు పెట్టుకోవచ్చు. అంతే కాకుండా, పన్నెండవ ఆర్థిక సంఘం కింద భారత ప్రభుత్వం దగ్గర నుండి రూ. 158 కోట్లు ప్రతి సంవత్సరం గ్రామ పంచాయితీలకు రిలీజ్ చేయడం జరుగుతోంది.
ఉ . 10 .00

దీనిని ఖచ్చితంగా శానిటేషన్ క్రింద ఆర్‌డిపిఎస్ పథకాల క్రింద వార్డులలో ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి ఉంది . ఈ నిధుల ద్వారా గ్రామాలలో డ్రైనేజ్ సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుంది . గ్రామాలలో శానిటేషన్ ప్రోగ్రాం వచ్చినపుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదయితే ఇందిరమ్మ కార్యక్రమం తీసుకున్నారో అందులో భాగంగానే ఇంటింటికి లెట్రిన్స్ కట్టించి, మరుగు సౌకర్యం కల్పించాలనే ఆశయంతో చేయించారు . దానికోసం మొట్టమొదట ఏదయితే 18,40,000 ఇండ్లు శాంక్షన్ చేశారో దానికోసం ఇండివిడ్యుయల్ శానిటరీ లెట్రిన్స్ కట్టించమని హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు నిధులు విడుదల చేశాము . రెండవ ఫేజుకు రిక్విజిషన్ ఇంకా రాలేదు . వచ్చిన తరువాత దానికి సంబంధించిన నిధులు విడుదల చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

ఏదైతే గ్రామాలలో పారిశుధ్యం ఉండాలని చెబుతున్నారో, దాని క్రింద , టి ఆర్ సి గ్రాంటు క్రింద రు. 128 3 కోట్లు ఖర్చుచేయాలని భారతప్రభుతం నుండి ఆదేశం వచ్చింది. అందుకుగాను ఈ డబ్బులో రు. 80 కోట్లు కేంద్రం నుండి వచ్చినా , స్టేట్ షేర్ రు. 401 కోట్లు ఉంది. ఇది కాకుండా రు. 1735 కోట్లు స్టేట్ భాగం చేసి పెద్దమొత్తంలో ఈ కార్యక్రమం తీసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడా రు. 280 కోట్లు విడుదల చేయడం జరుగుతోంది. అొగే ప్రతి ఇంటికి సాలిడ్‌వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లకు రెండు డస్ట్‌బిన్స్ పెట్టి, ఆ గ్రామాలకు ఒక ట్రైసైకిల్ ఏర్పాటుచేయించి, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దీనిని తీసివేయించే ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గ్రామపంచాయతీలు అన్నింటికీ, ఈ సౌకర్యం కల్పించి, అర్బన్‌కు పారిశుధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకుంటున్నది. దయచేసి గౌరవసభ్యులు కూడా, గ్రామపంచాయతీలలో ఈ అజమాయిషీ తీసుకుని, ఈ కార్యక్రమం సక్రమంగా చేస్తున్నారా లేదా పర్యవేక్షించితే బాగుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

చిన్న వ్యాపారుల హక్కుల పరిరక్షణ

ప్రశ్న నెం. 117 (9111)

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ఃః

అ) రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పుతున్న పెద్దపెద్ద సూపర్‌మార్కెట్లు, మాల్స్, ఫ్రెష్‌షాపుల కారణంగా కిరాణాషాపు యజమానుల కుటుంబాలు, తోపుడుబండ్లపై కూరగాయలు విక్రయించేవారు తమ జీవనోపాధిని కోల్పోతూ వీధి పడ్డ విషయం వాస్తవమేనా ?

ఆ) బహు ళ జాతి కంపెనీలు నెలకొల్పుతున్న అట్టి సూపర్‌మార్కెట్ల కారణంగా చిన్న వ్యాపారస్థులు తమ జీవనోపాధిని కోల్పోయి, భవిష్యత్తులో వారు నీడ కోల్పోతారన్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఇ) చిన్న వ్యాపారస్థులు, కిరాణా షాపు యజమానులు, తోపుడు బండ్ల వ్యాపారుల హక్కులను పరిరక్షించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని అమలుచేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ఃః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ. స్ట్రీట్ వెండర్ల జీవనోపాధిని పరిరక్షిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తరువులను జారీచేసింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి ఃః అధ్యక్షా, ఇది ఒక సామాజిక సమస్య. ఈ రోజు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కూడా తరతరాలుగా చిన్నచిన్న వ్యాపారాలమీద ఆధారపడి జీవితం కొనసాగించేవారు మనదేశంలో ఎక్కువ జనాభాలో వున్నారు. అందులో పేదప్రజలు చిన్నచిన్న వృత్తులు చేసుకునే వారికి

ఈ రకంగా పెద్ద పెద్ద మాల్స్ , సూపర్ బజార్ల ద్వారా అన్యాయానికి గురౌతున్నారనే విషయం ప్రభుత్వం ఆలోచించాలని మీద్వారా కోరుతున్నాను . రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కిరాణా, కూరగాయలు, పండ్లు , చికెన్, ఫిష్ దుకాణాలతో పాటు, తోపుడుబండ్లమీద వ్యాపారం చేసుకునేవారు, స్టీల్ దుకాణాలు, బట్టలు, బొమ్మలు అమ్ముకునే షాపులు, ఈ రకంగా నిత్యావసర వస్తువులు అమ్ముకునేవాళ్లు రోడ్డున పడే ప్రమాదం ఉంది . ఇంటిపక్కన కిరాణా దుకాణం ఉన్నా, బ్రష్‌కొనాలన్నా కూడా సూపర్ బజారుకు, పెద్ద పెద్దమాల్స్‌కు వెళ్లి కొనేవిధంగా ప్రజలు అడిక్ట్ అవుతున్నారు . గతంలో ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా అనేక రాయితీలు కల్పించి ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న పరిస్థితి ఉంది . మనదేశానికి టీ వచ్చినపుడు చౌరాస్థాల మీద పెద్ద పెద్ద గంగాళాలు పెట్టి వారం పది రోజుల వరకు వచ్చేవారందరికీ టీ పోసేవారు . ఆ తరువాత పైసా, రెండుపైసలు, అయిదు పైసలు పెట్టేవారు . ఈ రకంగా ఏదయితే గ్రామీణప్రాంతాల నుండి పట్టణప్రాంతాల వరకు ఇతరదేశాలనుండి వచ్చిన టీకి అడిక్ట్‌చేశారో అదేవిధంగా పెద్ద పెద్ద మాల్స్, సూపర్‌బజార్లకు ప్రజలను అడిక్ట్‌చేసి, మోసం చేయడానికి ప్రయత్నం జరుగుతోంది . చిన్నవృత్తులు నిర్వీర్యం అవుతున్నాయి . రైతుల వీరి చేతులలో కీలుబొమ్మగా మారుతున్నారు . మొదటి సంవత్సరం మీకు గిట్టుబాటు ధర బాగా ఇస్తామని కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు, వప్పు దినుసులు తీసుకుంటారు . రెండవ సంవత్సరం వచ్చేప్పటికీ వారికి ముందే అప్పు ఇస్తారు కాబట్టి వారు నిర్దేశించిన ధరకు రైతులు వారికి చెల్లించాల్సిన పరిస్థితి వస్తున్నది . అలాగే ఉల్లిగడ్డ 50 పైసలు తక్కువ అని బోర్డు పెడతాడు . అది కొనడానికి వెళ్లినవాడు మిగతా వప్పు, ఉప్పు మంచినూనె తీసుకుంటాడు . ఆ 50 పైసలకు సంబంధించి రు . 5 లు మిగతావాటిపైన వసూలు చేస్తున్నాడు . చిల్లర వ్యాపారులు గంగపుత్రులు ఉంటారు చేపలు అమ్ముకుంటారు . ముదిరాజులు ఉంటారు వారు కూడా చేపలు అమ్ముకుంటారు, ఆరెకటిక ఉన్నారు వాళ్లు మాంసం అమ్ముకుంటారు ఇవన్నీ కూడా సూపర్ బజార్లలో కేంద్రీకృతం అయ్యే పరిస్థితి వచ్చిన తరువాత, నాకానిస్టిట్యుయెన్సీలో 20, 30 పెద్ద పెద్ద మాల్స్ రిలయెన్స్ ఫ్రెష్ షాపులు వచ్చి , పక్కనే ఉన్న కిరాణా షాపులలోకి వెళ్లి ఎవరూ కొనలేని పరిస్థితి ఉంది . బ్రష్ కావాలన్నా కూడా పెద్దషాపులలో కొంటారు . ఈ రోజు ఏ విధంగా తయారయిందంటే, సాయంకాలమయితే పిల్లలను తీసుకుని చూడడానికి వెళుతుంటారు . ఆ ఎసి రూములు, ఆకర్షణ, అలంకరణలతో ప్రజల జేబులకు చిల్లులు కొడుతున్నారు .

మిస్టర్ స్పీకర్ : దీనిపైన మీ సూచనలు చెప్పండి .

శ్రీ జి . కిషన్ రెడ్డి : చిల్లర వ్యాపారస్థులకు సంబంధించి ఒక చట్టం చేసి, అనేకమైన నిరుద్యోగం ఉంది, జనాభా ఎక్కువగా ఉంది . శంకర్‌మఠ్ గానీ, శివంరోడ్ కూరగాయల మార్కెట్‌గానీ, నల్లకుంట కూరగాయల మార్కెట్‌గానీ అక్కడ రోడ్స్ మీద అమ్ముకునే మహిళలు ఉపాధి కోల్పోతున్నారు . కాబట్టి వారు ఉపాధి కోల్పోకుండా చట్టంలో ఏవన్నా మార్పులు తీసుకుని రావాలి . చిన్నవ్యాపారుల నుండి పెద్ద వ్యాపారుల వరకు వాళ్లే మరి కొద్దిమంది పెట్టుబడిదారుల చేతులో ఈ వాపా్యరాలు కేంద్రీకృతం అయ్యే ప్రమాదం ఉంది, పేదప్రజల పొట్టలు కొట్టేవిధంగా విధానం ఉంది కాబట్టి , దీనిపై తగుచర్యలు చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు చెప్పినట్లు మాల్స్‌కు ఎటువంటి రాయితీలు ఇవ్వబడలేదు . ఇవ్వము కూడా . పట్టణప్రాంతాలలో వీధులలో అమ్మే చిల్లర వ్యాపారులకు , వారి అమ్మకాలకు నిర్ణీతప్రదేశాన్ని , సమయాన్ని నిర్దేశిస్తూ , వీధులలో జరిగే చెల్లం అమ్మకాలపై కల నియంత్రణను సరళీకరిస్తూ, ప్రభుతవం జివో ఎంఎస్ నెం . ఎంఎ 25 . 9 . 2004 న మార్గదర్శక సూత్రాలు జారీచేసింది . ఆ తరవాత రిట్ పిటీషన్ 20228/20056 లో గౌరవ హైకోర్టువారు హాకర్స్‌కు ఒక పాలసీని అమలుచేయాలని ఆదేశాలు ఇచ్చారు . జిఎంసిహెచ్ తీసుకున చర్యలేమంటే ? ప్రభుత్వ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ శానిటరీ సూపర్‌వైజర్, ట్రాఫిక్ పోలీసులతో టీములను ఏర్పాటుచేయడం అయింది . ఈ టీములు వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్లానులు తయారుచేసి రెడ్ , అంబరు మరియు గ్రీన్ జోనులుగా విభజించడం జరిగింది . పట్టణాలలో చిన్నవ్యాపారం చేసుకునేవారికి ఏ రకమైన ఇబ్బంది లేకుండా కొన్ని ప్రాంతాలను, ఆ ప్రాంతాలలో చిల్లర వ్యాపారం చేసుకోడానికి అనుమతి ఇచ్చింది . సదరు ప్రభుత్వ ఆదేశం ప్రకారం , హైకోర్టు సూచనల ప్రకారం జిఎంసిహెచ్ క్రింది చర్యలు చేపట్టింది . ఆఖరుకు 16,550 గుర్తింపు కార్డులు జారీచేయడం జరిగింది .

ఉ.10.10

రెడ్ మరియు అంబర్ రంగులను వేసి వెండింగ్ జోన్స్‌గా ఏర్పాటు చేసి 196 ప్రదేశాలలో 558 సైన్ బోర్డులను అమర్చడం జరిగింది. సుల్తాన్ బజార్ పద్ద వున్న ఎంసిహెచ్ కాంప్లెక్స్‌ల పద్ద 73 షాపులు, కోఠి సబ్‌వే దగ్గర 31 షాపుల వారికి పునరావాసం కల్పించడం జరిగింది. 196 రోడ్స్‌ను గ్రీన్ జోన్స్ గాను, 105 రోడ్లను అంబర్ జోన్స్‌గాను, 194 రోడ్స్‌ను రెడ్ జోన్స్ గాను విభజించడం జరిగింది. అంబర్ జోన్స్‌లో వుండే వ్యాపారస్తులు బళ్ల మీద, సైకిళ్ల మీద, నెత్తిన పెట్టుకుని సరుకులు తీసుకొచ్చి అమ్ముకుని వారు వెళ్లిపోతూ వుంటారు. గ్రీన్ జోన్స్‌లో పర్మనెంట్‌గా బిజినెస్ చేసుకునే చిల్లర వ్యాపారస్తులు వుంటారు. ఈ వ్యాపారస్తుల గురించి మనం లోగడ డిస్కస్ చేసాము, కిషన్‌రెడ్డి గారికి కూడా తెలుసు. రెడ్ జోన్స్‌లో వారు ఏ సమయంలోనూ ఏ వ్యాపారం చేయడానికి లేదు.

బహుళ జాతి కంపెనీలు వచ్చి ఇక్కడ పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తూ వుంటే, వారిని మనం కంట్రోల్ చేయలేము కదా. కాని, వారికి రక్షణ కల్పించడానికి, వారి సౌకర్యార్థము జోన్లుగా విభజించి, ఆ జోన్స్‌లో చిల్లర వ్యాపారస్తులకు రక్షణ కల్పించే చర్యలను ప్రభుత్వం చేపట్టింది. అవి అమలు జరుగుతున్నాయి. లోకల్‌గా వున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా జోన్స్‌ను విభజించడానికి ముందే అక్కడి అధికారులు తీసుకున్నారు. ఏది ఏమైనా, కిషన్‌రెడ్డి గారి చిల్లర వ్యాపారస్తుల అభిమానులు ముందుకు వచ్చి సూచనలు, సలహాలను ఇస్తే చిల్లర వ్యాపారస్తులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ కూడా వెనుకాడదని తమరి ద్వారా కిషన్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను చాలా బాధపడుతున్నాను. నేను అడిగిన ప్రశ్న వేరు, నా ఉద్దేశ్యం వేరు, వ్రాసింది వేరు, నేను మాట్లాడింది వేరు. మంత్రి గారు ఒక లైన్‌లో చెప్పారు. ఏ రకంగా రోడ్ల మీద షాపుల వారిని, చిల్లర వ్యాపారస్తులను పోలీసులు వేధిస్తున్నారనేది వేరే ఇస్యూ, మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చు, అది ఇప్పుడు నేను అడగదలచుకోలేదు.

సర్, అడ్వర్టైజ్‌మెంట్ ఎట్లా ఇస్తున్నారో మీరే ఒకసారి చూడండి. వారు ఏమేమి అమ్ముతున్నారో ఇందులో చెప్పారు. ' మెన్స్ వేర్, వుమన్స్‌వేర్, కన్‌జూమర్ డ్యూరబుల్స్, చిన్న పిల్లల వస్తువులు, బొమ్మలు, ఆట పరికరాలు, అన్ని రకాల నిత్యావసర వస్తువులు, తాజా చేపలు, మాంసం, కూరగాయలు, పళ్లు ' ఆ రకంగా అమ్ముతున్నారు. నేను అమ్మవద్దని అనడం లేదు. దీనివల్ల చిన్న వ్యాపారస్తులు రోడ్డున పడుతున్నారు.

ప్రభుత్వం ఆలోచన చేసి, చిన్న వ్యాపారస్తుల హక్కులు పరిరక్షించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేయాలని అడుగుతున్నాను. నేను ఎవరి మీదా ఆరోపణ చేయడం లేదు. రానున్న రోజులలో దీనివల్ల ఇబ్బంది కలుగుతుంది. నేను అడిగింది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారి పరిధిలోకి రాకపోవచ్చు. చిల్లర వ్యాపారస్తులను పరిరక్షించకపోతే, ఆ వ్యాపారాల మీదనే ఆధారపడిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, వారు ఉపాధి కోల్పోతున్నారు కాబట్టి ఆ విషయాన్ని ఆలోచించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఎందుకంటే మంత్రి గారు మాట్లాడుతూ మేము మాల్స్‌కు రాయితీ ఇవ్వడం లేదని అన్నారు. కాని ఈ రోజు ఎస్ఇజడ్‌లలో మాల్స్ వస్తున్నాయి. గాంధీ మెడికల్ కాలేజ్ రోడ్డు వద్ద మాల్స్ వస్తున్నాయి, వారికి విద్యుత్ రాయితీ ఇస్తున్నారు, టాక్సులు తక్కువ వున్నాయి. కాని మనం చిన్న వ్యాపారస్తులకు ఏ రకమైన రాయితీ ఇవ్వడం లేదు. వారికి అప్పులు ఇవ్వాలంటే కూడా కష్టంగా వుంది.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, డిస్‌ప్లేస్ అయిన వారికి మీరు ఏమైనా పునరావాసం కల్పించడానికి జిఒలు ఇస్తారా, లేక చట్టంలో మార్పులు తీసుకువస్తారా ?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నేను ఇంతకు ముందు స్పష్టంగా చెప్పాను. కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్ణయంతో బహుళ జాతి కంపెనీలు ఇక్కడకు వచ్చి, వ్యాపారం చేసుకుంటున్నాయి, అందులో మేము చేయగలిగింది ఏమీ లేదు. వారు లైసెన్సులు తీసుకుని అమ్ముకుంటున్నారు. కాని చిల్లర వ్యాపారస్తులకు రక్షణ కల్పించడానికి, వారికి సహాయం చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నాము, మీరు సలహాలు ఇస్తే, వారికి ఇంకా వున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

Sir, Municipal Administration also is part and parcel of the Government. మా డిపార్ట్‌మెంట్‌ను మేము చూడాలి కదా. మరి మా శాఖద్వారా మేము ఏమి చేయాలో మీరు చెబితే బాగుంటుంది. మేము ఇప్పటికే చాలా చేసాము, మీరు ఇంకా సూచనలు, సలహాలు ఇస్తే, చిల్లర వ్యాపారస్తుల ప్రొటెక్షన్ కోసం చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మీరు ప్రతి దానికీ మీటింగ్ అంటారు, సరే, మీటింగ్ పెడతాము, అందుకు నాకు అభ్యంతరం లేదు. మీరు సూచనలు చేయండి. కిషన్‌రెడ్డి గారు మంచి సూచనలు చేస్తే, వాటిని తప్పకుండా అమలు జరుపుతాము. మాకు కూడా చిన్న వ్యాపారస్తుల మీద సానుభూతి వుంది, అభిమానం వుంది. వారికి న్యాయం చేయాలని మాకు కూడా వుంది. మీరు సూచనలను ఇవ్వండి, ఆ విధంగా మనమందర మూ కూర్చుని మాట్లాడి, వారికి వీలైనంత సహాయం చేద్దాము.

(Interruptions from Sri G.Kishan Reddy)

MR.SPEAKER: That is enough. We are running very late. Meeting is being arranged. Please don't insist.

పాలిటెక్నిక్ కాళాశాలల్లో విద్యా ప్రమాణాలు

ప్రశ్న నెం .118(9073)

సర్వశ్రీ/శ్రీమతి మాగుంట పార్వతమ్మ (కావలి), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఎన్. సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట), ఆడాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), కె.విష్ణువర్ధన్ రెడ్డి(ఆలూరు), ఎం .చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐ ల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారారం తెలియజేస్తారాः

(అ) రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లో అవసరాలను తీర్చడానికి పాలిటెక్నిక్ కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, విద్యా ప్రమాణాలు పెంచడానికి గాను ప్రభుత్వ పాలిటెకల్నిక్ కళాశాలలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఇ) ఆ వివరాలు ఏమిటి ?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐ ల శాఖా మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి)ः

(అ) అవునండి

(ఆ) అవునండీ

(ఇ) సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవసరాలను తీర్చటానికి, 2007–08 సంవత్సరంలో ఈ క్రింది నిర్దిష్ట కేటాయింపులు చేయడమయింది.

1. ప్రపంచ బ్యాంకు ఎయిడెడ్ ప్రాజక్టు అయిన సాంకేతిక విద్యా నాణ్యత మెరుగుదల కార్యక్రమం క్రింద సికిందరాబాదులోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్టిట్యూట్‌కు రు.6.87 కోట్లను సమకూర్చడమయింది.

2. స్ఫూర్తి ప్రాజక్ట్ క్రింద రు.4.40 కోట్లను ప్రభుత్వం కేటాయించింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ः అధ్యక్షా, పాలిటెక్నిక్ కాలేజీలు మన రాష్ట్రంలో దాదాపు 65 దాకా వుండవచ్చు. సుమారు 20000 మంది విద్యార్థులు వున్నారు. వారు చదువుతున్న కోర్సులు కంప్లీట్ చేయడానికి వారికి కావలసిన ఉపాధ్యాయుల సంఖ్య చాలా తక్కువగా వుంది. టీచింగ్ స్టాఫ్‌ను ఎప్పటిలోగా అపాయింట్ చేస్తారు ? ఇప్పుడు వచ్చే సాఫ్ట్‌వేర్‌కు పర్మనెంట్ టీచర్లను పెడుతున్నారా లేదా ? అట్లాగే కంప్యూటర్లను ఆపరేట్ చేయడానికి ఆపరేటర్లను కూడా తీసుకోవడం జరుగుతోందా ? పాలిటెక్నిక్ కాలేజీలలో వున్న హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా వున్నాయి. మరీ ముఖ్యంగా నెల్లూరులో వున్న గవర్నమెంట్ పాలిటెక్నిక్, మహిళా పాలిటెక్నిక్ కాలేజీ హాస్టల్‌లో ఫెసిలిటీస్ సక్రమంగా లేవు. వాటిని సక్రమంగా

ప్రొవైడ్ చేయడానికి అవకాశం వుందా ? టెక్నికల్‌గా ఈ సాఫ్ట్‌వేర్‌ను అన్ని కాలేజీలకు ఇవ్వడం జరుగుతుందా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, సాఫ్ట్‌వేర్ మార్కెట్‌కు తగినట్లుగా, నైపుణ్యాన్ని పెంపొందించడానికి, ఉద్యోగావకాశాలను పెంపొందించడానికి, సాంకేతిక విద్యాశాఖ ప్రాధాన్యం ఇస్తోంది.
ఉ.10.20

గౌరవసభ్యులు చెప్పినట్లుగా, పాలిటెక్నిక్‌లో ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో 20,315 సీట్లు ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో 8,105 సీట్లు, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో 4,425, కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో 2,660 సీట్లు, ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో 160 సీట్లు, కంప్యూటర్ అండ్ కమర్షియల్ ప్రాక్టీసెస్‌లో 860 మొత్తం మీద 40 శాతం సాఫ్ట్‌వేర్ క్రింద ఇప్పుడు ఉన్నాయి. మళ్లీ మనం 1,985 సీట్లు రేషనలైజేషన్ క్రింద ఎన్‌హ్యాన్స్ చేయడం జరిగింది. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేకుండా ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో 220 సీట్లు, కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో 140 సీట్లు మొత్తం 365 సీట్లు పెంచడం కూడా జరుగుతుంది. వీటికి రిక్వైర్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ 'సి' లాంగ్వేజ్, కంప్యూటర్ ఎయిడ్ డిజైన్, కంప్యూటర్ ఎయిడెడ్ మానుఫ్యాక్చరింగ్ బ్రాంచ్‌లు ఉన్నాయి. ముఖ్యంగా గౌరవసభ్యులు అడిగినట్లు, ఈ హాస్టల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫాకల్టీ ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోంది. ఈ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి ప్రపంచీకరణ జరిగిన తరువాత టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి ప్రాధాన్యత, ప్రాముఖ్యత పెంచడం జరిగింది. వీలయినంతవరకూ అన్నీ టెక్నికల్ ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్‌ని పెట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. దానికి తగిన వసతులు కల్పించడానికి భ్రుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుంది. నెల్లురు హాస్టల్‌లో ఫెసిలిటి లేదన్నారు. నెల్లురు బాలికల హాస్టల్‌లో అది కూడా పరిశీలించబడుతుంది.

రాజీవ్ అభ్యుదయ పథకం అమలు

ప్రశ్న నెం:119 (9399(వై))

సర్వశ్రీ టి. దేవేందర్‌గౌడ్, యనమల రామకృష్ణుడు, నాగం జనార్ధనరెడ్డి, పి. రంగనాయకులు(హిందూపూర్), జిఎస్.ఎస్. శివాజి(శ్యాంపేట), కె. అచ్చన్నాయుడు – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాः

అ) రాజీవ్ అభ్యుదయం పథకం అమలు ప్రస్తుతం ఏ దశలో ఉంది
ఆ) సదరు పథకం అమలు కోసం ఇప్పటి వరకూ మంజూరు చేసిన మొత్తం ఎంత
ఇ) ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ఎంత మంది వెనుకబడిన తరగతుల వారు లబ్ధిపొందారు?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ ఎం.ముఖేష్ గౌడ్)ः

అ) రాజీవ్ అభ్యుదయ యోజనను 2005-06 సంవత్సరంలో ప్రారంభించడమయింది
ఆ) రు.17.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది.

వరుస సంఖ్య	సంవత్సరం	మొత్తం రు. కోట్లలో
1	2005-06	5.00
2	2006-07	2.50
3	2007-08	10.00

ఇ) రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలలో ఇప్పటి వరకు 32,804 మంది వెనుకబడిన తరగతులకు చెందిన చేతి పని వారు ఈ పథకం క్రింద లబ్ధి పొందారు.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బలహీనవర్గాలు అందులో ప్రత్యేకంగా కుల వృత్తులు, చేతి వృత్తుల వారి మీద ఏ విధంగా కక్ష కట్టి ఉక్కు పాదంతో అణుస్తున్నారో ఈ సమాధానంతో తెలుస్తుంది. బలహీనవర్గాల మీద ప్రభుత్వం కక్ష కట్టింది అనడానికి ఇంతకన్నా ఉదాహరణ లేదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కుల వృత్తులకు, చేతి వృత్తులకు ఆధునిక పరికరాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆదరణ పథకం ప్రవేశపెట్టిందని అందరికి తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆదరణ పథకం రద్దు చేసి అంతకన్నా అద్భుతమైన పథకాన్ని అన్నౌన్స్ చేస్తామని చేశారు. ఆ రోజు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఈ పథకం పట్టణ ప్రాంతాలకేఅని రాజీవ్ అభ్యుదయ పథకం క్రింద రు.1300 కోట్లు ఖర్చు చేసి షుమారు 10 లక్షల మందికి 5 సంవత్సరాలు న్యాయం చేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్.బి.స్టేడియంలో ఒక ప్రోగ్రామ్‌లో అనౌన్స్ చేశారు. ఒకసారి ఆలోచించాలి. బలహీనవర్గాల శాసనసభ్యులు, మంత్రులు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్న బలహీనవర్గాలకు సంబంధించి ఆలోచించాలి. రు.1200 కోట్లతో 5 సంవత్సరాలు 10 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తామని ఒక పథకాన్ని అట్టహాసంగా మున్సిపల్ ఎన్నికల సమయంలో బలహీనవర్గాల ఓట్లు తీసుకోవాలని లబ్ధి పొందాలని ప్రవేశపెట్టారు. మంత్రిగారు సమాధానం చెబుతూ, 2005-06లో రు.5 కోట్లు ఖర్చు పెట్టారు. 2006-07లో రు.2.50 కోట్లు ఖర్చు పెట్టారు. 2007-08లో రు.10 కోట్లు అని మంత్రిగారు చెప్పారు. మొన్న 14.2.08న ప్రశ్న వేసినప్పుడు రాజీవ్ అభ్యుదయ యోజనకు రు.7.50 కోట్లుఅని చెప్పారు. అయితే 10 రోజుల్లో రు.2.50 కోట్లు రిలీజు చేశారో, లేదో తెలియదు. మొత్తం ఈ మూడు సంవత్సరాల్లో రు.17.50 కోట్లు ఖర్చు పెట్టి ఇంతవరకూ 32,000 మంది లబ్ధి చేకూర్చారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ వారు, మంత్రులు డబ్బా విపరీతంగా కొడుతున్నారు. మంత్రిగారు ఇందాక సమాధానం చెప్పారు. బలహీనవర్గాలవారిని మోసం చేస్తున్నారు. బలహీనవర్గాలవారు తెలుగుదేశం పార్టీవైపు ఉన్నారని వారిపై ముఖ్యమంత్రిగారు కక్ష కడుతున్నారు.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ఇది రాజకీయ ప్రసంగం అని అనసాగారు)

కనీసం ఇక్కడున్న వారయినా అడగాలి. నేను మాట్లాడేది రాజకీయ ప్రసంగంఅని కన్నా లక్ష్మీనారాయణగారు అంటున్నారు. నేను అడిగేదానికి వారిని సమాధానం చెప్పమనండి. నేను మాట్లాడేది రాజకీయ ఉపన్యాసమా? వారు ఇచ్చిన లెక్కలే చెబుతున్నాను. రు.1300 కోట్లు ఖర్చు పెడతామన్నారు. 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇంతవరకూ రు.17 కోట్లు ఖర్చు పెట్టి 4 సంవత్సరాలు అయింది, ఇది అర్బన్ ప్రాంతానికి సంబంధించింది. ఇంకా రూరల్ ప్రాంతాల్లో ఒక్క పైసా కూడా ఈ మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టలేదు. కనీసం ఈ సంవత్సరం అయినా ఎన్నికల సంవత్సరం కదా, బలహీనవర్గాలవారు గుర్తుకు వస్తారుఅని

అనుకున్నాము. కానీ చేతి వృత్తి, మొదలగు వృత్తులవారికి బడ్జట్‌లో చూపలేదు. కావున మంత్రిగారు స్వచ్ఛందంగా సమాధానం చెప్పాలి. ఇప్పటికయినా, బలహీనవర్గాల మంత్రిగారు కళ్లు తెరవాలి. ముఖ్యమంత్రిగారు బలహీనవర్గాలవారిపైన కక్ష కట్టి బి.సిలకు అన్యాయం చేస్తున్నారు. మంత్రిగారు అయినా కళ్లు తెరవాలని కోరుతున్నాను .

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్‌ః రు.7.5 కోట్లు రు.10 కోట్లకు ఎలా వచ్చిందని వారు అడిగారు. అది మూడవ క్వార్టర్‌లో వచ్చింది, నాలుగవ క్వార్టర్‌లో రిలీజ్ అయింది దానితో కలిపి రు.10 కోట్లు అయింది. పల్లె ప్రాంతాల్లో ఈ రాజీవ్ అభ్యుదయ స్కీమ్ సొసైటీ ఫర్ ఎవాల్యూషన్‌ని రూరల్ డెవలప్‌మెంట్ వారు చేపట్టారు. పట్టణ ప్రాంతంలో బి.సి. కార్పొరేషన్ చూపిస్తారు. ఇప్పటివరకూ ఈ పల్లె ప్రాంతంలో 2005-07 డిసెంబర్ వరకూ రు.1,407 కోట్లతో 6.90 లక్షల మంది బి.సిలకు రురల్ ఏరియాస్‌లో లబ్ధి చేకూర్చడం జరిగింది.

శ్రీ కె. అచ్చన్నాయుడుః రు.1,000 కోట్లతో అన్నది ఆ రోజుల్లో పెలుగు ప్రాజెక్ట్ క్రింద మేము ఖర్చు పెట్టింది చెబుతున్నారు. ఇంతవరకూ జిల్లాల్లో రూరల్ ప్రాంతాలకు ఇ.డి., బి.సి. కార్పొరేషన్ వ్యవస్థ ఉంది. అది కేవలం పోస్ట్ మ్యాన్‌లాగా లోన్స్ వసూలు చేయడం, జీతాలు ఇవ్వడం మొత్తం బిసి., కార్పొరేషన్ వ్యవస్థను కండెమ్న్ చేశారు. రోశయ్యగారు ఇక్కడ ఉన్నారు. మొన్ననే బడ్జట్ 1 లక్ష కోట్లు పెట్టారు. రు.1 లక్ష కోట్లు పెట్టి, 60 శాతం ఉన్న బలహీనవర్గాలకు కేటాయించింది రు.360 కోట్లు. ఈ ప్రశ్న చదివి జవాబు చదివితే వారికే తెలుస్తుంది. రు.1,300 కోట్లు ఖర్చు పెట్టి 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. కక్ష కట్టే కార్యక్రమం చేపట్టారు. పట్టణ ప్రాంతాలు తీసుకుంటే గ్రేటర్ హైదరాబాద్‌లో షుమారు 60 లక్షల జనాభా ఉన్నారు. రాజీవ్ అభ్యుదయ పథకం క్రింద 100 మందికి లోపు 90 మందికి కూడా ఈ పథకం క్రింద సహాయం చేయలేదు. 60 లక్షల మందికి ఎలా చేశారు? ఐదారు నెలల ముందు గుంటూరు, శ్రీకాకుళం, హైదరాబాదులలో ఒక్కరికీ ఇవ్వలేదు. దీనికి సమాధానం చెప్పకుండా గతంలో రూరల్ ఏరియాస్‌కి పెలుగు పథకం ద్వారా మేము ఖర్చు పెట్టిన డబ్బు లెక్క చెబుతున్నారంటే ఇంతకన్నా సిగ్గుచేటు లేదు. ఇప్పటికీ వడ్డీతోసహా ఇవ్వాలని కోరుతున్నాను. 2005-06లో రు.260 కోట్లు, 2006-07లో రు.260 కోట్లు, 2006-07లో రు.260కోట్లు ఈ మూడు సంవత్సరాలకు ఖర్చు పెడతామన్నారు. రో శయ్యగారు కలుగచేసుకొని మంత్రిగారితో మాట్లాడి ఈ మూడు సంవత్సరాలకూ సంబంధించింది చెప్పమనండి. మేము కొత్తగా అడగడం లేదు.

ఉ.10.30

సార్, ఏవైతే నిధులు ఈ మూడు సంవత్సరాల్లో ఖర్చు పెడతామన్నారో వాటిని ఈ సంవత్సరం ఖర్చు పెట్టాలి.ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఇక్కడే వున్నారు. కాబట్టి వారితో మాట్లాడి మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ఇది మేం కొత్తగా అడగడం లేదు. మీరు ఖర్చుచెడతామని గతంలో చెప్పిందే. సంవత్సరానికి రు. 260 కోట్ల చొప్పున ఖర్చు పెడతామని చెప్పారు. కాని ఒక్క సంవత్సరం కూడా ఖర్చు పెట్టలేదు. కాబట్టి ఈ బ్యాక్‌లాగ్ డబ్బంతా మీరు బలహీనవర్గాల వారి కోసం ఈ సంవత్సరంలో ఖర్చు పెడతామని మంత్రి గారు స్పష్టంగా సమాధానమివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ముఖేష్ గౌడ్‌ః అధ్యక్షా, ఈ స్కీమ్ క్రింద ఇచ్చే సబ్సిడీ ఎక్కువగా లేదనిఅర్బన్ ప్రాంతాలలోని ప్రజలు ఉత్సాహంగా ముందుకు రావడం లేదు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పినప్పుడు

వారు లబ్దిదారులు ఉత్సాహంగా ముందుకు రావడానికి ఎంత సబ్సిడీ ఇస్తే బాగుంటుందో తెలుసుకోవడానికి, ఆ మేరకు సిఫారసు చేయడానికి గాను ఈ అంశాన్ని పరిశీలించమని కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు తగ్గట్టుగా మేము వచ్చే సంవత్సరం నుంచి సబ్సిడీ రూపంలో తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తాము.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెంబర్ 9349 ..

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చనవర్‌లో వున్న లిమిటేషన్స్ గురించి మీకందరికీ తెలుసు. మీరు కావాలంటే ఈ రోజు జరిగే బడ్జెట్ వైండింగ్ అప్ స్పీచ్‌లో రెయిజ్ చేయండి. ఆ తరువాత బీసీ బడ్జెట్‌డిమాండ్లపై చర్చ జరిగినప్పుడు రెయిజ్ చేయండి.

శ్రీ కె.అచ్చన్నాయుడు: సార్, గత శాసన సభ సమావేశాలో ఈ మంత్రి గారే ఏమి చెప్పారంటే ముఖ్యమంత్రి గారిని కలిశాము. ఒక కేబినెట్ సబ్ కమిటీని వేశారు. దేశమంతా తిరిగి చూసిరండి. ఏది మంచి స్కీమ్ అయితే దానిని అమలు చేద్దామన్నారని ఈ మంత్రి గారే చెప్పారు. ఎప్పుడు చెప్పారంటే ఆరు మాసాల క్రితం చెప్పారు. మీరు దేశమంతా తిరిగారేమో, ఏదో ఒక మంచి స్కీమ్ ఎంపిక చేసుకొని ఈ బడ్జెట్‌లో అలాంటి స్కీమ్ పెడతారనుకున్నాము. ఇప్పుడేమో వచ్చే సంవత్సరం నుంచి అంటున్నారు. అంతవరకు మీరు వుంటారాండీ? అధ్యక్షా, ఇంతకంటే దారుణం మరొకటుండదు. ప్రాజెక్టులపై లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న మీరు 80 శాతం వున్న బలహీనవర్గాల ప్రజలకు ఈ నాలుగు సంవత్సరాల్లో మీరు కనీసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఇంతకంటే దారుణమేముంటుంది సార్? ఏవైతే గత నాలుగు సంవత్సరాల నుండి మీరు ఖర్చు పెడతామన్న డబ్బులను కనీసం ఈ సంవత్సరంలోనైనా ఖర్చు పెడతామని మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: అచ్చన్నాయుడు గారూ, మంత్రి గారు ఆల్‌రెడీ సమాధానమిచ్చారు. కేబినెట్ సబ్ కమిటీని వేశారు. ఆ కమిటీ సిఫార్సులను బట్టి వచ్చే సంవత్సరం నుంచి ఇంప్లిమెంట్ చేస్తామన్నారు. ఆ కేబినెట్ సబ్ కమిటి రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నామని చెప్పారు. The Government has said that they would implement it in the next year.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె.అచ్చన్నాయుడు: బలహీనవర్గాల వారంటే అంత నిర్లక్ష్యమా సార్ ఈ ప్రభుత్వానికి?.....

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, క్లారిఫికేషన్‌కు అవకాశమిచ్చారా లేక ప్రొటెస్ట్ తెలపడానికి అవకాశమిచ్చారా?

MR. SPEAKER: You know the rules pretty well. After 9.30 a.m., I will allow only single supplementary. You are the Leader of Opposition and I leave it to you.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః సార్, నేను మంత్రి గారిని ఒకటి, రెండు విషయాల గురించి మీద్వారా అడుగుతున్నాను. దానికి వారు సమాధానం చెబితే సరే. లేకపోతే మా ఆప్షన్స్ మాకున్నాయి. వాటినిఉపయోగించుకుంటాం. మంత్రి గారిచ్చిన సమాధాన పత్రంలో చూసినట్లయితే మొత్తం వచ్చిన టార్గెట్ యూనిట్స్ 20,818, అంటే మొత్తం 20,818 మందికివ్వాలని టార్గెట్ పెట్టుకున్నారు. అందుకోసం ఖర్చు పెట్టాలనుకున్నది రు. పది కోట్లు. అయితే మీకు ఎక్కువగా అప్లికేషన్స్ రాలేదు. దాని కారణం మీరంటే నమ్మకం లేదు కాబట్టి. మీకొచ్చిన అప్లికేషన్స్ 12,836. అయితే అందులో మంజూరైన యూనిట్ల సంఖ్య 4,816. గ్రౌండ్ అయినవి 539. ఇటీవలి కాలం వరకు మీరిచ్చిన డబ్బు రు. 14 లక్షల 93 వేలు. 50 శాతం జనాభా వున్న నాలుగు కోట్ల మందికి మీరిచ్చింది రు. 15 లక్షల లోపు మాత్రమే వుంది. కాని ఘనంగా ముఖ్యమంత్రి గారు ఇదే హౌస్‌లో చెప్పిందేమిటంటే రు. 1350 కోట్లతో పది లక్షల యూనిట్లు ఇస్తామని ఆరోజు ఒప్పుకున్నది వాస్తవం. అయితే రు. 1350 కోట్లుఎక్కడ ? పది లక్షల యూనిట్లు ఎక్కడ? ఈ రోజు మీరు చేసిన శాంక్షన్ 539 ఎక్కడ? మీరిచ్చిన రు. 15 లక్షలు ఎక్కడ? వీటన్నిటికీ ఏమాత్రమైనా పొంతన వుందా? ఈ రోజు క్వశ్చన్ అడిగితే తీరిగ్గా సమాధానం చెబుతున్నారు. భవిషత్తులో మళ్లీ ఒక కేబినెట్ సబ్ కమిటీ వేసి సబ్సిడీ ఎంతివ్వాలో నిర్ణయించి వచ్చే సంవత్సరం నుండి ఇస్తామంటున్నారు. ఆ వచ్చే సంవత్సరంలో ఎప్పుడో ఎవరికీ తెలియదు. ఎంత బాధ్యతారాహిత్యంగా చెప్పారంటే..... గ్రామీణ ప్రాంతాలలో బీసీ కార్పోరేషన్ ద్వారా ఇవ్వలేదని మంత్రి గారు చెప్పారు. బీసీ కార్పోరేషన్ ద్వారా కేవలం పట్టణ ప్రాంతాలలోనే ఇవ్వాలనేం లేదు. ఎక్కడైనా ఇవ్వొచ్చు. ముఖ్యంగా చేతివృత్తుల వారికి, కులవృత్తుల వారికి ఎక్కడున్నా బీసీ కార్పోరేషన్ ద్వారా ఇవ్వొచ్చు. ఈనాడు మేము అడిగిన ప్రశ్నకు వెలుగు క్రింద ఖర్చు పెట్టినవి రు. 1400 కోట్లు అయితే వాటిని కూడా తీసుకొచ్చి సమాధానం చెప్పారు. తెలుగుదేశం పార్టీ వున్నప్పుడే వెలుగు వచ్చింది. అందరి కోసం పెట్టిన వెలుగు అది. దానిని తీసుకొచ్చి అడ్డం పెట్టే పరిస్థితికొచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో బీసీ కార్పోరేషన్ ద్వారా ఎంత ఖర్చు పెట్టారు? పట్టణ ప్రాంతాలలో రు. 1350 కోట్లు ఖర్చు పెడతామని చెప్పి మీరు ఖర్చు పెట్టింది కేవలం రు. 15 లక్షలు. ఇది న్యాయమా? దీనికి సమాధానం చెప్పండి.

శ్రీ ఎమ్.ముకేష్ గౌడ్ఃఅధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో ఈ యూనిట్స్ మంజూరు చేయడానికి బ్యాంకులు ముందుకు రాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అందువల్ల ఆ యూనిట్లు మంజూరు చేయడంలో డిలే అయ్యింది. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి గారు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. వారికిసంబంధించిన యూనిట్లు టార్గెట్స్‌గా నిర్ణయించడం జరిగింది. కాబట్టి తప్పకుండా మిగిలిన వారందరికీ యూనిట్లు మంజూరు చేసేందుకు ఏర్పాట్లు చేస్తాము. అచ్చన్నాయుడు గారు వచ్చే సంవత్సరం వరకు నేను వుంటానో లేదో అన్నారు. వచ్చే సంవత్సరం కాదు. ఇంకో 20 ఏళ్ల దాకా నేనుంటాను. ఎక్కడికీపోను. కాని నువ్వుంటావో లేదో నాకు తెలియదు. తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు ఎంతో ఖర్చు పెట్టినట్లు చెబుతున్నారు. వారు అధికారంలో వుణ్ణొమ్మిది సంవత్సరాల కాలంలో వాళ్లు బీసీలకు రు. 1800 కోట్లు బడ్జెట్ కేటాయించారు. మేము అధికారంలో వున్న గత మూడు సంవత్సరాలలో బీసీలకు రు. 1600 కోట్లు కేటాయించి ఖర్చు పెట్టడం జరిగింది.

ఉ.10.40

ఈ సంవత్సరం క్రింద మేము పెట్టిన బడ్జెటు కలుపుకుంటే, ఇంకా ఆమోదం పొందలేదు గానీ, అది ఆమోదం పొందిన తర్వాత రూ. 2500 కోట్లకు వస్తుంది. దీన్ని బట్టి బిసి ల మీద చిత్తశుద్ధి ఎవరికి వుందో ప్రజలు గమనిస్తున్నారు, వారికే అర్థమవుతుంది.

MR. SPEAKER : చంద్రబాబు నాయుడుగారూ, మీరు మీ ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ చేస్తారా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అవును సార్ .

MR. SPEAKER : O.k. Chandrababu Naidu garu, please, register your protest.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈరోజు మంత్రిగారే చాలా స్పష్టంగా ఒప్పుకునే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ' ఆదరణ ' పథకాన్ని పేరు మార్చి మేము గొప్పగా చేస్తామని చెప్పి 'రాజీవ్ అభ్యుదయ యోజన ' అని పేరు పెట్టారు. అది కూడా మున్సిపల్ ఎన్నికల ముందు పెట్టారు. ఒకవేళ చిత్తశుద్ధి వుంటే అప్పుడు పెట్టినా ఫర్వాలేదు. అన్ని పథకాలకు కూడా రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు. రాజీవ్ గాంధీ గారి పేరు పెట్టినా కనీసం స్పందిస్తారని అనుకున్నాం . ఈరోజు మీ మోసపూరితమైన వాగ్దానం చాలా స్పష్టంగా అర్థమైంది. కేవలం ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారే తప్ప మీకు ఏమాత్రం బిసిల పట్ల చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టంగా అర్థం అయింది. రూ. 1350 కోట్లు ఖర్చు పెడతామని, పది లక్షల మంది లబ్ధిదారు లకు ఇస్తామన్నారు. ఇప్పటికి రూ. 17.50 కోట్లు రిలీజ్ చేశామని చాలా జాగ్రత్తగా స్టేటుమెంటు ఇచ్చారు, మంత్రిగారు చాలా తెలివిగా మాట్లాడుతున్నారు . మీరు రిలీజ్ చేసిన డబ్బులు రూ. 17.50 కోట్లు, మొత్తం యూనిట్లు 539, రూ. 14.93 లక్షలు ఖర్చు పెట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, వెస్ట్ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, రంగారెడ్డి, హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంన గర్, వరంగల్ ఇన్ని జిల్లాలలో మీరు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు, జీరో . మీరు ఈ జిల్లాలలో ఇప్పటి వరకు పెట్టింది జీరో . వెనుకబడిన వర్గాలకు మీరు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అలాగే బిసి కార్పోరే షన్ ద్వారా ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఇది చాలా దారుణం, చాలా క్లియర్‌గా స్పష్టంగా అర్థమవు తోంది. మేము ఇటీవల కాలంలో చాలావరకు పోరాడాం . హాస్టళ్లలో పిల్లలకు సరైన భోజనం పెట్టలేదు, హాస్ట ళ్లలో వసతులు లేవు, వెనుకడిన వర్గాల పిల్లలు రక్తాన్ని అమ్ముకుని పరీక్ష ఫీజులు కడుతున్న పరిస్థితి వచ్చింది. రూ. 15 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టి వెనుకబడిన తరగతుల వారిని మోసం చేశారు మీరు. చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారు ఎవరైతే వున్నారో వారికి మీరు అన్యాయం చేయడమే గాకుండా, ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కక్షగట్టి వెనుకబడిన తరగతుల వారిని అణగదొక్కుతున్నారు. వెనుకబడిన వర్గాలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. వీళ్లు ఎన్ని మాట్లాడినా సరే దీనికి సమాధానం చెప్పే ధైర్యం ఈ మంత్రికి గానీ, రోశయ్యగారికి గానీ, ముఖ్యమంత్రిగారికి గానీ ఉందా? అని అడుగుతున్నాను. ఎంతో దారుణంగా మోసం చేశారు. నాలుగు సంవత్సరాలలో ఖర్చు పెడతామని చెప్పింది రూ. 1350 కోట్లు, మీరు సంవత్సరానికి పెట్టింది రూ. 10 కోట్లు, ఖర్చు పెట్టింది రూ. 15 లక్షలు మాత్రమే. మంత్రిగారు చెబుతు న్నారు, బ్యాంకర్స్ కోఆపరేట్ చేయడం లేదు, నిన్న మొన్న వారిని పిలిచాం, ఇప్పుడు అడుగుతున్నాం, భవిష్య త్తులో ఇస్తాం, రేపు సంవత్సరం అంటున్నారు. మీరు అధికారంలో ఉండరంటేనే అంత కోపం వచ్చిందే – మీరు వుంటారు, మీరు నిండా నూరేళ్లు బతికి వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం, అయితే మంత్రిగా అధికారంలో మాత్రం ఒక్క క్షణం కూడా ఉండడానికి మీరు అర్హులు కాదు, ★★ * ఈ మాదిరిగా మాట్లా డడం, ఇంత అన్యాయంగా మాట్లాడడం చాలా దారుణం . దీనికి మేము తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

* Expunged as order by the Chair.

(టి.డి.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మిష్టర్ స్పీకర్ ః ఒక పార్టీ నిరసన వ్యక్తం చేస్తే , అన్ని పార్టీలు అదే మాదిరిగా నిరసన వ్యక్తం చేయాలని లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అదేం లేదు సార్, బిసి లకు సంబంధించి ....

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, తమరు నోటీసు చేసే వుంటారని అనుకుంటున్నాను . ప్రతిపక్షనాయకులు చాలా ఆగ్రహంతో మాట్లాడుతూ, మంత్రిగారిని ఉద్దేశించి ★★ అదేం పదం అధ్యక్షా? అందరమూ ఒక తల్లి కడుపులో పుట్టిన వాళ్లం కాదా? అంత పరిజ్ఞానం కలిగి, దేశ స్థాయిలో ..... నేను అనుకున్నాను, నిన్న ఆయన అక్కడేదో అరెస్ట్ అయ్యారంటే ఇంకా బహుశా జైలులోనే ఉంటారని అనుకున్నాను. ఒక మంత్రిని – నీవు వెనుకబడిన వర్గాలకు చెందిన వాడివి, నీవు ఆ వర్గాల క్షేమాన్ని చూడమంటే అర్థం ఉంది, కానీ ..... మనం మామూలుగా భాష వాడినప్పుడు అర్థం ఏమైనా కొంచెం నాగరికంగా వుండాలి. మీ అమ్మగారు ఉన్నారా అని అనడం వేరు, మరొక రకంగా మాట్లాడడం వేరు, ఆవిధంగా మాట్లాడితే ఎలా వుంటుంది? ఇంత శాసనసభలో ఇంత అనుభవం గల ప్రతిపక్ష నాయకులు అలా మాట్లాడుతూ వుంటే , ఆయనను అడిగి ఆ మాటను విత్‌డ్రా చేసుకోమనడం కాదు గానీ, దయచేసి మీరు సభా గౌరవాన్ని కాపాడడం కోసం ఆ ' పుట్టి ' అనే పదాన్ని రికార్డుల నుంచి తీసేయండి.

MR. SPEAKER : O.K., I will examine the records.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, వెనుకబడిన వర్గాలను కరివేపాకులా వాడుకుంటున్నారు. కూరలో కరివేపాకు వేస్తారు గానీ తినేటపుడు దాన్నెవరూ చూడరు. ఓట్ల సమయంలోనే వీరికి వెనుకబడిన వర్గాల వారు యాదికొస్తారు, ఓట్ల తర్వాత యాదికి రారు. ఒకసారి కేటాయింపులు చూస్తే చాలా దారుణంగా వున్నాయి. మొత్తం వెనుకబడిన కులాలకు పోయినసారి రూ. 532 కోట్లుంటే ఈసారి రూ. 832 కోట్లుంది. నేను ప్రొటెస్ట్ చేయకుండా ఉందామని అనుకున్నాను. కానీ 2007-08 సంవత్సరానికి రూ. 10 కోట్లు కేటాయించి రూ. 14.93 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దీనికి సబ్సిడీ లేదు. అధ్యక్షా, ఇది కేవలం ఒక మంత్రి మాత్రమే చేసే పని కాదు, ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, ప్రభుత్వమంతా ఆలోచించి చేయవలసిన పని . బిసి కార్పోరేషన్ నుంచి గత నాలుగు సంవత్సరాలకు పూర్వం గానీ, తర్వాత గానీ విడుదలైన అప్పులు చూస్తే సంఖ్య జీరో . అక్కడ పని చేసే వారి వేతనాలకు మాత్రమే నిధులు వస్తున్నాయి. అభ్యుదయ యోజన, మరొకటని రకరకాల పేర్లతో ఎంత మంది చెప్పినా, వెనుకబడిన వర్గాల వాళ్లు నాశనం అవుతున్నారు. 100 కి 52 మంది బిసి లు వున్నారు. అన్ని రకాలుగా అల్లాడుతున్నారు. ఓట్లు వేయించుకునేటపుడు నూటికి యాభై మంది బిసిలు గుర్తుకు వస్తారు, గానీ ఈ సంవత్సరం రోశయ్యగారు పైసలు ఇచ్చేది నూటికి నాలుగు శాతం మంది బిసిలకు మాత్రమే. రేపు మార్చి 19 నాడు పెద్ద ఎత్తున బిసిలు హైదరాబాదుకు తరలి వస్తున్నారు. అప్పుడైనా సప్లిమెంటరీ బడ్జెటు పెట్టండి. అన్ని రకాలుగా అన్యాయంగా వుంది, దీనికి సిపియం పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం .

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మార్చడం పరిపాటైపోయింది. ఇప్పుడు ప్రభుత్వం గతంలో వున్న పథకానికి పేరు మార్చి రాజీవ్ అభ్యుదయ యోజన అని బ్రహ్మాండమైన పేరు పెట్టింది. కేటాయింపులు చూస్తే మాత్రం దారుణంగా వున్నాయి. గత మూడున్నర సంవత్సరా

లలో రూ. 17.5 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. లబ్ధిదారులు 32504 అని చెప్పారు. బ్యాంకర్స్ ముందుకు రాని పరిస్థితిని మా రెవ్యూలో చాలా జిల్లాలలో చూశాం . చేతి వృత్తుల వారికి మార్జిన్ మనీ రిలీజ్ కా, బ్యాంకులు అప్పు ఇవ్వక సతమతమవుతున్న పరిస్థితి కనబడుతోంది. జనాభాలో సగం కంటె ఎక్కువ వున్న బిసిలకు చాలా అన్యాయం జరుగుతోంది. కేటాయింపులు పెంచవలసిన అవసరం వుంది. వెనుకబడిన తరగతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది కాబట్టి దానికి మా నిరసన వ్యక్తం చేస్తున్నాం .

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః సార్, ఈ ప్రభుత్వం ఏదైతే బిసి లకు సంబంధించి పథకాన్ని ప్రవేశ పెట్టిందో, అది చాలా మంచి పథకం . బిసి లలో ఎవరైతే చేతి వృత్తుల వారు, చిన్న చిన్న కులాల వారున్నారో వారందరికీ ఎక్కువ రాయితీలు కల్పించవలసిన అవసరం వుంది. బ్యాంకుల నుంచి బిసి లకు సహకారం అందడం లేదు. ప్రభుత్వం ఎంత చేసిన బ్యాంకర్స్ సహకరించకపోతే పేదలకు సహాయం దొరకదు. అందు కోసం గౌరవ ఫైనాన్స్ మినిష్టర్‌గారు చొరవ తీసుకుని బ్యాంకర్స్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, బ్యాంకర్స్ ముందుకు వచ్చేలా ప్రయత్నం చేయాలని, చిన్న చిన్న కులాల వారిని, చేతి వృత్తుల వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా విన్నవిస్తున్నాను.
ఉ. 10.50

శ్రీ యం. ముఖేష్: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, నన్ను, మీరు బి.సి కులంలో పుట్టారు, బి.సిల గురించి ఆలోచించడం లేదని మాట్లాడారు. వారు ఆ విధంగా మాట్లాడడం దురదృష్టకరం. నేను బి.సి కులంలో పుట్టినందుకు గర్వపడుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి సహకారంతో, తప్పకుండా బి.సిలకు న్యాయం చేస్తానని మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, బి.సి క్వశ్చన్ ఏదైనా వస్తే చాలు, తెలుగుదేశం పార్టీ సభ్యులు మొత్తం లేచి వెళ్లిపోతారు. ఇంతకు ముందు కూడా ఒక క్వశ్చన్ వచ్చింది. ఆ ఒక్క క్వశ్చన్‌తోనే మొత్తం సమయం అంతా అయిపోయింది. ఇంకా నయం, ఈ క్వశ్చన్ లాస్ట్‌లో ఉంది కాబట్టి సరిపోయింది. ముందు ఉండుంటే సమయం అంతా వృధా అయ్యేది. క్వశ్చన్ పై సలహాలిస్తే బాగుంటుంది. అంతేకాని, ఆరోపణలు చెయ్యడం మంచిది కాదు. వాళ్లు 9 సంవత్సరాలలో 1800 కోట్ల రూపాయలు బి.సిలకు వెచ్చించారు. మేము నాలుగు సంవత్సరాలలోనే 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేసాము. వచ్చే సవంత్సరం 2500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నామని చెప్పేసరికి వాళ్లకు ఎక్కడ లేని కోపం, ఆవేశం వచ్చాయి. ఎక్కడ మంచి మెసేజ్ ప్రజలకు వెళ్లిపోతుందోసనే భయం వాళ్లకు పట్టుకుంది.

అధ్యక్షా, డైట్ ఛార్జెస్ గురించి ప్రతిపక్షనాయకులు మాట్లాడారు. డైట్ ఛార్జెస్ 1999 లో ముప్పై శాతం వాళ్లు పెంచారు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 2004 సంవత్సరంలో ఒక సారి ఇరవై అయిదు శాతం, 2007 సంవత్సరంలో నలభై శాతం మొత్తం అరవై అయిదు శాతం పెంచారు. వాళ్లు మాత్రం 9 సంవత్సరాలలో ముప్పై శాతమే పెంచారు.

అధ్యక్షా, పింఛన్ల విషయానికి వస్తే, నలభై ఆరు లక్షల మందికి మంజూరు చేసాము. అందులో 22 లక్షల 72 వేల మంది బి.సిలకు ఇవ్వడం జరిగింది. అది 2007 డిసెంబర్ వరకే! అందరికీ కలిపి 307 కోట్ల రూపాయలు పెన్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ హౌసింగ్ ఫస్ట్ ఫేజ్‌కి సంబంధించి 16 లక్షల 78 వేల ఇళ్లు

2026 కోట్ల రూపాయలతో నిర్మించగా అందులో ఎనిమిది లక్షల పది వేల మంది పెనుకబడిన తరగతుల వారికి ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. దీని కోసం వారికి 978 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అర్బన్ హౌసింగ్‌కి సంబంధించి ఇందిరమ్మ ఫేజ్.1లో లక్షా ఎనభై అయిదు వేల ఇళ్లు నిర్మించగా, అందులో 95 వేల 472 ఇళ్లు పెనుకబడిన తరగతుల వారికి కేటాయించడం జరిగింది. ఈ ఇళ్లు 196 కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతోంది. ఇందిర క్రాంతి పథకం ద్వారా ముప్పై లక్షల మంది బి.సి మహిళలకు 4,250 కోట్ల రూపాయలతో లబ్ధి చేకూర్చాము. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా యాభై శాతం బి.సిలకు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో ఏ పొరపాటు జరిగినా మేమే బాధ్యులమని చెబుతున్నాను. బి.సి. మంత్రిగా పుట్టానని అన్నారు. స్కాలర్‌షిప్స్ విషయానికి వస్తే 2003-04 సంవత్సరంలో 77 లక్షల 23 వేల రూపాయలు, 2007-08 సంవత్సరంలో 2600 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్‌కి పెచ్చించాము. నేను బి.సి కులంలో పుట్టినందుకు మంచి చేసానో, చెడు చేసానో వాళ్లే చెప్పాలి. 2008-09 సంవత్సరానికి స్కాలర్‌షిప్స్ సాచురేషన్ పాయింట్‌కి తేవాలని,340 కోట్ల రూపాయలు కేటాయించడం, ముఖ్యమంత్రి గారి సహకారం వల్ల అని, ఆ పుట్టుక ద్వారానే అని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Question No.120(9349) is deemed to have been answered(అనుబంధము-1). Both the Short Notice Questions are deemed to have been answered (అనుబంధము-2).. Now, there is an announcement.

ప్రకటన

గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి

"I am to announce to the House that a working lunch has been arranged at 1.00 p.m. today for the Hon'ble Members in the inner lobby of Assembly Hall and for the press behind the Committee Room No.1 of the Assembly Buildings. All the Members and Press are requested to participate in the working lunch."

Now, Zero Hour.

జీరో అవర్

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగుడా): అధ్యక్షా, అంగన్ వాడీ వర్కర్స్ ఈరోజు " ఛలో అసెంబ్లీ " కార్యక్రమం పెట్టుకొని హైదరాబాద్‌కి సుమారు 30 వేల మంది దాకా వచ్చారు. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వాళ్ల సమస్యలను పరిష్కరించాలని ఇక్కడకు వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక లక్షా నలభై ఏడు వేల మంది అంగన్ వాడీ వర్కర్స్ పనిచేస్తున్నారు. 351 ప్రాజెక్ట్స్‌లలో 73,500 కేంద్రాలలో వీళ్లు పనిచేయడం జరుగుతోంది. 32 సంవత్సరాల నుండి వీళ్లు పనిచేస్తున్నారు. నిరు పేద కుటుంబాలలోని గర్భిణీ బాలికలకు, పిల్లలకు వీళ్లు పౌష్టికాహారం అందిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే కార్యక్రమాలలో పాల్గొని వీళ్లు సేవలు అందిస్తున్నారు. వీరి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ప్రభుత్వం వీరికి జీతాలు పెంచుతామని హామీ కూడా ఇచ్చింది. రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుండి ఇచ్చేదే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం వర్కర్‌కి పెయ్యి రూపాయలు, హెల్పర్‌కి అయిదు వందల్ల

రూపాయలు పెంచుతామని, ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంతవరకూ అమలు కాలేదు. దాని వల్ల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా కేంద్రప్రభుత్వం, వీళ్ల యొక్క సమస్యల పరిష్కారం నిమిత్తం 250 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 135 కోట్ల రూపాయలు కేటాయించాలని వారి రాష్ట్ర సంఘం అనేక సార్లు కేంద్రరాష్ట్రప్రభుత్వాలకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా, వర్కర్స్‌ని మూడవ తరగ ద ఉద్యోగులుగా, హెల్పర్స్‌ని నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. వీళ్లు చేసే పనులు చాలా ముఖ్యమైన పనులు. పేద పిల్లలకు, బీద కుటుంబాలకు సంబంధించిన మహిళలకు సేవలు అందిస్తున్నారు కాబట్టి ఈ వర్కర్స్‌ను ప్రభుత్వ రంగ శాఖ వర్కర్స్‌గా గుర్తించాలి. వీళ్లను ప్రైవేట్ రంగ సంస్థలకు, స్వచ్ఛంధ సంస్థలకు అప్పజెప్పకూడదు. దీనిని పటిష్టంగా నడిపించాలంటే, ప్రభుత్వ స్వాధీనంలోనే వీళ్ల జీతభత్యాలు పెంచి, బడ్జెట్‌లో కూడా అదనంగా వీరికి నిధులు కేటాయించి, సుప్రీంకోర్టు ఆదేశించిన ప్రకారం ఆవాస గ్రామాలలో కూడా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి, పరిపుష్టిచేసి, అభివృద్ధి పరిచినట్లయితే పేద ప్రజలకు ఉపయోగం కలుగుతుంది.
ఉ.11.00

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మిః అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులద్వారా నడపబడుతున్నాయి. ఇది కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాదు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో అంగ్‌వాడీ కేంద్రాల వ్యవస్థ ఉంది. ఈ కేంద్రాల ద్వారా అప్పుడే పుట్టినవారినుంచి ఆరు సంవత్సరాల వయసు పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు అదనంగా పౌష్టికాహారం అందించాలని, అలాగే ప్రీ–స్కూలు విద్య పిల్లలకు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన మంచి కార్యక్రమం. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రంలోని టీచర్‌కు వెయ్యి రూపాయలు, హెల్పర్‌కు 500 రూపాయలు చెల్లిస్తున్నది. కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, అంగ్‌వాడీ టీచర్లు, వర్కర్ల కోరికమేరు రెండు విడతలుగా కేంద్ర ప్రభుత్వం టీచర్లకు ఇస్తున్న వెయ్యి రూపాయలకు అదనంగా నాలుగు వందల రూపాయలు, వర్కర్లకు ఇస్తున్న అయిదు వందల రూపాయలకు అదనంగా రెండు వందల రూపాయలు రెండు సార్లు పెంచడం జరిగింది. వారి పనిభారాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరికొంత మొత్తం పెంచేందుకు ఆలోచిస్తుందని గౌరవసభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె.మోహనరావు(పాతపట్నం)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం భారీ నీటిపారుదల శాఖకు సంబంధించినది. కానీ ఇప్పుడు సభలో భారీ నీటిపారుదల మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా లేదు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి నదులకు వస్తున్న వరదలను నివారించేందుకు ఆనకట్టలు నిర్మించకపోవడంతో ప్రతి సంవత్సరం వంశధార నదికి ఇటు వెపు ఒక కిలోమీటరు, అటువైపు ఒక కిలోమీటరు నీటి ముంపువలన రైతులు చాలా నష్టపోతున్నారు. దీనిని నివారించడంకోసం పలుసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. అయితే, గత సంవత్సరం 320 కోట్ల రూపాయలతో ఆ రెండు నదులకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నామని, టెండర్లు పిలిచామని మంత్రిగారు చెప్పారు. కానీ, జరిగిన వాస్తవ విషయమేమంటే మొత్తం నదీ పరివాహక ప్రారంభం నుంచి సముద్రగర్భంలో కలిసేవరకు 2006వ సంవత్సరంలో జులై, ఆగస్టు మాసాల్లో వచ్చిన వరదల వల్ల వంశధార నది కుడివైపున ఉన్న కుడుమ నుంచి సముద్రంలో కలిసేవరకు చాలా నష్టం జరిగింది. నా నియోజకవర్గంలోని 12 గ్రామ పంచాయితీలు కూడా ముంపుకు గురవుతున్న వాటిలో ఉన్నాయి. వరదలు వచ్చినపుడు శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారు కూడా ఆ గ్రామాలను సందర్శించారు. 0/0 నుంచి 1/13 వరకు సుమారు పది గ్రామాలకు సంబంధించి ఫ్లడ్ బ్యాంక్ నిర్మించడానికి అంచనాలు తయారుచేయలేదు. ఈ విషయాన్ని మేం జిల్లా సమీక్షా సమావేశంలో

ప్రస్తావించిన సమయంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారు కూడా ఆ సమావేశంలో ఉన్నారు. వారు ఏమి చెప్పారంటే ఈ పనిని టెండర్లలో పొరపాటున పెట్టలేదు, వెంటనే తప్పనిసరిగా టెండర్లు పిలుస్తామని అవాస్తవాలు చెప్పడం జరిగింది. వరదకట్టలు నిర్మించకపోవడం వల్ల గ్రామాలకు గ్రామాలు కొట్టుకపోయిన పరిస్థితులు అక్కడ ఉంటే ఇంతవరకు ఆ కార్యక్రమాన్ని చేపట్టలేదు. టెండర్లు పిలిచామని అబద్ధాలు చెబుతున్నారు. కానీ ఇంతవరకు ఆ పని ప్రారంభం కాలేదు. 0/0 నుంచి 1/13వరకు టెండర్లు ఇంతవరకు పిలవలేదు. జిల్లా సమీక్షా సమావేశంలో అవాస్తవాలు చెప్పడం జరిగింది.

(మైక్ కట్ చేయబడింది).

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని భారీ నీటిపారుదల శాఖామంత్రిగారి దృష్టికి తీసుకవెళతాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, నేను కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన గురించి ప్రస్తావిస్తున్నాను. ఈ అంశానికి సంబంధించి నేను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుంచి పలు సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. ఆ ప్రాంత విద్యార్థులు, ప్రజలు, యువకులు, మేధావులు, యావన్మంది ప్రజలు కూడా డిగ్రీ కళాశాల గురించి ఆందోళన చేస్తున్నారు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినపుడు బహిరంగ సభలో వేలాది ప్రజల సమక్షంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకరావడం జరిగింది. ప్రభుత్వం ఈ మధ్య ప్రతి జిల్లాకు ఒక విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తున్నది. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో కూడా డిగ్రీ కళాశాలలు ఇస్తుంది. గత ఇరవై సంవత్సరాల నుంచి మా ప్రాంతంలో డిగ్రీ కళాశాల స్థాపనకు అనేక విజ్ఞప్తులు గత ప్రభుత్వాల కాలంనుంచి ఉన్నాయి. మా ప్రాంతం బాగా వెనకబడ్డ ప్రాంతం మరియు గిరిజన తాండాలు ఎక్కువగా ఉన్న ప్రాంతం. మా ప్రాంతంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ఫీజులు చెల్లించలేక చదువు మానివేస్తున్నారు. కావున ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, సానుభూతితో పరిశీలించి డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కావున ప్రభుత్వం వరాల జల్లు కురిపిస్తుంది కాబట్టి తప్పనిసరిగా హుస్నాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థాపించడానికి చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రజల పక్షాన మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని తప్పకుండా ఉన్నత విద్యాశాఖామంత్రిగారి దృష్టి తీసుకవెళతాను.

శ్రీ నారాయణరావు పాటిల్: అధ్యక్షా, మన రాష్ట్రంలోని బైంసా మార్కెట్ అతిపెద్ద నాల్గవ మార్కెట్. ఈ మార్కెట్ యార్డుద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు అమ్మకం పన్ను రూపేణా ఆదాయం వస్తుంది. తరచుగా బైంసా ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. అక్కడున్న అగ్నిమాపక కేంద్రంలో ఒక అగ్నిమాపక యంత్రం మాత్రమే ఉంది. అక్కడి అసోసియేషన్ వారు మరొక అగ్నిమాపక యంత్రానికి ఇరవై ఐదు శాతం కంట్రిబ్యూషన్ ఇస్తామని ముందుకు వచ్చారు. కావున ప్రభుత్వం మిగిలిన డెబ్భై శాతం మంజూరుచేసి అదనంగా ఇంకొక అగ్ని మాపక యంత్రం మంజూరు చేయాలని కోరుతున్నాను. బైంసాలో అగ్ని ప్రమాదం జరిగినపుడు ఆర్మూరు, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చేలోపు భారీ నష్టం జరుగుతున్నది. అగ్నిప్రమాదం జరిగినపుడు రెండు, మూడు రోజులు మార్కెట్

మూసివేస్తున్నారు. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తెచ్చినపుడు రెండు, మూడు రోజులు మార్కెట్ యార్డు మూసివేయడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మరొక అగ్నిమాపక యంత్రాన్ని మంజూరు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని గౌరవ హోంమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

محمد معظم خاں: اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ آندھرا پردیش میں جملہ 544 پولیس کانسٹیبلس کا، ہیڈ کانسٹیبلس کے پرموشن کے لئے انتخاب کیا گیا ہے۔ یہ 544 کانسٹیبلس ٹریننگ کے لئے آنتپور جارہے ہیں۔ ان 544 کانسٹیبلس میں سے 152 کانسٹیبلس اردو میڈیم سے تعلیم یافتہ ہیں۔ پچھلے پانچ سال سے یہ کانسٹیبلس ٹریننگ کے لئے آنتپور جارہے ہیں۔ ان کو اس ٹریننگ کے بعد امتحانات لکھائے جاتے ہیں۔ وہاں اس ٹریننگ میں صرف تلگو میں پڑھایا اور سمجھایا جاتا ہے۔ یہ جو 152 کانسٹیبلس ہیں، یہ لوگ نہ تلگو زبان سمجھ سک رہے ہیں، نہ وہ وہاں proper training لے سک رہیں ہیں۔ لہذا میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ امبر پیٹ میں جو پولیس اکاڈمی ہے، ان کانسٹیبلس کو یہاں اردو میں سمجھا کر ٹریننگ دی جاسکتی ہے۔ یہ 152 کانسٹیبلس پرموشن حاصل کرکے ہیڈ کانسٹیبلس بننا چاہ رہیں ہیں۔ یہ 1979 سے 1982 بیچ کے کانسٹیبلس ہیں اور پچھلے تیس سال کی سروس کے بعد آج ان کو پرموشن کے ذریعہ ہیڈ کانسٹیبلس بننے کا موقع مل رہا ہے۔ تو میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے گذارش کرنا چاہتا ہوں کہ ان 152 کانسٹیبلس کے لئے امبر پیٹ میں اردو زبان میں خاص طور پر ان کا ٹریننگ کیمپ منعقد کیا جائے اس لئے کہ یہ لوگ اردو زبان میں اچھی طرح سمجھ کر ٹریننگ میں پاس ہوسکتے ہیں۔ گذشتہ سال بھی اس سلسلہ میں خاص طور پر گذارش کرنے کے بعد ہی یہاں امبر پیٹ میں اردو زبان میں ٹریننگ کورس رکھا گیا تھا۔ یہ لوگ آنتپور میں نہ تلگو زبان سمجھ سکتے ہیں اور نہ تلگو میں امتحان لکھ سکتے ہیں، اس لئے کہ یہ اردو میڈیم سے تعلق رکھتے ہیں۔ تو میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ اردو میڈیم کے یہ جو 152 کانسٹیبلس ہیں، ان لوگوں کے لئے امبر پیٹ میں اردو زبان میں ٹریننگ کا انتظام کیا جائے۔

ఉ.11.10

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఈ విషయాన్ని హోం మినిస్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లి దాని మీద దృష్టి పెడతామని తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, నిన్న మేము గౌరవ ముఖ్యమంత్రి గారిని కలుసుకోవడం జరిగింది. మెడ్‌పల్లిలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మండల కేంద్రాలైన ఇబ్రహీంపట్నం, కైతలాపూర్, మల్లాపూర్, మేడ్‌పల్లి ఈ ప్రదేశాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పెట్టాలని కోరుతున్నాను. మా మిత్రులు శ్రీ చాడ

వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ప్రైవేట్ యూనివర్సిటీలు వస్తున్నాయి, ప్రైవేట్ కాలేజీలు వస్తున్నాయి, జిల్లాకో యూనివర్సిటీ వస్తున్నది కానీ మారుమూల ప్రాంతాల్లో కాలేజీలు రాకపోతే విద్యకు విఘాతం కలుగుతుంది, ముఖ్యంగా మహిళలు చదువుకుంటున్న ప్రాంతాల్లో కాలేజీలు లేకపోతే దూరం పోయి చదువుకోవడానికి వారికి చాలా కష్టమౌతుంది కనుక ఈ 5 జూనియర్ కాలేజీలు మండల కేంద్రాల్లో మరియు ఒక డిగ్రీ కాలేజీ పెట్టించాలని కోరుకుంటున్నాను, ఈ విషయాన్ని రెడ్యానాయక్ గారు నోట్ చేసుకొని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీమతి ఎన్.నీలావతి (గూటి) : అధ్యక్షా, వాల్మీకి కులానికి చెందిన నాకు ఈరోజు వాల్మీకుల గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఈరోజు వాల్మీకుల గురించి మాట్లాడటానికి అవకాశం రావడం వాల్మీకుల అదృష్టంగా భావిస్తున్నాను. వాల్మీకులు ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలకు మమ్మల్ని ఎస్టీ జాబితాలో చేర్చండి అని మొరపెట్టుకుంటున్నారు. గతంలో ఎస్టీలు గానే పరిగణించే వారు. కానీ కారణాలు తెలియదు గానీ కొన్ని ప్రాంతాలకు చెందిన వారిని మాత్రమే ఎస్టీలుగా పరిగణించి రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వారిని బీసీలుగా పరిగణించడం జరిగింది. ఆ రోజు నుంచి ప్రభుత్వాలకు ఎన్నో రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. వాల్మీకుల కులస్థులు ఎంతో మంది ప్రభుత్వాలను కలసి మేము నిరుపేదలము, గ్రామాలలోని పల్లెలకు చెందిన వాళ్లము, మా కులంలో ఎటువంటి అభివృద్ధి లేదు, చదువు పరంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో రకాలుగా వెనుకబడి ఉన్నామని ఎంత విన్నవించుకున్నప్పటికీ గత ప్రభుత్వాలు దీన్ని గుర్తించలేక పోయాయి.

ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన్ను కలసి కూడా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆయన కూడా మీకు న్యాయం చేస్తాము అన్నారు. కర్నాటక ప్రాంతంలో వాల్మీకుల కులస్థులను ఎస్టీలుగా గుర్తిస్తున్నారు, వారితో మీరు ఏ విధంగా సరిపోతారో, వారు మీరు ఒకటే అయితే తప్పకుండా మిమ్మల్ని ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ హెల్తు పరంగా గానీ, ఆచారాల పరంగా గానీ ఇక్కడి వాల్మీకులు, కర్నాటకలోని వాల్మీకులు ఏ విధంగానూ సరిపోరని రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టును ఆధారంగా చేసుకొని చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలోని గత ప్రభుత్వం కూడా కర్నాటకలోని వాల్మీకుల కులస్థులు మీరు ఒక్కటి కాదని మమ్మల్ని ఎస్టీ కులస్థుల్లో చేర్చకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో పాదయాత్రలు చేస్తున్న మన ముఖ్యమంత్రి గారికి వాల్మీకుల కులస్థులందరూ ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి గారు మీరు ఉన్న పరిస్థితులు మాకు బాగా తెలుసు, కాబట్టి మేము అధికారంలోకి వస్తే తప్పకుండా వాల్మీకి కులస్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దాని తరువాత కూడా మా కులస్థులందరూ కలసి ఆయన్ను కలవడం జరిగింది. ఆయన కూడా బీసీ కమీషనర్‌కి రాస్తామని చెప్పారు. బీసీ కమీషనర్ రిపోర్టు ఆధారంగానే మిమ్మల్ని ఎస్టీల్లో చేర్చడానికి ఆలోచిస్తామని చెప్పడం జరిగింది. కానీ వాల్మీకుల దురదృష్టవశాత్తూ ఇంత వరకు కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చలేదు. కాబట్టి నేను ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే గ్రామాలలోని పల్లెలలో ఉండే వాల్మీకి కులస్థులను, రాష్ట్రంలోని మెజారిటీ ఓట్లలో ఉన్నటువంటి వాల్మీక కులస్థుల పరిస్థతులు, స్థితిగతులు ఇక్కడ ఉన్న నా తోటి శాసనసభ్యులు అందరికీ తెలుసు, వాల్మీకి కులంలో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి శాసనసభ్యులంతా వాల్మీకి కులస్థులకు సపోర్ట్ చేసి వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అందరి సహకారం అందిస్తారని కోరుకుంటూ

తప్పకుండా మన ముఖ్యమంత్రి గారు వాల్మీకి కులస్థులను ఎస్టీల్లో చేర్పించే విషయంలో అనుకూలంగా స్పందిస్తారని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ.డి.ఎస్.రెడ్యానాయక్ : గౌరవ సభ్యురాలు చెప్పిన ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయం మీద అధ్యయనం చేయించి తగు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, అమరచింత నియోజక వర్గంలోని చిన్నచింతగుంట హెడ్‌క్వార్టర్‌లో పోలీస్ స్టేషన్ ఉంది కానీ బిల్డింగ్ లేదు. నేను రెండున్నర సంవత్సరాల క్రితం హోమ్ మినిస్టర్ గారిని కలిసి మాకు బిల్డింగ్ శాంక్షన్ చేయాలని అడిగితే, హోమ్ మినిస్టర్ గారు మాకు స్థలం ఇస్తే తప్పకుండా బిల్డింగ్ శాంక్షన్ చేస్తామన్నారు. వెంటనే మేము స్థలం కొని అప్పటి యస్పీగారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించడం కూడా జరిగింది. తరువాత హోమ్ మినిస్టర్ గారు బిల్డింగ్ శాంక్షన్ అయిందని అంటున్నారు, యస్పీగారు శాంక్షన్ లెటర్ రాలేదని అంటున్నారు. కాబట్టి శాంక్షన్ జరిగిందా? లేదా? శాంక్షన్ జరిగితే ఆ సమాచారం మాకు ఎక్కడి నుంచి వస్తుందని దయచేసి హోమ్ మినిస్టర్ గారు తెలియజేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, ఈ విషయాన్ని తప్పక గౌరవ సభ్యురాలికి తెలియజేస్తాము.

అర్జీ సమర్పణ

MR. SPEAKER: Now, let us take up petitions. Yes, Kishan Reddy garu please forward your petition. బ్రీఫ్ మెన్షన్ ఇవ్వండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, హిమోఫీలియాకు సంబంధించి మన శాసనసభలోని 30 మంది సభ్యులు ముఖ్యమంత్రి గారికి లెటర్ వ్రాసారు. 922 మంది పేషెంట్లు ఈ జబ్బుతో బాధపడుతున్నారు. దీనిని ఆరోగ్యశ్రీ లో చేర్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER : Please forward your petition.

(Sri G.Kishan Reddy, Hon'ble Member forwarded his petition.)

Now tea break for 10 minutes.

(Then the House adjourned at 11.18 a.m. for Tea Break)

టీ విరామానంతరం సభ తిరిగి ఉ. 11.35 నిమిషాలకు ప్రారంభమయ్యింది.
(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

(సభ ప్రారంభం అయిన వెంటనే ' అమ్మా మీ చల్లని చూపు మాపై వుండాలి ' అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అనసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు చల్లగా వుంటే, ఆటోమేటిక్‌గా ఛైర్ కూడా చల్లగా వుంటుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మేడమ్, హోం మినిస్టరు గారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టరు గారిని రానివ్వండి, కౌన్సిల్‌కు వెళ్లినట్లున్నారు.

(స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు, ఎప్పుడు వస్తారు అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అనసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మరి రావద్దండీ, మినిస్టరు గారు కౌన్సిల్‌లో వున్నట్లున్నారు, వస్తే ఇప్పిస్తాను కూర్చోండి. బడ్జెట్ పై ప్రసంగము గఫూర్ గారు..... మరి ఈ రోజే రిప్లై కూడా వుంటుంది, సభ్యులందరూ కూడా సహకరించి .....

శ్రీ పి. కేశవ్ : మాట తప్పిన ప్రభుత్వం అమ్మా ఇది, మాట మీద నిలబడే గవర్నమెంట్ కాదు ఇది.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : మేడమ్, ఇందాక రోశయ్య గారు ఏమన్నారంటే, హోం మినిస్టరు గారు బయటకు వెళ్లారు, ఆయన హౌస్‌కు రావడంతోనే స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని అన్నారు. ఆయన హౌస్‌కు రావడంతోనే ఎప్పుడు వస్తే అప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. రాగానే ఇస్తారు, అంతే తప్ప మీరు, ఆయన హౌస్‌లో లేకుండా స్టేట్‌మెంట్ చేయమని చెప్పడం కరెక్ట్ కాదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాకపోతే పిలిపించేదానికి ప్రయత్నిస్తాము, కూర్చోండి. గఫూర్ గారు... బడ్జెట్‌పై ప్రసంగము.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అర్జంటుగా పిలిపించండి అమ్మా.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అంటే మీరేమిటి ఆర్డరా?

శ్రీ కె. అచ్చన్నాయుడు : లేదమ్మా, రిక్వెస్ట్ అమ్మా.?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రిక్వెస్ట్ అయితే ట్రై.ఓ. గఫూర్ గారు...

శ్రీ కె. అచ్చన్నాయుడు : అమ్మా, హోం మినిస్టరు గారు ఏ హౌస్‌లో వున్నారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : కౌన్సిల్‌లో వున్నారని మంత్రిగారు చెప్పారు కదండీ.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : మేడమ్, బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం నాకు కలిగించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మినిస్టరు గారు ఏ హౌస్‌లో వున్నారో తెలియడం లేదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ హౌస్‌లో వున్నారండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అక్కడ కౌన్సిల్ అడ్జార్న్ అయిపోయింది అమ్మా.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అడ్జార్న్ అయిపోతే అక్కడ నుంచి రావద్దా? కొంత సమయం పడుతుంది లెండి. గఫూర్ గారు మీరు మాట్లాడండి.

2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

(ఆరవ (ఆఖరి) రోజు)

శ్రీ ఎం.ఎ. గఫూర్ : గౌరవ ఆర్థిక మంత్రి గారు ఒక లక్షా ఐదు వందల డెబ్భై కోట్ల రూపాయలతో....

(కాంగ్రెసు సభ్యుల నుంచి అభ్యంతరాలు)

436 కోట్ల రూపాయలు. లెక్కల్లో 570 అని కూడా వుంది సార్ ఒకచోట (కాంగ్రెసు సభ్యులను ఉద్దేశించి). రు. 1,00,436 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బహుశా ఇంత భారీస్థాయి బడ్జెట్ ఏ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి వుండరు. ఆ క్రెడిబ్ మాకే వుందని, ఎటూ ఎన్నికల వాతావరణం ఏర్పడుతోంది కాబట్టి, ఈ ఎన్నికల సందర్భంగా అదొక క్రెడిట్‌గా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా. మంచిదే, ఎందుకంటే బడ్జెట్ సైజు కనపడుతోంది కాబట్టి, క్రెడిట్ తీసుకోవచ్చు వాళ్లు. మరి అది యాధృచ్చికమో లేకపోతే ఆ ఘటనలు అట్లా జరిగినాయేమో గాని, గౌరవ ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపిన మీదట, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. అంటే ఈ బడ్జెట్ ప్రసంగము, ముఖ్యమంత్రి గారి యొక్క ఉపన్యాసము, ఇవి రెండూ కూడా ప్రభుత్వం యొక్క సిద్ధాంతాన్ని, ప్రభుత్వం అవలంభిస్తున్న ఆర్థిక విధానాల విజయం పట్ల గాని, ఒక ధీమాతో, ఎంఫటిక్‌గా ఇది మా క్రెడిట్ అనేటువంటిది ఈ ఉపన్యాసంలో వచ్చింది. కాబట్టి, ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేనటువంటి పద్ధతిలో మేము బడ్జెట్ ప్రవేశపెట్టాము, మా విధానాలు చాలా విజయవంతమైనాయని ఒక క్రెడిట్ తీసుకునేటువంటి ప్రయత్నం వారు చేస్తున్నారు. కానీ నేను చెప్పేదేమంటే మీ యొక్క క్లెయిమ్స్ ఏవైతే వున్నాయో, మీరు ఏదైతే విజయాన్ని ప్రజల ముందు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారో, దానికి పునాది పెద్దగా లేదు. పునాది లేనటువంటి ఇంటిని మీరు నిర్మించదలుచుకున్నారు, మీ పునాదులు బలహీనంగా వున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఎందుకంటే రోశయ్య గారి బడ్జెట్, ఆ ఫిగర్సు, ఆ అంకెలు అవన్నీ ఏ.సి. థియేటర్‌లో 70 ఎం.ఎం. స్క్రీన్‌పై

ఈస్ట్‌మన్ కలర్‌లో పిక్చర్ చూపించినట్లుగా చూపించారు. కానీ సినిమా థియేటర్ నుంచి బయటకు వచ్చిన తరువాత వాస్తవ లోకంలో మనం వుంటాము. కాబట్టి, ఈ బడ్జెట్ యొక్క లోటుపాట్లను మనం ఆలోచిస్తే, ఇది ప్రజలకు వ్యతిరేకమైనది, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ వుంది, హ్యూమన్ డెవలప్‌మెంట్ ప్యారామీటర్లు ఏవైతే అనుకుంటామో మనం వాటన్నింటిని ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా, ధనవంతులను మరింత ధనవంతులను చేయడానికి, కార్పోరేట్ సంస్థలను మరింతగా పెంపొందించడానికి, ప్రైవేట్ హాస్పటల్స్ మరింత వందల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి
ఉ.11.40

ఎక్కడా లేనంత జి.ఎస్.డి.పి ఆంధ్రరాష్ట్రంలో పెరుగుతోందని ఫాల్స్ క్లెమ్ చేశారు. నేను ఎకనమిక్ సర్వే లో ఉండే కొన్ని ఫిగర్స్ చెబుతున్నాను – 2003–04 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ యొక్క గ్రోత్ రేటు స్థిర ధరలలో లెక్క వేసుకుంటే 9.27 శాతం ఉంది. అదే కాలంలో ఇండియాలో 3.54 శాతం ఉంది. ఆనాడే ఇండియాలోని యావరేజ్ గ్రోత్ రేటు కంటే కూడా ఆంధ్రప్రదేశ్‌లోని యావరేజ్ గ్రోత్ రేటు చాలా ఎక్కువగా ఉంది. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు భ్రమలలో తేలిపోయారు. ఈ రాష్ట్రంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం కాబట్టి ఎలక్షన్లకు పోదామనుకున్నారు. కానీ ఎలక్షన్ రిజల్ట్స్ ఏమయినాయో అందరికీ తెలుసు. ఇప్పుడు మీరు కూడా అదే భ్రమలలో పోతున్నారు. 2004–05 సంవత్సరంలో ఫిగర్స్ చూస్తే ఆల్ ఇండియా యావరేజ్ గ్రోత్ రేటు 7.45ఉంటే ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేటు 6.96 మాత్రమే. 2005–06 లో ఆల్ ఇండియా యావరేజ్ గ్రోత్ రేటు 9.4 ఉంటే మనది 8.7 మాత్రమే. అలాగే 2006–07 వ సంవత్సరానికి సంబంధించి కూడా ఆల్ ఇండియా యావరేజ్ గ్రోత్ రేటు 9.67 ఉంటే ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేటు 8.8 ఉన్నది. ఈ సంవత్సరానికి సంబంధించి మాత్రమే ఆల్ ఇండియా యావరేజ్ గ్రోత్ రేటు 8.7 ఉంటే ఇక్కడ 10.3 ఉన్నది. ఈ 5 సంవత్సరాలలో తీసుకుంటే ఒక్క సంవత్సరం మాత్రమే ఆల్ ఇండియా యావరేజ్ గ్రోత్ రేటు కంటే ఆంధ్రప్రదేశ్ 1.64 శాతం ఎక్కువ ఉంది. అది చూపించి మీ పరిపాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతోంది అంటే ఎలాగండీ? Director of Economics and Statistics of respective State Governments and for all India, Central Statistical Organisations వాళ్లు ఇచ్చిన ఫిగర్స్ ఉన్నాయి. ఇలాంటి గ్రోత్ రేట్సు మాయాజాలం చూస్తే మీ భ్రమలు తొలగిపోతాయి. బీహార్‌లో చూస్తే ఒక సంవత్సరం 16 శాతం గ్రోత్ రేటు వచ్చింది. కానీ మరసటి రోజే –4 కు వచ్చింది. జార్ఖండ్ చూస్తే ఒక సంవత్సరం 26.9 వచ్చింది. కానీ మరుసటి సంవత్సరం 6.7 అయింది. చత్తీస్‌ఘడ్ వరుసగా 16 శాతం, 8.7 శాతం 12.3 శాతం వచ్చింది. మీ లెక్క ప్రకారం చత్తీస్‌ఘడ్ లో స్వర్గం వచ్చి ఉండాలి , జార్ఖండ్ చాలా ముందుకు పోయి ఉండాలి, బీహార్ బ్రహ్మాండంగా అభివృద్ధి చెంది ఉండాలి. కానీ వాస్తవం ఏం చెబుతోంది ఆ రాష్ట్రాలన్నీ మనకంటే వెనకబడి ఉన్నాయి. మీరు ఒక్క సంవత్సరం ఆల్ ఇండియా గ్రోత్ రేట్లు కంటే కొంచెం ఎక్కువగా జి.ఎస్.డి.పి. పెరిగినంత మాత్రాన ఈ రాష్ట్రం బ్రహ్మాండంగా డెవలప్ అయింది అని చెప్పడం మాత్రం సరైనది కాదు. మీరు భూమి మీద ఆలోచిస్తే ఇదే గ్రోత్ రేటు ఇంకొక 5 సంవత్సరాలు కంటిన్యూ అయితే ఆ రోజు మీరు క్లెయిమ్ చేసుకోడానికి వీలుంటుంది తప్ప మీరేదో ఈ ఒక్క సంవత్సరం 10.37 వచ్చింది కాబట్టి మా క్రెడిట్ రేటు బ్రహ్మాండంగా పెరిగిందని చెప్పకోవడం మీరు చంకగుద్దుకున్నట్లపుతుంది తప్ప ఫాక్ట్స్ కాదని చెబుతున్నాను. మాడమ్. గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఒక రిప్రజంటేషన్ తీసుకొని పోయినప్పుడు ఆయనొక ఉదాహరణ చెప్పారు. అదేమంటే మా వూళ్లో ఒకాయన –రెడ్డి గారికి నాకు కలిపి 100 ఎకరాల భూమి సేద్యమునకు ఉందన్నారు. 100 ఎకరాలు సేద్యమునకు ఉందన్న మాట వాస్తవమే కానీ ఇతనికి ఉంది ఒక గుడ్డి దున్నపోతు అన్నారు. అంటే ఒక గుడ్డి దున్నపోతు ఉన్నవాడు పర్ కాపిటల్ చూసుకుంటే 50 ఎకరాల

భూమి ఉన్నట్లే. ఇప్పుడు ఈ దేశంలోకెల్ల బ్రహ్మాండమైన కోటీశ్వరులు అనిల్ అంబానీ, ముఖేష్ అంబానీ. ఇప్పుడు ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ, వాళ్ల ఇద్దరు డ్రైవర్లను మొత్తం నలుగురినీ కలిపి లెక్కవేసుకుంటే చాలా పెద్ద పర్ కాపిటల్ ఇన్‌కమ్ వచ్చేస్తుంది. కాపిటల్ ఇన్‌కమ్ మన రాష్ట్రం యొక్క సాధారణ మానవుని తలసరి జీవన ప్రమాణాన్ని రిఫ్లెక్ట్ చెయ్యదు. జి.యస్.డి.పి బై పాపులేషన్ లెక్కలో చూసుకుంటే తలసరి ఆదాయం బ్రహ్మాండంగా పెరిగిన వర్గాలున్నాయి. కాదనడంలేదు. కానీ పేదవర్గాల మాటేమిటి? ఈ రోజు ఆర్థిక మంత్రిగారు రోడ్డు మీద చూసినట్లైతే పేదరికం ఎలా ఉందో తెలుస్తుంది. ఆంధ్రరాష్ట్రంలో కూటికోసం అడుక్కుతినే చిన్న పిల్లలు ఉన్నారు. ఈ వాస్తవాలను విస్మరించి మీరు ఊహా లోకంలో విహరిస్తున్నారు. ఎకనమిక్ సర్వేలో భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోల్చి చూసినప్పుడు గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తగ్గుతోందని చెప్పారు. ఎకనమిక్ సర్వేలో చెప్పారు కాబట్టి నేనేమీ కౌంటర్ వెయ్యడంలేదు. కానీ వాస్తవ జీవిత అనుభవం ఏం చెబుతోందంటే మీరు కేవలం సబ్సిడీ బియ్యం ఇచ్చినంత మాత్రాన, ఇందిరమ్మ పథకం క్రింద పెన్షన్లు ఇచ్చినంత మాత్రాన పేదరికం తగ్గుతోందంటే కొంచెం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ కూడా గ్రామీణ ప్రాంతాలలో దళితులు, పేదలు పొట్ట చేత పట్టుకొని వలస పోతున్నారు. రూరల్ పావర్టీకి సంబంధించినంతవరకు కొంచెం లోతుగా ఆలోచించవలసినటువంటి అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఉపేక్షాభావంతో ఉంటే పేదలకు అన్యాయం జరుగుతుంది. అర్బన్ పావర్టీని ఆల్ ఇండియా లెక్కలతో పోల్చుకుని చూసినట్లైతే మన రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నది. మరి అర్బన్ ఎరాడికేషన్‌కు సంబంధించి మీ దగ్గర ప్రోగ్రామే లేదు. మీ బడ్జెట్‌లో ఆ పథకం లేదు. How to eradicate urban poverty. ఇప్పుడు మనకు సంపద పెరుగుతోంది. సంపద పెరిగినప్పుడు దాన్ని పేదలకు అందుబాటులోనికి తీసుకురావడానికి, పేదలకు పంపకం చెయ్యడానికి ఏమైనా పథకాలు మీ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారా అంటే అదేమీ లేదు. ఎంత సేపూ సర్వరోగ నివారిణిగా ఏమంటున్నారంటే బియ్యం ఇస్తున్నాం కదా బియ్యం తిని బతకండి, రు.200 రూపాయలు పెన్షన్ ఇస్తున్నాం కదా అంటున్నారు. 200 రూపాయలతో సగటు మానవుడు సుఖంగా బ్రతకగలడు అని ఊహిస్తే మనం ఏం చెప్పగలము అధ్యక్షా. ఈ రోజు ఉన్నటువంటి ధరలతో చూస్తే మీరు ఇచ్చే 200 రూపాయలు ఏమూలకీ సరిపోదు సార్. మీరిచ్చే బియ్యము, ఈ పెన్షన్లు కాదు, ఇంకొంచెం లోతుగా ఆలోచించాలి. ఇదే సమయంలో గౌరవ ఆర్థిక ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారు. మాకు చాలా సంతోషం , దాన్ని మేము బలపరుస్తున్నాం . కానీ తమరు 2005-06 సంవత్సరాలకు సంబంధించి సి.ఏ.జి. రిపోర్టు లో 36వ పేజీ ఒకసారి చూడండి. దాంట్లో చాలా స్పష్టంగా చెప్పారు ఏమంటే కుటుంబ సభ్యుల సంఖ్యతో నిమిత్తం లేకుండా భారత ప్రభుత్వం బి.పి.ఎల్ కుటుంబానికి 35 కేజీల బియ్యాన్ని విడుదల చేస్తుంది. ఐతే రాష్ట్ర ప్రభుత్వం సగటున తలకు 4 కేజీలచొప్పున గరిష్టంగా 20 కేజీలు విడుదల చేసింది. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అతి బీద వారికి పి.డి.ఎస్ ద్వారా చౌక ధరలకు అందుబాటులో ఉంచి వారికి ఆహార ధాన్యాలను అందుబాటులో ఉంచి వారి ఆహారభద్రతకు హామీ ఇవ్వడం ఈ పథకం యొక్క లక్ష్యం . భారత ప్రభుత్వం జారీ చేసే ఆదేశాల ప్రకారం కుటుంబానికి నెలకి 25 కిలోలు జారీ చెయ్యాలి. నేను చెప్పేదేమంటే రెండు రూపాయలకి కిలో బియ్యం ఇస్తున్నారు. ఎన్ని కేజీలు ఇస్తారు? మాగ్జిమమ్ 16 లేక 20 కేజీలు. ధరలు ఎలా పెరుగుతున్నాయి? ఈ ధరలతో పాటుగా 15,20 కేజీల బియ్యం ఇస్తే మిగతావి ఎలా కొనుక్కోవాలి? కాబట్టి నేను కోరేదేమంటే మీరు 35 కేజీలు ఇవ్వండి. ఆవిధంగా పేదవానికి సబ్సిడీ చేరుతుంది. పేదవాడు బయట బియ్యం కొనుక్కోకుండా సరిపోతుంది. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమంటే పేదవానికి ఉత్పత్తి సాధనాలలో భాగం ఇవ్వదల్చుకున్నారా? లేదా? మేము చాలా కాలం క్రిందట ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినదేమంటే అయ్యా, మీరు ఈ రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను పంచారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మాగాణి సమారాధన అనే పేరుతో ఎన్.టి.

రామారావుగారు పంచారు. అయితే ఈ భూములన్నీ అన్యాక్రాంతమయి ఉన్నాయి, ఈ భూములను స్వాధీనం చేసుకోండి, భూ సంస్కర ణలను అమలు చెయ్యండి. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకొని రెండేసి ఎకరాలు ఒక్కో పేదకుటుంబానికి గనక ఇచ్చినట్లైతే గ్రామీణ ప్రాంతాలన్నీ కూడా బాగుపడతాయి. మీకొక్క పైసా కూడా ఖర్చు కాదు. మీ బడ్జెట్ నుండి కేటాయించవలసిన పని కూడా లేదు అని ఆరోజు ఉభయ కమ్యూనిష్టు పార్టీలడిగినప్పుడు కోనేరు రంగారావు కమిటీ వేశారు. ఆ కమిటీ రికమెండ్ చేసిన వాటిని ఆమోదిస్తామని ప్రభుత్వం చెప్పి, ఆ మేరకు జి.వోలను కూడా ఇచ్చారు. అన్నీ పేపర్లలో ఇస్తారు తప్ప ప్రాక్టికల్‌గా భూమిని మాత్రం ఇవ్వడంలేదు అధ్యక్షా. మొన్న ఇదే హౌస్‌లో రెవెన్యూ శాఖా మంత్రిగారు 6 లక్షల ఎకరాలను రెగ్యులరైజ్ చేశామని చెప్పారు. నేను గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ఆరోజు జరిగిన చర్చకు వారే సాక్షి, గౌరవ ముఖ్యమంత్రిగారు మేము జల యజ్ఞమే కాదు భూ యజ్ఞం కూడా చేస్తామని చెప్పారు. భూ యజ్ఞం ద్వారా లక్షలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. నేనీ రోజున ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సంవత్సరం ఐపోయింది భూ యజ్ఞమా, భూ స్వాహా యజ్ఞమా? నిజంగా మీరు భూ యజ్ఞమే చేసినట్లైతే గ్రామీణ ప్రాంణాలలో పేద ప్రజలు బాగుపడి ఉండేవాళ్లు, వాళ్ల కుటుంబాలలో వెలుగు వచ్చి ఉండేది. మీకు భూమి పంచడం ఇష్టం లేదు. రెగ్యులరైజేషన్ కు, ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ కూ చాలా తేడా ఉంది. లక్షల ఎకరాల భూమి భూస్వాముల చేతుల్లోకి పోయింది, భూములు అన్యాక్రాంతమైనాయి. పి.ఒ.టి చట్టం అమలు చేసే విషయంలో ప్రభుత్వం విఫలమయినది. ఈ అన్యాక్రాంత భూములను స్వాధీనం చేసుకోవడం ఇప్పుడు ఉన్న రెవెన్యూ యంత్రాంగం వల్ల కాదు, దీనికి వేరే యంత్రాంగం కావాలి అని కోనేరు రంగారావు కమిటీ సిఫారసు చేసింది. కమ్యూనిష్టుపార్టీ వాళ్లం డిమాండ్ చేశాము అప్పుడు మీరు అంగీకరించారు, కానీ సంవత్సర కాలంలో మీరు భూములను ఏవిధంగానూ స్వాధీనం చేసుకోలేదంటే మీకు భూస్వాములనుండి భూమిని స్వాధీనం చేసుకోవడం ఇష్టం లేదు. ఈ ప్రభుత్వానికి భూయజ్ఞం పట్ల చిత్తశుద్ధి లేదు. ఈ ప్రభుత్వం పేదలకు భూమిని ఇవ్వకుండా మీకు బియ్యమిస్తాము, పెన్షను ఇస్తాము అని చెబుతోంది తప్ప మీకు భూమి ఇస్తాం పంటలు పండించుకోండి, మీ సొంత కాళ్ల మీద మీరు నిలబడండి అనడానికి మీకు ఇష్టం లేదు, మీకు మనసు రావడం లేదు.

ఉ. 11.50

నేను ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను – మీరు ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్తు బకాయిలను రద్దు చేశారు, చాలా మంచిపని చేశారు కానీ, భూమి లేని పేదలకు దాని వల్ల ఏమి ప్రయోజనం చేకూరింది? ఈ భూమిలేని పేదవారికి ఏమి సబ్సిడీ ఇచ్చినట్లు? గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు లక్ష కోట్లతో మేము జలయజ్ఞం చేస్తాం అని, కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తాం అని– మంచిదే. భూమిలేని వారి కోసం మీరు లక్ష కోట్లు ఖర్చు పెడితేనేమి? పదిలక్షలకోట్లు ఖర్చు పెడితేనేమి? పి.ఒ.టి చట్టం ప్రకారం 40, 50 లక్షల ఎకరాలు భూమి లేని పేదలకు భూమి ఇచ్చి, నీళ్లు ఇస్తే అది ఉపయోగంగా ఉంటుంది. అలా కాకుండా పేదవారు మాత్రం అడుక్కుతింటూ ఉండాలి, భూస్వాములు మాత్రం రాజ్యమేలుతూ ఉండాలి. ఇటువంటి ప్రభుత్వ విధానం చాలా అన్యాయం, ప్రజావ్యతిరేకమని నేను చెప్పదలుచుకున్నాను. పశ్చిమ బెంగాల్ యొక్క భూ విస్తీర్ణము 88,752 చ. కి.మీ. మన రాష్ట్రం యొక్క భూ విస్తీర్ణం 2,75,045 చ.కి.మీ. మన రాష్ట్రం కంటే పశ్చిమ బెంగాల్ 3.6 రెట్లు చిన్నది. తక్కువ విస్తీర్ణం ఎక్కువ జనాభా. ఆ రాష్ట్రంలో లాండ్ సీలింగ్ యాక్టుకింద భూస్వాములనుండి భూమిని స్వాధీనం చేసుకొని 10,48,000 ఎకరాలు పేదలకు పంపకం చేశారు. కానీ మీరు అదే యాక్టు కింద పంపకం చేసింది 5,81,000 ఎకరాలు.

మేడమ్ స్పీకర్ ః టైమ్ చూసుకుంటూ చెప్పండి.

శ్రీ ఎమ్. అబ్దుల్ గఫూర్ ః పేదవాళ్ల భూమి గురించి మాట్లాడుతున్నాను మేడమ్.

మేడమ్ స్పీకర్ ః చెప్పండి వద్దనడం లేదు గానీ టైమ్ ఫాలో అవుతూ చెప్పండి.

శ్రీ ఎమ్. అబ్దుల్ గఫూర్ ః నేను మనవి చేసేదేమంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చిన్న రాష్ట్రంలో కూడా ఎంత భూమిని పంచవచ్చో అర్థమవుతుంది. సుమారు 49 లక్షల ఎకరాలు అసైన్డ్ చేశారు. నేను సవాల్ చేస్తున్నాను నిష్పాక్షికంగా హౌస్ కమిటీని వెయ్యండి మేము రుజువు చేస్తాం . ఎమ్.పిలు వాళ్లు, వీళ్లు ఏ విధంగామామిడి తోటలు, నారింజ తోటలు వేసుకుని అసైన్డ్ భూములను ఆక్రమించుకున్నారో రుజువు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం . ఇక్కడ నేను చెప్పదల్చుకున్నదేమంటే అధ్యక్షా, భూమిని పేదలకివ్వండి . ఆ మాట మేమడిగితే లాఠీచార్జీ చేస్తారు, పోలీసులతో కాల్పిస్తారు, జైళ్లల్లో పెట్టిస్తారు. నిరుపేదలు బాగుపడడానికి ఉపయోగపడని బడ్జెట్ ఇది. నేషనల్ శాంపిల్ సర్వే వాళ్ల రిపోర్టు ప్రకారం కేరళలో 81 శాతం భూమి స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్ చేతిలో ఉంది. బెంగాల్‌లో రిచ్ ఫార్మర్స్ చేతిలో జీరో ల్యాండ్. అక్కడ 85 శాతం స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ చేతిలో ఉంది. మన రాష్ట్రంలో గనక చూస్తే ఒక్క శాతం గా ఉండే రిచ్ ఫార్మర్స్ యొక్క చేతిలో 15.5 శాతం భూమి ఉంది. అంటే ఇప్పటికీ భూస్వాముల చేతిలో భూమి ఉంది.
మ.12.00

అంటే స్టిల్ భూస్వాముల చేతుల్లో భూమి వుంది. అట్లాగే 81 శాతం మంది జనాభా ఆంధ్రప్రదేశ్‌లో వుంటే వారి చేతుల్లో 39 శాతం మాత్రమే భూమి వుంది. కాబట్టి భూమిని ఇంకా బయటకు తీయడానికి పేదలకు పంచడానికి పేదరికాన్ని తొలగించడానికి ఆ రకంగా భూమి ఇవ్వాలని చిత్తశుద్ధి వుందా లేదా మీరే తేల్చుకోవాలి. ఆ రకంగా చిత్తశుద్ధి వుంటే మీరు చేయగల్గితే మేము బలపర్చడానికి సిద్ధంగా ఉండేవాళ్లం . అమర్త్యసేన్ ఏమన్నాడంటే అయ్యా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టాలన్నప్పుడు ముందు భూమి సేకరణ ప్రవేశ పెట్టండి. ల్యాండ్ కాన్‌సెంట్రేషన్ మార్చండి, గ్రామీణ అభ్యుదయాన్ని చూడండి. మీరు ఏమో దానిని పట్టించుకోరు, మీరు దానిని పట్టించుకోకుండా మాది స్వర్ణయగం అని క్లయిమ్ చేస్తున్నారు. పేదలకు స్వర్ణయుగం అంటే వాళ్లకి చీకటి, అంధకారం, మీ చుట్టూ వుండే వాళ్లకు మాత్రమే స్వర్ణయుగం అని ఈ బడ్జెటు ద్వారా నేను చెబుతున్నాను. అట్లాగే ఈ సభలో అపర వినోభాభావేగా కీర్తిప్రతిష్టలు తీసుకున్నారు. బల్లలు చరచుకున్నారు. అపర వినోభా భావే సంవత్సరం లోపల ఒక ఎకరం అసైండ్ భూమిని పంచకపోతే ఏమి అనాలనో, ఏ పేరు పెట్టుకుంటారో పెట్టుకోండి మీ ఇష్టం మీకే వదిలివేస్తున్నాను. ఇంకొక ఫాల్సు క్లయిమ్ ఈ గవర్నమెంటు తీసుకుంది జిఎస్‌డిపి బ్రహ్మాండంగా పెరుగుతుంది భారతదేశంలో మొత్తం మనవైపే ఆకర్షితులవుతున్నారు. పారిశ్రామికవేత్తలు పరుగెత్తుకుంటూ మన దగ్గరకే వస్తున్నారని, ఇక్కడ గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్సు మినిస్ట్రీ డాక్యుమెంటు నుంచి నేను చెబుతున్నాను. Andhra Pradesh is the fifth largest economy in the States. కాబట్టి 5వ స్థానంలో ఉన్నాము దయచేసి గుర్తుపెట్టుకుంటే మంచిది. ఎప్పుడు మీరు మమ్ములను విమర్శించడం కోసం కష్టపడి బెంగాల్‌కు పోయి వచ్చారు. బెంగాల్ గురించి ఇది ఒక గవర్నమెంటు ఆఫ్ ఇండియా డాక్యుమెంటు వాళ్లు చెబుతున్నారు అంటే West Bengal is the third largest economy in the States ఆ తేడా మీరు గమనించకుండా మాట్లాడడం మంచిది కాదు. 5వ

స్థానంలో ఉన్నామని డాక్యుమెంటు ఇది సిపిఎం డాక్యుమెంటు కాదు. అసోసియేషన్ ఆఫ్ చాంబర్సు వాళ్లు ఇచ్చిన డాక్యుమెంటులో మీరు చూడండి. ఎందుకంటే చాలా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినాము పెట్టుబడి వరదలాగా వరదలు తట్టుకొని తీసుకొని వచ్చేస్తున్నాయి డబ్బులు మనకు అంటున్నారు. దీంట్లో చూస్తే అసోషియేషన్ ఆఫ్ చాంబర్సు వారు చెప్పింది whereas Orissa is in the second place, Gujrat is in the third place, Andhra Pradesh is in the sixth place, ఈ రంగంలో 1,27,302 కోట్ల రూపాయలు పెట్టుబడి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో22,266 వేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. నేను చెప్పదల్చుకుంది ఏమంటే మీరు ఏదో క్లయిమ్ చేసుకుంటున్నారు. వాస్తవాల మీద ఆధారపడకుండా మీరు సొంతగా చేసుకోదల్చుకుంటే పోస్టు చేసుకోండి కాని గౌరవ సభలో చెబుతున్నప్పుడు ఆ గౌరవ సభయొక్క పవిత్రతను కాపాడాలి, మీరు ఫస్టు కాదు you are not in the first place, you are in the sixth place అనేది మాత్రం నేను చెప్పదల్చుకున్నాను. ఎందుకంటే ఈరాష్ట్రంలో ఎపిఐఐసి వుంది. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంటు కోసం అట్మాసిఫియర్ క్రియేట్ చేయడం కోసం వాడుకోవడం లేదు. ఎపిఐఐసిని భూమి వ్యాపార సంస్థగా రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మార్చివేసింది. వాళ్లు ఎంత సేపు రియల్ ఎస్టేట్‌వైపు ఆలోచిస్తున్నారు తప్ప ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కోసం ఆలోచించడం లేదు. కాబట్టి ఈ దుస్థితి వుంది. ఈ రెండు విషయాలు గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు గమనంలో పెట్టుకోవాలని చెబుతున్నాను. రాష్ట్రంలో నిధులు సేకరణ చెప్పారు చాలా బ్రహ్మాండంగా మేము రిసోర్‌సెస్ మొబలైజ్ చేస్తున్నాము. ఈ రోజు రైల్వే బడ్జెటు వచ్చింది, ఎవరు రిప్రజంటు చేయాలండీ, రాష్ట్రంయొక్క ప్రగతి రాష్ట్ర అభివృద్ధి మన బాధ్యత కాదా, రైల్వేలలో ప్రతిసారి అన్యాయం జరుగుతావుంటే ఈ రోజు అన్నా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుందా? మాట్లాడడం లేదు. కేంద్ర నుంచి రావలసినటువంటి వాటా రాబట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారా మీరు, ఎకనమిక్ సర్వేలో కాని మీరు ఇచ్చిన పత్రాలలో ఉండేటటువంటి వివరాలు కనుక చూస్తే 2003-04 నుంచి 2007-08 లెక్క వేసుకొని పెద్దగా ఫిగర్సు పెరగలేదు. ఆరోజు 16,124 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి పన్నుల వాటా వస్తే ఈ రోజు వాటా క్రింద 19,747 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. అంటే మొత్తం 5 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి పెంచుకొంటుంది కేవలం 3 వేల కోట్ల రూపాయలు పెంచుకున్నారు. మీకు కేంద్రం నుంచి రిసోర్సెస్ మొబిలైజ్ చేయాలనే ఆలోచన లేదు. రాష్ట్రానికి కేంద్రం నుంచి ప్రాజెక్ట్సు రాబట్టుకోవాలనే ఆలోచన లేదు. కేంద్రం మీద ఒత్తిడి తీసుకొని వస్తే ఉద్యోగాలు ఊడిపోతాయనే భయం ఎవరికైనా వుందేమో నాకు తెలియదు. కేంద్రం దగ్గరకు వెళ్లి మీ పదవులు పంపకాలు తప్ప కేంద్రం నుంచి రాష్ట్రం యొక్క ప్రగతి ఏమిటి? ఈ రాష్ట్రాన్ని ఎట్లా అభివృద్ధి చేయాలి? నిధులు ఎట్లా రాబట్టుకోవాలి, కేంద్రం వాటా మనం తీసుకొని రావడం గురించి మీరు ప్రయత్నం చేస్తున్నారా, లేదు. రాష్ట్రంలో మేము పన్నులు వేయకుండా ఆదాయం పెంచుతామని చాలా పెద్ద క్లయిమ్ చేసుకుంటున్నారు. నాకు అర్థం కావడం లేదు పన్నులు వేయకపోతే నీరు ఊరుతున్నట్లు సెక్రటేరియట్‌లో చలము ఏమైనా వున్నదా డబ్బులు ఊరడానికి. ఏదో ఒక రకమైన పన్నులు, ఎందుకంటే ఈ రోజు పన్నులు వేయకుండా బాగా సారాయి తాపిస్తున్నారు. బీరు, విస్కీ, బ్రాంది పేర్లు నాకు తెలియదు. ఊరూరా బాగా తాపిస్తున్నారు. బెల్టు షాపులు పెట్టి తాపిస్తున్నారు. ఇంకా పబ్బులు, రెస్టారెంటులు, క్లబ్బులు, మీరు బాగా త్రాగండని పెడుతున్నారు. నిన్న ఒక ఎక్స్‌సైజ్ సిఐ తెలిసినవాడు వుంటే నేను కొంచెము మాట్లాడినాను. అతను చెబుతున్నాడు అన్నా మాకు 6 వేల కోట్ల రూపాయలు టార్గెట్ ఫిక్సు చేసినారని. ఇప్పుడు బడ్జెటులో పెట్టింది 4,900 కోట్ల రూపాయలు పెట్టినారు. 6 వేల కోట్ల రూపాయలు డిపార్టుమెంటులో ఫిక్సు చేసినారు. అంటే 6 వేలకోట్ల రూపాయలకు సంబంధించి ఈ రాష్ట్రం త్రాగుబోతు రాష్ట్రం కావాలనా, మద్యాంధ్రప్రదేశ్ కావాలనో ఇవాళ నాకు అయితే అర్థం కావడంలేదు. మీరు ఈ యొక్క ఫిగర్సు చూస్తే ఎంతో విపరీతంగా పెంచుతున్నారు. ఈ రాష్ట్రంలో 2004-05 ఎక్స్‌సైజ్

ఆదాయం 2 వేల కోట్ల రూపాయలు వుండేది ఈ రోజు 4,900 కోట్ల రూపాయలు, 5 వేల కోట్ల రూపాయలు టార్గెటు పెట్టినారు. కాని 6 వేల కోట్ల రూపాయలు టార్గెట్ ఇచ్చారు. బెల్టు షాపులు రద్దు చేయమని మహిళలు ఆందోళన చేస్తున్నారు. మహిళల మీద కేసులు పెడతారు తప్ప, మహిళల మీద తప్పుడు పద్ధతుల్లో వ్యవహరిస్తారు తప్ప వాళ్ల కోర్కెను మన్నించేటటువంటి ఆలోచన మీకు లేదు. సేల్సు ట్యాక్స్, స్టాంపు అండ్ రిజిస్ట్రేషన్, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు, అవును భూముల ధరలు పెంచితే తప్పేమి వుంది ఆయ్యా మీ ప్రాంతాలలో ఎక్కడైనా మేము నిర్ణయించిన దాని కంటే తక్కువ రేట్లు వుంటే చెప్పండి. నేను సవాలు చేస్తున్నాను నా వెంట రమ్మనమనండి నేను చూపిస్తాను. ఎంత రేట్లు అంటే బయట కొనుగోలు చేసిన దాని కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్ ధరలు ఉన్నాయి. సంవత్సరం, సంవత్సరానికి పెంచుతున్నారు పన్నులు పెంచడం లేదు దీనిని ఏమంటారు? పన్నులు పెంచడం లేదు కాని మీరు మాత్రం విపరీతంగా ఈ భారం సంవత్సరం సంవత్సరానికి మార్చుకుంటూ పోతావున్నారు. ఇప్పుడు కాఫీ త్రాగితే భోజనం చేస్తే ఎక్కడికక్కడ విపరీతంగా పన్నులు పడే పరిస్థితి ఈ రోజు వున్నది. నేను ఒక సలహా ఇస్తున్నాను. ఐరన్‌ఓర్ 4వేల రూపాయలకు పర్ టన్ను అమ్ముతున్నారు, మీకు వచ్చేది ఎంత 27 రూపాయలు ఏమి అన్యాయం అండీ దాని మీద టన్నుకు వెయ్యిరూపాయలు పెట్టండి ఇన్‌కమ్ రాబట్టండి పేద ప్రజల మీద కొంచెము రిలీఫ్ వుంటుంది. మేము డిమాండ్ చేశాము పెట్రోల్, డీజల్ ధరలు తగ్గివ్వమని, నిజంగా గవర్నమెంటుకు సిన్సియారిటి వుంటే దాని మీద సేల్సు ట్యాక్సి రద్దు చేస్తే అటో మ్యాటిక్‌గా 2 రూపాయలు, రూపాయి పెంచకుండా చేయగలరు. మీరు అవి ఏమి చేయరు, ఇంకా పెంచేందుకే చెప్పారు. ఎందుకంటే ఆదాయం పెరుగుతుంది ఈ రూపంలో జనాన్ని చావగొట్టి వసూలు చేస్తున్నారు, పిండుతూపోతే బట్ట కూడా ఒకచోట చినిగిపోతుంది. మీరు కూడా ఇప్పుడు జనాన్ని పిండుతున్నారు రాబోయే కాలంలో డబ్బులు కాదు రక్తం వస్తుంది ఇంకొకటి కాదు. దయచేసి ఇది దృష్టిలో పెట్టుకుని మీరు వ్యవహరించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో వారు మేము అందరం కలసి ఇది రుణాంధ్రప్రదేశ్ అని చెప్పాము. రుణాంధ్రప్రదేశ్ పద్దు, రుణాంధ్రప్రదేశ్ కాకూడదని ఆ రోజు మేము డిమాండ్ చేశాము. వాళ్లు, మేము కలసి పోరాడాము. ఆ రోజుల్లో 2003-04లో 58వేల కోట్ల రూపాయలు మన అప్పు, ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారకంగా చెప్పేది 93 వేలకోట్ల రూపాయలు సంవత్సరానికి, అనధికారికంగా లక్ష కోట్ల రూపాయలు ఒక సంవత్సరానికి అంతా వ్యయాన్ని మానివేస్తే ఆ అప్పుతీరుతుంది. లక్ష కోట్ల రూపాయల అప్పుతో ఈ రోజు రాష్ట్రాన్ని తీసుకొని పోతున్నారు. అప్పు పెరిగి వడ్డీ రేటు కూడా చాలా విపరీతంగా పెరుగుతుంది సంవత్సరానికి ఎంత లేదన్నా 12, 15 వేల 20 వేల కోట్ల రూపాయ లకు పెంచుకుంటూ పోతున్నారు. వడ్డీల దగ్గరకు వచ్చేటప్పటికి ఆ రోజు 6,800 కోట్ల రూపాయలు వడ్డి ఉండేది.

మ.12:10

ఈ రోజు వచ్చేసరికి పది వేల కోట్ల రూపాయల వడ్డీ సుమారుగా వచ్చే పరిస్థితి వుంది. ఇది ఎట్లా healthy economy అవుతుంది? ఈ ఎకానమీ ఈ రకముగా మీరు తీసుకొని పోతే ఎక్కడికి పోతాము మనము? ఇది చాలా డిసిప్లిన్ స్టేట్, ఫైనాన్షియల్ డిసిప్లిన్ అంటారు. ఏమి డిసిప్లిన్ పది వేల కోట్ల రూపాయలు వడ్డీ మనం ఏదైన చిన్న పని అడిగితే మీ దగ్గర డబ్బులు లేవు. చేనేత కార్మికుడు చనిపోతే, అతనికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి, మీ దగ్గర డబ్బులు లేవు. కాని, పది వేల కోట్ల రూపాయలు వడ్డీ కట్టడానికి మాత్రము మీ గవర్నమెంట్ దగ్గర డబ్బులు వున్నాయి. ఇది చాలా అన్యాయమైన పరిస్థితి అని నేను మనవి చేస్తున్నాను. ఆదాయ వనరులుంటే, ఇప్పుడు ఏమో భూములు అమ్మి వేస్తున్నారు. భూములు అమ్మి వేసి, డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ భూములు అమ్మడము మంచిది కాదు. ఆస్తులు అమ్ముడము ఎప్పుడు ఎవరైనా గాని

ఆరోగ్యకరమైన ఆర్థిక విధానమంటే వనరుల నుంచి ఖర్చులకు సంపాదించుకోవాలి. గాని, భూములు అమ్మడం అప్పులు చేయడం. ఈ రెండింటిలో ప్రావీణ్యత సంపాదించి చాలా గొప్ప ఎకానమీని నిర్మిస్తున్నామంటే, ఇది చాల గొప్ప ఎకానమీ కాదు. ఇది మాత్రము ఆరోగ్యకరము కాదని నేను మీ దృష్టికి తెస్తున్నాను మేడమ్. బడ్జెటులో రెండవ గొప్పతనము ఏమి వుందంటే ఈ గవర్నమెంట్ బడ్జెట్‌లో చాలా మంచి ఫిగర్ చెప్పుతారు. కాని, ఖర్చు దగ్గరకు పోయేసరికి సంవత్సరానికి సార్, నేను సిఏజి రిపోర్టు కూడా చూపించగలుగుతా, కాని సమయం లేదు. ప్రతి సంవత్సరము కూడా పది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం లేదు. మీరు ప్రతి సంవత్సరము బడ్జెట్‌లో ఆమోదము తీసుకుంటారు. కాని, ఖర్చు దగ్గరకు వచ్చే సరికి పొదుపు చర్యలు తీసుకుంటారు. ఈ సంవత్సరము నేను మొన్న మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌కు వెళ్లాను. 3rd quarter budgect ఇంకా రాలేదు సార్, 4rh quarter ఇక ఎప్పుడు ఇస్తారు? 4rh quarter ఇక జీరో పెట్టేస్తారు. కాబట్టి, సిఏజి అకౌంట్‌లో కూడా చెప్పారు. మార్చి చివరలో 40 శాతము రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి ఇది సరైనది కాదని మీరు చెప్పారు. ఇవన్నీయు దృష్టిలో పెట్టుకోండని నేను మనవి చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ఃమీకు ఎంత సమయం కావాలి? ఇంకా మీ ప్రసంగాన్ని పది నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ యం.ఏ. గఫూర్ఃఇప్పుడు విద్యారంగం మహిళల అభివృద్ధికి సంబంధించి విద్యారంగం చాలా ముఖ్యమైనది. విద్యాభివృద్ధికి సంబంధించి మీ కేటాయింపులు చాలా అన్యాయంగా వున్నాయి. దయచేసి నేను ఒక విషయాన్ని గురించి సిఏజి రిపోర్టు ఒక సారి చదువుతాను. మీరు కొత్తగా వచ్చినప్పుడు వచ్చింది. 2005 - 2006వ సంవత్సరంలో వచ్చినచోట చాలా స్పష్టంగా చెప్పారు. మనం సర్వ శిక్షా అభియాన్‌లో నిధులు తీసుకోవాలి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. అందరికి చదువు చెప్పాలంటే, ఇతర సామాజిక వర్గాలతో పోలిస్తే, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల పిల్లలు బడికి వెళ్లని వారి నిష్పత్తి చాలా అధికంగా వుంది. రాష్ట్రంలో 20 శాతము ఉపాధ్యాయుల కొరత వుంది. ఉపాధ్యాయుల సామాజిక శిక్షణ లక్ష్యాల కన్న బాగా తక్కువ 43 శాతం నుంచి 70 శాతము వరకు వుంది. పాఠశాల భవనాలు అర్హత గల ఉపాధ్యాయులు బోధనాభ్యాస పరికరాలు మొదలైన మౌలిక వసతులు తగినంతగా సమకూర్చ లేదు. తరగతి గదులు, మరుగు దొడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యాల ఏర్పాటు సివిల్ పనులు దాదాపు 20 శాతం పనులు అసంపూర్తిగా మిగిలిపోయినవి. అంటే సర్వ శిక్ష అభియాన్ నిధులు అట్లే ఖర్చులు పెట్టుతున్నాము. పాఠశాలలకు కేటాయించిన మన ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన బడ్జెటులో 2005 -2006వ సంవత్సరములో రూ. 444 కోట్లు కేటాయించారు. 2006 -2007వ సంవత్సరములో రూ. 990 కోట్లు ఖర్చు పెట్టలేదు. అంటే మీరు బడ్జెట్ ఎలోకేట్ చేస్తున్నారు. ఈ రోజు రాష్ట్రములో మేడమ్ మనం మన ర్యాంకుగా చూసుకుంటే క్రింద నుంచి చూసుకోవాలి. నిరక్షరాస్యత మన రాష్ట్రంలో వుంది. 60 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత దళితులు గాని, గిరిజనులు గాని, మైనారిటీలో చాలా ఎక్కువ మంది గాని, ఈ రోజు చదువుకు దూరంగా వుంటున్నారు. వాళ్లందరికి చదువు చెప్పడం మన ప్రభుత్వం యొక్క బాధ్యతగా గుర్తించాల్సిదీ పోయి, వాళ్లకు చదువు చెప్పించడం ప్రభుత్వం గుర్తు పెట్టుకోవడం లేదు. కాబట్టి, పాఠశాలల సంఖ్య తగ్గిపోతుంది. టీచర్స్ సంఖ్య తగ్గిపోతుంది. ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య తగ్గిపోతుంది. పాఠశాలలు తగ్గిపోయి, ఎన్‌రోల్‌మెంట్ తగ్గిపోయి, టీచర్లు తగ్గిపోయి, మేడమ్ పిల్లలకు చదువు ఎట్లా వస్తుంది? దీనికి తోడుగా సర్వ శిక్ష అభియాన్ పిల్లలకు పాఠాలు చెప్పమని డబ్బులు ఇస్తే, ఇంకా సర్వ శిక్ష అభియాన్ సరసా దేనికి ఎట్లా ఉపయోగపడిందో ఈ గవర్నమెంట్‌లో అందరికి తెలుసు. ఆ రకంగా ఈ పాఠశాల డబ్బులు కూడా పసి పిల్లలకు సంబంధించిన డబ్బులు కూడా పంది

కొక్కుల్లాగా మేసే రాజ్యం మీరు ఏర్పాటు చేశారు. ఇదే స్వర్ణ యుగం అని మీరు చేప్పుతే ఎట్లా న్యాయం అవుతుంది? మేడమ్ ఒకసారి డ్రాప్ అవుట్స్‌ను చూడండి. సిఐజి రిపోర్టు వున్నాయి. డ్రాప్ అవుట్స్ విపరీతంగా పెరిగిపోతునటువంటి పరిస్థితి. డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడానికి మీ వైపు నుంచి ఏమి శ్రద్ధ లేదు. ఉన్నత విద్యకు సంబంధించి ఈ రోజు ఎయిడెడ్ లెక్చరర్స్ సార్, ఇందిరా పార్కు దగ్గర ఆందోళన చేస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలలు మూతపడుతున్నాయి. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు సంబంధించి గత ప్రభుత్వాలు ఒక పద్ధతిగా అభివృద్ధి చేయడం కోసం ఇచ్చేటటువంటివి. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆపివేసింది. దాని వల్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్ని కూడా ఆ రోజు సమాజానికి సేవ చేయాలని స్థాపించినవి మూతపడుతున్నాయి.

శ్రీ కె. రోశయ్యః గత ప్రభుత్వాలు ఇచ్చేవి, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపి వేశామని అన్నారు. దయచేసి మీరు మాట్లాడేటప్పుడు కొంచె ఫాక్ట్స్ మాట్లాడండి. సరసా దేవి సంగతి మీరన్నారు. ఎప్పుడు జరిగింది, ఆవిడ స్కామ్ ఎప్పుడిది అన్నీ మా నెత్తిన వేస్తే ఎట్లా గఫూర్ గారు? మీరు చెప్పుతున్నప్పుడు చాలా సావధానంగా వింటున్నాను. ఇప్పుడు ప్రయివేట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇంతకు ముందు ఇస్తున్నది, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చి ఆపివేసిందని అంటున్నారు. It is true. మేము కాదండి అంతకు ముందు 2002లోనే, 1990వ సంవత్సరంలో నేను ఫైనాన్షియల్ మినిస్టర్‌గా చెన్నా రెడ్డి గారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు 1985 వరకు కట్ ఆఫ్ డేట్ వరకు ఇచ్చాము. అంతకు ముందు ఇవ్వకపోతే రూ. 126 కోట్లు యిచ్చాము. తర్వాత ఒక ఇన్‌స్టిట్యూట్‌కు కూడా ఇవ్వలేదు. కనుక పాలసీలో వస్తుంది. కనుక మేము చేశామంటే ఎట్లా? రిలీజ్ చేసిందే మేము.

శ్రీ యం.ఏ. గఫూర్ఃఇప్పుడు ఏమి అయింది సార్? ఈ రోజు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇన్‌స్టిట్యూషన్స్ తెలుగు దేశం వారు చేసినా , కాంగ్రెస్ వారు చేసినా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇన్‌స్టూట్యూట్స్ ఈ రోజు క్లోజ్ అయ్యే పరిస్థితి వున్నది. సార్, నా దగ్గర కొన్ని స్కూల్స్ వున్నాయి. ఒక టీచర్ లేదు. ఆ స్కూల్స్‌కు 100 సంవత్సరాల చరిత్ర వుంది. ఈ రోజు క్రిస్టియన్స్ మిషినరీ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇన్‌స్టూట్యూట్స్ పెట్టారు. అక్కడ టీచర్స్‌ను ఇవ్వకపోయారు. self finance courseలు పెట్టారు. ఏ పేదవాడు self finance courseలో చేరగలుగుతాడు? గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇన్‌స్టూషన్స్‌లోని పిల్లలందరు మానుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు రాష్ట్రం విద్యలో వెనుకబడి వుంది. ఈ విద్యను అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారు. వాళ్లు చేశారు. కాబట్టి మేము చేస్తామని ఊరిక వున్నామంటే ఎట్లా స్వర్ణయుగం అవుతుంది? పేద వాడికి విద్య చెప్పలేని రాజ్యం, పేద వాడికి విద్యను ఇవ్వలేని రాజ్యం ఎట్లా స్వర్ణ యుగం అవుతుందని దయచేసి గమనించమని కోరుతున్నాను. అట్లాగే, వైద్యానికి సంబంధించి మేడమ్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పాలసీ ప్రకారంగా పార్లమెంట్ 2001వ సంవత్సరములో ఒక చట్టం చేసింది. అట్లాగే, మినిమం గోల్స్ కూడా పెట్టుకున్నారు. ఏ ప్రభుత్వమైనా 7 శాతం వైద్యానికి కేటాయించాలి, ఈ రోజు ఎంత కేటాయించారంటే 3.3 శాతం. 3.3 శాతం వైద్యానికి కేటాయించి మేము అందరికీ ఆరోగ్యం ఇవ్వగలుగుతామంటే మీరు భ్రమలో వున్నారని నేను చెప్పదలచుకున్నాను. ఈ రోజు ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు లేరు. కనీసం మండలానికి ఒక ప్రయిమరీ హెల్త్ సెంటర్ కావాలని డిమాండ్ వున్నది. చాలా మండలాల్లో ఈ రోజు ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లు లేవు. ఆ ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లో వున్నటువంటి వారికి అయ్యా, మీరు వైద్యానికి మందులు ఇవ్వండంటే మందులు ఇవ్వడానికి లేదు. ఈ సంవత్సరం బడ్జెట్ ప్రత్యేకత ఏమిటంటే గ్రామీణ ప్రాంతాలకు రూరల్ హెల్త్‌కు

రూ. 458 కోట్లు నుండి రూ. 363 కోట్ల వరకు తగ్గించారు. అంటే రూ. 100 కోట్లు రూరల్ హెల్త్‌కు మీరు కోత పెట్టారు. గ్రామీణ వైద్యానికి కోత విధించకుండా, పట్టణాలలో వున్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్స్ గాని, టీచింగ్ హాస్పిటల్స్ గాని అభివృద్ధి చేసి దానితో పాటుగా మీరు ఇన్సూరెన్స్ కంపెనీ పెట్టుకుంటే పెట్టుకొండి. గాని, మీ స్టార్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎవరో పెడుతే, ఆ స్టార్ ఇన్సూరెన్స్‌కు ఆరోగ్య శ్రీ పథకం అప్పజేప్పి రూ.600 కోట్లు ముఖాన పెట్టుతున్నారు. వాళ్లకు ఆదాయం సమకూరుస్తున్నారు. పేద వాడికి మాత్రం రూరల్ హెల్త్‌కు కోత కోస్తున్నారు. మేడమ్, ఇది మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పుడు సి.యం., రిలీఫ్ ఫండ్స్ ఇస్తున్నారు సంతోషం. పార్టీలకు అతీతంగా ఇస్తున్నారు. మేము ఏమి అభ్యంతరం పెట్టడము లేదు. అట్లాగే, ఆరోగ్య శ్రీ పథకం పెట్టుతున్నారు. ఈ వందల కోట్ల రూపాయలతో బోధన ఆసుపత్రులను అభివృద్ధి చేయండి. జిల్లాకు ఒక సూపర్ స్పెసాలిటీ హాస్పిటల్‌కు రూ. 1000 కోట్లు పెడితే, గనుక జిల్లాలో ప్రతిచోట సూపర్ స్పెసాలిటీ హాస్పిటల్‌ను అభివృద్ధి చేయవచ్చు. ఈ ఆరోగ్య శ్రీ పథకం అవసరం లేదు. అవి అంత బోధన ఆసుపత్రితో జనరల్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయవచ్చు. కాని, మీకు ఆ శ్రద్ద లేదు. ఇది చాలా అన్యాయం అయినటువంటి పరిస్థితి అని నేను మనవి చేసుకుంటున్నాను. మేడమ్, ఇంకా
మ.12.20

సాంఘిక సంక్షేమం గురించి చెప్పాలంటే మన రాష్ట్ర పరిస్థితి పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్నట్లు ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు అంబేద్కర్ గారంటే తమకు చాలా గౌరవమని అన్నారు. అంబేద్కర్ జాతి ప్రజలను ఉద్దేశించి రాజ్యాంగంలో వారికి పటిష్టమైన స్థానం కల్పించాలని, తరతరాలుగా వారు అణచివేతకు గురై ఉన్నారని, వీరి అభ్యున్నతికోసం రాయితీలు ఇవ్వాలని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ స్ఫూర్తి ఉందా? ఎస్‌సి సబ్‌ప్లాన్, స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌ను ఈ రాష్ట్రప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయడం లేదు. ట్రైబల్ సబ్ ప్లాన్ అమలు చేయడం లేదు. మీరు నిధులను డైవర్ట్ చేస్తున్నారు. మొత్తం పేరు వీరిది, నిధులు మాత్రం వేరే వారికి ఖర్చు పెడుతున్నారు. ఈ సంవత్సరం నోడల్ ఏజన్సీ ద్వారా దళితులకు సంక్షేమాన్ని అందిస్తామన్నారు. ఎస్సీలకు రు. 2,194 కోట్లు, ఎస్‌టీలకు రు.896 కోట్లు, బీసీలకు రు. 892 కోట్లు, మైనారిటీలకు రు.180 కోట్లు. రాష్ట్రంలోని మొత్తం జనాభాలో సుమారు ఎనభై శాతం ఈ నాలుగు తరగతులకు చెందినవారే ఉన్నారు. కాని మీ బడ్జెట్ కేటాయింపుల్లో 4.1 శాతం మాత్రమే వీరికి కేటాయించి మీ ప్రభుత్వం దళిత సంక్షేమాన్ని చూసే ప్రభుత్వం అని చెప్పి మీరు బల్లలు చరుచుకోవచ్చు తప్ప బయట ప్రజలు మీ వీపులు చరుస్తారు. ఈ బడ్జెట్ కేటాయింపు చాలా అన్యాయంగా ఉందని, దీనిని ప్రభుత్వం మార్చాలని, మార్చక పోతే ప్రజలు తిరగబడతారని నేను హెచ్చరిస్తున్నాను.

దళితులకు భూమి, నిధులు, ఉద్యోగాలు ఏమీ ఇవ్వకుండా వారి సంక్షేమాన్ని, మీరు ఎలా చూస్తారు? గిరిజనులు వారి ఏరియాలను షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించమని అడుగుతున్నారు. అది కూడా ఈ ప్రభుత్వం ప్రకటించడం లేదు. అటవీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయటం లేదు. వ్యవసాయదారులు ఎంత భూమి దున్నితే అంత భూమి వారిదే అని కేంద్రప్రభుత్వం చెప్పింది. అయినా మీరు నాలుగు ఎకరాలు మాత్రమే అని చెపుతారు. అటవీ ఉత్పత్తి అయిన చింతపండు ధర పెంచమని అడిగాము, అయినా దానిని పెంచలేదు. మిమ్మల్ని నమ్మినవారి కోసము, మీ అనుచరుల కోసం, బాక్సైట్ కావాలంటే గిరిజనులను అడవి నుండి తరిమేస్తారా? గిరిజనులను పర్వతాల నుండి కిందకు లాక్కొని వస్తారా? ఇది ఏమి న్యాయం? మీరు దోపిడీ చేయడానికి తాండాలు, గూడేలు అన్నీ పోలీసులతో ఖాళీ చేయించి బాక్సైట్ త్రవ్వకాలు చేపడుతున్నారు. ఇది చాలా దుర్మార్గము అని మీకు చెపుతున్నాను. 80 శాతము ఉన్నటువంటి మాడాలకు, తాండాలకు

త్రాగడానికి నీరు లేక జబ్బులకు గురయ్యి చనిపోతున్నారు. కానీ వారికి వైద్య సదుపాయము అందించడంలేదు. ఐటీడీఏ సక్రమంగా వినియోగించడం లేదు. ఐటీడీఏలసమావేశాలు సక్రమంగా జరగడం లేదు. రెండు సంవత్సరాలుగా మాడా కూడా సమావేశము జరగడం లేదు.

బీసీలు రాష్ట్రంలోని జనాభాలో 52 శాతము ఉన్నారు. వారికి మీరు చేసిన బడ్జెట్ కేటాయింపు రూ.892 కోట్లు. వీటిలో ఎంత ఖర్చు పెడతారో తెలియదు. రాజీవ్ అభ్యుదయ పథకంలో 10 కోట్లు కేటాయించారు. ఖర్చు పెట్టింది 14 లక్షలు. నాయీబ్రాహ్మణులకు ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. సుమారుగా వారి జనాభా20 లక్షలు ఉంది. వారికి బడ్జెట్‌లో 70 లక్షలు మాత్రమే మీరు ఇస్తే వారికి న్యాయం ఎలా జరుగుతుంది? రజకుల విషయానికి వద్దాం . ఈ నాటికి గ్రామాల్లో తప్పనిసరిగా రజకులు కావాలి. కాని వారికి నీళ్లు లేవు, దోబీ ఘాట్‌లు లే వు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు బడ్జెట్‌లో కేవలం రు.50 లక్షలు కేటాయించింది. స్వర్ణయుగంలో ఎంత గొప్ప కేటాయింపులు ఉన్నాయి? మీదేమో శాచ్యురేషన్ కాన్సెప్ట్. కాని అమలుపరచడంలో మాత్రం కాళ్లు గడప దాటడం లేదు.

వడ్డెరలకు ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేసారు. గత సంవత్సరం రు. 10 లక్షలు కేటాయించారు. కాని ఏమీ ఖర్చు పెట్టలేదు. గొర్రెలు, మేకల ఫెడరేషన్‌కు ఈ సంవత్సరం ఏమీ కేటాయించలేదు. ఈ రకంగా బీసీ వర్గాలైన రజకులకు, నాయీబ్రాహ్మణులకు, వడ్డెరలకు, గొర్రెల, మేకల పెంపకం దారులకు, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, వాయిద్యకారులకు, కుమ్మరి, స్వర్ణకారులు, ఇంకా అనేకమైనటువంటి వృత్తులు నాశనమవుతున్నాయి. ఈ వృత్తులను ఆదుకోవటానికి మీరు కేటాయించిన నిధులు చాలా నామమాత్రమయినవని, ఇది చాలా అన్యాయమని నేను మీరు చేసిన కేటాయింపులను వ్యతిరేకిస్తున్నాను.

మైనారిటీల సంక్షేమంపై సచార్ కమిటీ నివేదిక ఇచ్చింది. కేంద్రప్రభుత్వము కూడా ఈ కమిటీని బలపరిచింది. మొన్న రాష్ట్రపతిగారు కూడా ఆమె ఉపన్యాసంలో మైనారిటీలను ఆదుకుంటామని చెప్పారు. జాతి యొక్క ఫలితాలలో మొదటి వాటా మైనారిటీలకు ఇస్తామని ప్రధానమంత్రి గారు కూడా చెప్పారు. కాని ఈ రోజు చిట్టచివరి కేటాయింపు కూడా మైనారిటీలకు ఇవ్వడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎందుకంటే 10 శాతము జనాభా ఉన్న మైనారిటీలకు మీరు ఇచ్చింది రూ.180 కోట్లు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. ఆ ఒక్క అంశంతో మాత్రం నేను ఏకీభవిస్తున్నాను. మీరు మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏమీ పట్టించుకోవడం లేదు. ఈ విషయాలన్నీ పరిశీలిస్తే మైనారిటీలకు మీరు మోసం చేయడం తప్ప న్యాయం చేయడం లేదని తెలుస్తుంది. మైనారిటీలకు 4 నుంచి 5 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు లలో రిజర్వేషన్ల విషయమై బ్రేక్ పడిన తరువాత కనీసం ఒక్క శాతం కూడా రిజర్వేషన్లు లేకుండా పోయాయి. దీనికి ప్రత్యామ్నాయంగా నిధులను కేటాయించి, న్యాయం చేకూరుస్తారేమో అంటే అది కూడా ఈ రాష్ట్రప్రభుత్వం చేయడం లేదు.

మైనారిటీలలో క్రిష్టియన్లు కూడా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సందర్భములలో క్రైస్తవుల ఆస్తులను కాపాడతామని చెప్పారు. క్రైస్తవుల ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని హౌస్ కమిటీని ప్రభుత్వం వేసింది. ధనవంతులు, బలవంతులు దౌర్జన్యము చేసి ఈ ఆస్తులను చేజిక్కించుకుంటున్నారు.

అయినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. అంటే మీకు మత పెద్దలు కావాలి తప్ప, ఆ మతంలో ఉన్నటువంటి సామాన్య ప్రజల సంక్షేమం మీకు పట్టడం లేదు.

మహిళా సంక్షేమ విషయానికి వస్తే ఈ ప్రభుత్వము మహిళలందరిని కూడా లక్షాధికారులను చేస్తామని చాలా గొప్పగా చెప్పుకుంటుంది. మహిళలు గ్రూపులను ఏర్పాటు చేసుకొని లోన్ల గురించి బ్యాంకుల చుట్టూ తిరిగి వారికి కాళ్లు నొప్పులు పుడుతున్నాయి. కాని బ్యాంకు వారు కనీసం అకౌంట్ ఓపెన్ చేయడంలేదు. ఇంక అప్పులు ఎలా ఇస్తారో మీరు చెప్పండి.

వికలాంగుల విషయానికి వస్తే వారి పరిస్థితి చాలా ఆందోళనాకరంగా ఉంది. వారు ప్రకృతి శాపము వల్ల చాలా దయనీయమయినటువంటి పరిస్థితులలో బ్రతుకుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో వికలాంగుల సంస్థలను పునఃవ్యవస్థీకరిస్తాం, అన్ని విధాల ఆదుకుంటాం అని వ్రాసుకున్నారు. వికలాంగులు మీ దగ్గరకు వస్తే వారిని లాఠీలతో కొట్టి, అరెస్టు చేసే ప్రయత్నం చేస్తారా? అమ్మా, ఒక్కసారి మీ కాగ్ రిపోర్టు చూసుకోండి. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కేటాయించిన డబ్బుల్లో 2005-06 సంవత్సరంలో రూ.188 కోట్లు ఖర్చు పెట్టకుండా మిగిల్చింది.
మ.12.30

2006-07 సంవత్సరంలో రూ.160 కోట్లు ఖర్చు పెట్టకుండా మిగిల్చింది ప్రభుత్వం. సిఎజి రిపోర్టులో ఉంది. నిధులు విడుదల చేయలేదు అంటే బడ్జెట్‌లో ఆమోదించిన డబ్బుల్ని కూడా మహిళా శిశు సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా, మహిళా అభ్యుదయం గురించి ఏం మాట్లాడుతారు? కాబట్టి ఇది చాలా అన్యాయం.

ఇకపోతే యువకుల గురించి. సార్, మీరు ఉద్యోగశ్రీ అనే మాటతో దాటవేయాలని చూస్తున్నారు. రాజీవ్ యువశక్తి ఎవరు పెట్టారు? మీ గవర్నమెంట్ పెట్టింది. రాజీవ్ యువశక్తి యొక్క క్లెయిమ్ మీరు ఒకసారి చూడండి. రాజీవ్ యువశక్తి యొక్క performance వచ్చి, 2004-05లో 60%. టార్గెట్ మాత్రం మీరు చాలా ఎక్కువుగా పెట్టుకున్నారు. రీచ్ అయింది 60% మాత్రమే. 2005-06లో మీ performance 41 %. 2006-07 లో మీ performance 46%. ఇదా మీ గొప్పతనం? కాబట్టి రాజీవ్ యువశక్తి పథకం పట్ల మీకు చిత్తశుద్ధి లేదు. యువకుల్ని ఆదుకోవడంలో మీకు చిత్తశుద్ధి లేదు. యువకుల్ని మోసం చేయడానికే రాజీవ్ యువశక్తి పెట్టారు తప్ప నిజంగా సెంట్ పర్సెంట్ మీరు గోల్ అచీవ్ కావడం లేదు. ప్రైమ్ మినిస్టర్ రోజ్‌గార్ యోజన (పిఎమ్ఆర్‌వై) ప్రోగ్రామ్ చూస్తే, ఇంకా చాలా అన్యాయంగా ఉంది మీ performance చూస్తే. 2004-05 లో వీళ్ల performance 50%, 2005-06 లో 47%, 2006-07 లో 39%. ఈ విధంగా పిఎంఆర్‌వై, రాజీవ్ యువశక్తి ఇవేవి చేయకుండా, ఇప్పుడు రాజీవ్ ఉద్యోగశ్రీ అని చెపుతున్నారు. ఇది కూడా ఎలక్షన్ల కోసం పెట్టిందే. వాస్తవానికి ఈనాడు గ్రామ గ్రామాన నిరుద్యోగ సమస్య తాండవిస్తోంది. ప్రతి పట్టణంలో చాలా పెద్ద సంఖ్యలో యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. కాని మీ performance అట్లా లేదు. అట్లాగే ఎంప్లాయిమెంట్ జనరేషన్‌లో కూడా. ఇందులో అయితే చాలా అన్యాయంగా ఉంది వ్యవహారం. 2003-04 సంవత్సరం నుండి ఫిగర్స్ చూసుకుంటే, ఎంప్లాయిమెంట్ జనరేషన్ తగ్గిపోతూ వస్తోంది. I can quote the figures from the Economic

Survey. కాబట్టి మీరు ఏ ప్యారామీటర్స్ తీసుకున్నప్పటికీ, మీ ఎంప్లాయిమెంట్ జనరేషన్‌లో ఫేయిల్ అవుతున్నారు, పిఎంఆర్‌వై లో ఫేయిల్ అవుతున్నారు. రాజీవ్ యువశక్తిలో ఫేయిల్ అవుతున్నారు.

ఇకపోతే స్థానిక సంస్థలకు సంబంధించి. నిన్న, ఈ రోజు దాని మీద చర్చ జరిగింది. స్థానిక సంస్థలకు ఏమి ఇస్తున్నారు? మన గౌ. పురపాలక శాఖ మంత్రిగారి దగ్గర కూడా లెక్కలుంటాయి. పురపాలక సంస్థలు ఎంత అన్యాయమైన పరిస్థితిలో ఉన్నాయి అధ్యక్షా? బడ్జెట్ అలొకేట్ చేస్తున్నట్లుగా ఇక్కడ మీరు చెపుతున్నారు తప్ప, యాక్చ్యువల్‌గా బడ్జెట్ అలొకేషన్ జరగడం లేదు. మొత్తం మాడిపోతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో పురపాలక సంస్థలున్నాయి. మొన్ననే మేయర్లందరూ వచ్చారు. కనీసం జీతాలైనా మీరే ఇవ్వండని చెప్పి ముఖ్యమంత్రిగారికి చెప్పుకున్నారు. పట్టణాలలో ఏ చిన్న కార్యక్రమం చేసుకోవాలన్నా *డబ్బులు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు రోడ్ల మీదకు ఎక్కితే, మన పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు అంటున్నారు వాళ్లకు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఎక్కడివి అని. ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఇవ్వాల్సిన పని లేదు. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అమ్మా, మీ పంచాయితీరాజ్ శాఖ మంత్రిని కేరళ వెళ్లి చూసి రమ్మని చెప్పండి. కేరళలో బడ్జెట్ ఆమోదం పొందిన వెంటనే డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలకు ఫండ్స్ పోతాయి. డి.పి.సి.లు స్థానికంగానే ప్లాన్లు వేసుకుంటున్నాయి. అక్కడే ఖర్చు పెట్టుకుంటున్నాయి. అక్కడే గ్రామాల్లో అభ్యుదయం జరుగుతున్నది. కాబట్టి, ఎంపిటిసిలకు, జెడ్‌పిటిసిలకు పవర్స్ కాదు, నిధులు కావాలి, బాధ్యతలు కావాలి. ఆ కమిటీలు పనిచేసుకొనేటట్లు చేయించండి. ఈరోజు పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు పెన్సిల్‌ను దగ్గర పెట్టుకుని, ఏది ఇవ్వాలో, ఏది ఇవ్వకూడదో టిక్కు పెట్టుకుంటున్నారు. అన్ని స్కీమ్‌ల మీద వీళ్ల కంట్రోలే. ఆ రకంగా అధికారాలన్నింటిని కేంద్రీకరించి*, స్థానిక సంస్థల్ని మాడుస్తున్నారు. ఇది సరైనటువంటి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

ఇక ముఖ్యమైన ప్రోగ్రామ్ జలయజ్ఞం. ఆ జలయజ్ఞం కార్యక్రమం వివరాల్లోకి నేను పోను. ఎందుకంటే జలయజ్ఞం concept ను మేము వ్యతిరేకించే వాళ్లం కాదు. వెనుకబడ్డ ప్రాంతాల్లోని ప్రాజక్టులను ముందు పూర్తి చేయండని మేము చెప్పాం. కాని మీ ప్రయార్టీలను అలా పెట్టుకోలేదు. మీరు మీ ఇష్టం వచ్చినట్లుగా ప్రయార్టీలు పెట్టుకున్నారు. దాని వల్ల ఏ ప్రాజక్టు కూడా పూర్తి కాకుండా, డబ్బులన్నీ పోతున్నాయి. ఇప్పుడు పేపర్లు వ్రాస్తున్నాయి మేడమ్. కాలువలు అయితే బాగా త్రవ్వకం జరుగుతున్నాయి. కాని సోర్స్ డెవలప్ కావడం లేదు. కాలువల్లోకి నీళ్లు రాకముందే, అవినీతి పారుతున్నదని పత్రికలు వ్రాస్తున్నాయి. దయచేసి గమనించండి. ఈరోజు జలయజ్ఞానికి సంబంధించి మీరు చాలా గొప్పగా క్లెయిమ్ చేసుకుంటున్నారు. కొత్తగా 14 లక్షల ఎకరాల్ని కొత్తగా సాగులోకి తీసుకుని వచ్చామని మీరు చెప్పుకుంటున్నారు. కాని మీ ఫిగర్స్ చూస్తే అట్లా లేవు. Net area sown చూసుకుంటే, 2003-04లో 102.14 హెక్టార్లు, 2004-05 లో 104.31 హెక్టార్లు, 2005-06 లో 108.39 హెక్టార్లు, 2006-07 లో 102.39 హెక్టార్లు, అంటే 2003-04 లో ఎంత ఉందో, 2006-07 లో కూడా అంతే ఉంది అధ్యక్షా. కాబట్టి వీటన్నింటిని మీరు గమనించకుండా, మీరు ఏదో గొప్పగా చెప్పుకుంటే ఎట్లా? ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు నిన్ననో, మొన్ననో విపక్ష మిత్రులారా అని చెప్పి ఒక పెద్ద advertisement ఇచ్చారు. విపక్ష మిత్రులు అని కాదు స్వపక్ష మిత్రులారా అని ఇచ్చుకుంటే బాగుండేది. ఏమిటి? ఒక కొత్త ఆలోచనను ప్రభుత్వం చేస్తోంది. కొత్త ఆలోచన ఏమిటంటే, వెనుకబాటు తనాన్ని నిర్ధారించడం కోసం ఒక చట్టబద్ద సంస్థను ఏర్పాటు చేయడం. వెనుకబాటు తనాన్ని నిర్ధారించడం కోసం సిపిఎం పార్టీ ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తలోనే ఒక రిప్రజెంటేషన్ ఇచ్చింది. ఫైల్స్‌లో ఉంటుంది. మేము ఆ రోజే చెప్పాము. ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయండి, జిల్లాల

వారీగా, మండలాల వారీగా , అవసరమయితే గ్రామాల వారీగా మీరు సర్వే చేయించండి, వెనుకబాటుతనాన్ని నిర్ధారించి మీరు నిధులు కేటాయించండి, ఆ రకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వెనుకబడ్డ ప్రాంతాల్ని అభివృద్ధి చేయవచ్చు, ఈ ప్రాంతీయ తత్వాలు లేకుండా, ప్రాంతీయ తగాదాలు లేకుండా ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి కోసం మీరు ఆ కమిటీ ఏర్పాటు చేయమని చెప్పాము. ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదు. కనీసం ప్రాంతీయ బోర్డులకు నిధులిస్తారా? పురుషోత్తమ రెడ్డి ఉన్న బోర్డుకు ఏదో కొన్ని నిధులిచ్చారు అనుకోండి. ప్రాంతీయ మండలి బాగా పనిచేసి, జిల్లాల వారీగా, మండలాల వారీగా మనకు డెవలప్‌మెంట్ బాగా జరిగితే, ఇక ప్రాంతీయతత్త్వం ఎందుకు వస్తుంది? కాబట్టి సిపిఎం పార్టీగా మేము చెపుతున్నాము--ఏదో ఎలక్షన్లకు పోవడం కోసమో, లేకపోతే మీ పార్టీలో ఉన్న అంతర్గత తగాదాలను పరిష్కరించుకోవడం కోసమో ఇట్లాంటి advertisementల్లో విపక్షాల్ని ఎందుకు ఉద్దేశిస్తారు? మీ స్వపక్షాల్ని ఉద్దేశించి ఇచ్చుకోండి. మీరు మీరు కూర్చొని పరిష్కారం చేసుకుంటే అయిపోతుంది. మేము మాత్రం డిమాండ్ చేస్తున్నాము, ఇప్పటికీ we stand by it, వెనుకబాటుతనాన్ని నిర్ధారించి, వెనుకబాటుతనాన్ని ఆధారంగా చేసుకుని నిధులు కేటాయించి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేయండి. ఈలోగా తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేయండి. గోదావరి ప్రాజక్టు ఉంది, దేవాదుల ప్రాజక్టు ఏమయింది? ఎల్లంపల్లి ప్రాజక్టు ఏమైంది? శ్రీపాదసాగర్ ఎటు పోతున్నది? అట్లాగే, దుమ్ముగూడెం దుమ్ము కొట్టుకొనే పరిస్థితి కనపడుతున్నది. ఇచ్చంపల్లి కాకపోతే కాంతాలపల్లి తీసుకోమని చెపుతున్నాము. గోదావరి ప్రాజక్టు పూర్తి చేయండి. పూర్తి చేసి దాని ద్వారా ముందు నీటిని తెలంగాణ ప్రాంతానికి ఇవ్వండి. తెలంగాణ ప్రాంత ప్రజలకి ఎప్పుడైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఇదిగో ఈ ప్రాంతాన్ని వేము ఆదుకొంటున్నాము, ఈ ప్రాంత అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నామని మెసేజ్ ఇస్తారో, ఆటోమెటిక్‌గా మీకూ గౌరవం, రాష్ట్రానికి గౌరవం, అందరికీ గౌరవం. అది చేయనంత కాలం ప్రాంతీయతత్వానికి మీరే పునాది వేసిన వాళ్లవుతారు. అది సరైనది కాదని మేము చెపుతున్నాము. మహబూబ్‌నగర్ జిల్లా కాని, నల్గొండ జిల్లా కాని, ఖమ్మం జిల్లా కాని, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ -- ఈ ప్రాంతాలకు ఇచ్చే ప్రాజక్టులను పూర్తి చేయవలసిన అవసరం ఉంది. వాటికి ఇచ్చే కేటాయింపులు పెంచమని మేము డిమాండ్ చేస్తున్నాము.

ఇక ఇందిరమ్మ అని prestigious programme తీసుకున్నారు. Yes., మంచిదే. మేడమ్, ఇంత prestigious programme తీసుకున్నప్పుడు నిరుపేదల గురించి ఆలోచించాలి కదా ! మీరు ఇచ్చే రూ. 25 వేలతో నిరుపేదవాడు ఇల్లు కట్టుకోగల్గుతాడా? ఈరోజు స్టీల్, సిమెంట్ ధరలు ఎట్లా ఉన్నాయి మేడమ్? ఇటుక పెళ్లలు కొనుక్కోలేని పరిస్థితి ఉంది. నిరుపేదల గురించి మీకు గమనం లేదు. మీరు మాత్రం రేటు పెంచరు. యూనిట్ కాస్ట్ పెంచకపోతే నిరుపేద వాడు ఇల్లు కట్టుకోలేడు. అంతో, ఇంతో డబ్బు ఉంటే పూర్తి చేసుకుంటాడు గాని, మీరు ఇచ్చే ఆ రూ. 25 వేలు, అదే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఇచ్చే రూ. 3200 సరిపోవు. అది కూడా అందరికీ రాలేదు మేడమ్. ఇందిరమ్మ ఫస్ట్ ఫేజ్‌లో ఉన్న వాళ్లకు ఇంత వరకు డబ్బులు రాలేదు. కాబట్టి మీరు ఇచ్చే ఇళ్లు పేద వాడికి ఉపయోగపడటం లేదు. కాబట్టి నిరుపేదల్ని దృష్టిలో పెట్టుకుని యూనిట్ కాస్ట్ పెంచండి. రెండవది, హర్యానాలో ఒక పద్ధతి ఉంది మేడమ్. హర్యానాలో ఇళ్లకు ఏదయితే ఖర్చు పెడుతున్నారో అది సబ్సిడీగా ఇస్తున్నారు. మీరు కూడా ఇక్కడ ఆ సబ్సిడీ ఇవ్వండి. మిగతాది మాఫీ చేయండి. మీరు యూనిట్ కాస్ట్‌ను రూ. 25 వేల నుండి 40 వేలకు పెంచకపోతే పేదవాడు ముందుకు రాడు. ఇది రద్దు చేయకపోతే బ్యాంకు వాడు ఒక్క పైస ఇవ్వడు. కాబట్టి మీరు కట్టే ఇళ్లు ఉపయోగం లేని ఇళ్లుగా తయారవుతాయి. మీరు కొన్ని చోట్ల కట్టారు. గౌ.ముఖ్యమంత్రిగారి యొక్క జిల్లాకు నేను వెళ్లి చూసి వచ్చాను. అక్కడ డబ్బులు అంతా వేస్ట్ చేశారు. మీరు ఊరు బయట

ఇళ్లు కట్టారు. కట్టి రెండు సంవత్సరాలయింది. ఇంత వరకు ఆ ఇళ్లల్లోకి పేద వాళ్లు ఎవరూ చేరలేదు. అవి కాదని, మీరు మోడల్‌గా చెప్పుకోవడం కోసం, జైలుకు ఎదురుగా రాజీవ్ గృహ కల్ప కట్టారు మేడమ్. అందులో ఒక్కడంటే ఒక్క పేదవాడు కూడా చేరలేదు.

మ . 12 . 40

దయచేసి ప్రాక్టికల్‌గా ఆలోచించమని చెబుతున్నాను . హితుల వచనాలు రుచించవు, మీరు ఆ రకంగా తయారయినారు . గుప్తులకాలం స్వర్ణయుగం అని మా నర్సింహయ్యగారు చెప్పారు . పంచములను వూరు బయటకు వెళ్లగొట్టారు అనిఅన్నారు . పేదవాడిని వారిని వూరు బయటకు తోలుతున్నారు . 10, 15 కిలోమీటర్లు బయట పెడుతున్నారు . మీ హౌసింగ్ ప్రోగ్రాం పేదల దీవెనలు పొందదు . పొందాలంటే ఆ విధంగా పొందాలంటే పట్నాలకు , వూరుకు సమీపంలో కట్టండి . రు . 500 కోట్లు కేటాయించామని అన్నారు కాని ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఖర్చయింది కేవలం రు . 200 కోట్లు మాత్రమే . జిల్లా కలక్టర్లకు, గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడుంటే అక్కడ కట్టండి కొనవద్దు అని చెప్పారు . 10 కిలోమీటర్ల దూరంలో ఇండ్లు కడితే పేదవాడు, రిక్షాతొక్కేవాడు, ఇంట్లో పనిచేసుకునే వాళ్లు, మూటలు మోసేవాళ్లు ఎక్కడికి పోతారు ? ఇండ్లు వద్లు రోడ్డుమీదనే బ్రతుకుతాము అంటున్నారు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : త్వరగా ముగించండి . డిలే చేస్తే ఎట్లా ? ఇప్పటికే అరగంట ఎక్కువ మాట్లాడారు .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, నేను మీద్వారా చెప్పేది, నర్సింహయ్యగారూ, మీరన్నా ఆలోచించండి . ఈ రోజు బడ్జెట్ చర్చ ముగించి, నేను సమాధానం చెప్పాలి . ఈ రోజు అవకాశం లేదు . రేపటికయినా అవకాశం రావాలి కదా . గఫూర్‌గారు గంట పై చిలుకు మాట్లాడారు . వెంకట రెడ్డిగారు అంతకు తక్కువ మాట్లాడడానికి లేదు . కిషన్ రెడ్డిగారు కూడా అంతకు తక్కువ మాట్లాడడానికి వుండదు . కొమిరెడ్డి రాములుగారు కూడా గంటకు పైగా మాట్లాడాలి కదా . ఎప్పటికి అవుతుంది ? గవర్నమెంట్ ఒక్కరికే సంబంధం, శాసనసభ్యులుగా మాకు సంబంధం లేదని మీలాంటి పెద్దలు అంటే ఎట్లా ? మనం ఒకరిచేతి చెప్పించుకోవలసిన అవసరం లేదు . మీకుగా మీరే ఇంత టైం అయితే రీజనబుల్‌గా ఉంటుంది . మీకున్న ఆలోచనలన్నీ ఒక్కరోజే చెప్పలేరు కదా . మళ్లీ డిమాండ్స్ ఉన్నాయి . తరువాత మాట్లాడవచ్చు . నా రిక్వెస్ట్ ఏమిటంటే let us have our own programme. మీరు మాట్లాడవద్దని నేను చెప్పడం కాదు . ఎంతవరకు మాట్లాడితే సబబుగా ఉంటుంది ? ఎంత టైం తీసుకోవాలి ? ఎన్నాళ్లు తీసుకోవాలి ? మనకున్న రూల్స్ ప్రకారం 5 రోజులు డిస్కషన్, 6వ రోజు సమాధానం చెప్పాలి . రిప్లయికి ఆస్కారం లేకపోతే ఎట్లా ? సుబ్బారాయుడుగారు ఏదో సలహా ఇస్తున్నారు . మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా వున్నారు . దయచేసి వారికి ఒక్కసారి మైక్ ఇవ్వండమ్మా .

శ్రీ కె . సుబ్బారాయుడు : వారు బాగానే చెబుతున్నారు . చెప్పమనండి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : గఫూర్‌గారూ, మీరు ముగించండి .

శ్రీ ఎం . ఎ గఫూర్ కొంచెం వినండి మేడమ్, గౌరవనీయులు రోశయ్యగారికి మనవిచేసేది ఏమిటంటే..... నేను ముగిస్తాను . నేను అభూతాలు ఏమీ సృష్టించడంలేదు . నిన్న మీ సభ్యులు మాట్లాడిన సమయం మీరు గమనించితే ఈ మాట మాట్లాడేవారు కాదు . సమాజ్‌వాదీపార్టీ మీ పార్టీనేనా చెప్పండి . మాపార్టీ అని చెప్పండి .

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః మేడమ్‌గారూ, టైం ఎలాట్ చేసేది . పార్టీల బలాబలాలను బట్టి సమయం ఉంటుంది . మాకు 180 మంది ఉన్నారు, సమాజ్‌వాదీ పార్టీకి ఇచ్చిన అవకాశం గురించి మీరు స్పీకర్‌గారితో మాట్లాడుకోండి .

శ్రీ నోముల నర్సింహయ్యఃసమాజ్‌వాదీ పార్టీకి ఎందుకు అంత సమయం ఇచ్చారు ?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః వారికి గవర్నరుగారి స్పీచ్‌లో అవకాశం ఇవ్వలేదు కాబట్టి బడ్జెట్‌లో స్పీకర్‌గారు వారిని కమిట్ చేశారు . జనతా పార్టీకి, సమాజ్‌వాదీ పార్టీకి రెండింటికి కలిసి బడ్జెట్‌లో అవకాశం ఇచ్చి వుండవచ్చు . ఇది మీరు స్పీకరుగారిని అడగండి .

శ్రీ కె . రోశయ్యః స్పీకర్‌గారికి అపీల్ చేసేది, మీద్వారా వారికి చెప్పేది, వారికి ఇచ్చారు కాబట్టి నర్సింహయ్యగారు అంత టైం తీసుకుంటారు, వెంకట రెడ్డిగారు అంతే తీసుకోవాలి కదా ? వెంకట రెడ్డిగారు తీసుకుంటే, కిషన్ రెడ్డిగారు, కొమిరెడ్డి రాములు గారు అంతా తీసుకోవాలి . అరుణగారు గంటో గంటన్నరో మాట్లాడి ఉంటే, ఆమెగారికి కూడా నా వైపు నుండి హితవో, రిక్వెస్టో ఇదే సమాధానం వచ్చి ఉండేది . గఫూర్‌గారికి అని కాదు . జనరల్‌గా అందరూ టైమ్ రెస్ట్రిక్షన్ పెట్టుకుని ముగించగలగాలి తప్ప మనకున్న అన్ని సమస్యలు ఒక్కరోజు ప్రసంగంతో ఐపోతాయని దయచేసి భావించవద్దు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః సుబ్బారాయుడుగారూ, ఏదో చెబుతానన్నారు . చెప్పండి . ఆయన అభిలాష పడుతున్నాడు చెప్పనివ్వండి .

శ్రీ కె . సుబ్బారాయుడు (నర్సాపూర్)ః స్పీకర్‌గారు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను . నేను కోరేది ఏమిటంటే, గఫూర్‌గారు ఒక పద్ధతిగా మాట్లాడుతున్నారు . ఆయన ఎప్పుడూ ప్రొవోక్ చేయడంగానీ, వేరే విధంగాగానీ ఉండదు . గఫూర్‌గారు చెప్పేది కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వపరంగా నాలుగు సంవత్సరాల కాలంలో వైఫల్యం కొంచెం ఎత్తిచూపడం మీద రోశయ్యగారు ఆ విధంగా తొందరపడాల్సిన అవసరం లేదు . ప్రభుత్వ కార్యక్రమాల వైఫల్యాలను ఎత్తి చూపాల్సిన బాధ్యత మా అందరిమీద ఉంటుంది . గుప్తరాజుల కాలం స్వరయుగం అనేవిధంగా ఈ ముఖ్యమంత్రిగారు కానీ , మంత్రులు గానీ వారి యొక్క సమాధానం ఆ విధంగా ఉంటే, ఈనాడు ఉన్న పరిస్థితలను గురించి వారు కొంచెం వివరించారు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః సలహా చెప్పి కూర్చోండి . ఉపన్యాసం చేస్తానంటే ఎట్లా ? కూర్చోండి .

శ్రీ ఎం . ఎ గఫూర్ : మేడమ్, నేను ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి అందరికీ మనవిచేసేది, మీరు ఇండ్లు కట్టించదలచుకున్నారు . మేము హౌస్‌సైట్స్ అడిగితే ఏమంటారు ? మీరు గుడిసెలు అడుగుతారు మేము ఇంట్లే ఇస్తామని అంటూ, హైదరాబాద్ నగరంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారు ? కడప టౌన్‌లో మీరు కట్టించిన ఇండ్లలో ఉండడానికి ఏ పేదవాడు సిద్ధంగా లేడు . అనంతపూర్‌లో వెయ్యి ఎకరాలు ప్రభుత్వభూమి మేము చూపించి ఇది పేదలకు అందుబాటులో ఉంటుందని అంటే ఇవ్వడానికి సిద్ధంగా లేరు . అంటే ప్రభుత్వ భూమి అమ్మడానికి, పేదలను వూరు బయట పెట్టడానికి, ఇది ప్రభుత్వ విధానం అని మీరు చెప్పదలచుకున్నారు . ఇది స్వర్ణయుగం అనుకుంటే, ఇటువంటి స్వర్ణయుగం ప్రజలు ఒప్పుకోరు . దయచేసి వూరు దగ్గరలో ఇండ్లు కట్టించి ఇవ్వండి . ఆ రకంగా పేదవాడు మీకు దీవెనలు ఇస్తాడు . యూనిట్ కాస్ట్ పెంచండి . ఐ ఎస్ ఎస్ డిపి సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ ఏదయితే ఉందో, అది మీ గవర్నమెంట్‌గదా సార్ , రు . 64 వేలు సబ్సిడీ ఇస్తున్నారు, రు . 80 వేలు యూనిట్ కాస్ట్ పెట్టారు ఆ విధంగా చేయండి . ఆ విధంగా బడ్జెట్ పెంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను . నేను ఇంతకుముందే చెప్పాను అధ్యక్షా, రాష్ట్రంలో 1 కోటి మండి వ్యవసాయకూలీలు ఉన్నారు . వారి సంక్షేమం గురించి ఈ బడ్జెట్‌లో ఏమీ లేదు . ఒక కోటి మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు . వారికి కనీస వేతనాలు లేవు . కనీస వేతనాలు అమలుజరిపే యంత్రాంగం లేదు . ఉద్యోగ భద్రత లేదు . ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి . పెరుగుతున్న ధరలలో వారి కనీస జీవనప్రమాణాలు కాపాడుకునే పరిస్థితి లేదు . వారి గురించి ఈ బడ్జెట్‌లో ఒక్కమాట లేదు . మేము గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఒక పెద్ద ర్యాలీగా వచ్చినపుడు ఐఏఎస్ ఆఫీసర్‌తో ఒక కమిటీని వేసి వారు ఇతర రాష్ట్రాలలో కూడా చూచివచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు . అక్కడ కేరళలో ఉంది, ఇతర రాష్ట్రాలలో ఉండి చూశాము . కేరళలో స్కీములు ఉన్నాయి, అక్కడ స్కీములు ఉన్నాయి, గవర్నమెంట్ రు . 150 కోట్లు ఖర్చుచేస్తే అక్కడి కార్మికులకు ఎంతో మేలు కలుగుతున్నది . బెంగాల్‌లో ఒక మోడల్ ఉంది, అక్కడ పరిశ్రమ మూసివేస్తే రు . 750 లు ప్రతి కార్మికుడికి వస్తుంది . ప్రావిడెంట్ ఫండ్ ప్రతి కార్మికుడికి వస్తుంది . అట్లాంటిది చేయండి . ఒక కోటి మంది అసంఘటిత కార్మికుల గురించి లోచించండి . జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచే కార్యక్రమం జరుగుతోంది . మేము గ్రామాలలో చూస్తున్నాము, జిల్లాల్లో చూస్తున్నాము . రకరకాలుగా డైవర్ట్‌చేసి ఏము ఏదయితే పోరాడి సాధించామో, యుపిఏ ప్రభుత్వంతో ఒప్పించామో దానిని కూడా తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోంది . దయచేసి ఈ రోజు దానిని గురించి ఆలోచించండి . ప్రభుత్వరంగంలో సగం మంది కాంట్రాక్టు ఉద్యోగులే వున్నారు . ఈ రోజు సగంమంది కాంట్రాక్టు ఉద్యోగులతో మీ రధచక్రం నడుస్తుంది . మీ చక్రాలు కూడా కాంట్రాక్టు ఉద్యోగులుగా మారిపోతున్నారు . వారు ఎవరూ కూడా మీ పట్ల సంతోషంగా లేరు . రెగ్యులర్ చేస్తామని అన్నారుగానీ చేయడంలేదు . దానిని గురించి ఆలోచించడంలేదు . గ్రామసేవకులు, మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు . నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తిసామని చెప్పారు . వారి గురించి ఒక మాట మాట్లాడరు . అంగన్‌వాడి ఉద్యోగులకు కూడా ఇతర రాష్ట్రాలలో ఉండేమాదిరిగా పెంచుతామని అన్నారు . ఇప్పడు ఒక్క మాట కూడా మాట్లాడరు . కోటానుకోట్ల మంది ఉండే పేదవారి గురించి, వారి అభ్యుదయం గురించి, వారి భద్రత గురించి, జీవన ప్రమాణాలు పెంచేదాని గురించి విద్య, ఉపాధి గురించి వారి వైద్యం గురించి ఏమీ చూడకుండా , వారి గురించి ఏమీ మాట్లాడకుండా, కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం, లేకుంటే కార్పొరేట్

సంస్థల ప్రయోజనాల కోసం , పెద్ద బడ్జెట్ రూపొందించి, ఈ బడ్జెటే మొత్తం రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపుకు తీసుకుపోతుందని చెబితే దానిని బలపరచడానికి మేము సిద్ధంగా లేము .
మ. 12.50

కాబట్టి మేము చెప్పదలచుకున్నదేమిటంటే, అందరినీ కొంతకాలం, కొందరిని ఎల్లకాలం మోసం చేయవచ్చు. కాని అందరినీ ఎల్లకాలం మోసగించడం ఎవరికీ సాధ్యం కాదని గుర్తు పెట్టుకోండి. ఈ రోజు దళిత ప్రజలు, గిరిజన ప్రజలు, వెనుకబడిన కులాలకు సంబంధించిన వారు, మైనారిటీస్, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రజానీకం ఏకోన్ముఖులై అసంతృప్తికి గురవుతున్నారు. 902 జిఒ జారీ చేసి పట్టణాలలో మీరు బాదుతున్నారు. మీ బాదుడుకి జనాలు అల్లాడుతున్నారు. మీరు మీ బాదుడును ఆపకపోతే, రేపు ఎలక్షన్లలో వారు బాదే బాదుడును మీరు చూడాల్సి వస్తుంది. మీరు దీంతో ప్రజలకు దూరం అవుతునర్నారు. మీరు మీ చుట్టూ వుండే ధనవంతులకు ప్రయోజనకరంగా చేస్తున్నారు.

ధనవంతుల చేత ధనవంతుల కొరకు ధనవంతుల ద్వారా తయారు చేయబడిన బడ్జెట్ తప్ప, పేదవారి సంక్షేమం కాని, పేద వారి ప్రయోజనాలను కాని కాపాడాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన బడ్జెట్ కాదిది. ఇది ప్రజలకు వ్యతిరేకమైన బడ్జెట్. మీరు ఈ బడ్జెట్‌లో ఏమి క్లెయిమ్ చేసుకుంటున్నారో, దానికి పునాది లేదు. కాబట్టి ధనవంతుల కొమ్ము కాసి కాంట్రాక్టర్ల అవినీతిని ఈ రాష్ట్రంలో ప్రవహింపజేస్తున్న బడ్జెట్ ఇది. మీరే చెబుతున్నారు, ఇది ధన యజ్ఞమని. ధన యజ్ఞానికి మీరు చెప్పే అర్థం ఏమిటో నాకు తెలియదు కాని, ప్రజలు మాత్రం మిమ్మల్ని బాగా అర్థం చేసుకుంటున్నారు. ఆ ధన యజ్ఞంలో వచ్చే ఫలాలు మిమ్మల్ని ఇంటికి పంపించే ఫలాలుగా వుంటాయి. కాబట్టి ఇప్పటికైనా మీ పద్ధతులను సవరించుకుని, సరియైన పద్ధతిలో సవరణలను ప్రతిపాదించమని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్)ః అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి, గౌరవనీయులు, పెద్దలు రోశయ్య గారు 2008-09 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం కల్పించినందుకు తమకు ముందుగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2008-09 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను పెద్దలు, గౌరవనీయులు, పూజ్యులు, మేధా సంపద కలిగిన వారు, అనుభవజ్ఞులు ఆర్థిక రంగంలో ప్రతిభ కలిగిన వారు అయిన ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె.రోశయ్య గారు నాల్గవ సారి ప్రజలకు అందించిన బడ్జెట్‌ను చూస్తే, '' రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుడికి లేదు పన్ను పోటు, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి పెద్ద పెట్టు, ఇదంతా మన ముఖ్యమంత్రి గారు కలలు కన్న ఇందిరమ్మ రాజ్యానికి రూటు '' అని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఒక్క పైసా పన్నుల భారం లేకుండా, సంక్షేమ, ఇతర రంగాలకు పెద్దఎత్తున నిధులను కేటాయించడమనేది ఆర్థిక రంగంలో అనుభవజ్ఞులైన మన పెద్దలు రోశయ్య గారికే సాధ్యమవుతుంది. ప్రస్తుతం అమలులో వున్న జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతుల, మహిళల, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, పెన్షన్లు, గృహ నిర్మాణం, విద్య, వైద్య రంగాలకు పెద్దఎత్తున నిధులను కేటాయించడంతోపాటు కొత్తగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అదనంగా 5 జిల్లాలకు విస్తరించడం, ప్రాణహిత

చేవెళ్ల ప్రాజక్టుకు నిధులను కేటాయించడం, చూస్తే, ఇది ప్రజలు మెచ్చిన, ప్రజా రంజక బడ్జెట్‌గా, ముఖ్యమంత్రి గారు కలలు కన్న స్వర్ణయుగ సాకారంగా వర్ణించక తప్పదు.

2004 మే నాటికి, అంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న సమయంలో ఆర్థిక వృద్ధి రేటు 5.5 శాతానికి పడిపోగా అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 1995 నుంచి 2005 వరకూ వున్న రెవిన్యూ లోటును పూడ్చి, 2006 నాటికి రు.2800 కోట్ల రెవిన్యూ మిగులును సాధించడమనేది చిన్న విషయం కాదు. అది కూడా ఒక్క పైసా పన్ను భారం లేకుండా, గృహ విద్యుత్ ఛార్జిలు పెంచకుండా, ఉచిత విద్యుత్‌ను ఇస్తూ, ఇంత ప్రగతి సాధించడమనేది ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో రోశయ్య గారి ఆర్థిక క్రమ శిక్షణకు నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి గారిని, ఆర్థిక మంత్రి రోశయ్య గారిని అభినందించక తప్పదు.

2008-09 సంవత్సరంలో వార్షిక ప్రణాళిక రు.48.551 కోట్లు కాగా ప్రణాళికేతర గ్రాంట్ క్రింద దాదాపు రు.51.885 కోట్లుగా చేసి, వేల కోట్లలో వున్న మన బడ్జెట్‌ను లక్షల కోట్ల రూపాయలకు తేవడం జరిగింది. ఇది గత సంవత్సరం కంటే రు.13.185 కోట్లు అధికం . గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నపుడు, 2003వ సంవత్సరంలో ప్రణాళికా వ్యయం 23 శాతం వుండగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా 2006-07 నాటికి 32 శాతాన్ని సాధించగా, ఈ సంవత్సరం అంటే, 2008-09లో 43 శాతాన్ని సాధించాలని నిర్దేశించుకోవడం జరిగింది. ఆ ఘనత రోశయ్య గారికే దక్కింది.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే రెట్టింపు జనాభా వున్న ఉత్తరప్రదేశ్ ప్రణాళికా బడ్జెట్ కేవలం రు.25000 కోట్ల బడ్జెట్ కాగా, అభివృద్ధి చెందిన మహారాష్ట్ర బడ్జెట్ రు.25000 కోట్లు కావడం విశేషం . బంగ్లాదేశ్ బడ్జెట్ కంటే కూడా మన రాష్ట్ర బడ్జెట్ అధికం . రాష్ట్రంలో అశేష ప్రజల అభిమానాన్ని చూరగొని, ప్రజల అభిమానానికి అనుగుణంగా, రైతాంగం అభివృద్ధి, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని ఆంకాంక్షిస్తూ పని చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి రాజకీయ పార్టీ మద్దతు ఇవ్వాలని, మన రాష్ట్రాన్ని హరితాంత్రప్రదేశ్‌గా చేయడానికి సహకరించాలని ప్రతిపక్ష సభ్యులందరినీ కోరుతున్నాను.

క్షుణ్ణంగా మన ముఖ్యమంత్రి గారి తీరును గమనిస్తే, ప్రభుత్వం త్రిముఖ వ్యూహంలో రాష్ట్ర ప్రగతికి శ్రీకారం చుట్టింది. అందులో మొదటిది, రైతాంగం యొక్క అభ్యున్నతి, రెండోది, బడుగు, బలహీనవర్గాలు, పేదలు, మహిళలు, యువకుల, మైనారిటీల సంక్షేమం కాగా మూడోది, పారిశ్రామిక రంగ పునరుజ్జీవనం . మన రాష్ట్ర జనాభాలో 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న విషయం మనకందరికీ తెలుసు. అయితే రైతు బాగుంటేనే మన రాజ్యం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి గారు ఒక రైతు పక్షపాతిగా, వ్యవసాయం మరియు దానిపైన ఆధారపడిన రంగాలైన సాగునీటికి బడ్జెట్‌లో రు.16500 కోట్లు కేటాయించడం నిజంగా రాష్ట్ర ప్రగతికి శ్రీకారం చుడుతుందని, హరితాంధ్రప్రదేశ్ సాధనకు చేసే కృషి అవుతుందని తెలియజేస్తున్నాను.

సాగునీటి కేటాయింపులను చూస్తే, గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2003-04లో కేవలం రు.1528 కోట్లు వుండగా, 2004-05లో రు.3331 కోట్లు వుండగా, 2005-06లో రు.6524 కోట్లు, 2006-07లో రు.10041 కోట్లు 2007-08లో 13002 కోట్లు, ఈ సంవత్సరమైన 2008-09లో రు.16500

కోట్లు కేటాయించడం జరిగింది. గత 9 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులను, సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, అదే విధంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల, రైతులు తాము పెట్టిన పెట్టుబడులు కూడా రాక, కరెంటు బిల్స్ కట్టలేక, ఆత్మస్థయిర్యాన్ని కోల్పోయి, అచేతనావస్థలో, ఆత్మహత్యలు చేసుకుంటే, వారిని ఆదుకోవడానికి బదులు ఎక్స్‌గ్రేషియా కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులపట్ల చులకన భావంతో తెలుగుదేశం ప్రభుత్వం వారు మాట్లాడడం మనం చూసాము.

అటువంటి దీన పరిస్థితులలో వున్న రైతులను గమనించి, అప్పటి సిఎల్‌పి లీడర్ అయిన రాజశేఖర రెడ్డి గారు మండుటెండను సైతం లెక్క చేయకుండా సుమారు 1400 కిలో మీటర్ల పాదయాత్ర చేసి, తీవ్ర సంక్షోభంలో వున్న రైతులను ఆదుకోవడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఉచిత విద్యుత్‌ను ఇస్తామని, పాత బకాయిలను మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. చెప్పడమే కాదు, చెప్పిన మాటలను మానిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. ఆ విధంగా ప్రజల అభిమానంతో, రైతుల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తూ, పాత బకాయిలనుకూడా మాఫీ చేయడం జరిగింది.

అంతేగాక, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యం చేయబడిన సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిస్తూ, దూరాలోచనతో శాశ్వత పరిష్కారం కోసం ప్రాజక్టుల ద్వారా కోటి ఎకరాలకు నీరు అందించాలనే లక్ష్యంతో వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ప్రాజక్టుల రూపేణా నిలువరించి వ్యవసాయ రంగానికి మళ్లించి, మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని మన ముఖ్యమంత్రి గారి ఆశయం . ఇప్పటికే కొన్ని ప్రాజక్టులను పూర్తి చేసి, జాతికి అంకితం చేయగా, 2007 డిసెంబర్ నాటికి 14.25 లక్షల ఎకరాలకు నీటిని అందించగా, ఈ సంవత్సరం అంటే, డిసెంబరు 2009 మార్చి నాటికి దాదాపు 27 ప్రాజక్టులను పూర్తి చేసి మరొక 16.18 ల,క్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించడానికి కృషి చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, అధికారం వస్తుంది, పోతుంది. కాని ఆ అధికారంలో వున్నపుడు చేసిన మంచి పనులు ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతాయనే విషయాన్ని మనం గమనించవలసిన అవసరం వుంది.
మ.1.00

ప్రాజెక్టులన్నీ పూర్తయితే మన రాష్ట్రంలో ఇంతకుముందు ప్రాజెక్టులు నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ లేదంటే స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఇప్పటికీ మనం గుర్తు తెచ్చుకున్నట్లుగా మన ముఖ్యమంత్రి పేరు సువర్ణాక్షరాలతో ఈ రాష్ట్ర చరిత్రలో లిఖించబడుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. రైతుల సంక్షేమానికి జలయజ్ఞం ప్రారంభిస్తే, ధనయజ్ఞమని టి.డి.పివారు అభివర్ణిస్తున్నారు. అవినీతి పేరుకుపోయిందంటూ ప్రతీక్షణం అడ్డుతగులుతున్నారు. అవినీతి గురించి ఎవరు మాట్లాడాలి? అవినీతి ఎరుగని వారు మాట్లాడితే బాగుంటుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పనికి ఆహార పథకం, జన్మభూమి, హౌజింగ్ స్కీమ్‌లో ఇల్లు కట్టకుండానే, ఇల్లు కట్టినట్లుగా ఒక్కో ఇంటికి రెండు బిల్లులు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. చివరగా ఆనాడు సి.యం రిలీఫ్ ఫండ్‌లో అవినీతి మరీ పెరిగింది. అటువంటి వారికి ఈ రోజు అవినీతి గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? వారికి ఆ హక్కు లేదని ఈ సందర్భంగా

తెలియచేస్తున్నాను. వారికి తెలుసు. ఈ ప్రాజెక్టులను వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు పూర్తి చేస్తే తెలుగుదేశం పార్టీ వారు తమ మనుగడకే ముప్పుతుందని అడుగడుగునా అడ్డు తగులుతున్నారు. చరిత్రలో ప్రాజెక్టుల సృష్టికర్తగా రాజశేఖరరెడ్డిగారి పేరు ఉంటే, అడుగడుగునా అడ్డు తగులుతున్న పేరుగా టి.డి.పివారి పేరు చిరస్మరణీయంగా ఉంటుందని తెలియచేస్తున్నాను. అధికారం పోయి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా, ఇంకా అధికారంలో తాము ఉన్నామనే భ్రమలో ఉంటే, ఇదేదో తప్పుడు ప్రచారం చేసేందుకు వీరు చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

'' ప్రజా సమస్యలపై లేదు మీకు ఆరాటం, ప్రజా సమస్యలపై లేదు మీకు ఆరాటం, టి.విలలో కనిపించడానికే మీ పోరాటం, టి.విలలో కనిపించడానికే మీ పోరాటం, ఇంకా ప్రచారంపై మీకు వ్యామోహం,ఎప్పుడు మారుతుంది మీ దృక్పథం, ఏనుగు తోలే నయం ఉతికితే వస్తుందేమో తెల్లదనం, గమనిస్తున్నారు జాగ్రత్త మీ వైఖరిని జనం ''.

ప్రాజెక్టుల నిర్మాణాన్ని వారు ధనయజ్ఞంఅని అభివర్ణిస్తున్నారు. నిజంగా అది రైతులపాలిట ధన యజ్ఞమని మన ముఖ్యమంత్రి తెలియచేయడం జరిగింది. వాస్తవానికి తెలంగాణా ప్రాంతంలోని భూములను గమనిస్తే టిడిపి హయాంలలో ఒక ఎకరం రు.20,000 నుండి రు.30,000 పోయిన భూములు ఈ రోజు ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ఇంటీరియల్ గ్రామాల్లో 5 లక్షల వరకూ పోతోంది. రోడ్డు మీద ఉన్న భూములన్నీ ఒక ఎకరం కోటి రూపాయల వరకూ పలుకుతున్నాయి . తెలంగాణా ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయి. అమ్ముకోమని చెప్పలేదు. ఒకవేళ రైతులు పంటలు పండించుకోలేకపోతే భూమి నాకు ఉందనే ఒక ధీమాతో, ఆత్మస్థైర్యంతో జీవించగలుగుతున్నారని స్పష్టంగా చెప్పగలుగుతున్నాను. గత 9 సంవత్సరాల కాలంలో సాగునీటి వనరులు లేక భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న తెలంగాణా రైతులబాధలు ఆ ప్రాంతంలో కొన్ని వందల టియంసి నీరు వృధా అయి సముద్రంలో కలుస్తున్నా పట్టించుకొన్న పాపాన పోలేదు. అదే విధంగా, పశువులకు మేత దొరకక, త్రాగునీరు లేక పెంచిన చేతులతోనే రైతులు వాటిని కళేబరాలకు పంపిస్తే, ఆ రైతుల శాపనార్ధాల వల్లే అధికారం వారు కోల్పోయి కూర్చున్న సంగతి గమనించే పరిస్థితిలో కూడా వారు లేరని స్పష్టంగా తెలియచేయదలచాను. సాగునీరుపై నిర్లక్ష్యం చేయడంవల్ల తెలంగాణా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ రోజు తెలంగాణా వాదం బలపడింది. ఇంకొక విషయం చెప్పదలచాను, హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల అభివృద్ధి నోచుకోక వెనకబడ్డ విషయం వాస్తవం. సాగునీటి వనరులు లేని మెతుకులేని అంటే మా మెదక్ రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు అందించేందుకు ఇంతకుముందు ఎన్నడూ ఊహించని విధంగా ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌లు గౌరవ ముఖ్యమంత్రిగారు రూపొందించడం ద్వారా 160 టియంసి నీరు దాదాపు 12.20 లక్షల ఎకరాలకు , మెదక్, రంగారెడ్డి, అదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలకు అందించడానికి రు.17.875 కోట్ల వ్యయంతో దశలవారీగా ఈ ప్రాజెక్టులని పూర్తి చేయడానికి కృషి చేయడం జరుగుతుంది. ఈ ప్రాజక్ట్ చాలా పెద్ద ప్రాజెక్ట్ అయినప్పటికీ ప్రతీ నియోజకవర్గంలొ ఈ ప్రాజెక్ట్ పనులని త్వరగా చేపట్టాలని ఈ సభా ముఖంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దీని వల్ల ఈ తాలంగాణా ప్రాంతంలో దాదాపు ఏడెనిమిది జిల్లాలకు ఉపయోగం కలుగుతుంది. అదే విధంగా, ముఖ్యమంత్రిగారిని ఈ జిల్లా వాసులు ఎప్పటికీ రుణపడి ఉంటారని కూడా తెలియచేస్తున్నాను. కేవలం భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ ప్రాజెక్ట్ కొత్త ఊపిరిని ఇస్తుందని తెలియచేస్తున్నాను. మెదక్‌లో సాగునీటి వసతి లేని నా నియోజకవర్గమైన నర్సాపూర్‌లోని రెండు మండలాలకు ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌ల వల్ల లాభిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు

మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్‌ని 5 మండలాలకు విస్తరించాలని కోరినప్పుడు వారు వెంటనే సర్వే చేయించి ఈ ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌లో ఇన్‌క్లూడ్ చేసినందుకు సభాముఖంగా వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లా లాంటి ఎడారి ప్రాంతాన్ని శస్యశ్యామలం చేస్తామని అప్పటి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు దత్తత తీసుకొని, దత్తత తీసుకున్న జిల్లానే పూర్తిగా ఎడారిగా మార్చడం జరిగింది. ఈ రోజు ముఖ్యమంత్రి ఎక్కడ వీలుంటే అక్కడ సముద్రపాలవుతున్న నీటిని ప్రాజెక్ట్ రూపంలో అవకాశం లేని జిల్లాల్లో ఇరిగేషన్ మీద ప్రత్యేకమైన శ్రద్ధని కనపరుస్తున్నారు. వారి హయాంలో తెలంగాణా ప్రాజెక్టులపద్ద శంఖుస్థాపన చేసిన రాళ్లు సమాధిరాళ్లుగా వెక్కిరిస్తున్నాయి.రైతుల సమస్యలు ఆ రోజు పట్టించుకోలేదు. ఈ రోజు, రైతుల మీద ప్రేమ ఒలకపోస్తున్నారు. వారు చేస్తున్న మోసాన్ని మరచిపోయి ఈ రోజు ప్రాణహిత, చేవెళ్లకు పాద యాత్రఅని ఒక కొత్త నటనను వారు ప్రారంభించారు. వారి ఉద్ధేశ్యం ఏమిటో?

'' ప్రాణహిత, చేవెళ్లకు ప్రాణం పోసింది ఎవరు, ప్రాణహిత, చేవెళ్లకు ప్రాణం పోసింది ఎవరు? పదవులు కోల్పోయి పాదయాత్రలు చేస్తున్నది ఎవరు? అధికారంలో ఉన్నన్నాళ్లూ మర్చిపోయారు పాపం, పట్టి విడవదులే వీరికి రైతులకు చేసిన ఈ ద్రోహం, ఛీ కొట్టినా ఫీల్ అవ్వరులే తెలుగుదేశ జనం ''

(అంతరాయం)

నేను బడ్జట్ మీదనే మాట్లాడుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్ల క్ష్యాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. పాదయాత్రలే కాదు, రైతు ధర్నాలు, రైతు గర్జనలు, రైతు మీద అవగాహనలే ని వారు టైమ్ కాని టైమ్‌లో ఏరువాక చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, సోదరి సునిత మాట్లాడుతూ, ప్రాణహిత, చేవెళ్ల గురించి పద్యం చెప్పారు. మేము ఏమి పొరపాటు చేశామో అడగదలచుకున్నాము. ఏదో సభలో మూడు సంవత్సరాల క్రిందట ప్రభుత్వం వెంటనే టేకప్ చేస్తామన్న ప్రాజెక్ట్, చేపట్టని కారణంగా ఒక సంవత్సర తరువాత వారు చేపట్టాలని ప్రజా ఉద్యమం ద్వారా ఒత్తిడి తీసుకురావడానికి పాదయాత్ర చేశాము. వారి నాయకుడు చేస్తే అది పవిత్ర యాత్ర, మేము ప్రజా సమస్య మీద చేస్తే అది రాజకీయ యాత్ర, ఇది ఎలా అవుతుంది? అదే విధంగా, కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు ఉన్నారు. ఈ రోజు ప్రభుత్వం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగారు ఎక్కడకి వచ్చినా మా జిల్లాకు వచ్చినప్పుడు కూడా చెబుతున్నారు. ప్రతి జిల్లాలో చెబుతున్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులు అయిపోయినట్లుగా మాట్లాడుతున్నారు. ఇంతవరకూ తట్టెడు మట్టి అయినా, దానికి సంబంధించి ఒక్క కాగితం అయినా కదిలిందా? ప్రాజెక్ట్ వచ్చినట్లు వారు చెబుతున్నారు.

మ.1.10

దానిపైన మేం మాట్లాడితే అపోజిషన్ పార్టీవాళ్లు రాజకీయం చేస్తున్నారనడం ఎంతవరకు సమంజసం? మీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు మీ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి చెప్పండి. సార్, మనం మాటిచ్చి మూడు సంవత్సరాలైనా తట్టెడు మట్టి తీసింది లేదు. అసలు మహారాష్ట్రకు బ్యారేజ్ ఎక్కడ కడతారో కూడా లెటర్ రాయలేదు అని ఈ విధంగా మోసపూరితంగా మాట్లాడుతున్న ప్రభుత్వాన్ని మీరు నిలదీసేది పోయి, ఒత్తిడి తెచ్చేది పోయి అపోజిషన్‌గా మేము ఒత్తిడి తెస్తుంటే మమ్మల్ని విమర్శించడం ఏమిటమ్మా ఇది? సమంజసంగా వుందా మీకు? మేం చేస్తున్నది కనీసం మీకు ఒకవిధంగా బలాన్ని ధైర్యాన్ని చేకూరుస్తుందని

తెలుసుకోకుండా ఎవర్నో మెప్పించడానికి అమాయికంగా మాట్లాడుతున్నారు. రేపు ప్రజలు చెబుతారులే. ఇంకొక ఆరు నెలలైతే మీరూ, మేమూ అందరం ప్రజల దగ్గరకెళతాము. అప్పుడు మాట్లాడదాము. మీ దగ్గరకొచ్చి మేము, మా దగ్గరకొచ్చి మీరు ఇప్పుడు ఏమి మాట్లాడినా ప్రయోజనం లేదు. ఈవిధంగా మీరు ఎవరికి భజన చేస్తున్నారో రేపు ఈ విషయాలన్నీ ప్రజలే తేలుస్తారు.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, నేను చెప్పేదేమంటే తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పాలనలో తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు ప్రారంభించలేకపొయారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తరువాతనే చేపట్టడం జరిగిందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాను. వారు అధికారంలో వున్నప్పుడు ఇలాంటి పాదయాత్రలు చేసివుంటే బాగుండేదని తెలియజేయదలచుకున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి తెలంగాణా ప్రాంతంలో ఈ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారని వారు చెప్పారు కాబట్టి మా మెల్యేలం గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. ఇంతకుముందు ఇదే శాసనసభలో నేను మాట్లాడుతూ ఎస్టిమేట్లు అయితే తయారు చేయడం జరిగింది. అట్లాగే పనులు కూడా తొందరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని సభా ముఖంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. వారి హయాంలో మొత్తంగా తెలంగాణా ప్రాంతం నిర్లక్ష్యం చేయబడింది. ఇప్పుడు మాత్రం రాజకీయం చేస్తున్నారని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. వారి పాలనలో రైతులు కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతూ వుంటే వారిపైన కేసులు పెట్టడం జరిగింది. లేదంటే మీటర్లు ఎత్తుకుపోవడం జరిగింది. అదేవిధంగా నాలుగు నుంచి ఐదు గంటల పాటు కూడా సరిగా కరెంటు సప్లై చేయలేని పరిస్థితి అప్పుడు వుండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వస్తూనే ఏడు గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని చెప్పడం జరిగింది. ఏడుగంటల పాటు ఉచిత విద్యుత్తు రైతులకిస్తామన్నప్పుడు ఏడు గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా సాధ్యం కాదు. ఒక వేళ ఇచ్చినా ఆ తీగల్లో కరెంటు వుండదు. అది కేవలం బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికొస్తుందని వారు ఆ రోజున చెప్పడం జరిగింది. కాని అనుకున్నది అనుకున్నట్లుగా ఎన్ని ఇబ్బందులున్నా రైతులకు హామీ ఇవ్వడం జరిగింది కాబట్టి కచ్చితంగా కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో మూడున్నర సంవత్సరాలైనా ఇంకా ఉచిత విద్యుత్తును రైతులకివ్వడం జరుగుతున్నది. ఇది చూసిన వారు కూడా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం సాధ్యమౌతుందని తెలుసుకొని మేం కూడా రైతులకు తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తామని ముందుకొస్తుంటే ఈ రోజున రైతులు వాళ్లను నమ్మే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను.ఎందుకంటే మనం మనం ఎన్ని రాజకీయాలు మాట్లాడుకున్నా ఆ రోజున మేం ఉచిత విద్యుత్ ఇస్తామని ముందుకొచ్చినప్పుడు కుదరదు అన్న వారే ఇవ్వాళ ఉచిత విద్యుత్ ఇస్తామంటుంటే గ్రామాలలోని రైతులు ముక్కున వేలేసుకొని ఆశ్చర్యంగా మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

ఇక చెరుకు రైతుల గురించి ఈ రోజున ధర్నాలు చేస్తున్నారు. ఆరోజున చెరకు రైతులకు కనీస మద్ధతు ధర లేకపోవడం వల్ల చేతికంది వచ్చిన పంటను కాల్చి వేసుకున్న సందర్భాలున్నాయి. ఆ రోజున మద్ధతుధర ప్రకటించమని కోరినా ప్రకటించకుండా రైతుల విషయంలో ఏ మాత్రం దయాదాక్షిణ్యం లేకుండా వ్యవహరించారు. ఆ రోజున చెరకు రైతులకు సంబంధించిన సంక్షేమం ఏ మాత్రం పట్టించుకోకుండా నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్‌ను అమ్మేయడం జరిగింది. కాని ఈనాడు చెరకు రైతుల గురించి రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారు. వాళ్లు చేస్తున్న ధర్నాల్లో వాళ్ల కార్యకర్తలు మాత్రమే పాల్గొంటున్నారు తప్పితే ఏ ఒక్క రైతు కూడా

వాళ్ల పక్షాన లేరని తెలియజేస్తున్నాను. మొన్న మేము షుగర్‌కేన్ ఇండస్ట్రీస్ మినిస్టర్ డాక్టర్ జె. గీతా రెడ్డి గారిని గౌరవ ముఖ్యమంత్రి గారిసమక్షంలో పలుసార్లు కలిసి చెరుకు రైతులు సంక్షోభంలో కూరుకు పోవడానికి అవకాశమివ్వకుండా చెరకుకు మద్దతు ధర ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. వారు నాలుగైదు సార్లు మేనేజ్‌మెంటు వారితో మాట్లాడి పోయిన సారి ఇచ్చిన ధర రు. 1170/లు ఈసంవత్సరం కూడా కచ్చితంగా ఇప్పించడం జరుగుతుందని హామీ ఇచ్చిన మేరకు ఈ సంవత్సరం కూడా చెరకుకు కనీస మద్ధతు ధర రు. 1170 ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా క్రాప్‌లోన్ పొందాలంటే కోఆపరేటివ్ బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి వుండేది. కాని ఇప్పుడు రైతులకే కాదు కౌలుదారులకు కూడా బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించిన ఘనత మన ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా కోఆపరేటివ్ బ్యాంకుల గురించి మనందరికీ తెలుసు. అవి నూటికి నూరు శాతం రైతుల బ్యాంకులు. అటువంటి బ్యాంకుల పరిస్థితి వారి తొమ్మిది సంవత్సరాల హయాంలో నిర్వీర్యమై పోయింది. వాటికి ఎలక్షన్లు కూడా జరిపే పరిస్థితి లేకుండా పోయింది. ప్రతి బ్యాంకు అప్పుల ఊబిలో కూరుకుపోయిన పరిస్థితి వుండేది. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోఆపరేటివ్ సంస్థలకు ఎలక్షన్స్ నిర్వహించి వాటికి అవసరమైన నిధులు కేటాయించి రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేయించడం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని ఇప్పుడు వాళ్లు చెబుతుంటే నమ్మే పరిస్థితిలో ఈ రోజున రైతులు లేరని స్పష్టం చేయదలచుకున్నాను. మహిళా సంఘాలకు పావలా వడ్డికే రుణాలిస్తున్న విధంగానే రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుపోకుండా వారికి కూడా పావలా వడ్డికే రుణాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకం. దాని కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 310 కోట్లు కేటాయించడం అన్నది నిజంగా రైతుకు ఒక వరంగా నేను అభివర్ణించకతప్పదు. అదేవిధంగా కేంద్రం సహకారంతో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఫర్టిలైజర్స్ ఇవ్వడం జరుగుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని మధ్యదళారీల ప్రమేయం లేకుండా మహిళా సమాఖ్యల కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ రోజు వరికి, మొక్కజొన్నకు కేంద్రం మద్ధతు ధర ప్రకటించింది. అది వారి ఘనకార్యమని చెప్పుకుంటున్నారు. కాని కేంద్రంలో అధికారంలో వున్నది కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వమన్న సంగతిని వారు మరచిపోయారన్న విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఆనాడు కేంద్రంలో అధికారంలోవున్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించినవారు వాటికి మద్ధతు ధరలు ఇప్పించలేకపోయారు కాని ఈనాడు మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వుంది. మన రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రులు చేసిన కృషి వల్లనే వాటికి మద్ధతు ధర వచ్చిందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. అయినా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ఘనత వారిదే అని వారు చెప్పుకుంటే ఆ క్రెడిట్ వారికే ఇద్దామన్న విషయం సభ దృష్టికి తీసుకొస్తూ వారు పరిస్థితులను ఎరిగి మాట్లాడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఒకవేళ అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల రైతులకు పంట నష్టం జరిగినట్లయితే రైతుల పంటలకు ఇన్సూరెన్స్ కల్పించే విషయంలో నేను గతంలో ప్రతపక్షంలో వుండి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని చెప్పినా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతున్నది. అలాగే ఈ ప్రభుత్వం వచ్చాక విత్తన గ్రామాలు, పొలంబాట, పంట మార్పిడి, ఆరుతడి పంటలు మొదలైన అధునాతన ప్రక్రియల ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

అదే విధంగా రైతులకు సంబంధించినటువంటి పాడి పశువులను పెంపొందించడానికి 50 శాతం సబ్సిడీ క్రింద సియంపియం ప్యాకేజీ క్రింద ' పశుక్రాంతి ' అనే పథకాన్ని ప్రవేశపెట్టి మేలు జాతి పశువులను కొనేందుకోసం, దాదాపు ఒక లక్ష పశువుల పంపిణీ కోసం రూ. 200 కోట్లను బడ్జెటులో కేటాయించడం జరిగింది. అదే విధంగా చిన్న నీటి చెరువుల అభివృద్ధి కొరకు Community Based Tank Management Project క్రింద 21 జిల్లాలకు రూ. 144 కోట్లు కేటాయించడం జరిగింది. దీని వల్ల కొత్త ఆయకట్టును స్థిరీకరించడానికి అవకాశం ఉంటుంది. మన రైతుల గుండెల్లో నిండిన ఆనందాన్ని శాశ్వతం చేయడానికి, మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, హరితాంధ్రప్రదేశ్ సాధనకు మన ముఖ్యమంత్రిగారు చేసిన ఈ కృషి అభినందనీయం, హర్షించదగ్గదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక గృహ నిర్మాణ విషయానికి వస్తే – మన రాష్ట్ర బడ్జెటులో రెండో స్థానాన్ని గృహ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. దీనికోసం దాదాపు రూ. 5850 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రతి మానవునికి కూడు, గూడు, గుడ్డ అవసరం . అది కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని నమ్మి ఏ రాష్ట్రంలో ఏముఖ్య మంత్రి కూడా చేయనటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని మూడు ఫేజుల్లో రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని, మున్సిపాలిటీని దృష్టిలో పెట్టుకుని పెద్ద ఎత్తున ఇళ్లు నిర్మించడానికి, గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చదిద్దడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. సొంత ఇళ్లు కలగా వున్నటువంటి గ్రామీణ ప్రాంతాల వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించడం, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ గృహకల్ప ద్వారా సొంత ఇంటి కలను నిజం చేయడం జరుగుతోంది. ఇళ్ల నిర్మాణంలో మన రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. మూడు ఫేజుల ఇందిరమ్మ గ్రామాలలో దాదాపు 80 లక్షల ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2006-07 మొదటి ఫేజు ఇందిరమ్మ గ్రామంలో 19 లక్షల ఇళ్లకు గానురూ. 1821 కోట్లు, 2007-08 లో రెండవ ఫేజు క్రింద 25.71 లక్షల ఇళ్ల నిర్మాణానికి గాను రూ. 4793 కోట్లు, ఈ సంవత్సరం అంటే 2008-09 లో మూడో ఫేజు క్రింద 30 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5850 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందిరమ్మ గ్రామాలలో ఇంటికి ప్రభుత్వ నుంచి అందే సహాయం రూ. 31 వేలైతే, డ్వాక్రా గ్రూపు మహిళల ద్వారా మొదటి ఫేజు లో రూ. 10 వేలు పావలా వడ్డీకి ఇప్పించడం జరిగింది. రెండో ఫేజు ఇందిరమ్మ గ్రామాలలో రూ. 20 వేలను పావలా వడ్డీకి ఇప్పించడం జరిగింది. ఆవిధంగా ఒక్కొక్క యూనిట్/ఇళ్లు ను రూ. 51 వేలతో నిర్మించే విధంగా ప్రభుత్వం చేపట్టిన విషయం చాలా సంతోషకరమైన విషయం .

కని పెంచిన పిల్లలే తల్లిదండ్రులను పట్టించు కోకుండా వున్న పరిస్థితులలో ఉన్న 65 ఏళ్లు దాటిన వృద్ధులకు, భర్తలు కోల్పోయి, పిల్లలను పోషించుకోవడానికి స్తోమత లేని వితంతువులకు, ప్రతి పనికి ఇతరులపై ఆధారపడి ఈసడింపులకు గురవుతున్న వికలాంగులకు వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి నెలా వారికి రూ. 200 లను పెన్షన్ క్రింద ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో వున్న పెన్షన్లు కేవలం 18 లక్షలైతే, నెలకు కేవలం రూ. 75 లు ఇస్తే, అది కూడా ఆరు నెలలకు ఒకసారి జన్మభూమి కార్యక్రమంలో ఇస్తే – ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2005-06 లో పెన్షన్లను 21.97 లక్షలకు పెంచి ప్రతినెలా ఇచ్చే మొత్తాన్ని రూ. 100 లకు పెంచడం జరిగింది. ఇందిరమ్మ గ్రామాలలో 8.47 లక్షల పెన్షన్లను అదనంగా శాంక్షన్ చేసి వాటికి రూ. 445 కోట్లు కేటాయించడం జరిగింది. 2007-08 లో రెండో ఫేజు ఇందిరమ్మ

గ్రామాలలో 8.47 లక్షల పెన్షన్లను అదనంగా శాంక్షన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 47.89 లక్షల పెన్షన్లు శాంక్షన్ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. దీన్ని బట్టి అర్హులైన 65 ఏళ్ల దాటిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులలో ఎవ్వరూ కూడా పెన్షన్లు లేని వారుగా మిగిలిపోరని తెలియజేస్తున్నా ను. అయితే కొన్ని కారణాల వల్ల మిగిలిపోతున్న వారందరినీ దృష్టిలో పెట్టుకుని వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సభాముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వికలాంగుల పరిస్థితి నిజంగా చాలా దయనీయంగా వుంది. నూరు శాతం disability వున్న వికలాంగులు ఎవరైతే వున్నారో,వారికి ఎప్పుడూ ఒకరు వెంట వుండి పని చేయవలసిన పరిస్థితి వుంది కాబట్టి వారికి సంబంధించిన పెన్షన్ మొత్తాన్ని పెంచవలసిందిగా ఈ సభాముఖంగా ఆర్థిక మంత్రిగార్కి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందిరమ్మ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. తాగునీటి సమస్యకు సంబంధించి పోయిన సారి నాబార్డులో కొన్ని గ్రామాలు తీసుకోవడం జరిగింది. ఆ నాబార్డు గ్రామాలలో నీటి సమస్య తీరలేదు, నిధులు కేటాయించలేదు, కాబట్టి అటువంటి గ్రామాలను దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామానికి సంబంధించిన తాగునీటి సమస్యతోబాటు, విద్యుత్ సమస్య, రూ. 125 లకు మీటర్, రాజీవ్ గ్రామీణ విద్యుత్ యోజన పథకం ద్వారా గ్రామాలకు విద్యుత్ సౌకర్యం, భారత్ నిర్మాణ్ లాంటి కార్యక్రమాల ద్వారా మంచినీటి సౌకర్యం, రోడ్డు వసతి, విద్యా ప్రమాణాలు పెంచేందుకు అదనపు తరగతి గదుల నిర్మాణం వంటివి ఇందిరమ్మ గ్రామాలలో చేపట్టి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించి అన్ని సమస్యలు తీర్చడానికి కృషి చేయడం జరుగుతోంది. " మూడు ఫేజుల ఇందిరమ్మ పథకం కల్పించెను ప్రతి గ్రామానికి సదుపాయం – అంది వచ్చిన ప్రతి గడపకు ప్రభుత్వ పథకం – ఇదే ఇదే ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం " అని తెలియజేస్తూ, ఈవిధంగా మన దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేసి కొన్ని కొన్ని వేల కోట్లు వెచ్చించి ప్రతి గ్రామానికి వ్యక్తి గత సమస్యలతోబాటు మౌలిక సదుపాయలు కల్పించి మన రాష్ట్రాన్ని మన దేశంలోనే ఇందిరమ్మ గ్రామాల ద్వారా ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నాలను అందరూ కూడా హర్షించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రతి మానవునికి ఆహార భద్రత కల్పించవలసిన అవసరం వుంది. ఆకలి చావులు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టడం నిజంగా పేద ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీని కోసం బడ్జెటులో రూ. 1980 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంతకు ముందు స్వర్గీయ యన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. తర్వాత చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు సమయంలో ఈ రెండు రూపాయలకు కిలోబియ్యం పథకాన్ని కొనసాగిస్తామని చెప్పినా, దానికి కూడా నిధులు కావాలని బియ్యం ధరను పెంచామని చెప్పారు. కానీ తర్వాత అదీ లేదు ఇదీ లేదు, రెండింటినీ ప్రక్కదారి పట్టించడం జరిగింది. యన్ టిఆర్ వారసులం అని చెప్పుకునే వీళ్లు, వారి ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్నామని చెప్పుకునే వీళ్లు, వారు అమలు చేసిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ఎందుకు అమలు చేయలేదో వారికే తెలియాలి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సేవలను ఇంకా మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో రేషన్ కార్డులు లేనివారికి కొత్తగా ఐరిస్ కార్డులు ఏర్పాటు చేసి, బోగస్ కార్డులను ఏరివేసి, ప్రతి కుటుంబానికి కార్డు ఇవ్వడం జరిగింది. వారి హయాంలో ఒక కుటుంబానికి రేషన్ కార్డుంటే, ఆ కుటుంబ సభ్యుల పేర్లు అందులో ఉండేవి

కాపు. పేర్లు నమోదు చేసుకోమని అడిగినా, లేదా కొత్త కార్డు అడిగినా ఇచ్చే పరిస్థితి లేదు ఆరోజు . అయితే ఈనాడు కుటుంబం నుంచి కొడుకులు సెపరేటు అయినా వారికి కూడా సెపరేటుగా కార్డులు ఇవ్వడం జరుగుతోంది. కార్డులు ఇవ్వడంతోనే సరిపోదు, వారి కుటుంబానికి సరిపడా రేషన్ సరఫరా చేయడం జరుగుతోంది. ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిలా వుండే రేషన్ డీలర్లకు కొన్ని సమస్యలు వున్నాయి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో వాళ్లు పాలుపంచుకుంటున్నారు. అయితే వారి కమిషన్ విషయంలో కొంత జాప్యం జరుగుతోంది. ఇంతకు ముందు మన ముఖ్యమంత్రిగారు వారికి ఇచ్చే కమిషన్‌ను రూ. 12 నుంచి రూ. 25 లకు పెంచుతామని చెప్పారు. కాబట్టి దాన్ని ఈ బడ్జెటులో చేర్చి వారికి తప్పకుండా పెంచిన కమిషన్‌ను ఇవ్వాలని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

ప్రతి మానవునికి పని వుంటేనే తిండి దొరుకుతుందని, దాని వల్ల ఆకలి చావులు, ఆత్మహత్యలు నివారించవచ్చని నమ్మిన ప్రభుత్వంగా –పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పని హక్కును కల్పించడం జరిగింది. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించడమే ధ్యేయంగా పెట్టుకుని ఈ పథకాన్ని మన గౌరవనీయులు, పెద్దలు , యుపిఏ ఛైర్‌పర్సన్ అయిన శ్రీమతి సోనియాగాంధీగారు, అదేవిధంగా పెద్దలు, ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారు మన ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా మన రాష్ట్రంలోనే ప్రారంభించడం జరిగింది.
మ. 1.30

ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ వంద రూపాయల కూలీ దొరుకుతుంది. దీని వల్ల వాళ్ల వార్షిక ఆదాయం కూడా పెరుగుతుంది. వారు ఆర్థికంగా బలపడుతున్నారు. పనిలేక వలసలు పోయే వారు లేరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఎక్కడైనా పని ఆగిపోతే, వాళ్లు నేరుగా ఎం.ఎల్.ఏలకు ఫోన్లు చేసి, ఈరోజు గ్రామంలో పని ఆగిపోయింది, మాకు పని కల్పించండి అని అడుగుతున్నారు. ఈ విధమైన హక్కు వారికి ప్రభుత్వం కల్పించిందని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా పని చేసే చోట త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ వంటి సదుపాయలు కల్పించడం జరిగిందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ కల్పించే ఏర్పాటు చెయ్యడం కూడా జరుగుతుందని, ఈ పథకం వల్ల గ్రామాస్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దాదాపు 80 లక్షల మందికి ఉపాధి కల్పించడం కోసం 1313 కోట్ల రూపాయలు పోయిన బడ్జెట్‌లో కేటాయించగా, ప్రస్తుత సంవత్సరం 3000 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. కేంద్ర వాటా క్రింద మూడు వందల కోట్ల రూపాయలు కూడా బడ్జెట్‌లో కేంద్రీకరించడం జరిగింది.

అధ్యక్షా, మన రాష్ట్రం సాగునీటి రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో పారిశ్రామిక రంగానికి కూడా అంతే ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. టి.డి.పి వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి కేవలం ఐ.టి రంగానికి మాత్రమే పరిమితం కావడం జరిగింది. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని వారు చెప్పుకోవడం జరిగింది. అది కేవలం గోబెల్స్ ప్రచారమే! వాళ్లు పెట్టుబడులను ఆకర్షించలేకపోయారు. మన ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి, సాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే విధంగా పారిశ్రామిక రంగానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కొన్ని లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. టి.డి.పి వాళ్లు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో కేవలం 4300 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్ రూపంలో వచ్చింది. మరి, ఈ ప్రభుత్వ

హయాంలో ఈ మూడున్నర సంవత్సరాలలో 12,350 కోట్ల రూపాయల పెట్టుబడులను తెచ్చుకోవడం జరిగింది. దీని వల్ల లక్షా డెబ్భై రెండు వేల ఆరు వందల పదహారు మందికి ఉపాధి కూడా కల్పించడం జరిగింది. పారిశ్రామిక రంగానికి 530 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అదే విధంగా మౌలిక సదుపాయాల కోసం 73 శాతం అధికంగా, అంటే 2277 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే కాదు విద్యుత్ ఛార్జీలను తగ్గించడం జరిగింది.

అధ్యక్షా, 2005-06 సంవత్సరంలో ఒక యూనిట్‌కి మూడు రూపాయల డెబ్భై పైసలుంటే, 2007-08 సంవత్సరానికి వచ్చేసరికి ఒక యూనిట్‌కి మూడు రూపాయల యాభై పైసలు అయ్యింది. దీని వల్ల ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించడానికి అవకాశం ఉంది. పారిశ్రామిక రంగం బాగా అభివృద్ధి చెందితేనే నిరుద్యోగ సమస్యలు తీరతాయి కాబట్టి అనేక కొత్త పరిశ్రమలను తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ దిశగా కేంద్రప్రభుత్వ సహకారంతో ఎస్.ఇ.జెడ్ల ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ మండళ్ల ద్వారా 35 వేల కోట్ల రూపాయల పెట్టుబడి రావడానికి అవకాశం ఉందని, దాదాపు 25 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో బాగా చదువుకున్న వారికి, వారి నైపుణ్యానికి తగ్గట్లుగా ఉద్యోగాలు రావడం లేదని, నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న వారికి శిక్షణ ఇవ్వడానికి జవహర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి, 294 కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సెంటర్లలో ట్రైనింగ్ అయిన వారికి సాఫ్ట్ వేర్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. ఈ నాలెడ్జ్ సెంటర్ల కోసం 13 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా, గ్రామాలలోని నిరుద్యోగులకు "రాజీవ్ ఉద్యోగ శ్రీ " పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇప్పించి, వారికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. దీని కోసం 2007-08 సంవత్సరంలో 25 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ సంవత్సరం 130 కోట్ల రూపాయలు కేటాయించి, ఎక్కువ మందికి ట్రైనింగ్ ఇప్పించేందుకు ప్రయత్నం జరుగుతోంది. " రాజీవ్ ఉద్యోగ శ్రీ " ద్వారా ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలను ఏర్పాటు చేసి పారిశ్రామిక సంస్థలను ఆహ్వానించి నేరుగా ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. మా నియోజకవర్గంలో దాదాపు 1100 మంది జాబ్ మేళాకు రావడం జరిగింది. ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ వారు డైరెక్ట్‌గా 650 మందిని ఉద్యోగంలో తీసుకున్నారు. మిగిలిన 500 మందిని ట్రైనింగ్‌కి తీసుకున్నారు. మళ్లీ ఇప్పుడు 200 మందికి అదనంగా ట్రైనింగ్‌కి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, రాజీవ్ యువశక్తి ద్వారా సబ్సిడీ పై లోన్ ఇప్పించి, వారి కాళ్ల పై వారు నిలబడేందుకు, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని, దీనికోసం బడ్జెట్‌లో 87.50 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. " నిరాశ నిస్పృహలకు విముక్తి రాజీవ్ యువశక్తి" "నిరుద్యోగ యువతకు రాజీవ్ ఉద్యోగ శ్రీ ఒక శక్తి !" "యువత స్వావలంభన పైనే ప్రభుత్వానికి ఆశక్తి, ప్రతిపక్షాల కుయుక్తి ఆపలేరు ఈ యువశక్తి '' అని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతానికి సరైన రవాణా సౌకర్యాలుండాలి. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశలో రవాణా సౌకర్యం కల్పించడం కోసం 2007-08 సంవత్సరంలో ఆర్ అండ్ బికి 943 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ సంవత్సరం 1445 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పంచాయతి రాజ్ శాఖకు 328 కోట్లరూపాయలు నుండి 549 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం

జరిగింది. అదే విధంగా విమానాశ్రయాల అభివృద్ధి కోసం అరవై కోట్ల రూపాయలు, ఓడ రేవుల అభివృద్ధి కోసం 65.24 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి సంబంధించి 68 శాతం అధికంగా, మున్సిపల్ పరిపాలనకు 70 శాతం అదనంగా నిధులు కల్పించడం జరిగింది. మౌలిక సదుపాయాలు కల్పించడానికి, రహదారుల సౌకర్యం కల్పించడానికి బడ్జెట్‌లో 992.70 కోట్ల రూపాయలు, సురక్షితమైన త్రాగు నీరు అందించేందుకు 840 కోట్ల రూపాయలు, ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహం అందించేందుకు 150 కోట్ల రూపాయలు, వెనుకబడిన ప్రాంతాల సహాయనిధి కోసం 381 కోట్ల రూపాయలు కేటాయించి, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాల సహాయనిధి ద్వారా గ్రామాలలోని సర్పంచ్‌లకు, మండలాలోని ఎం.పి.టి.సిలకు నిధులు కేటాయించడం వల్ల, వారికి రావాల్సిన నిధుల ద్వారా ఆ గ్రామాలను అభివృద్ధిపరచడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రోజురోజుకీ పెరుగుతున్నటువంటి పట్టణ ప్రాంతాల అభివృద్ధికి గాను త్రాగునీరు, మురికివాడల అభివృద్ధికి, గృహనిర్మాణం కోసం 1500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పెరుగుతున్న హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధిపరచడం కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి పట్టణంగా తీర్చిదిద్దడానికి నాలుగు వేల కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. దానితోబాటు అరవై ఆరు కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టడం జరుగుతోంది, దీని కోసం 150 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని వల్ల హైదరాబాద్ చుట్టుప్రక్కల నుండి హైదరాబాద్ సిటీకి రావాలనుకునే వారికి మేలు కలుగుతుంది. "ఇంటికి దీపం ఇల్లాలు " అంటారు. ఆ ఇల్లాలు ఆర్థికంగా బలపడినప్పుడే పేదరికం రూపుమాపడ సులభం అని తలచి, పేదరికంతో బాధపడుతున్న , దారిద్ర్య రేఖకు దిగువున్న ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చి, వారిని ఆర్థికంగా, స్వతంత్రులుగా చేయడానికి జరుగుతున్న ప్రయత్నమే '' ఇందిర క్రాంతి" పధకమని తెలియజేస్తున్నాను. ప్రతి మహిళను లక్షాధికారిని చెయ్యాలని ముఖ్యమంత్రి గారి ఆశయం. దానికి అనుగుణంగా వారికి, బ్యాంకు లింకేజ్ అదే విధంగా ఒకొక్క గ్రూప్‌కి కనీసం మూడు నుండి అయిదు లక్షల రూపాయలు వారికి అప్పు ఇప్పించే ప్రయత్నం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. టి.టి.డి హయాంలో మహిళలను కేవలం ప్రచారాస్త్రాలుగా వాడుకున్నారు.

మ.1.40

ఆ విధంగా వారు అధికారంలో ఉన్నప్పుడు కేవలం రూ.195.20 కోట్లు బ్యాంక్ లింకేజ్‌కు కేటాయించగా, 2003-04లో 750 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన తరువాత మహిళలకోసం బడ్జెట్ గణనీయంగా పెంచడం జరిగింది. బ్యాంకులనుంచి తీసుకొన్న అప్పుకు వారు అధికారంలో ఉన్నప్పుడు 16 శాతం నుంచి 18 శాతం వడ్డీ ఉండగా, వారిని పట్టించుకొన్న పాపాన పోలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు, డ్వాక్రా గ్రూపులకు పావలా వడ్డీకే గౌరవ ముఖ్యమంత్రిగారు రుణాలిచ్చారు. బ్యాంకులనుంచి తీసుకొన్న అప్పు రూపాయికి తీసుకున్నా కూడా, తిరిగి కట్టే సమయంలో ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. రుణం ఇచ్చేటప్పుడు రూపాయికి ఎందుకు ఇస్తున్నారంటే వారు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా కట్టాలనే ఉద్దేశంతో ఇవ్వడం జరిగింది. పావలా వడ్డీకోసం బడ్జెట్‌లో 250 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. బ్యాంక్ లింకేజ్‌కోసం గత సంవత్సరం 6527 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం పదివేల కోట్ల రూపాయలకు పెంచడం

జరిగింది. ఆరు నెలలు దాటిన ప్రతి గ్రూపుకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రెండు సంవత్సరాలలో డ్వాక్రా గ్రూపులు బాగా పెరగడంవలన రివాల్వింగ్ ఫండ్ సరిగా అందడంలేదని, అర్హత ఉన్న ప్రతి గ్రూపుకు రుణం అందాల్సిన అవసరముంది కాబట్టి, ఆ విధంగా ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించి, అర్హత ఉన్న ప్రతి గ్రూపుకు రివాల్వింగ్ ఫండ్ అందించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనితోబాటు గత సంవత్సరం టోటల్ ఫైనాన్స్ ఇన్‌క్లూజన్ అనే పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. దీనివలన ఒక్కో బ్యాంకు మూడు గ్రామాలను దత్తత తీసుకొని డ్వాక్రా గ్రూపు సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఇతర బ్యాంకులవద్ద అధిక వడ్డీకి, వారి పిల్లల చదువుకోసం, ఇళ్ల నిర్మాణంకోసం లేదా ఇతర కుటుంబ అవసరాలకోసం ఎక్కువ వడ్డీతో తీసుకున్నా కూడా వాటిని తిరిగి చెల్లించేందుకు ఒక్కొక్క గ్రూపుకు అయిదు లక్షల రూపాయలు మంజూరు చేసే అవకాశం కల్పించారు. ఈ విధంగా చేయడంవలన ప్రతి ఒక్క గ్రామానికి డెబ్భై లక్షల రూపాయలనుంచి కోటి రూపాయలవరకు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వడం జరిగింది. ఈ పథకంవలన మహిళలకు ఎంతో ఊరట కలిగిరచింది.

జనశ్రీ ఆరోగ్య భీమా పథకాన్ని కూడా అవకాశం కల్పించడం జరిగింది. దీనివలన ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతోబాటు వారి పిల్లలు తొమ్మిది, పదవ తరగతితోబాటు, ఇంటర్మీడియట్ చదువుతున్నవారికి సంవత్సరానికి పన్నెండు వందల రూపాయలు ఉపకారవేతనంగా ఇవ్వడం జరుగుతుంది. డ్వాక్రా గ్రూపులలోని సభ్యుల పిల్లలు నిరుద్యోగులుగా ఉన్నట్లయితే వారికి డీఆర్‌డీఏ ద్వారా వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. మహిళా సమాఖ్యలు ఆర్థికంగా ఇంకా బలపడడానికి వారికి సమాఖ్యద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం, ఎరువుల సరఫరా, ఉపాధి హామీ పథకం, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వారిద్వారా చేయించడంతో వారికి ఆదాయం వచ్చి వారు కూడా ఆర్థికంగా పుంజుకోగలుగుతారని తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర మహిళలకు సముచితమైన స్థానాన్ని, గుర్తింపును తీసుకరాగలిగితే, రాష్ట్ర మహిళలను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్ది వారికి సంపూర్ణమైన సహాయాన్ని అందజేస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైన ఈ సదుపాయాన్ని పట్టణ ప్రాంతాలలోని మురికివాడల్లో ఉంటున్న లక్షలాది మంది మహిళలతో మహిళా సంఘాలు ఏర్పరచాలనే ఉద్దేశంతో పట్టణ ఇందిరా క్రాంతి పథకం ప్రారంభించడం జరిగింది. అందుకోసం ఈ బడ్జెట్‌లో అయిదు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇదే అసలైన మహిళా సాధికారత అని తెలియజేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, పదిహేను నిమిషాల్లో ముగిస్తాను. చాలా మంది నిరుపేదలు ఆర్థిక స్థోమతు లేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ, చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నది. అందుకోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో దాదాపు 290 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది. దీనివలన నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం పొందే అవకాశం కలిగింది. దీనితో కొన్ని వందల వంది నిరుపేదల ప్రాణాలు కాపాడడం జరిగింది. వారందరూ కూడా ముఖ్యమంత్రిగారిని దేవుడుగా ప్రతి రోజూ పూజించడం జరుగుతున్నది.

ప్రతి కుటుంబానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేయడం జరిగింది. మొదట ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా మూడు జిల్లాల్లో ప్రారంభించి అక్టోబరు రెండు 2008 నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను చేర్చాలనే ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకంద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ కార్డులు జారీచేయడం జరిగింది. కుటుంబ సభ్యులలో ఎవరికైనా అనారోగ్యం వచ్చినట్లయితే వారు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి రెండు లక్షల రూపాయలవరకు చికిత్స, వైద్యం చేయించుకోవడానికి అవకాశముంది. దీనికోసం ప్రభుత్వమే ప్రీమియం కట్టడం జరుగుతుంది. ఇందుకోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో 450 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మా మెదక్ జిల్లాను కూడా ఈ పథకంలో ఈ సంవత్సరంనుంచి వర్తింపజేస్తున్నందుకు మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో సరైన రవాణా వ్యవస్థ లేకపోవడం వల్ల ఏదైనా ప్రమాదానికి గురైనవారు, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులకు వెళ్లేలోపు మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోతున్నందున, అటువంటి సంఘటనలు జరగకుండా వారి ప్రాణాలను కాపాడడానికి 108 అంబులెన్స్ సర్వీసును ప్రారంభించడం జరిగింది. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక అంబులెన్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే టోల్ ఫ్రీ నంబరు 108కు ఫోన్ చేసినట్లయితే పది నుంచి ఇరవై నిమిషాలలోపు ఆ గ్రామానికి వెళ్లి బాధితులకు ఫస్ట్ ఎయిడ్ ఇచ్చి వారిని హాస్పిటల్‌కు చేర్చి వారి ప్రాణాలను కాపాడగలుగుతాము. ఈ సంవత్సరం 104 సర్వీసును కూడా ప్రభుత్వం ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో సరైన వైద్య సిబ్బంది లేక, వైద్య సదుపాయం అందక చాలామంది ఇబ్బందులు పడేవారు. అందుకోసం 104 మొబైల్ క్లినిక్స్‌ను ప్రారంభించి, ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి అక్కడ రోగులను పరీక్షించి వారిలో అత్యవసరమైన కేసులు ఉన్నట్లయితే వారిని హాస్పిటల్‌కు పంపించడం జరుగుతుంది. దీనివలన ప్రతి గ్రామంలోని ప్రజానీకానికి కూడా వైద్య సదుపాయం అందుబాటులోకి వస్తుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కొత్తగా మూడు వైద్య కళాశాలలను, స్టాఫ్ నర్సింగ్ కళాశాలలను కూడా ముఖ్యమంత్రిగారు ప్రారంభించడం జరిగింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మరొక కార్యక్రమం భూ పంపిణీ కార్యక్రమం. మూడున్నర సంవత్సరాల కాలంలో 6.4 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశాం. భూమిలేని నిరుపేదలకు చాలామందికి ఈ పథకంలో భూమిని పంచడం జరిగింది. ఈ పథకాన్ని చారిత్రాత్మకమైన నిర్ణయంగా చెప్పవచ్చు. భూమి కేవలం ఆహారాన్ని ఇవ్వడమే కాకుండా సాంఘిక భద్రతను, శక్తిని ఇవ్వడంతో బాటు ఆర్థిక భద్రతను కూడా ఇస్తుంది. భూమిలేని నిరుపేదకు భూమి ఇచ్చి రైతు కూలీని రైతుగా కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి భూమి హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రిగారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఆరు లక్షల ఎకరాల భూపంపిణీ రైతు కూలీలలో పెరిగిన ఆత్మవిశ్వాసం, బతకగలగమనే ధీమా తొణికిసలాడింది వారి ముఖాలపైన. నాలుగు విడతల భూ పంపిణీ కార్యక్రమం రాజశేఖరుడికే సాధ్యమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి ఇప్పటివరకు భూపంపిణీ చేసినా కూడా చాలామంది ఆర్థికస్థోమత లేక ఇచ్చిన భూమిని బీడులుగా పెట్టి ఒక్క పైసా ఆదాయం కూడా ఆ భూమినుంచి పొందలేకపోయారు.

మ.1.50

ఈ ప్రభుత్వం భూమి ఇవ్వగానే చేతులు దులుపుకున్నట్లు కాదు. ఖచ్చితంగా ఇచ్చిన భూములో పసిడి పంటలు పండించాలనే ఒక ఆలోచనతో ఈ బీడు వారిన భూములను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో ఈ "ఇందిర ప్రభ"అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కాబట్టి దీని కోసం బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

"పేదల భూముల్లో వస్తుంది సరికొత్త శోభ
ఎలుగెత్తి చాటాలి ముక్తకంఠంతో ఈ సభ
బీడు పొలాల్లో పసిడి పంటల ఇందిర ప్రభ
విజయపంతమవుతుంది తెలుగుదేశానికి ఆత్మ క్షోభ.

శ్రీ పయ్యావుల కేశవ్ : సరసాపూర్‌లో నీళ్లు లేవు, ఇళ్ల పట్టాలు లేవు, భూములు లేవు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డిః మీ హయాంలో అవన్నీ లేవు, కానీ మా హయాంలో అవన్నీ చేసి చూపిస్తాం. అధ్యక్షా, విజ్ఞానాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈసారి విద్య కోసం బాగా నిధుల్ని కేటాయించడం జరిగింది. ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. విద్య కోసం రు.1771 కోట్లు పోయిన సంవత్సరం కంటే 115 శాతం అదనంగా నిధులు కేటాయించడం జరిగింది. టెక్నికల్ ఎడ్యుకేషన్ తోబాటు రెసిడెన్షియల్ స్కూల్ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. పటం అనే ఒక స్వచ్ఛంధ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాధమిక నిర్వహణలో నాణ్యమైన విద్యను అందించడంలో మన రాష్ట్రం ముందంజలో ఉందని సర్వే రిపోర్టులు వెల్లడించడం జరిగింది. పెరుగుతున్న కాంపిటీషన్ యుగంలో ఆర్థికస్తోమతు లేక తమ పిల్లలు చదువుకోలేక పోతున్నారని బాధపడే పేద, వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనకు తగ్గట్టుగా స్కాలర్‌షిప్పులో ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం నిధులు బడ్జెట్‌లో గణనీయంగా పెంచడం జరిగింది. దీని కోసం వెనుకబడిన విద్యార్థుల స్కాలర్‌షిప్పుల కోసం రు.25 కోట్లు కేటాయించడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం గాను రు.50 కోట్ల నుంచి ఈ సంవత్సరం రు.185 కోట్లు దగ్గర దగ్గర నాలుగింతలుగా పెంచడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల కోసం పోయిన సంవత్సరం రు.287 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం రు.423 కోట్లు కేటాయించడం జరిగింది. దీన్ని బట్టి చూస్తే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ స్కాలర్‌షిప్పులు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. వారు ఈరోజు బీసీల సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు. వారికి మాట్లాడే అవకాశం లేదు, ఎందుకంటే స్కాలర్‌షిప్పుల స్కాము ఎవరి హయాంలో జరిగిందో వారు గుర్తుపెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

పాఠశాల విద్యకు కూడా నిధులు బాగా పెంచడం జరిగింది. రు.6181 కోట్లు ఉన్న నిధులను ఈ సంవత్సరం రు.8655 కోట్లుగా అంటే దాదాపు 40 శాతం నిధులు అధికంగా కేటాయించడం జరిగింది. సెకండరీ ఎడ్యుకేషన్ ప్రమాణాలు పెంచేందుకు వెనుకబడిన 737 మండలాలలో 10 వ తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సక్సెస్ అనే కేంద్ర ప్రభుత్వం సహకారం ద్వారా అడిషనల్ క్లాస్ రూమ్స్, లాబ్స్, లైబ్రరీలు మొదలగు సౌకర్యాలు కల్పించడానికి 2008-09 లో రు.1000 కోట్లు కేటాయిస్తే మన రాష్ట్ర వాటా క్రింద రు.250 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ కంప్యూటర్ యుగంలో కంప్యూటర్ కోర్స్ అనేది ప్రతి స్కూల్‌లో చాలా అవసరం. దాని కోసం రు.60 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇప్పటికే నాలుగు కొత్త విశ్వ విద్యాలయాలు ప్రారంభించడం జరిగింది. అదే విధంగా IIIT, ITI కాలేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో బాటు దాదాపు మూడు కొత్త విశ్వవిద్యాలయాలు ఈ సంవత్సరం ప్రారంభించడానికి నిధులు కేటాయించడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో 5 కొత్త డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసి, గిరిజనులకు విద్యా సదుపాయం అందుబాటులోనికి తీసుకు రావడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియచేస్తున్నాను. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు కూడా గణనీయంగా పెంచడం జరిగింది. 3 నుంచి 5 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 40 శాతం, 6 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 30 శాతాన్ని అధికంగా మెస్ చార్జీలు పెంచడం జరిగింది. అదే విధంగా ఇప్పటికి రెండు జతలు ఇచ్చే బట్టలను నాలుగు జతల యూనిఫారమ్‌లను వారికి సరఫరా చేయడం నిజంగా చాలా సంతోషించదగ్గ విషయంగా ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను.

ప్రతి నియోజక వర్గంలో వెనుకబడిన తరగతుల కోసం ఒక కాలేజీ, హాస్టలు ఏర్పాటు చేయడం కూడా సంతోషించదగ్గ విషయం. దీని కోసం మన బడ్జెట్‌లో రు.20 కోట్లు కేటాయించడం జరిగింది. దీన్ని బట్టి చూస్తే మనకు క్లియర్‌గా అర్థమవుతుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన కులాల వారి అభ్యున్నతి కోసం ఎంత చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందో తెలియచేయడానికి ఇది ఒక నిదర్శనమని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా సాంఘిక, గిరిజన మరియు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి కూడా ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరిగింది. సాంఘిక సంక్షేమానికి సంబంధించి గత సంవత్సరం రు.826 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రు.1293 కోట్లు కేటాయించింది. గిరిజన సంక్షేమానికి రు.317 కోట్లు నుంచి రు.440 కోట్లకు పెంచడం జరిగింది. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం రు.199 కోట్ల నుంచి రు.350 కోట్లుగా పెంచడం జరిగింది. అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించి రు.120 కోట్ల నుంచి రు.177 కోట్లకు పెంచడం జరిగింది. పేద, బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈ విధంగా అత్యధిక నిధులు కేటాయించడం చాలా అభినందనీయం.

తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ఆదరణ, పెలుగు, రోషిణి, చేతన, కోటిపరాల సాకర్యం వంటి పథకాలను ప్రారంభించి అరచేతిలో స్వర్గం చూపించారే తప్ప ఆ పథకాలు పేరు మాత్రమే ప్రచారానికి వాడుకున్నారు తప్ప ఆ పథకాలు ఎక్కడా, ఎవరికీ కూడా ఉపయోగపడలేదని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈరోజు ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పనిచేస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు మేనిఫెస్టోలో పొందువరచిన అంశాలే కాకుండా అనేక అంశాలను “ఇందిరమ్మ”,

"ఆరోగ్యశ్రీ" లాంటి అనేక కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. ఇచ్చిన హామీలన్నీ తీర్చుకుంటూ రావడం జరిగింది. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో అభివృద్ధి సంక్షేమంలో పూర్తిగా వెనుకబడి అష్టదారిద్ర్యంతో బాధపడ్తున్న మన రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన ముఖ్యమంత్రి గారు ఇండియా టుడే సర్వేలో మూడవ ర్యాంకులో నిలబడడం నిజంగా వారిని అభినందించ తగ్గ విషయమని నేను మనవి చేస్తున్నాను.

ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెసు పాలనలో మన ముఖ్యమంత్రి గారు చేపట్టిన పనులను గమనిస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన పనులను తెలియచేస్తున్నాను. ఈ పనులను వింటే తెలుగుదేశం పార్టీ సభ్యులకు మతి పోతుంది. రైతులకు ఉచిత విద్యుత్తు, పాత బకాయిల మాఫీ, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల రు.200/- పింఛను, జలయజ్ఞం ద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు అందించడం, ఇందిరమ్మ గ్రామాలు, వాడల్లో గృహ నిర్మాణం, త్రాగు నీటి సమస్యలు తీర్చడం, అనేక కొత్త థర్మల్ పాజెక్టు నిర్మాణం, రు.125/- లకే మీటరు సప్లై, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు, పారిశ్రామికభివృద్ధి, నిరుద్యోగ సమస్యా పరిష్కారం, రాజీవ్ యువశక్తి, రాజీవ్ ఉద్యోగశ్రీ, పరిశ్రమల్లో ఉద్యోగం కొరకు ట్రైనింగ్, రైతులకు, మహిళలకు, చేనేత కార్మికులకు పావలా వడ్డీ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ క్వాలిస్‌ల కరెంటు పాత బకాయిల మాఫీ, క్రొత్త విశ్వవిద్యాలయాల ఏర్పాటు, IIIT, ITI కాలేజీల ఏర్పాటు, 108, 104 సర్వీసులు, ఈబీసీకి ఉపకార వేతనాలకు రు.25 కోట్ల కేటాయింపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు, రహదార్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం హయాంలో జరిగి ప్రతి గడపకు ప్రభుత్వ పథకం అందే విధంగా చేయడం ఈ ప్రభుత్వం యొక్క, ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం వల్ల పల్లె ప్రజల కళ్లలో కాంతిని చూడగలుగుతున్నారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వల్ల ఈ రాష్ట్రం అంధకారంలో మగ్గి పోతున్నది, చీకటి మయమవుతున్నదని తెలుగుదేశం పార్టీ సభ్యులు అంటున్నారు. కానీ మన ముఖ్యమంత్రిగారు చేసిన కార్యక్రమాల వలన రైతుల కళ్లలో అదే విధంగా ప్రజల కళ్లలో సుఖవంతమైన కాంతులు వెదజల్లుతున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం హయాములో రోషిణి, వెలుతురు కార్యక్రమాల వలన ఉత్తుత్తి వెలుతురు చూడటం జరిగింది. కాబట్టి ఇప్పుడు ప్రజల్లో వస్తున్న అసలైన కాంతులను చూసి పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగుతూ, తనను ఎవరూ చూడడం లేదు ఎలా అనుకొంటుందో అలాగే వీరు కూడా ప్రజల కాంతులను చూసి భయపడి కళ్లు మూసుకొని మొత్తం ప్రపంచం అంతా చీకటిమయమైందని అంటున్నారు, దాన్ని వారు గమనించాలని కూడా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డి గారి పాలనను ధుర్యోధనుడి పాలనతో వారు పోల్చి చెప్పడం జరిగింది.
మ. 2.00

కానీ 9 సంవత్సరాల వారి పాలనలో ప్రజలకు ఏవిధమైన పాలన అందించారో, దాని వల్ల వారికి ప్రజలు స్పష్టంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఎవరిది ధృతరాష్ట్ర పాలనో మరి వారే అర్థం చేసుకోవాలని కూడా నేను ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఒంటరివారు అయిపోతారని చెబుతున్నారు వారు. కానీ ముఖ్యమంత్రి గారు చేసిన పనుల వల్ల ప్రజలు మా పక్షాన వున్నారు, మేమంతా కూడా ముఖ్యమంత్రి గారి పక్షాన ఎప్పటికీ నిలబడి వుంటామని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, మరి అన్ని రంగాలలో కూడా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిచేటట్లు చేసిన మన ముఖ్యమంత్రి గారికి, మరి ఆ విధంగా నిధులు కేటాయించినటువంటి మన ఆర్థికశాఖా మంత్రిగారికి కూడా నా హృదయపూర్వక

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకొకటి అధ్యక్షా, 'బడుగు వర్గాలే మీ దేవుళ్లు, కళ కళలాడాలని వారి లోగిళ్లు, తొక్కుతుంది రాజశేఖరన్నా మీ మనస్సు పరవళ్లు, తీర్చగలరు మీరే ప్రజల కన్నీళ్లు' అని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు)ః అధ్యక్షా, ఈ సంవత్సరం 2008-2009 వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవ ఆర్థిక శాఖామాత్యులు 1,00,436 కోట్లతో భారీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. నిజంగా ఇది చెప్పుకోవడానికి ఘనమైన బడ్జెట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కానీ, ఈ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ఖర్చు చేసి, ఆశించిన ఫలితాలు వచ్చినపుడు ఈ బడ్జెట్ యొక్క ప్రభావం మనకు కనబడుతుంది. మరి కేటాయింపులు చేసి ఖర్చు పెట్టకుండా, ఎన్నికల సంవత్సరమని కేటాయింపులతో ప్రజలను వంచించడానికి పెట్టిందా, లేకపోతే నిజంగా ఖర్చు పెట్టి వాళ్లు చెప్పినట్లుగా సమాజ మార్పుకు దోహదపడే పద్ధతిలో వుందా అనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కాని గత 4 సంవత్సరాల బడ్జెట్ చూస్తే, కేటాయించిన బడ్జెట్ పూర్తిగా ఎప్పుడూ ఖర్చు పెట్టిన దాఖలాలు మన రాష్ట్ర బడ్జెట్‌లో లేదు. ఈ సంవత్సరం బడ్జెట్, గత సంవత్సరం ప్రణాళికా బడ్జెట్ సుమారుగా 20 శాతం ఖర్చు పెట్టాలని ఒక అంచనా వుంది. ఈ పద్ధతికి స్వస్తి చెప్పవలసిన అవసరం వుంది. ఖర్చు పెట్టగలిగినంత బడ్జెట్ మాత్రమే ఇందులో చూపించాలి. మరి కేటాయించిన బడ్జెట్ అంతా ఖర్చు పెట్టే లక్ష్యంతో పనిచేయవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా ఈ బడ్జెట్ ప్రతిపాదించేటప్పుడు, మన రాష్ట్రం బాగా అభివృద్ధి చెందిందని, జాతీయ స్థాయి వృద్ధి రేటు, అట్లాగే వార్షికోత్పత్తి, ఇవన్నీ అంకెల్లో ఈ సంవత్సరం మన అత్యధిక వృద్ధి రేటు పదిహేడు శాతానికి చేరుకున్నామని, ఇది దేశంలోనే మంచి పెరుగుదల వున్నదని పోల్చుకోవడం జరిగింది. కానీ, ఇంతక్రితం మన అనేకమంది సభ్యులు వివరించినట్లుగా గత మూడు సంవత్సరాలదికాక, ఈ సంవత్సరం పెరుగుదలను చూసి ఒక నిర్ధారణకు రావడానికి వీల్లేదు. ఒక్క సంవత్సరం అంచనాతోటే ఇది శాశ్వతంగా వుంటుందా? తగ్గడానికి కూడా అనేక అవకాశాలున్నాయి. ఇవాళ ఈ ప్రభుత్వం అంచనాలు ఎక్కువ చూపిస్తున్నది. ఇది తాత్కాలికమైనది, ఇది తగ్గడానికి కూడా మళ్లీ అవకాశం వుందనే విషయాన్ని గమనించాల్సిన అవసరం వున్నది. ఈ అంచనా వేయడమే లోపభూయిష్టంగా వున్నది. ఇవాళ ఈ వార్షికోత్పత్తి గాని, జాతీయ స్థాయి వృద్ధి రేటు గాని, ఇవన్నీ కూడా మన ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే ప్రజల సంక్షేమానికి సంబంధం లేదని మనకు స్పష్టం అవుతున్నది. ఈ కాగితాల మీద పెరుగుదల కనిపిస్తోంది గాని, ప్రజల సంక్షేమానికి ఆలోచన చేసేటప్పుడు, వాళ్ల జీవన విధానంలో ఎంత మార్పు వచ్చిందనేది మనం అంచనా వేయగలిగినప్పుడు, వీటన్నింటిని పోల్చుకుంటే కొంత ప్రయోజనం వుంటుంది. ఈ వృద్ధి రేటు సగటు మనిషి కొనుగోలు శక్తిని పెంచలేదు. పేదవాడికి ఉపయోగపడే నిత్యావసర వస్తువులు, సేవలు అందుబాటులో లేవు. పైగా ఈ అభివృద్ధి సామాన్య ప్రజలను ప్రతికూల పరిస్థితులలోకి నెట్టివేస్తుంది. ఈ అభివృద్ధి తిరోగమన సంస్థాగత వ్యవస్థను మాత్రమే బలోపేతం చేస్తున్నది అని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం వుంది. సామాన్య ప్రజలను ఈ అభివృద్ధి పథం నుంచి దూరం చేస్తూ వుంది. ఇవాళ ధనికులను మరింత ధనికులను చేస్తూ వుంది. ఇవాళ పెరుగుదలను అలోచన చేస్తే వివిధ రంగాల మధ్య అసమానతలు పెంచుతూ వుంది. కేవలం సేవల రంగం, ఉత్పత్తి రంగం, వస్తువుల ఉత్పత్తి రంగం బాగా అభివృద్ధి చెందాయి. భారీగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఇవన్నీ కూడా అధిక ధరలతో అమ్మే వస్తువులే, సామాన్య జనాలు కొనలేని వస్తువులు అని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం వుంది. అత్యధిక ప్రజలు అధారపడ్డ వ్యవసాయ రంగం, వీటితో పోలిస్తే చాలా వెనుకబడి వున్నది.

ఇవాళ సంవత్సర తలసరి ఆదాయం సగటు మనిషి గురించి చెప్పేటప్పుడు పేదలను, ధనికులను, అత్యంత ధనికులను లెక్కలోకి తీసుకుని తలసరి ఆదాయం నిర్ణయించాల్సిన అవసరం వున్నది. ఇవాళ తలసరి ఆదాయం గురించి మనం చెప్పినపుడు రు. 33,970 అని, గత సంవత్సరం రు. 29,582 గా తలసరి ఆదాయం పెరిగిందని మనం చెప్పుకోవడం జరిగింది. నిజంగా ఇవాళ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వాళ్లకు రు. 18,000 అర్హులుగా గుర్తించి తెల్ల రేషన్ కార్డులు యిస్తున్నాం. ఈ శాసనసభలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రు. 24,000 కు తలసరి ఆదాయాన్ని పెంచాలని మేమందరం కోరాం. రు. 33,000 ఆదాయం వచ్చేదని మీరు చెప్పేటప్పుడు, రు. 24,000 ఆదాయం వరకూ తెల్లకార్డులకు అర్హులుగా చేయాలని చెబితే దాన్ని మీరు లెక్కలోకి తీసుకోవడం లేదు. నిజంగా రు. 33,000 ఆదాయం ఎంతమందికి వచ్చిందో మీరు ఒక్కసారి గ్రామీణ ప్రాంతానికి వెళ్లి చూస్తే అర్థం అవుతుంది. ఇవాళ మరి ఇంతక్రితం అంబానీ దగ్గర మొదలుపెట్టుకుంటే, గ్రామాల్లో వుండే సామాన్య హరిజన, గిరిజనులను లెక్కలోకి తీసుకొని ఈ తలసరి ఆదాయాన్ని లెక్కించడమనేది శాస్త్రీయంగా సరైంది కాదు. ఇవన్నీ కూడా కాగితాల మీద లెక్కలు చెప్పుకోవడానికి తప్ప మరి పేద ప్రజలు దీనివల్ల ఆనందపడటం గాని, సంతోషపడటం గాని, వారి జీవన వ్యవస్థలో మార్పులు రావడానికి గాని దోహదపడవనే విషయాన్ని మనం గమనించాలి. ఈ లెక్కలన్నీ కూడా శాస్త్రీయ దృక్పథంతో వుండాలనేది మొదటగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Many new schemes are being implemented to improve primary and secondary education, to extend the coverage under mid-day meal scheme upto Tenth class in all Government and aided schools in 737 educationally backward mandals and to provide full-fledged infrastructure to the high schools under SUCCESS (Scheme for Universal Access and Quality at Secondary Stage) and to introduce computer literacy to students in high schools and junior colleges in the state. There is an urgent need to include Urdu medium schools under all these schemes. All the 12 new residential schools and 12 pre-matric hostels and 16 post-matric hostels sanctioned for minorities should be made functional from the ensuing academic year.

The Government has opened new universities at Nizamabad, Nalgonda, Kadapa and Rajahmundry and proposed to start new universities at Mahbubnagar, Kurnool and Srikakulam in the next year. The Rajiv Gandhi University of Knowledge Technologies is also being established with three new Indian Institutes of Information Technologies at

Kadapa, Basara and Nuzvid. I would urge the Government to make these universities fully operational before establishing new universities in all the remaining districts as promised by the Chief Minister. At the same time, I would like to remind that the Minorities Finance Corporation is holding lot of training classes, lot of educational classes. As you are aware that APIIC is allotting lands to apparel park, gem and jewelry park etc. I have been urging that the Minorities Finance Corporation should have a tie up with the apparel park and gem and jewelry park that need people to work and the Muslim youth of old city could be recruited in these apparel park and gem and jewelry parks based on the training provided by the Minorities Finance Corporation. The Government should give clear instructions that these Muslim youth should be given employment in these institutions because this would generate an opportunity for the unemployed youth.

I once again reiterate our demand for adequate coverage of beneficiaries from the minorities under the land distribution scheme. I am sorry to point out that only a handful of beneficiaries belonged to minorities under the four spells of land distribution taken up so far. I would also like to request the Finance Minister to extend the Pavala Vaddi Scheme to all the beneficiaries, who get assistance under the schemes implemented by the AP State Minorities Finance Corporation. More self-help groups should be formed in the urban areas to empower minority women by enabling them to stand on their feet by availing loans under Pavala Vaddi Scheme.

There is also an urgent need to tone up the functioning of all the minorities-related bodies. The government should take steps to overcome the legal hurdles to enable the elected body in the AP State Wakf Board to become functional. The AP State Minorities Finance Corporation should be strengthened with more staff and more allocations. AP Urdu Academy should be sanctioned more funds to implement the scheme for disbursement of scholarships to Urdu Medium students.

I would also like to bring to the notice of this august House that the Hon'ble Finance Minister has said that they would be selling government lands and would generate Rs.12000 crores. In the first budget the revenue from the sale of lands was Rs.1000 crores and in the four years period this was increased to Rs.12000 crores. In the current financial year it was expected to go upto Rs.8700 crores but in the revised estimates it has come down to Rs.7500 crores. Sir, I would like to know as to how the Government would reach the figure of Rs.12000 crores by next year.

ము.3.30

I hope the Government would not be selling wakf properties, because this has happened. Already it has happened. Raidurg land was auctioned by HUDA/APIIC. It was the wakf land of Jamai Nizamia. Government was kind enough to engage Soli Sorabji to address that case in the Supreme Court by paying Rs. 5.00 lakhs fees. At the same time, you see that no further wakf land is alienated or sold or auctioned and it becomes a part of Rs.12,000 crore. I have been continuously bringing to the notice of the House about wakf property. I would like to come on record and say that after long long persuasion, the Government was kind enough to call for a meeting of Revenue Department officials, Revenue Minister and Minority Welfare Minister and Wakf Board officials and we sat and spoke. We gave all the details of wakf lands. In that, the Government has come on record that no further alienation or no further land which is available in Manikonda Jagir would be alienated. At the same time, previous Manikonda Jagir has now gone into other village. In that village, the total extent of 260 acres, the Government said that it would not sell it.

85 hectares of Baba Sareefuddin Pahadi was declared as wakf and it needs to be identified and handed over to the Wakf Board out of 2131 hectares of Baba Sareefuddin Pahadi land. I would like to come on record and say that in Alur, 1200 acres is wakf land. The statement of the Hon'ble Minister says that TTD Development programme would be taken up. I would say that all the Muslim Legislators and Muslim Parliamentarians meeting should be called for before taking any such decision so that we are taken into confidence and the same thing should not happen. I have all the details and papers. The Government says that Lanco has taken land. I have those Agreement papers which say that Lanco took Manikonda village land about 110 acres @ Rs.60.00 lakhs. APIIC took Rs. 3.40 crore as development money. Tomorrow if Wakf Board wins the case of Lanco Land, Wakf will be getting only Rs. 60.00 lakhs. This should not be done generally. GO says that Lanco has been given land only for development of IT purpose. The Agreement signed by the State Government and the Lanco people says clearly that in the first phase, 50% of land should be developed for IT purpose within three years of time. Second phase, second clause says that 30% should be developed for IT purpose within two years. The entire project should be completed within six years. I have the documents which I have given to the Minister. Why do we not cancel allotment of land to Lanco because they have violated the clause of Agreement. If 100 acres land has been given, @ 7% Wakf Board will get. Wakf Board will get every year on 100 acres of development of Manikonda Rs. 700.00 crores. But the Government is not serious enough. Why is the Government not serious? We don't need money in that.

At Santosh Nagar 1200 acres, Charlapally jail is there. Chengicherla is there. There is 2571 acres of land. Chengicherla wakf land is gone. Boduppal 800 acres. Alisad Ashur Khana 554 acres. International Airport is also on wakf land because Gazette is there. Who made the Gazette? Who published the Gazette? Not the Muslaman. The Minority Welfare Department. Not the Minority Welfare Department also. The Gazette was published by the Revenue Department because the Minority Welfare Department came into existence only in 1993. After that, all those properties were identified by the Minority Welfare Department. Before that, all the lands were identified by the Revenue Department. They made a report. They submitted a report to the Government, and on that basis, the Gazette was given, but why Sir, why these lands have gone? The Government should take action. Very big people are holding the land. What action the Government is taking? For instance, Merriot Hotel at Tank Bund. That is on wakf land. Previously it was known as Viceroy Hotel. Urdu daily news papers. They are carrying on agitation type that wakf properties are going. But these people do not have even a per cent of courtesy, don't know where they are sitting. Siasat daily was carrying on campaign against the Congress and MIM saying that all the wakf properties have been sold by the Congress and MIM. I would like to know from the Minority Welfare

Minister. **Tell me what I am saying is right or not? Khan Latif Khan - Munsif Cinema theatre is running. Araf - Il is wakf. On that, Cinema theatre - Santosh, Swapna parking area and those fellows have changed the location of land from parking and taken it behind. Uikdruddin - the same thing Sir. Maszid Rahamathi Alam - underneath they opened up a hotel. What action the Government is taking? Why not the Government initiate action? The House Committee has given way back in 1996.** Gaffoor Sab question was there. My brother Asaduddin question was there. They asked whether Baba Sareefuddin land is wakf land or not? If it is wakf, what is the extent of land? The reply was given in the House saying that the entire extent of 21310 is wakf land. Now, what happened? Where is that land gone? The Minority Welfare Department has visited. If I am wrong, Gafoor can say. The Member of Parliament of TDP is holding 30.00 acres of land at Baba Sareefuddin Pahadi @ 20,000/- rent. He is not paying the lease amount. Lease period has also expired. But no action has been taken. Is MIM holding a single wakf land? The Government can come on record and say whether MIM is holding any wakf land. He is the Chairman of the Joint Parliamentary Committee.

DR. NAGAM JANARDHAN REDDY: Member is not here. He mentioned his name.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: Most of the infrastructure projects taken up in the Hyderabad Metropolitan area are lagging behind schedule. River Musi continues to stink with the project for abatement of pollution and conservation of the river front being implemented at a snail's pace . The Outer Ring Road project is getting delayed and the Elevated Expressway to Shamshabad is far from completion even as the new International Airport is slated for commissioning by mid-March. The work of widening of the Internal Ring Road is yet to commence. When would this connectivity for International Airport be completed? Outer Ring Road is not completed. Express Way is not completed. P.V. Narasimha Rao Fly-over is not completed. The Fly-over which was constructed here in the City is very dangerous. I have recently read that Khairtabad Fly-over has developed cracks. The Municipal Corporation says that that part does not belong to Municipal Corporation. It was constructed by the Railway Department. Who is responsible? Thousands and lakhs of people are travelling on those Fly-overs. What about Greenlands Fly-over? It is a point for total congestion. Why do we not have a planned way? I say this because Hyderabad has always been neglected. When people talk about the negligence and injustice to Telangana, I would like to bring to the notice of this House that Hyderabad has been neglected.

Stormy-water rain - collapsed. Electricity - on or off in old city. Traffic - jam. Signals - No. Junctions - No. What is there in Hyderabad? Metro-train - if we have to go into details, what would be the share of the State Government? Share of the State Government has to be Rs. 440.00 crores. Within that only, Rs. 150.00 crores have been given. What about the Bus Rapid Transit system? I would like to bring to the notice the House.

How much of taxes Hyderabad City is giving to the State? If we have to see the receipts - the total Andhra, Rayalaseema and Telangana the taxes received and collected in the year 2006-07, the total from Hyderabad and Rangareddy districts is Rs. 9496.83 crores ie. 51.8%. The taxes collected from other than Hyderabad and Ranganreddy is how much? It is only Rs. 2630.00 crores. Andhra and Rayalaseema - the total tax receipts are Rs. 6426.94 crores. Now, the question is when Hyderabad City is giving Rs. 9496.83 crores to the State and Central Taxes are Rs. 18,000.00 crore, the total comes to more than Rs.25,000.00 crores. In return what is Hyderabad city getting? No development. All the money is going to other parts of the State. We don't say - don't give to other regions. Rs.5,000.00 crore has been given from the land which was

auctioned from Rangareddy by HUDA. What is the development? People of Hyderabad are not having water. When is MMTS coming? I would like to know this also from the Hon'ble Finance Minister.

మ.3.40

The total outlay under JNNURM is Rs. 8,340.00 crores. There is a clause which says that Urban Land Ceiling should be repealed. Unless and until Urban Land Ceiling is repealed, JNNURM funds will not be released. Is the Government repealing Urban Land Ceiling Act? I would also like to ask that in the month of April, Greater Hyderabad Municipal Corporation came into existence. From April, it is so many days. Whether the Government is seriously interested in holding Municipal Elections for Greater Hyderabad or not? If yes, when are they holding the elections, if not, why?

In my speech on the Motion of Thanks to Governor's Address, I had given all the details in respect of projects. During the previous year, Rs. 15.00 crores have been received as challan for traffic violations from Hyderabad and Cyberabad Commissionerates. This year it has gone to Rs. 30.00 crores. In Bangalore and in other Metros they have separate Accounts. The amount collected as violation of traffic rules is spent for traffic improvement or for junction improvement or signal improvement or for some other similar purpose. Why do we not adopt the same policy in Hyderabad? It is a very good suggestion which I am making. I hope the Government will give serious consideration, because this money is not going into Police Department. It is going to State Government Department. Please look into it.

The Budgetary allocation for the Home Department next comes to Rs.2555.00 crores including plan expenditure of Rs.185.00 crore. Apart from the Police, the functioning of the Jails Department needs to be toned up. While recruiting the 37,000 odd new policemen in a phased manner to augment the strength of the State Police, I demand that the Minority youth should also be given an opportunity as there are specific directions in this regard under the Prime Minister's New 15-Point Programme for the Minorities. In that programme also, there are different Departments which have allocations and which are compulsory. I would like to give a small example. Under Indiramma Housing Programme the Budget Estimate is Rs. 5840.00 crores. At 11%, it should be Rs. 643.5 crores for Minorities. In Indiramma Pension the Budget Estimate is Rs. 852.00 crores. At 11% Rs.93.72 crores should be given for Minorities. Please give their due share.

I have mentioned that out of 22 Public Prosecutors appointed, there was not even a single person from Muslim community. There is one post of Principal from Minority Community reserved under Public Service Commission Selection. For the last three years, that post is vacant. If the Government is serious towards Minorities, can't this post be filled up? Under Information Technology I have got information about type of appointments viz., permanent, temporary, adhoc, contractual. In that the percentage of Muslims is 3.4% . Housing we are 4.5%, jobs - 3%, lands - 1%, Pensions - 3%. What is our actual share? When we are supporting this Government, we should get a proper share.

جناب چیرمین صاحب! آج ہم چاہتے ہیں کہ مسلمانوں کو ان کا حصہ ملے چاہے وہ زینات میں ہو، چاہے وہ گھروں میں ہو، چاہے وہ روزگار میں ہو یا چاہے وہ آج کے لائے ہوئے Mass Marriages کے اسکیم میں ہو۔ میں یہ کہنا چاہتا ہوں کہ یہ اجتمائی شادیوں کی ایک بہت اچھی اسکیم ہے۔ ہماری اسمبلی کی مائنارٹی کمیٹی نے جا کر دیکھا۔ مدھیا پردیش اور راجستھان میں سوشیل ویلفیر ڈپارٹمنٹ کی جانب سے غریب اور یتیم لڑکیوں کی شادی کی جا رہی ہے۔ میں گذارش کرتا ہوں کہ اس میں سے آدھی رقم یعنی دس ہزار روپے یتیم اور غریب بچیوں کی شادی کے لئے دے دیجئے۔ Nobody would like to come and sit in the Mass Marriages Sir. اس میں ایک شریف انسان کی عزت جاتی ہے۔ کوئی لڑکا کسی لڑکی سے شادی کر رہا ہے، وہ اجتماعی شادیوں میں آنے سے انکار کرتا ہے۔ آپ لڑکی والوں کو دس ہزار روپے دے دیجئے، دس ہزار روپے میں شادی کا سارا سامان جیسے پلنگ، بستر وغیرہ سب مل جاتا ہے۔ اگر آپ ایسا کریں گے تو آپ کی حکومت کی نیک نامی ہوگی۔ زینات میں، گھروں میں، روزگار میں مسلمانوں کو ان کا حق دینا، یہ حکومت کی ذمہ داری ہے۔ میں امید کرتا ہوں کہ حکومت ان ساری باتوں پر seriously توجہ دے گی اور سنجیدگی کے ساتھ اس کو روبعمل میں لانے کے لئے جو بھی ضروری اقدامات ہوں، کرے گی۔ آپ نے مجھے جو موقع دیا، اس کے لئے میں آپ کا ممنون ہوں، مشکور ہوں۔

SRI N. KIRANKUMAR REDDY: I would request my learned friend to send me that copy about Minority Housing Programme. అది కొంచెం ఇబ్బంది పున్నట్లుంది. ఎందుకంటే హౌసింగ్‌గానీ, పెన్షన్లుగానీ saturation point లో ఇస్తున్నాం . కొందరు మైనారిటీలు బిసి లలో వస్తారు కాబట్టి వారు చెప్పిన మైనారిటీలను ఆ బిసిలలో ఏమైనా చూపెట్టారేమో చెకప్ చేయిస్తాను. ఆయన దగ్గర పున్న ఇన్ఫర్మేషన్‌ను నాకు పంపమని చెప్పండి. Just pass on the information. I will get it checked up and return to him.

SRI AKBARUDDIN OWAISI: My learned friend, in stead of asking me, can kindly go into the reply given by the Hon'ble Minister recently. In that, there is a column for Muslim. Please calculate that. That will show you 4.5%.

Thank you very much.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెటును చూసిన తర్వాత ..... సార్, సభలో కోరం లేదు, మన స్వర్ణయుగానికి సంబంధించిన బడ్జెటు కదా సార్, అటువంటి బడ్జెటు మీద చర్చ జరుగు తున్నపుడు అందరూ ఉండాలి కదా సార్, అందరూ వినాలి కదా సార్. (ఈ సందర్భంగా తన చేతిలో పున్న ఒక దినపత్రికలో ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనను చూపిస్తూ) అధ్యక్షా, ఈ పత్రికను చూసిన తర్వాత ఇక బడ్జెటు మీద మాట్లాడవలసిన అవసరం లేదు, ఈ చట్ట సభలు అవసరం లేదు, మీరు అవసరం లేదు, మేము అవ సరం లేదు, ఒక్క ముఖ్యమంత్రిగారుంటే చాలు , ఈ రాష్ట్రమంతా సుసంపన్నంగా, సంతోషంగా, స్వర్ణయు గంగా ముందుకుపోతోంది కాబట్టి ఎందుకు మనం అనవసరంగా ఇబ్బందులు పడుతున్నాం .(కం)

మ. 3.50

ఎందుకు చర్చించుకోవడం అని అడుగుతున్నాను. '' జనం గుండెచప్పుడు నాకు తెలుసు", ''చెప్పింది చేస్తా'', ''మాట పై నిలబడతా'', ''వెనుకబాటుతనం కానే కాదు'', ''అందరి అభివృద్ధే నా ఆశయం"! "ప్రియమైన సోదరీమణులారా మీ వెనుక నేనుండగా, ఎవరూ వెనుకబడిన వారు కానేకారు! , ''లక్షలాది ''పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లు'', పెన్షన్స్, రేషన్ కార్డ్స్, యువతకు ఉద్యోగాలు, పావలా వడ్డీకి రుణాలు, ఆరోగ్య శ్రీ శస్త్ర చికిత్సలు, ఉన్నత విద్యా వసతులు, ఇలాంటివి ఎన్నో ఇంకెన్నో, మరెన్నో మీ కోసమే ఈ పథకాలు, నేటికి ఫలితాలు వస్తున్న ప్రణాళికలు, ''విపక్ష మిత్రులారా వీటిపై చర్చకు మీరు సిద్ధమేనా''? అధ్యక్షా, అసెంబ్లీ జరుగుతున్నప్పుడు, ఇవన్నీ అసెంబ్లీలో చెప్పి, ప్రజాధనంతో పేపర్ అడ్వర్టైజ్‌మెంట్‌తో, మీరు సిద్ధమేనా అని సవాల్ చెయ్యడం ఏదైతే ఉందో అది సభను చిన్న చూపు చూడడం అవుతుందా, కాదాని అధ్యక్ష స్థానంలో ఉన్న మీరే తేల్చాలి.

అధ్యక్షా, రోశయ్య గారు ఉంటే బాగుండేది. ఎవరి స్ఫూర్తితో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారు? ముఖ్యమంత్రి గారేమో, మాకు ఇందిరా గాంధి గారు స్ఫూర్తి, సోనియా గాంధి గారి నాయకత్వం, దేవుని యొక్క ఆశీర్వాదం అని చెబుతున్నారు. ఇందులో మొత్తం పథకాలన్నీ రాజీవ్ గాంధి పేరు మీద ఉన్నాయి. స్ఫూర్తి మాత్రం విదేశీయులది ఉంది. ఒక్కరి స్ఫూర్తి కూడా మన దేశానికి చెందిన వారిది లేదు. ఈ ఆలోచన రోశయ్య గారికి రాలేదు. విదేశీయుల సూక్తులు చెప్పారు.

(INTERRUPTIONS FROM SRI P. KESAV)

అధ్యక్షా, 2007-08 బడ్జెట్ లో పేదరికం గురించి ఒక సూక్తి చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించడానికి, సమసమాజాన్ని స్థాపించడానికి ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక వేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ వాఖ్యలే నా స్ఫూర్తి అని రోశయ్య గారు అన్నారు. ఇంకొకటి కూడా చెప్పారు. రాజశేఖర రెడ్డి గారికి విదేశీ సూక్తులే ఆదర్శం అన్నట్లు ఈ బడ్జెట్ ప్రసంగంలో పెట్టుకున్నారు. పాల్ వెల్‌స్టోన్, థామస్ కార్లే, బెంజమిన్ ఫ్రాంక్లిన్, లీగ్ హంట్ సూక్తులు చెప్పారు. వాళ్లు ఎవరో నాకు తెలియదు. ఈ యొక్క ఆర్థిక పరమైన బడ్జెట్‌కు వీళ్లు స్ఫూర్తిదాతలని రోశయ్య గారు చెప్పారు. వీళ్లంతా ఎవరో నాకు తెలియదు. మన శాసనసభ్యులో ఎవరికైనా తెలుసో లేదో?

అధ్యక్షా, మన దేశంలో పేద ప్రజల, బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశ సుసంపన్నం కోసం తపించిన మహానుభావులైన వివేకానంద, డా. అంబేద్కర్, మహాత్మ గాంధి, డా. రాజేంద్ర ప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వీళ్లందరూ మన దేశ ఆర్థిక వ్యవస్థ గురించి చెప్పారు. వాళ్ల యొక్క సూక్తులు ఎందుకు పెట్టలేదు. 5 విదేశీ సూక్తులే పెట్టారు. విదేశీ నాయకత్వం, ప్రపంచ బ్యాంక్ ఆదేశాలు, విదేశీయుల సూక్తులు ఇవన్నీ రోశయ్య గారి బడ్జెట్‌లో అరచేతిలో వైకుంఠం లాగ చూపించారు. ఎక్కడా లేని విధంగా జలయజ్ఞానికి బడ్జెట్ పెంచుతున్నామని రోశయ్య గారు చెప్పారు. లక్ష కోట్ల బడ్జెట్ అన్నారు. ప్రభుత్వం యొక్క బాకా ఊదుకోవడం కోసం చెబుతున్నారు. 85 కోట్ల నుండి 397 కోట్ల రూపాయలు పెంచామని చెబుతున్నారు. జలయజ్ఞాన్ని తలదన్నే విధంగా సమాచార శాఖకు బడ్జెట్ పెంచుకున్నారు. ఇది విదేశీయుల సూక్తుల ఆధారంగా పెంచుకున్నారా? ఇందిరాగాంధి గారి ఆశయాలకు, అంబేద్కర్ ఆశయాలకు అనుకూలంగా మీ బడ్జెట్ పెంచుకున్నారా?

అధ్యక్షా, ఈరోజు అధికార, ప్రతిపక్ష పార్టీల వారు పోటీపడి హామీలు ఇస్తున్నారు. ఈ బడ్జెట్ చూసిన తరువాత నాకు ఏడవాలో, నవ్వాలో అర్థం కాలేదు. ఎన్.టి. రామారావు గారు ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి ప్రతిపక్ష పార్టీ ఆ రోజు తూట్లా పొడిచింది. నాలుగున్నర సంవత్సరాల దాకా మీకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వాలని అనిపించలేదా? ఆరు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని ఈ పథకం ప్రవేశపెడుతున్నారా? ఈ ప్రభుత్వం చాలా బాగా పనిచేసింది కదా! ఈ అడ్వర్టైజ్‌మెంట్ చూశారా? స్వర్ణయుగం కదా ఇది! ఈ ప్రభుత్వం ఇంత బాగా పనిచేస్తే, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది? నాలుగు సంవత్సరాల క్రింత ఎందుకు ప్రవేశపెట్టలేదు? ఇప్పుడే జ్ఞాపకం వచ్చిందా? మీరు నాలుగు సంవత్సరాలుగా సరిగ్గా పనిచేయలేదు. ప్రజల యొక్క మద్దతు కూడగట్టుకోలేదు. ఎన్నికల ముందు జనాకర్షణ పథకాలు ఎందుకు? మీ ప్రజలు చీదరించుకుంటున్నారా?

అధ్యక్షా, పోటీలు పడి హామీలిస్తున్నారు. రుణాల మాఫీ, ఫ్రీ కరెంట్, 9 గంటల కరెంట్ అంట, పావలా వడ్డీకే రుణాలంట! ఈ రెండు పార్టీల వ్యవహారం చూస్తుంటే మన దేశం ఎక్కడికి వెళ్తుందో అర్థం కావడం లేదు. లక్ష కోట్ల బడ్జెట్ అంటున్నారు. 90 వేల కోట్ల అప్పు మన నెత్తి మీద ఉంది. పుట్టిని ప్రతి బిడ్డ నుండి వృద్ధుడి వరకూ ఈ ప్రభుత్వం చేస్తున్న అప్పులకు బాధపడుతున్నాడు. 58 కోట్ల రూపాయల అప్పుడు ఇప్పుడు 94 కోట్ల రూపాయలు అయ్యింది. రిజర్వ్ బ్యాంక్ లెక్కల ప్రకారం ఒక లక్షా పందొమ్మిది వేల కోట్ల రూపాయల అప్పు ఉంది. ఇప్పుడు స్వర్ణయుగం అంటే ఎట్లా? కరెంట్ హామీ కొంచెం సంతోషంగానే ఉంది. రాష్ట్రంలో పేద ప్రజలున్నారు. తెలుగుదేశం పార్టీ లిప్‌స్టిక్కులకు, సెంట్‌లకు డబ్బు ఖర్చుపెట్టింది, మా ప్రభుత్వం వాటికి ఖర్చు పెట్టదు అని చెప్పారు. మీరు 450 కోట్ల రూపాయలు సమాచార శాఖకు కేటాయించారు.

సా.4.00

మీరు సమాచార శాఖ బడ్జెట్ 450 శాతం పెంచుకున్నారు. ఆ రోజు మీరు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుగారు చేస్తున్న ప్రచార ఖర్చుతో ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. కానీ, మీరు తక్కువ ప్రచారం చేసుకుంటున్నారా, చేసుకున్నారా? 90 కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం ఖర్చు పెట్టి, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రచార రథాలను తయారుచేస్తుంటే ఇంతకంటె మోసం, అన్యాయం ఇంకా ఏముంది? తొంభై కోట్ల రూపాయల ఖర్చుతో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కొక్క రథం చొప్పున ఎన్నికల ప్రచారం కోసం ఈ ప్రభుత్వం తయారుచేస్తుంటే మీరు చంద్రబాబు నాయుడుగారిని విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలను వాపసు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే అరచేతిలో వైకుంఠం చూపించినట్లుగా ఉంది. అవసరమైన చోట ప్రపంచ బ్యాంకు ఆదేశాలు, వద్దు అనుకొన్న చోట దివాళా బ్యాంకు ఆదేశాలు పాటిస్తున్నట్లుగా చేస్తున్నారు. ఇదేమి ఆర్థిక విధానం? అయినవారికి ఆకులో, కానివారికి కంచాల్లో అనట్లుగా కాంగ్రెస్ పార్టీ ఆర్థిక విధానం ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో రోశయ్యగారు రకరకాలుగా గారడీలు చేసి ప్రజలను బురిడీ కొట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు. అల్లం అంటే తెలియదా! బెల్లం మాదిరిగా పుల్లగా ఉంటుందని రోశయ్యగారు బడ్జెట్‌లో చూపించారు. వాస్తవ పరిస్థితిని, ఆర్థిక పరిస్థితిని పదలివేసి, నేల విడచి సాము చేస్తున్నారు. బడ్జెట్ ప్రసంగం పేజీలు మాత్రం గత సంవత్సరం 31 ఉంటే ఈ సంవత్సరం 37 పేజీలకు పెరిగింది. ఎంత చేసినా కూడా రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వరా? రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చెల్లించడానికి

మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం కావలసిన నిధులు లేవంటారు. అధిక ధరలను అరికట్టడానికి బడ్జెట్‌లో ఏవిధమైన అవకాశాలు లేవు? విధాన అవసరాల కోసం 500 కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ పెడతామన్నారు. ధరలు నియంత్రించే అజెండా మాకు లేదు, బాధ్యత మాకు లేదు, ప్రజల దగ్గర డబ్బులు ఉంటే కొనుక్కొని తినండి అంటున్నారు. ధరల నియంత్రణ గురించి మా ప్రభుత్వాన్ని అడగపద్దనే రీతిలో ఈ ప్రభుత్వం పరిపాలన చేస్తుంది. బడ్జెట్‌లో పన్నులు లేవని మీరు చంకలు గుద్దుకుంటున్నారు. కానీ ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఇది మీకు చివరి బడ్జెట్. ఒక సామెత ఉంది. అదే దింపుడుగాళ్ల బడ్జెట్. రెండు రూపాయల కిలో బియ్యం ప్రకటించి, తులసినీరు వేసే ప్రయత్నం చేస్తున్నారు.

(రెండు రూపాయలకు కిలో బియ్యం వద్దని చెబుతున్నారా అని శ్రీ జె.సి.దివాకరరెడ్డి అన్నారు)
రెండు రూపాయలకు కిలో బియ్యం నాలుగు సంవత్సరాల క్రితం ఎందుకు ఇవ్వలేదు? మీ మీద మీకు విశ్వాసం లేదా? ఎన్నికలు ఆరు నెలలు ఉండగా ఇపుడు ఎందుకు ఇస్తున్నారు? మీరు వైఫల్యం చెందారా అనే విషయం ప్రజలకు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

మేం అధికారంలోకి రాగానే ఖాయిలాపడిన పరిశ్రమలను తెరిపిస్తామని చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైంది. అయిదవ బడ్జెట్ కూడా పూర్తి అయింది కానీ ఖాయిలా పడిన ఒక్క పరిశ్రమ కూడా తెరవలేదు. ఈ సంవత్సరం బడ్జెట్ పుస్తకం అంతా చూశాను. రోశయ్యగారు ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా అని పుస్తకం అంతా చూశాను. ఇదే మీ చివరి బడ్జెట్. అనేకమంది కార్మికులు పరిశ్రమల మూతపడడంతో రోడ్డున పడ్డారు. మీరు ఖాయిలా పడిన పరిశ్రమలకు తెరిపిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. ఇప్పటికి నాలుగు బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఫైనల్ బడ్జెట్ కూడా అయింది. ఒక్క బడ్జెట్‌లో అయినా మూసివేసిన పరిశ్రమలను తెరిపించడంకోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా అని మీద్వారా ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను.

వ్యవసాయ రంగం తరువాత గ్రామీణ చేతివృత్తులు ప్రధానమైనవి. లక్షలాది మంది చేతివృత్తులవారు అనగా కమ్మర, కుమ్మర, వడ్రంగి, స్వర్ణకారులు, గీత కార్మికులు, మత్స్యకార్మికులు, మేదర, నాయీ బ్రాహ్మణులు, రజక, దర్జీ, వడ్డెర, పూసలు, ఆరెకటికల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. వారి సంక్షేమంగురించి ఈ ప్రభుత్వం ఆలోచించడంలేదు. వారు అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలుగా చేతివృత్తులు నిర్వీర్యమైపోయాయి. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ మాది అని గర్వంగా చెప్పుకుంటున్నారు. మీరు జలయజ్ఞం చేసినా, ధన యజ్ఞం చేసినా, భూయజ్ఞం చేసినా మీరు చేతివృత్తులను పట్టించుకోనట్లయితే ఏ ప్రభుత్వమూ నిలబడదు, ఏ ఆర్థిక వ్యవస్థా నిలబడదు, ఏ ఉపాధి సౌకర్యాలూ నిలబడవు కావున గ్రామీణ చేతివృతులను ఆదుకోవాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఆ బాధ్యత మీకు ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా చేతివృత్తులవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

జీవో నంబరు 767 జారీచేసి నూతన కల్లు విధానం తీసుకొచ్చి కల్లుగీత కార్మికులను చావుదెబ్బ కొట్టారు. కల్లు దుకాణాలను మూసివేసినందువలన వారు రోడ్డునపడ్డారు. క్షవర వృత్తిలోకి పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారు. బొగ్గు ధర పెరగడంవలన రజకవృత్తి నిర్వీర్యమై కష్టంగా ఉంది. వాయిద్య వృత్తి కార్మికులమీద

పోలీసుల వేధింపులు ఎక్కువ అయ్యాయి. మేకలు, గొర్రెలకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతుండడంతో పెంపకందారులు నష్టాలపాలవుతున్నారు. విదేశీ జాలర్ల ప్రవేశంవలన సంప్రదాయ మత్స్య కార్మికులు దెబ్బ తింటున్నారు. ఒగ్గు కథ, గురవయ్యలలాంటి వృత్తి కళాకారులు రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఆదరణ కోల్పోయి, ప్రోత్సాహం లేక నిర్వీర్యమైపోయిన పరిస్థితి ఉంది. నేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని దొరకడంలేదు. విదేశాలనుంచి దిగుమతి కావడంతో వారు పని కోల్పోతున్నారు. మట్టిపని చేసుకొనే వడ్డెర కార్మికులకు ఎటువంటి రక్షణ తలేకుండా పోయింది. కుమ్మర వృత్తి బహుళ జాతి సంస్థల ప్రవేశంతో సర్వనాశనం అయింది. వృత్తుల పరిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం, వారి సామాజిక భద్రత కల్పించవలసిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయి. బడ్జెట్‌లో చూస్తే ఎక్కడ కూడా గ్రామీణ చేతివృత్తుల గురించి పట్టించుకొన్న పాపాన పోలేదు.

అధ్యక్షా, నిన్న ఎయిడెడ్ టీచర్ల ధర్నా దగ్గరకు వెళ్లాను. నలుగురు మహిళలు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. గ్రామీణ చేతివృత్తులవారిని వారి కర్మకు వారిని వదలివేశారు. కనీస వేతనాల కోసం కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్ల బాధలు వర్ణణాతీతం. రోజూ శాసనసభ సమావేశం పూర్తయిన తరువాత 1.30కు ఇందిరా ధర్నా చౌక్‌కు వెళ్లి చూడాలి, వారి బాధలు వినాలని రోశయ్యగారిని కోరుతున్నాను. రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు ప్రతి రోజూ అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన తరువాత ఇందిరా పార్క్ దగ్గరున్న ధర్నా చౌక్‌కు వెళ్లేవారు. ఇప్పుడు వారు ఎందుకు వెళ్లడంలేదు. వారు వెళ్లకపోయినా ఇంకొక మంత్రిని అయినా అక్కడకు వెళ్లమనండి.

తాత్కాలిక ఉద్యోగులు, క్యాజువల్ కార్మికులు కనీస వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. హోంగార్డులకు ప్రభుత్వ జీవోల ప్రకారం 2800 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. వారికి రోజుకు వంద రూపాయలు మాత్రమే వస్తుంటే వారు జీవనం సాగించడం ఎంత కష్టమో ఒకసారి ఆలోచించాలి. వారు రోజుకు పన్నెండు నుంచి పదహారు గంటలు విధులు నిర్వహిస్తారు కావున వారి గురించి పట్టించుకోవలసిన అవసరముంది. విద్యా వాలంటీర్లకు పన్నెండు వందల రూపాయలు, అంగన్‌వాడీ టీచర్లకు నెలకు ఏడు వందల రూపాయలు, ఆయాలకు అయిదు వందల రూపాయలు, గ్రామసేవకులకు పదిహేను వందల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. మీరు వారికి కనీస వేతనాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. కనీస వేతనాలు ఇవ్వలేకపోతే కార్మికశాఖను రద్దుచేయండి. ప్రైవేట్ రంగంలో కనీస వేతనాలు ఇవ్వడంలేదని వాటిమీద అజమాయిషీ చేస్తుంటారు కానీ ప్రభుత్వంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను.

కార్మికుల పరిస్థితి ఈ విధంగా, గ్రామీణ చేతివృత్తుల పరిస్థితి ఆ విధంగా ఉంటే జిల్లాకు ఒక ఎయిర్‌పోర్ట్ అంటున్నారు. జిల్లాకో విమానాశ్రయం ఏవరు అడిగారు? మనకు అవసరమా? ముందు వీరి సంగతి చూసి తరువాత ఎయిర్‌పోర్టు చూడండి. ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజల గురించి, చేతివృత్తులు, చేనేత కార్మికుల గురించి, ధర్నా చౌక్‌లో నెలల తరబడి ధర్నా చేస్తూ, ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలగురించి, చేతివృత్తుల గురించి, ఉద్యోగుల సమస్యల గురించి మీరు పట్టించుకోండి. ప్రభుత్వ రంగ సంస్థల్లో కనీస వేతనాలు అమలుచేయమని కోరుతున్నాను. లేకపోతే కనీస వేతనాలపై విడుదలచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోండి, కార్మికశాఖను రద్దు చేసుకోండి.

ప్రస్తుతం ధనికులకు, పేదలకు మధ్య తారతమ్యం బాగా పెరిగింది. ఎందుకు పెరుగుతున్నది? జిల్లాకో ఎయిర్‌పోర్లు అంటున్నారు. ధనికుడికీ, పేదవాడికి, మధ్య తరగతి ప్రజలకు మధ్య వ్యత్యాసం బాగా పెరుగుతున్నది. ఉద్యోగులకు, మధ్య తరగతి ప్రజలకు మధ్య వ్యత్యాసం విపరీతంగా పెరిగింది. భూముల ధరలు బాగా పెరిగాయని, ప్రభుత్వ బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలకు పెరిగిందని అనుకుంటున్నారు. కానీ, సగటు వ్యక్తి జీవన వ్యయం ఎంత పెరిగిందో ఒకసారి ఆలోచించారా?

అధ్యక్షా, బడ్జెట్‌లో ఇంకొకటి కూడా చెప్పారు. ఇజ్రాయిల్‌లోని పవిత్ర స్థలాలైన బెతెల్‌హాం, జెరూసలేంలకు పవిత్ర యాత్రలకు వెళ్లేవారికి ఆర్థిక సహాయంకోసం బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు కేటాయించారు. చాలా సంతోషం. అమరనాథ్ యాత్రకు, మానస సరోవరం యాత్రలకు వెళ్లేవారికి కూడా ఇవ్వండి. ముస్లింలకు ఇస్తున్నారు, క్రిస్టియన్లకు ఇవ్వడం మొదలుపెట్టారు. దేశంలోని హిందువులకు ఎందుకు ఇవ్వరు? హిందువులకు అవసరం లేదా? దేవాలయాల మరమ్మత్తులకు బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కూడా ఇవ్వలేదు.
సా.4.10

దేవాలయాల మరమ్మత్తులకు బడ్జెట్‌లో ఒక్క నయాపైసా లేదు. బడ్జెట్ అంతా చూసాను ఎండోమెంటుకి సంబంధించి ఒక్క నయాపైసా లేదు. భక్తులు వారంతట వారే దేవాలయాలను నడిపించుకుంటున్నారు. ఇతర మతస్థులకు బడ్జెట్‌లో డబ్బులు అధికార పూర్వకంగా కేటాయిస్తున్నారు, హిందువులకు బడ్జెట్‌లో డబ్బులు ఎందుకు కేటాయించరు? ఇది అందరూ ఆలోచన చేయాలి. నేను ఎవ్వరికీ ఇవ్వొద్దని చెప్పడం లేదు. హిందువులకు కూడా సమానంగా బడ్జెట్‌లో డబ్బులు ఇవ్వవలసిందిగా కోరుచున్నాను. హిందువులేమో హుండీలో వేసిన డబ్బులతో వారి దేవాలయాలను నిర్వహించుకోవాలి, ఆ డబ్బులతోనే జీతాలు ఇవ్వాలి, మిగతా మతస్థులకు మాత్రం కేటాయిస్తున్నారు. అందుకని అందరికీ డబ్బులు కేటాయించాలి, నేను ఏ మతాన్ని కించపరచడం లేదు, అందరికీ డబ్బుల ఇవ్వాలి, అందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. అవినీతికి మారుపేరుగా అంతర్యుద్ధాలతో మిగిలి పోయింది. ప్రాజెక్టులకు భారీగా కేటాయిస్తున్న ప్రభుత్వం తగిన అనుమతులు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు లేకుండా పెద్ద యెత్తున ప్రచారం చేసుకుంటున్నారు. చేపట్టిన వాటిలో అవినీతి పెద్ద యెత్తున జరుగుతున్నది. పంజాగుట్ట ఫ్లై ఓవర్ గానీ, ఎల్లంపలి కుంభకోణం గానీ లేకపోతే తాజాగా దేవాదుల పైపులైను గానీ, ఇందిరమ్మ పథకం కాంగ్రెస్ కార్యకర్తల కడుపు నింపే కార్యక్రమంగా మిగిలి పోయింది. వివిధ ప్రాజెక్టులపై నాణ్యతా లోపాలపై వస్తున్న ఆరోపణలు ఈ ప్రభుత్వం యొక్క ప్రతిష్టను పూర్తిగా దిగజారుస్తుందనే విషయాన్ని మీరు తెలుసుకోవలసిన అవసరం ఉంది. బడ్జెట్‌లో పెద్ద యెత్తున కేటాయింపులు చేస్తున్నారు. కానీ తక్కువ నిధులు విడుదల చేస్తున్నారు. ఎడాపెడా అప్పులు తెచ్చి ప్రజల పైన పెను భారం మోపుతున్నారు. వైద్య, విద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. మీ బడ్జెట్‌లో జనాకర్షణ ఎక్కువ, జనహితం తక్కువ. ప్రభుత్వ స్థిరాస్థులు తెగనమ్మి నిధులు సమకూరుస్తుండటం రాష్ట్ర ప్రయోజనాలకు, రాష్ట్ర భవిష్యత్తుకు విరుద్ధం అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

గ్రేటర్ హైదరాబాదులో 70 లక్షల జనాభా ఉన్నారు. పది శాతం జనాభా హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. లక్ష కోట్లలో హైదరాబాదు కోటా ఎంత? హైదరాబాదు ప్రజలను ఎందుకు పట్టించుకోరు? మెట్రో

రైలుకు రు.150 కోట్లు కేటాయించారు తప్ప ఇంక ఏ రకంగా ఈ ప్రభుత్వం హైదరాబాదును పట్టించుకోలేదు. గ్రేటర్ హైదరాబాదును గ్రేట్ అనిపించారు, కానీ బడ్జెట్‌లో మాత్రం గ్రేట్ చీటింగ్‌కు మీరు పాల్పడ్డారు. ఈ హైదరాబాదు నగరంలో సేల్సు టాక్సు ఎంత వసూలు అవుతుంది? హైదరాబాదు నగరంలో ఆదాయం ఎంత? అభివృద్ధికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతున్నది? ఆలోచన చేయవలసిందిగా నేను కోరుచున్నాను. హైదరాబాదు నగరంలో అభివృద్ధి చేయడానికి సిబ్బంది లేరు. జనాభా పెంచారు, పరిధి పెంచారు, విస్తరణ పెంచారు. సమస్యలు పెరుగుతున్నాయి, కానీ ఈ రోజు సిబ్బంది కొరత ఉన్నది, రోడ్లు కొరత ఉన్నది. డ్రింకింగ్ వాటర్ థర్డ్ పేజ్‌ను గురించి పట్టించుకోలేదు. ఇళ్లు అసలే ఇవ్వడం లేదు. కాలువలు సరిగా లేవు, డ్రైనేజీపైపులైన్ల కొరత, శాంతిభద్రతల సమస్య, పర్యావరణ కొరత. అడుగడుగున గ్రేటర్ హైదరాబాదును ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నది. పది శాతం జనాభాగల హైదరాబాదు నగరానికి ఈ బడ్జెట్‌లో ఇచ్చిన నిధులెంతే చెప్పవలసిందిగా నేను రోశయ్య గారిని కోరుతున్నాను.

హైదరాబాదుకు కావలసిన నిదులు ఇవ్వకుండా శూన్య హస్తం చూపిస్తున్నారు. ఇది న్యాయమేనా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గ్రేటర్ హైదరాబాదుకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు పెంచాల్సిన అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాదు అంటే అన్ని జిల్లాల నుంచి హైదరాబాదుకు ప్రజలు వస్తుంటారు. గౌరవ శాసన సభ్యులు శ్రీ జనార్థన్‌రెడ్డిగారు ఈరోజు మన మధ్యలో లేరు. గత బడ్జెట్ సమావేశాల్లో వారు సభలో ఉన్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి సాయంత్రం వరకు ఈ కృష్ణా థర్డ్ ఫేజ్ గురించి అడిగేవారు. కృష్ణాకు సంబంధించిన నీరు హైదరాబాదు నగరానికి 16 టియంసీల వాటరు కేటాయింపు చేసాము. కానీ వాటరు తీసుకోవాల్సిన బాధ్యత హైదరాబాదు నగరానికి ఉన్నది. కాబట్టి ప్రభుత్వం థర్డ్ ఫేజ్ తీసుకు రావలసిన అవసరం ఉంది. నేను గోదావరి వాటరు తీసుకు రమ్మంటున్నాను. కానీ ఎప్పుడు వస్తుందో ఆ భగవంతుడికి ఎరుక. ఎందుకంటే ప్రాజెక్టులు చూస్తున్నాము. ఏ ప్రాజెక్టు ఎప్పుడు పగిలిపోతుందో తెలియని పరిస్థితి. కాబట్టి ఈ కృష్ణా వాటరు తీసుకు రావలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భూముల అమ్మకాన్ని బడ్జెట్‌లో ఒక విధానంగా మార్చి బడ్జెట్‌లో పొందుపరచడం గతంలో ఎక్కడా లేదు. బ్రిటీష్ వాళ్ల టైములో కూడా లేదు. కానీ దురదృష్టం ఏమిటంటే ఈరోజు భూముల అమ్మకాన్ని మీ ప్రభుత్వం ఒక విధానంగా పెట్టుకోవడం. ఆదాయ వనరులు సమకూర్చడంలో భూముల అమ్మకాన్ని ఈ ప్రభుత్వం కొత్తగా కనిపెట్టింది. ఇది చాలా దురదృష్టకరం. ఐఎంజీ భూములు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇస్తే దాన్ని రద్దు చేసారు, ,చాలా తప్పు చేసారన్నారు. మరి అదే తెలుగుదేశం పార్టీ ఎంఆర్ ప్రాపర్టీస్‌కి ఇచ్చింది. దాన్ని మీరెందుకు రద్దు చేయరు? వాటాలు కుదిరాయనా? ఎందుకు ఇవ్వడం లేదు. ఐఎంజీ భూములు ఇస్తే చంద్రబాబునాయుడు గారి తప్పు, తెలుగుదేశం పార్టీ తప్పు. ఎంఆర్ ప్రాపర్టీస్‌కు ఇచ్చింది చాలా బాగుందా? అది కూడా ఎందుకు ఇచ్చారంటే అది పేద రైతుల భూమి దాన్ని గోల్ఫ్ కోర్టుకి ఇచ్చారు. గోల్ఫ్ కోర్టు మనకు అవసరమా? రైతుల భూములను తీసుకొని గోల్ఫ్ ఆడాల్సినంత సీను హైదరాబాదుకుందా? ఆలోచన చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అనేక గ్రామాలలో అనేక వందల, వేల ఎకరాలు నానక్‌రామ్‌గూడాలో గానీ తెలుగుదేశం పార్టీ ఐఎంజీకి ఇచ్చిన భూములను ఎంఆర్ ప్రాపర్టీస్‌కు ఇచ్చిన భూములను వెంటనే రద్దు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లా ఆరూర్‌లో 800 ఎకరాలు రైతుల భూములను తీసుకొంటున్నారు. ప్రభుత్వ భూములను తీసుకొంటున్నారు అని నేను చెప్పడం లేదు, రైతుల భూములను తీసుకొంటున్నారు. మెదక్

జిల్లాలో తుప్రాన్ మండలంలో 800 ఎకరాలు ముప్పిరెడ్డిపల్లి, కాళ్లకల్, కూచారం మండలాలలో, మెదక్ జిల్లా గజ్వేల్‌లో ముత్తాజ్‌పల్లి, లింగరాజుపల్లి, సింగాపూర్, ములుగు మండలాలలోని 600 ఎకరాలు , జహీరాబాద్ మండలంలో 600 ఎకరాలు, సంగారెడ్డి మండలంలో బీరు, బ్రాంది తయారు చేయడం కోసం 200 ఎకరాలు రైతుల భూములను లాక్కొని తయారు చేస్తున్నారు, ములుగు మండలంలో 500 ఎకరాలు ఈ రకంగా అనేక వందల, వేల ఎకరాలు రెతుల భూములను లాక్కొని ఈ విధంగా ఇవ్వడం ఇది చాలా దురదృష్టకరం. కాకినాడలో 16 గ్రామాలలో పదివేల ఎకరాలు భూసేకరణ చేస్తున్నారు. అక్కడ రైతులు ఆందోళన చేస్తున్నారు. కాకినాడ మరో నందిగ్రామ్ అవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. కాకినాడలో ఇస్తున్న పదివేల ఎకరాలు భూమి 16 గ్రామాలను పిప్పు చేసే విధానాన్ని విరమించుకోనట్లయితే, నేను చట్టసభలో హెచ్చరిస్తున్నాను, మరో నందిగ్రామ్ అవుతుంది, ఆలోచన చేయవలసిందిగా కోరుచున్నాను. ఆ గ్రామాలలోని ఇళ్లను ఖాళీచేయమంటున్నారు. 5 సంవత్సరాలకు వచ్చే ముఖ్యమంత్రి పదవి, 5 సంవత్సరములకు వచ్చే ఎంఎల్‌ఏ పదవి, ఒక్క మంత్రి పదవి కోల్పోతుంటేనే ఎంతో బాధ పడతాము, తరతరాలుగా వారికి వచ్చిన భూములను, వాళ్ల ఇండ్లను మీరు ఖాళీ చేసి వెళ్లిపోమంటే ఆ పేదవాడు ఎంత బాధపడతాడో ఆలోచన చేయండి. మనకున్న ఈ పదవులు శాశ్వతం కాదు, కానీ వారికి తరతరాలుగా వచ్చిన భూమి, వారి జీవనోపాధి ఆ భూమి. ఆభూమిని, వారి ఇంటిని, దేవాలయాలను, చర్చిని, మసీదును వదలి పొమ్మంటున్నారు. నేను ఆ 16 గ్రామాలకు వెళ్లి వచ్చాను. ఇది న్యాయమా? ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక ప్రధానమైన విషయం ఆలోచన చేయవలసిందిగా మిమ్మల్ని కోరుచున్నాను. నిన్న రైల్వే బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇది 5 వ బడ్జెట్. కేంద్రంలో యుపిఎ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా గత సంవత్సరం ఉత్తరాలు వ్రాసారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎంపీలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కలిశారు. మన మంత్రులు, మన ఎంపీలు వెళ్లి రైల్వే మంత్రి శ్రీ లాలూ ప్రసాద్‌యాదవ్‌ని కలిస్తే ఆయన కనీసం కూర్చోపెట్టి మాట్లాడలేదు. మన రాష్ట్రానికి గత నాలుగు సంవత్సరాలుగా రైల్వే బడ్జెట్‌లో అన్యాయం జరుగుతూ ఉంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో మనం ఉంటే ఎలా? ఆంధ్రులము, తెలుగు వాళ్లము అయిన మన ప్రజల్లో పౌరుషం ఏమన్నా తగ్గిందా? పొరుగు రాష్ట్రమైన తమిళనాడుకు అన్నీ ప్రాజెక్టులు వస్తూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేంద్ర మంత్రులను, ఎంపీలను లాలూప్రసాద్ యాదవ్ గారు అవమానం చేస్తూ ఉంటే ఎందుకు ఊరుకున్నామో ఆలోచన చేయవలసిందిగా కోరుచున్నాను.

నిన్న ప్రవేశ పెట్టిన రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి నూతన రైలు మార్గాలు లేవు. నూతన లైన్ల సర్వేలు లేవు. కేవలం ఒక్క ట్రైన్ ఇచ్చారు. నిరసనలతో పని జరుగదు. ఈ రోజు ఉదయం వాయిదా తీర్మానంలో కూడా నేను చెప్పాను, ఒక తీర్మానం పాస్ చేసి ఢిల్లీకి వెళ్లి రైల్వే భవన్ ముందు MLAలము అందరము కలసి ధర్నా చేసి రైల్వే ప్రాజెక్టులు ఆంధ్రకు రాబట్టుకోవడం కోసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ లీడ్ తీసుకోవాలని కోరుతున్నాను. ఇది చాలా దురదృష్టకరం మన రాష్ట్రానికి 8 మంది కేంద్రమంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రైల్వే బడ్జెట్‌లో మనకు జరుగుతున్న అన్యాయం మీరు ఆలోచన చేయవలసి ఉంది. కేంద్ర మంత్రులకు మన రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమా?

అధికారం ముఖ్యమా? కేంద్ర మంత్రులు ఆలోచన చేసుకొని రైల్వే బడ్జెట్ మీద స్పందించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

మన రాష్ట్రానికి అనేక రకాల వరదలు వస్తున్నాయి. సాయం కోసం కేంద్రాన్ని రు.3000 కోట్లు అడిగితే రు.30 కోట్లు ఇచ్చారు. తుఫాను వచ్చి సహాయం కోసం రు.5000 కోట్లు అడిగితే రు.100 కోట్లు ఇచ్చారు. ఈరోజు రాష్ట్రానికి అనేక రకాలుగా కొత్త రైల్వే ప్రాజెక్టులు ఇవ్వక పోవడం, సికింద్రాబాదులో 800 మంది పనిచేసేటువంటి రైల్వే S & T వర్క్‌షాపులు మూసి వేస్తున్నారు. ఇంత కంటే అన్యాయం మరొకటి ఉందా? 800 మంది కార్మికులు పని చేస్తున్నటువంటి S & T వర్క్ షాపును కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీ లాలూ ప్రసాద్‌యాదవ్ మూసి వేస్తుంటే మనం ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నాము.
సా. 4.20

కేంద్ర ప్రభుత్వం 14 సాగునీటి ప్రాజెక్టులు జాతీయ ప్రాజెక్టులుగా తీసుకున్నది. అందులో ఒక్క ప్రాజెక్టు కూడా మనం జలయజ్ఞం క్రింద చేపట్టినవి లేవు. నేను ఏమైనా కూడా సాగు నీటి ప్రాజెక్టులు కావాలని చెప్పి కోరుకున్న వ్యక్తిని. కానీ కేంద్ర ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా జాతీయ ప్రాజెక్టుగా ఎందుకు గుర్తించలేదు, సోనియా గాంధీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు మీరు అప్పీలు చేయలేకపోయారు? మన కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు? మన ఎం.పి.లు ఏం చేస్తున్నారు? మన ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. 14 ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి పూర్తిగా డబ్బులు వాళ్లే పెట్టి ఆ ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నారు. మనది ఒక్క ప్రాజెక్టు అయినా కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదా అని అడుగుతున్నాను. అధ్యక్షా, రాష్ట్రానికి రావలసినటువంటి 17,25,000 పంట గ్యాస్ కనెక్షన్లు ఈ ప్రభుత్వం రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తుంది. ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? వచ్చినటువంటి కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇవ్వకపోగా, పున్నవి తీసివేస్తున్నారు. పేద ప్రజల దగ్గర ఊడబెరుక్కుంటున్నారు. ఇంటికి రెండు పుండొద్దు, అన్నదమ్ములిద్దరికీ పుంటే వాళ్లకు రెండు పుండకూడదు, మొత్తం కుటుంబానికి ఒక్కటే పుండాలంటారు, కుటుంబం నుంచి విడివిడిగా అయిన తరువాత కూడా ఒక్కటే పుండాలంటారు. కాబట్టి, రాష్ట్రానికి రావలసినటువంటి గ్యాస్ కాని, కిరోసిన్ విషయంలో గాని, ఈ రోజు గ్యాస్ అధారితమైన పరిశ్రమల విషయంలో గాని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గాని, జాతీయ రహదారుల విషయంలో గాని, ఈ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

చివరిగా ఒక్క విషయం. మధ్యపాన నిషేధం. బడ్జెట్‌లో చెప్పారు అధ్యక్షా, ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పారు. చివరి బడ్జెట్ కాబట్టి నేను అడుగుతున్నాను. ఈ మేనిఫెస్టోలో ఏం చెప్పారు? అన్ని బెల్ట్‌షాపులు మూసివేతకు కాంగ్రెసు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని, మధ్య పాన దురాచారానికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ప్రభుత్వం ఉద్యమం నిర్వహించి, దశల వారీగా మధ్య పాన నిషేధాన్ని ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తుందని ఇది కాంగ్రెసు పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన పదం ఎక్కడికి పోయింది? కాబట్టి ఈ రోజు మధ్యపాన నిషేదం అమలుచేయకుండా ప్రజల చేత మధ్య పానం త్రాగించి ముందుకు తీసుకుపోతున్న విధంగా ఈ ప్రభుత్వం వుంది. ఈ రోజు హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాలంటే గ్రామ సీమలు బాగుపడాలి. యువత మధ్యం మత్తులో తూగుతుంటే ఈ లక్ష్యం ఎలా నెరవేరుతుందో ఒక్కసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు టార్గెట్స్ పెట్టి, గ్రామీణ ప్రాంతాలలో మధ్యం తాగుతుంటే, ఈ రోజు ఏ రకంగా న్యాయం జరుగుతుందని ఈ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN : Please conclude.

చివరిగా మరొక్క విషయం. ఈ రోజు అనేకమైనటువంటి ప్రధానమైన విషయాలు ఈ ప్రభుత్వం వాయిదా వేస్తోంది. ఎస్.సి.ల ఏ, బి, సి, డి, వర్గీకరణ వాయిదా వేసారు, 610 జిఓ అమలు ఎక్కడికి పోయిందో తెలియదు, తెలంగాణ విషయం ఏమయ్యిందో తెలియదు, ధరల నియంత్రణ పట్టించుకోవడం లేదు, పింక్ కార్డులపై రేషన్ సప్లై లేదు, కిరోసిన్ కోటా తగ్గించారు, వంట గ్యాస్ కొరత అరికట్టలేదు, నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టలేదు, రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత అమలుచేయడం లేదు, జయతీ ఘోష్ కమీషన్ రిపోర్టు అమలుచేయడం లేదు, వోక్స్ వ్యాగన్ కంపెనీకి ఇచ్చిన 11 కోట్ల రూపాయలను రాబట్టుకోలేదు, హైదరాబాద్‌కు కృష్ణా జలాల మూడవ దశ జలాలు రావడం లేదు, నేషనల్ హైవే రోడ్లను బాగుచేయడం లేదు, మధ్య పాన నిషేధాన్ని దశల వారీగా అమలుచేయడం లేదు, ఉపాధి అవకాశాలు పెంచడం కోసమని రు. 500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏదైతే వున్నదో అది ఎక్కడికి పోయిందో తెలియదు, సిబిఐ దర్యాప్తుకు అనేక ఆదేశాలు ఇచ్చారు, కానీ ఒక్క సిబిఐ దర్యాప్తు జరగడం లేదు, మత తీవ్రవాదాన్ని అరికట్టడం కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు, మరి ఆ చట్టం ఎక్కడికి పోయిందో తెలియదు, ఈ రోజు ప్రత్యేకమైన ఆక్టోపస్ సెల్ లేదు, మరి ఈ రకంగా ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని రంగాలలో కూడా వైఫల్యం చెందింది, తనకు కావలసింది చూపింది, తనకు అవసరమైనది చూపింది, ప్రజలకు అవసరమైనటువంటిది ఈ బడ్జెట్‌లో పొందుపరచలేదు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్, ఇది ఓట్లు కోసం గారడి చేసే బడ్జెట్, ఈ బడ్జెట్‌లో ఈ సవరణలు ఏవైతే చెప్పానో ఇవి సవరించుకోవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, ఒక్కసారి ఫ్లోర్ చూడండి, గవర్నమెంట్ నుంచి ఫైనాన్స్ మినిస్టరు లేరు, ఛీఫ్ మినిస్టర్ లేరు, మెయిన్ ఇస్యూ వైండింగ్ అప్ చేసినప్పుడు, ఒక్క అపొజిషన్ లేదు, రేపు మాట్లాడతాను సార్.

CHAIRMAN : Narendra Kumar garu please start.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, రేపు మాట్లాడతాను సార్, చాలా మంది మంత్రులు లేరిక్కడ, ఇక్కడ లేరు, కౌన్సిల్‌లో లేరు, వారు ఏ ఇంట్లో వున్నారో మాకైతే తెలియదు, కాబట్టి రేపు మాట్లాడతాము సార్. చాలా మంది.....

శ్రీ పి. కేశవ్ : సార్ రేపు మాట్లాడుతాము. ఎవరికి చెప్పుకోవాలి సార్ ఈ గోడు.

CHAIRMAN : Ministers are here and they will make a note.

శ్రీ పి. కేశవ్ : వినాల్సిన ఆర్థిక మంత్రి లేరు, ముఖ్యమంత్రి లేరు, ప్రధానమైన శాఖలైన ఇరిగేషన్, వెల్ఫేర్ ఎవరూ లేరు, ఎవరికి చెప్పుకోవాలి, సార్, ఇంత నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కూడా ఈ రోజు మేము బయటకు పోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఏమిటి సార్ ఇది, ప్రధానమైనటువంటి బడ్జెట్ స్పీచ్‌లో మెయిన్ అపొజిషన్ మాట్లాడే టైంలో ఎవరూ లేరు, దయచేసి తమరు మాకు రేపు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : కూర్చోండి. We have agreed to continue the Session today. Please sit down, they will come.

శ్రీ పి. కేశవ్ : ఎవ్వరూ లేరు సార్ ఇక్కడ, అందరూ ఫ్లోర్ లీడర్లు నిర్ణయించుకున్నారు సార్.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః సార్, వున్న మంత్రులందరూ ఎక్కడికి వెళ్లారో అర్థం కావడం లేదు. ఇప్పుడు, మెజారిటీ మంత్రులు లేరు, వివిధ పక్షాలకు సంబంధించిన సభ్యులు కూడా లేరు.

శ్రీ పి. కేశవ్ ః ముఖ్యంగా కోరం కూడా లేదు సార్.

CHAIRMAN : Yes, I am very much aware of what is happening in the House. దయచేసి మీరు కూర్చోండి, Narendra Kumar garu.. please continue.

శ్రీ పి. కేశవ్ ః ముఖ్యమంత్రి గారు లేరు, ఆర్థిక శాఖామంత్రి లేరు, ఇరిగేషన్ మినిస్టరు లేరు, ఫైనాన్స్ మినిస్టరు లేరు, ఎవరి కోసం మాట్లాడాలి సార్, ఏదో రికార్డుల్లో చూసుకోవడానికి మాట్లాడాలి తప్ప. ఇంత నిర్లక్ష్య వైఖరి ఏమిటి సార్, కోరం కూడా లేదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః సార్, ప్రధానమైన శాఖల మంత్రులే లేరు. ఉదయం పూట అడిగితేనేమో, కౌన్సిల్ అంటారు, ఇప్పుడు కౌన్సిల్‌లో లేరు, ఇక్కడ లేరు, మరి ఏ ఇంట్లో వున్నారో, ఏ క్లబ్బుల్లో వున్నారో తెలియదు సార్ మాకు.

(మీ నాయకులే లేరు అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

శ్రీ పి. కేశవ్ ః మాట్లాడేందుకు ఒక్కరు వుంటే చాలు, కానీ వినే క్యాండిడేట్లు మీరు, పాయింట్ చేయవలసింది మీరు, మీ బాధ్యతలు గుర్తు చేయడానికే మమ్మల్ని ఇక్కడ పెట్టారు.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః స్పీకర్ సార్, దయచేసి నేను రిక్వెస్ట్ చేసేది అవకాశం వుంటే రేపు ఇవ్వండి.

CHAIRMAN : Please continue Narendra Kumar garu.....

శ్రీ పి. కేశవ్ ః దయచేసి మా రిక్వెస్ట్ వినండి సార్, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మేము వెళ్లిపోయే పరిస్థితి వుంది.

(అంతరాయం)

CHAIRMAN: Yes, Minister Anam Ramnarayana Reddy garu.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః స్పీకర్ సార్, తమ దృష్టికి ఒక విషయం తీసుకు రావాలి. నరేంద్ర కుమార్ గారు వారు ఇప్పుడు మాట్లాడతారా? లేక మీరు ఎలా అనుమతిస్తే అలా జరుగుతుంది గాని. అధ్యక్షా, వారు ఇప్పుడు మాట్లాడుతూ ఏమన్నారంటే మంత్రులు ఉదయం అడిగితే కౌన్సిల్‌లో వుంటారు, మధ్యాహ్నం అడిగితే కౌన్సిల్ లేదు అక్కడ, ఇక్కడా లేరు ఏ ఇంట్లో వున్నారు, ఏ క్లబ్బుల్లో వున్నారనే మాట వాడారు, అది మంచిది కాదు.

శ్రీ పి. కేశవ్ ః సార్ మీ రికార్డులు తీయండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః రికార్డుల్లో వున్నాయి అన్నీ కూడా, అటువంటి పదాలు రికార్డుల్లో వుండటం కూడా మంచిది కాదు, వెంటనే వారు ఉపసంహరించుకుంటే మంచిది, ఉపసంహరించుకోకుంటే తమరు వాటిని రికార్డుల నుండి ఎక్స్‌పన్జ్ చేయాల్సిందిగా తమరిని కోరుతున్నాను.

CHAIRMAN : Yes, we will pursue the records and go through that. Yes, Narendra Kumar garu..కూర్చోండి మీరు, we will set the records.

శ్రీ పి. కేశవ్ : సార్ రికార్డులు సెట్‌రైట్ చేయాలి సార్. అదెట్లా సార్. అనకుండా అన్నామంటే ఎట్లా.

CHAIRMAN: We will set the records straight. Please sit down, Naredra Kumar garu.....

శ్రీ పి. కేశవ్ : మా పార్టీ గురించి అన్నారు సార్, దయచేసి మైకు ఇవ్వండి సార్.

CHAIRMAN : Narendra Kumar garu please continue.

(కూర్చోవయ్యా, కూర్చో ఎందుకు అనవసరంగా టైం వేస్టు చేస్తావు అంటూ అధికార పక్ష సభ్యులు శ్రీ పి. కేశవ్ గారిని ఉద్దేశించి అన్నారు)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఎక్కడున్నారంటే మా మిత్రుడు చెబుతూ వున్నాడు, ఎక్కడన్నా క్లబ్బుల్లో అంటే ఎదురుగా క్లబ్బుల్లో వున్నారేమో అనే అనుమానాన్ని వ్యక్తం చేసారు సార్. ఎందుకంటే ఇది వైండింగ్ అప్ సెషన్ సార్. బడ్జెట్ మీద అత్యంత ప్రధానమైనది. ప్రధానమైన శాఖలకు సంబంధించిన మంత్రులు కూడా లేరు. కాబట్టి మేం కోరిందేమంటే, సహజంగా ఉదయం పూట జరిగేటప్పుడు ఏం చెబుతారంటే కౌన్సిల్‌లో వున్నారు మంత్రులు అని చెబుతారు. ఇప్పుడు మేమేం చెబుతున్నామంటే సాయంత్రం జరుగుతుంది కదా, ఇప్పుడు కౌన్సిల్ లేదు కాబట్టి సభలో సభ్యులున్నా లేకపోయినా మంత్రులు ఖచ్చితంగా వుండాల్సిన అవసరముంది. కాబట్టి ఇక్కడ వున్న మంత్రులు ఎంతమంది వున్నారు సార్, మొత్తం వున్ననారిలో దాదాపుగా నలుగురు, ఐదుగురు, ఆరుగురి కంటే ఎక్కువ లేరు సార్.

(ఎంతమంది వున్నామో లెక్కపెట్టండి అంటూ తెలుగుదేశం సభ్యులు శ్రీ నరేంద్ర కుమార్‌ను ఉద్దేశించి మంత్రి శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి గారు అన్నారు)

కాబట్టి మేము కోరేదేమంటే రేపు మాట్లాడతాము సార్. ఎందుకంటే ప్రధానమైన మంత్రులు లేరు కాబట్టి, దయచేసి.... రేపు మాట్లాడతాము సార్ మేము.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అది కాదు అధ్యక్షా, ఇప్పుడు బడ్జెట్ మీద చర్చ జరుగుతోంది. దీని మీద జవాబు చెప్పాల్సింది ఆర్థిక మంత్రి గారు. సరే వాళ్లు చెబితే నోట్ చేసుకోవడానికి మేము వున్నాము. మంత్రులు లేరు, ఇరిగేషన్ మినిస్టరు లేరు, లేకపోతే పలానా మంత్రి లేరు అంటే దాని డిమాండ్స్ వస్తాయి, ఆ డిమాండ్స్ వచ్చినపుడు ఆ మంత్రులు సమాధానం చెబుతారు. ఇవాళ ఆయన ఏ సబ్జెక్టు మీద, ఏం మాట్లాడినప్పటికీ కూడా ఆర్థిక శాఖా మంత్రి గారే జవాబు చెప్పాలి. అందుకని ఇది, ఏ మంత్రి వున్నారు, ఏ మంత్రి లేరు అనేది కాదు, మేము నోట్ చేసుకుంటాము, ఖచ్చితంగా వాళ్లు చెప్పినటువంటి వాటికి ఫైనాన్స్ మినిస్టరు గారు ఖచ్చితంగా ఆన్సర్ చేస్తారు.

సా. 4.30

ఛైర్మన్: నరేంద్రకుమార్ గారు ప్లీజ్ కంటిన్యూ, మీరు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ ః స్పీకర్ సార్. ఇప్పుడు మేము ఇష్ట పూర్వకంగా మాట్లాడంలేదు సార్. మీ ఆదేశాలమేరకు మాట్లాడే పరిస్థితి వస్తోంది. రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్ష నాయకునిగా ఉన్నప్పుడు పాదయాత్ర చేశారు. వేసిన ప్రతి అడుగులో అడిగిన వారికీ, అడగని వారికీ ఎన్నో వాగ్దానాలు చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకిది చిట్టచివరి బడ్జెటు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః అలాగని కలలు కనండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ ః సరే సరే. కలలు ఏవో, వాస్తవాలు ఏవో రేపు ప్రజలు చెబుతారు. తొందరేమీ అవసరం లేదు. రాజశేఖర రెడ్డిగారి రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్‌పార్టీ ఎజెండా ఆయన సొంత ఎజెండా. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ముఖ్యమంత్రిగా చేసినా అది చెన్నారెడ్డిగారు కావచ్చు, జనార్దనరెడ్డి గారు కావచ్చు, కోట్ల విజయభాస్కర రెడ్డి గారుకావచ్చు, ప్రధాన మంత్రిగా పి.వి. నరసింహారావుగారు ఉండచ్చు ఎవరిశైలి వారిదే. చెప్పులు వేయించినా, ముఠాపోరులు పెరిగినా, మత కలహాలు పెరిగినా, ఆయన అధికార పీఠం లక్ష్యంలో ఎంతమంది ప్రాణాలు పోయినా రాష్ట్రం కల్లోలమైనా, ఎన్ని లేఖలు వ్రాసినా ఆయన లక్ష్యం మేరకు ముఖ్యమంత్రి పీఠం అధిష్టించారు. ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఏం చేశారు ప్రజలకి? ఏ విధమైన కార్యక్రమాలు తీసుకున్నారు అనేది మనమొకసారి ఆలోచించాలి. అరిస్టాటిల్ ఒక మాట చెప్పారు. మనిషి యొక్క అసలు స్వరూపం కనపడాలంటే అధికారం ఇచ్చి చూడాలి. అధికారం రాజశేఖర రెడ్డిగారికి ఇచ్చిన తరువాత పరిస్థితి చూస్తూ ఉంటే ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఆయన అధికారమంతా తన వారికీ, తన సన్నిహితులకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఈ నాడు ఏవైతే ప్రభుత్వ పథకాలు అని చెబుతున్నారో, అవన్నీ తన సొంత వారికి కేటాయించడానికి రూపొందిచబడ్డాయని తెలియజేస్తున్నాను. ఈనాడు పదే పదే కాంగ్రెస్ మిత్రులు 9 సంవత్సరాల తెలుగుదేశం పాలన గురించి మాట్లాడారు. నేను ఒకటే అడుగుతున్నాను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న రోజు ఈ రాష్ట్రం యొక్క ఆదాయ వనరులు ఏమిటి? ఈనాడు ఈ ప్రభుత్వం పాలనలో ఉన్నప్పుడు ఉన్న ఆదాయ వనరులు ఏమిటో పెద్దలే తెలియజేయాలి. 1999-2000 సంవత్సరంలో స్టేట్ టాక్స్ రు.9వేల 8 కోట్లు ఉంటే 2008-09 సంవత్సరంలో రు.37వేల 866 కోట్లు రాష్ట్ర పన్నుల ద్వారా ఆదాయం వస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః కొనుగోలు శక్తి పెరిగింది.

శ్రీ డి. నరేంద్రకుమార్ః అయ్యా, కొనుగోలు శక్తి మీ నాయకులకు పెరిగింది, జనానికి కాదు. గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో మేము ఎటువంటి పన్నులు వెయ్యలేదని చెప్పారు. రోశయ్య గారి చాతుర్యం తెలియని వాళ్లెవరూ లేరు. ఒకవైపు పన్నులు వెయ్యలేదంటూనే భూమి యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు వంద నుండి రెండు వందల శాతం పెంచారు. అలాగే ఈ రోజు మద్యం మీద దాదాపు రు.5 వేల కోట్లరూపాయలు ఆదాయం వస్తోంది. మీరు రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను మత్తులో ముంచి ఆదాయాన్ని పెంచుకునే మార్గాల్ని చేస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారు. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పన్నులలో సహేతుకత రావాలనే ఉద్దేశంతో వ్యాట్ ను తీసుకురావడం జరిగింది. కానీ ఈ నాడు మీ ప్రభుత్వం వ్యాట్ పరిధిలో పక్కరాష్ట్రాలలో సేల్స్ టాక్స్ తక్కువగా ఉంటే , మీరు సేల్స్ టాక్స్ లేనివి కూడా ఈ యొక్క వ్యాట్ పరిధిలోకి తీసుకువచ్చి 12 శాతం భారం మోపే పరిస్థితి తీసుకు వస్తున్నారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పులు పెరిగాయి. మీకు ఆదాయం పెరిగినప్పుడు అప్పులు తీసుకోవలసిన అవసరం ఏమిటీ? అని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ మధ్య ఎక్కడో ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు అన్నారు తెలుగుదేశం పార్టీ హయాంలో తీసుకున్న అప్పులు పాడర్లు, స్కోలకి ఖర్చు పెట్టారని చెప్పడం జరిగింది. నేను ఛాలెంజ్ చేస్తున్నా ప్రభుత్వం మీ దగ్గర ఉంది. లెక్కలు తీసి సభ ముందు పెట్టండి. నిజంగానే తెలుగుదేశం పార్టీ హయాంలో తీసుకువచ్చిన అప్పులు పాడర్లు, స్కోలు కొనడానికి ఖర్చు పెట్టారా? లేకపోతే ఈ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఖర్చు పెట్టారా అనేది తెలుస్తుంది. అప్పుగా తీసుకువచ్చిన నిధులను రోడ్లు వెయ్యడానికిగానీ, హాస్పిటల్స్ నిర్మాణంలో గానీ, అంగన్ వాడీ సెంటర్లు ఏర్పాటు చెయ్యడంలో గానీ ఖర్చు పెట్టడం జరిగిందని నేను మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా.
సా.4.40

ఈ నాడు ఒక విషయం గుర్తుంచుకోవలసిన అవసరం వున్నది. అంతా రెండు అంకెల అభివృద్ధి సాధించాము లక్ష కోట్ల రూపాయల బడ్జెటుతో మేము వెళుతున్నామని చెబుతున్నారు. లక్ష కోట్ల బడ్జెటులో పేదలు, బడుగుల వాటా ఎంత అని నేను అడుగుతున్నాను. ఈ నాడు చాలా చెప్పారు. మనందరం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. పాశ్చాత్య దేశాలలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగం మీద ఆధారపడిన వారిశాతం కేవలం 2 శాతం . వారియొక్క జిడిపిలో పర్శంటేజ్ కేవలం ఒక శాతం మాత్రమే. కాని మన దేశంల్లో మన రాష్ట్రంలో తీసుకున్నా కాని జిడిపిలో వ్యవసాయరంగం 22 శాతం వున్నది. కాని ఆధారపడిన ప్రజలు 60 శాతం పైబడి ఉన్నారు దీనిని గుర్తుపెట్టుకోవలసిన అవసరం వున్నది. అదే విధంగా ఐ.టి. సెక్టార్లో , సర్వీస్ సెక్టార్లో 53 శాతం మనకు పెరుగుదల కనిపించింది. దాని మీద ఆధారపడిన వారు కేవలం 21 శాతం మాత్రమే అనేది ఈ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవలసిన అవసరం వున్నది. మీరు లక్ష కోట్ల బడ్జెటులో వ్యవసాయ రంగానికి ఇచ్చిన శాతం ఎంతని చెప్పి నేను అడుగుతున్నాను. 60 శాతం మంది ఆధారపడిన వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు మీయొక్క కేటాయింపులు కేవలం అంకెలు పెరిగాయి. దాని అవసరాలకు అనుగుణంగా బడ్జెటు కేటాయింపులు ఈ ప్రభుత్వం పెంచకపోవడం చాలా దురదృష్టం అని చెప్పి నేను తెలియచేస్తున్నాను. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ వివిధ సందర్భాలలో చెప్పారు. చంద్రబాబునాయుడుగారు వ్యవసాయం శుద్ద దండుగ అన్నారని చెప్పి, మీ నాయకుడు ఛాలెంజి చేయడం జరిగింది, ఇదే సభలోనే చెప్పడం జరిగింది. ఏదన్నా వుంటే మీరు మాకు పంపించండి అంటే చివరికి చేతులు ఎత్తివేసే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. రైతాంగం పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ఇవాళ దాదాపు 5 వేలకు పైబడి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఇది మేము ఆరోపణ చేయడం కాదు. నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చూసినా దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం రెండవ స్థానంలోవున్నదని చెబుతున్నారు. నేను రోశయ్యగారిని అడుగుతున్నాను పెద్ద మాటలు చెప్పారు. రాజశేఖరరెడ్డిగారు ఇక్కడ ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు ఖమ్మం మార్కెట్ యార్డుకు, వరంగల్ మార్కెట్ యార్డుకు వెళ్లి రైతన్నా ఆగు నీవు పండించిన పంటను అమ్ముకోవాకు నేను అధికారంలోకి వస్తే మీకు కావలసిన గిట్టుబాటు ధర ఇస్తా, ఆరోజు 3 వేల రూపాయలు వుంటే 4 వేల రూపాయలు ఎందుకు లేదని, 2 వేల రూపాయలు వుంటే 3 వేలరూపాయలు ఎందుకు లేదని అడిగారు. ఆయ్యా రాజశేఖరరెడ్డిగారు మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ 4 సంవత్సరాల కాలంలో ఒక్క మార్కెట్ యార్డుకన్నా వెళ్లారా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ రోజు మీరు వెళ్లి, మీరు కార్చిన ముసలి కన్నీరు ఏవైతే ఉన్నాయో ఇవాళ అధికారంలోకి వచ్చిన తరువాత ఏమైపోయాయని నేను తెలియచేస్తున్నాను. చాలా పెద్ద గొప్పలు

చెప్పుకుంటూ వున్నారు. లక్ష కోట్ల రూపాయల బడ్జెటు అని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. నేను అడుగుతున్నాను ఆర్థిక మంత్రిగారు గిట్టుబాటు ధరల కోసం ఎంత కేటాయించారని చెప్పి నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన 4 సంవత్సరాల కాలంలో రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించడం కోసం ఒక్క రూపాయి కూడా కేటాయింపులు లేవు. అంటే మీది రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే నైతిక హక్కు మీకు ఎక్కడ వుందని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను. ఇవాళ మిర్చి, పత్తి, పసుపు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం లో ఆందోళన పరిస్థితి వుంది. పత్తి పంట గురించి గత సెషన్‌లో చర్చ జరిగింది. పత్తి పంట కొనే నాధుడు లేడంటే సిసిఐని తీసుకొని వస్తామని చెప్పారు. 1900 రూపాయలకు కొన్నారు. ఇవాళ మార్కెట్ రేటు ఎంత? ఆ రోజు మేము అడిగాము ప్రభుత్వం నుంచి అదనంగా 500 రూపాయలు ఇవ్వండి కనీసం 2500 రూపాయలకు కొనుగోలు చేయండి అంటే నోరు మెదపలేదు. ఇవాళ మార్కెట్‌లో 2500 రూపాయలు రేట్లు వచ్చాయి . మరి రైతు దగ్గర ఉన్నప్పుడు ఎందుకు రేటు రాలేదు. వ్యాపారస్థుల దగ్గరకు వెళ్లిన తరువాత రేట్లు పెరిగిన మాట వాస్తవం కాదా? ఆ పెరిగిన 600 రూపాయాలు దళారులు దోపిడి చేయలేదా? మీరు ఏ విధంగా రైతులను కాపాడుతారని చెప్పి నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కమీషన్ల మీద కమీషన్లు వేశారు. జయతీఘోష్ కమీషన్ అన్నారు జయతీఘోష్ కమీషన్ మొత్తం ఆమోదిస్తామని చెప్పి అన్నారు. మీరు చేయవలసిన చర్యలన్నీ చెబుతున్నారు. చివరికి జయతీఘోష్ గారుఇక్కడకు వస్తే కనీసం ఇంటర్వ్యూ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఆమె మొత్తుకుంటూ నన్ను రిపోర్టు అడిగారు ఇచ్చిన తరువాత రిపోర్టు గురించి పట్టించుకొనే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమైన సిఫార్సులు కౌలు రైతులు కానీయండి గిట్టుబాటు దరలకు సంబంధించిన ప్రధానమైన సమస్య వుంది. అవి ఏవి కూడా పట్టించుకొనే పరిస్థితి లేదని నేను తెలియచేస్తున్నాను. జయతీఘోష్ గారు అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ ఇవ్వమంటే ముఖ్యమంత్రిగారు చైర్మన్‌గా ఈ రాష్ట్రానికి అడ్వైజర్‌గా ఉన్న సోమయాజులుగారు వైస్ చైర్మన్‌గా అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ వేశారు. రెండు సంవత్సరాలు అయినది ఏమి సాధించారని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను? లక్ష కోట్ల రూపాయల బడ్జెటు అన్నారు టెక్నాలాజి మిషన్‌కి ఇచ్చింది మొదటి సంవత్సరం 3 కోట్ల రూపాయలు ఇచ్చారు, ఈ సంవత్సరం 5 కోట్ల రూపాయలు ఇచ్చారు. దేనికి 5 కోట్ల రూపాయలు, ఏమి చేస్తారని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను. ఆ రోజు టెక్నాలజి మిషన్ గురించి ఈ సభలో చెప్పడం జరిగింది. ఏ ప్రాంతంలో ఏ పంట వేసుకోవాలి, ఏ విధమైన సాంకేతిక సహకారం ఇవ్వాలని ఏ విధంగా రైతాంగం ముందుకు తీసుకొని వెళ్లాలని దీనితో ఏర్పాటు చేస్తామని చెప్పి పెద్దగా చెప్పుకున్న మీరు ఇవాళ దాని గురించి ప్రస్తావన కూడా ఎందుకు చేయడం లేదని నేను అడుగుతున్నాను. కమీషన్లు వేయడం కమీషన్లు ఏర్పాటు చేయడంతోనే మీరు సాధించారని అనుకుంటున్నారా, మీ పని తీరిపోయిందని అనుకుంటున్నారా చెప్పవలసిన అవసరం వుందని నేను అడుగుతున్నాను. ఇవాళ దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతూవుంది . స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని చెప్పి ఇదే అసెంబ్లీలో మనం తీర్మానం చేశాము. కేంద్రంలో ఉన్న కాంగ్రేస్ తో సహా వామపక్షాలు యుపిఎ సపోర్టు చేస్తున్న , ఇవాళ స్వామినాథన్ చైర్మన్‌గా వేసి 18 నెలలు అవుతుంది. కనీసం ఆ సిఫార్సులను గురించి కేంద్రంలో ఉన్న కాంగ్రేస్ ప్రభుత్వం కాని, ప్రధాన మంత్రికాని ఎందుకు ఆలోచన చేయడం లేదని నేను అడుగుతున్నాను. వరికి మద్దతు ధర కావాలని ఇదే హౌస్‌లో చర్చ జరిగింది. మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం పార్టీ మేము అడిగితే ముఖ్యమంత్రిగారు ఇది సాధ్యమా అని చెప్పారు. ఇది ఏ విధంగా వీలుపడుతుందని చెప్పారు. వరి, గోధుమ ఒకటి కాదని చెప్పారు. ఎన్ని మాటలు చెప్పినా మీరు, ఈ రాష్ట్రంలో ప్రారంభమైన రైతు ఉద్యమాన్ని మేము యుఎన్‌పిఎ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా తీసుకొని వెళ్లి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి, సిపిఐఎను కూడా కలసి మేము ఇది చేస్తే, ఇవాళ ముఖ్యమంత్రిగారు చెబుతారు అక్కడ అధికారంలో మేము ఉన్నాము, ఇది మాది కాని ప్రతిపక్షాలు ఏమిటి

చెబుతున్నారు. ఆ రోజు కూడా మేము చెప్పాము ఆయ్యా మీరు రండి ఇక్కడ ఉన్న ప్రతిపక్ష పార్టీలు మనందరం అఖిలపక్ష కమిటీగా ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రిని కలుద్దాము మనం అడుగుదాము అంటే ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఎందుకు ముందుకు రాలేదని నేను ప్రశ్నిస్తున్నాను? అన్ని పార్టీలను కలుపుకొని ఒక అఖిలపక్ష కమిటిని తీసుకొని వెళి ప్రధానమంత్రి మీద ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిగారి మీదా లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. అక్కడ ఉన్న సిపిఐ కమిటి రికమెండు చేస్తే కేంద్రలో వుంది మేము రాష్ట్రంలో వుంది మేమే ఇది మా ఇది ప్రతిపక్షాలది కాదు అని చెప్పే పరిస్థితి వచ్చిందని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా రావిచెన్నారెడ్డిగారి కమీషన్ వేశారు ఆ నివేదిక రికమెండేషన్ ఏమి అయినాయో ఎవరికి తెలియదు. కాబట్టి కమీషన్లు వేయడమే కాని వాటిని అమలు చేయడానికి ఈప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని నేను తెలియచేస్తున్నాను. ఈ యొక్క వ్యవసాయ విస్తరణలో ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతవుందో ఆదర్శ రైతుల పేరుతో కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలను వేశారు తప్పితే వ్యవసాయం పట్ల కాని వ్యవసాయం పట్ల అవగాహన ఉన్న వాళ్లను కాని ఎవర్ని కమిటిలలో వేయలేదని మీకు తెలియచేస్తున్నాను. చాలా దురదృష్టం ఇవాళ పట్టణ ప్రాంతాలలో ఉన్న వాళ్లు కూడా గ్రామాల్లో ఆదర్శ రైతులుగా చెలామణి అవుతున్నారు. మీరు ముందుకు రండి ఖచ్చితంగా ఎక్కడా గ్రామాల్లో సెంటు పొలం లేని వాళ్లు కూడా ఇవాళ ఆదర్శ రైతులుగా కొనసాగుతున్నారు నేను చూపించడానికి సిద్దంగా ఉన్నానని తెలియచేస్తున్నాను. మేము రాజకీయం చేశామని అంటున్నారు. చివరికి వ్యవసాయాన్ని కూడా రాజకీయం చేసిన ఘనత మీదేదని నేను సభాముఖంగా తెలియచేస్తున్నాను. అదేవిధంగా నేను కోరేది ఇవాళ రైతుల రుణ భారంతో ఉన్నారు అన్ని నివేదికలు చెబుతూవున్నాయి కాబట్టి మేము కోరుతున్నాము. ఇవాళ రుణాలు మాఫి చేసి రైతులను ఆదరించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మ.4.50

దానిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌లో ఎక్కడ కూడా రోశయ్య గారు దానిని ప్రస్తావించకపోవడం చాలా దురదృష్టకరమని నేను తెలియజేస్తున్నాను. పశుక్రాంతి గురించి చాలా గొప్పగా చెప్పారు. ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను ఈ రోజునే క్షేత్ర స్థాయి పరిశీలన చేయండి. పశుక్రాంతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడి చేస్తున్నారు. రూ. 500 కోట్లు నిష్ఫలంగా పోయే పరిస్థితి వున్నది. అందుకే ఈ వేళ హర్యానా నుంచి తెచ్చిన గేదేలు ఈ రోజు 4 లీటర్లు, 3 లీటర్లు ఇచ్చే పరిస్థితి వుంది. అక్కడ నుంచి ఇక్కడికి దూడలు తీసుకొని వస్తే, దూడలు చనిపోతూవున్నాయి. చనిపోయిన దూడలకు ఒక రేటు, పాలు యిచ్చే దూడలకు ఒక రేటు ఇది ఏంటీ అధ్యక్షా? మనం ఒక పథకాన్ని తీసుకున్నప్పుడు మనము దానిని ఖచ్చితంగా అమలు చేయవలసిన అవసరం వుందా లేదా అక్కడ ఎవరైనా యస్సీ, యస్టీ వాళ్లు వున్నప్పుడు వారికి ఏమైనా లాభము జరిగేది ఏమైనా వుందా లేదా అని చూడాల్సిన అవసరము వుందని నేను తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు రూ. 500 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు అయ్యేట్లు పరిస్థితి వున్నది. కాబట్టి ఏ దళితుడు గాని, ఏ గిరిజనుడు గాని ఆ గేదెలను మేపుకొనే పరిస్థితి లేదనేది గుర్తు పెట్టుకోవలసిన అవసరము వుంది. ఒకసారి ప్రభుత్వం తరుపున మీరు వస్తే, గ్రామాలలోకి వెళుదాము. చూద్దాము. ఎంత వరకు మీరు ఇచ్చిన వారు వాటిని పెంచుకుంటున్నారా అని పోయి చూడడానికి మీరు సిద్దమా అని నేను ప్రశ్నించుచున్నాను. ఈనాడు ఒక విషయం మనందరము కూడా ఆలోచన చేయవలసిన అవసరము వుంది. ఉచిత విద్యుత్తు గురించి చాలా విమర్శలు చేశారు. ఈ దేశంలోనే విద్యుత్ సంస్కరణలు ప్రవేశ పెట్టిన ఘనత తెలుగు దేశం పార్టీది నారా చంద్రబాబు నాయుడుగారిది అధ్యక్షా. మీరు ఈనాడు ఉచిత విద్యుత్ యిచ్చిన విద్యుత్ రంగము ఈ స్థాయిలో వుందనడానికి ప్రధాన కారణం తెలుగు దేశం పార్టీ, మేము ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలే

కారణం అని తెలియజేసుకుంటున్నాను. మేము ఏదో ఉచిత విద్యుత్తు ఇస్తున్నాము. బ్రహ్మాండముగా కోట్ల రూపాయలు ఇస్తా వున్నాము. కాబట్టి మీ హయాంలో ఏమి చేయలేదని అంటున్నారు. ఆర్థిక మంత్రి గారిని నేను అడుగుతున్నాను. ఆర్థిక మంత్రి గారు ఖచ్చితంగా మాకు వివరణ ఇవ్వాలి. ఎందుకంటే అప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారములో వుంది. 2000 - 2001వ సంవత్సరములో పవర్ సెక్టారుకు ఇచ్చిన డబ్బులు రూ. 3,183 కోట్లు. 2001 - 2002వ సంవత్సరములో రూ. 3,377 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత పవర్ సెక్టారుకు మీరు ఇచ్చింది 2004 - 2005వ సంవత్సరములో కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమే ఇచ్చారు. 2005 - 2006వ సంవత్సరములో రూ. 1735 కోట్లు ఇచ్చారు. 2006 -2007వ సంవత్సర ములో రూ. 1,386 కోట్లు ఇచ్చారు. 2007 - 2008వ సంవత్సరములో రూ. 2, 014 కోట్లు ఇచ్చారు. మేము అధికారములో వున్నప్పుడు 2001 - 2002వ సంవత్సరములో రూ. 3,377 కోట్లు ఇచ్చాము. ఇది మీరు ఇచ్చిన బడ్జెట్. కాబట్టి నేను అడుగుతున్నాను. మీరు రైతులకు ఇస్తున్న సబ్సిడీ ఎందుకు తగ్గిపోతుంది? దీనిలో అంతర్లీనంగా వున్న నిగూఢమేమిటి? ఇది ఒకటే కారణం అధ్యక్షా, ఆ రోజు మేము 9 గంటలు ఇస్తుంటే, డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు 12 గంటలు ఇస్తామని చెప్పారు. 9 గంటల నుంచి 7 గంటలు చేశారు. ఆ 7 గంటలను కూడా 3 గంటలకో, 4 గంటలకో కుదించి ఇస్తామని పెట్టారు. ఈ వేళ పవర్ సెక్టారుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రాను రాను తగ్గిపోతుంది. ఈ లెక్కలే సాక్ష్యం అని నేను తెలియజేస్తున్నాను. ఈ విద్యుత్ రంగానికి మేము ఎక్కువ డబ్బులు ఇచ్చామా లేక మీరు ఎక్కువ ఇచ్చారా అనేది మీరు తెలియజేయాలని నేను అడుగుతున్నాను. ఈ రోజు ఒక విషయం ఆలోచన చేయాలి? డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు ప్రతి పక్ష నాయకుడుగా వున్నప్పుడు ఇక్కడ కూర్చోని బిపియల్ మీద పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఏమైపోయింది? ఈ రాష్ట్రం ఎటు వెళ్లి పోతుంది? 4 సంవత్సరాల కాలం అయింది. మీ బిపియల్ సమీక్ష ఏమి అయిందని నేను అడుగుతున్నాను. కనీసం ఒకసారి నోరెత్తి ఎందుకు మాట్లాడడము లేదని నేను అడుగుతున్నాను. ఆ రోజు ఎన్నో ఆరోపణలు చేశారే, ఈ 4 సంవత్సరాల కాలంలో కనీసం వాస్తవాలు బయటకు తీసి ఇది వాస్తవం అని చెప్పే ధైర్యము మీ ప్రభుత్వానికి లేదా అని నేను అడుగుతున్నాను. ఆ రోజు కేవలం రాజకీయం కోసం, అధికారము కోసం విమర్శలు చేశారు. కాని, అధికారములోకి వచ్చిన తర్వాత నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు కూర్చున్నారని నేను అడుగుతున్నాను. అదే విధంగా ఈ రోజు విద్యుతు రంగం బ్రహాండంగా వుందని చెప్పుతున్నారు. ఈ రోజు మనం గ్రామాలలోకి వెళ్లితే వానలు లేవు. వరదలు లేవు. తుఫానులు లేవు. ప్రతి గ్రామములో కూడా 6 గంటల కరెంట్ కోత వుంది. గతంలో ఏదైనా ఎండా కాలంలో కరెంట్ కోత వుందంటే, ప్రజలు అర్థము చేసుకునేవారు. ఈ రోజు కాలాలతో పని లేదు. ఏ కాలమైనా సరే ప్రజలకు నిరంతరము ఆ 6 గంటల కరెంట్ కోత మట్టుకు తప్పనిసరి. ఎందుకని నేను అడుగుతున్నాను. అంటే మీరు విద్యుత్ సామర్థ్యాన్ని పెంచలేక పోయారా? లేకపోతే మీ అసమర్థతను కప్పి పుంచుకోవడానికి, గ్రామాలలో వున్న ప్రజలకు కరెంట్ కోత విధిస్తున్నారా అని అడుగుతున్నాను. ఇదే సభలో డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు ప్రతి పక్ష నాయకుడుగా వున్నప్పుడు రోశయ్య గారు బడ్జెట్‌లో ఒక మాట అన్నారు. 4 సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచలేదని చెప్పారు. నేను అడుగుతున్నాను. ఇదే సభలో డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారి నేతృత్వంలో కరెంటు చార్జీలు పెంచినప్పుడు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఆ రోజు ఒకటే నినాదాలు పెట్టారు. రోల్ బ్యాక్ అనే నినాదాలు ఇక్కడ నుంచి చేశారు. ఆ రోల్ బ్యాక్‌లో నినాదాలు చేసిన డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు అధికారములోకి వచ్చిన తర్వాత ఆ కరెంట్ చార్జీలను ఎందుకు వెనకకు తీసుకోలేదని నేను అడుగుతున్నాను. ఈ రోజు గొప్పగా 4 సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచలేదని చేప్పుతున్నారే, ఆ రోజు ప్రజలకు ఇచ్చిన మాట మరిచిపోయారా? మేము అధికారములోకి వస్తే, రోల్ బ్యాక్ అనే నినాదాలు ఇచ్చి ఆ 2000 సంవత్సరములో ఏవయితే కరెంట్ చార్జీలు వున్నవో, ఆ స్థాయికే

తీసుకోని పోతామనే మాట మీరు మరిచిపోయారా అధికారము వచ్చిన తర్వాత అని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పారు. ఒక బల్బు వున్న వారు ఎవరైతే వున్నారో, వారికి ఉచితమన్నారు. ఓట్లు వేయించుకున్నారు. ఇదే సభలో మేము అప్పుడు రోశయ్య గారిని అడిగినాము. అప్పుడు ఆయన విద్యుత్తు శాఖ మంత్రి. ఆయన మాకు ఏమి చెప్పారంటే మేము అంతా సర్వే చేస్తున్నాము. మాకు ప్రజలు 5 సంవత్సరాల అధికారము ఇచ్చారు. ఈ 5 సంవత్సరాలలో మేము ఎప్పుడైనా చేస్తామని చెప్పారు. అయ్యా, చివరి సంవత్సరానికి వచ్చారు. మీరు కేవలం నామమాత్రము 10 రూపాయలు రాయితీ ఇవ్వటము తప్పితే, ఈ ఒక బల్బు వున్న వారికి ఎందుకు ఉచిత విద్యుత్తు అమలు చేయడం లేదని నేను అడుగుతున్నాను. ఎన్నికల కోసము, అధికారము కోసము చెప్పిన మాటలు అధికారములోకి వచ్చిన తర్వాత మర్చిపోయారా అని నేను అడుగుతున్నాను. కాబట్టి నేను డిమాండు చేసేది మీరు ఏదైతే చేస్తామన్నారో, ఖచ్చితంగా దానిని అమలు చేయాలని నేను అడుగుతున్నాను. ఆ రోజు విద్యుత్ సంస్కరణలు ప్రవేశ పెట్టిన రోజు మేము చెప్పాము ఖచ్చితంగా దీని ఫలితాలు రాబోయే రోజులలో ప్రజలకు అందుతాయని, ఈ రోజు చార్జీలు ఎక్కువ వున్నా సరే, రాబోయే రోజులలో చార్జీలు తగ్గుతాయని మేము ప్రజలకు చెప్పాము. ఈ రోజు కరెంట్ సబ్సిడీ తగ్గుతుంది. ప్రభుత్వము ఇచ్చే రాయితీ తగ్గుతుంది. అటువంటప్పుడు ఈ యొక్క రాయితీని వినియోగదారులకు ఎందుకు ఇవ్వడము లేదని నేను అడుగుతున్నాను. ఖచ్చితంగా ఆ విధంగా ఇవ్వవలసిన అవసరము వుందని నేను చెప్పుతున్నాను. వ్యవసాయం తర్వాత లక్షలాది ప్రజలు ఆధారపడినది చేనేత రంగము. చేనేత రంగము పరిస్థితి ఏమి అధ్యక్షా? ఆత్మహత్యలు చేసుకుంటే ప్రత్యేక ప్యాకేజి ఇస్తామన్నారు. కనీసం ఒకరికి కూడా దాని మీద ఇచ్చిన పరిస్థితి లేదు. ఎంత దురదృష్టకరమంటే, ఈ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించే రోశయ్య గారికి ఆ నియోజక వర్గములోని చేనేత కార్మికుల దంపతులు ఉత్తరము వ్రాసి ఆత్మహత్మ చేసుకున్నారు. అత్యధికమైన చేనేత కార్మికులు ఆ నియోజక వర్గములోనే వున్నారు. కనీసం ఆయన నియోజక వర్గములో వున్న చేనేత కార్మికులకు న్యాయం చేయకపోతే, రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని నేను ప్రశ్నిస్తున్నాను. చేనేత రంగము కునారిల్లుతోంది. చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అటువంటి వారిని ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వము ఈ రోజు కనీసం కేటాయింపులు కూడా ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని నేను తెలియజేసుకుంటున్నాను. ఇవ్వకపోతే ఇవ్వకపోని అధ్యక్ష వున్న కేటాయింపులు కూడా తీసే పరిస్థితి. వాళ్లకు ఇచ్చే ప్రత్యేక పెన్షన్‌లు ఎత్తి పారేశారు. 90 శాతము అసంఘటిత రంగానికి పావలా వడ్డీ ఇస్తామని చెప్పి, ఈ లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కనీసం ఒక రూపాయ కూడా ఎంతవరకు ఇవ్వ లేదంటే చాలా దురదృష్టకరమని నేను తెలియజేసుకుంటున్నాను. అయ్యా, రోశయ్య గారూ, ఈ రాష్ట్రానికి బడ్జెట్ రూపొందించే మీరు మీ నియోజక వర్గంలో ప్రజలు వున్నారు, ఎంతో మంది ఆత్మ హత్యలు చేసుకున్నారు. రాష్ట్రానికి న్యాయం చేయకపోయిన, మీ నియోజక వర్గంలో ప్రజలకు న్యాయం చేయడానికైనా, చేనేత కార్మికులకు కావలసిన నిధులు కేటాయించి ఆదుకోండి అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సంక్షేమములో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిని సంక్షోభము వైపుకు తీసుక వెళ్లే పరిస్థితి. దళితులకు గాని, గిరిజనులకు గాని, బలహీన వర్గాలకు గాని, ప్లాన్‌లో గాని, నాన్‌ప్లాన్‌లో గాని, ఈ ప్రభుత్వము ఇప్పటి వరకూ రు. 9,225 కోట్లు కేటాయిస్తే, ఖర్చు పెట్టిందెంతంటే రు. 5,713 కోట్లు అధ్యక్ష.

సా.5.00

దళితులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు ప్లాన్‌లో కాని, నాన్–ప్లాన్‌లో కాని ఈ ప్రభుత్వం ఇప్పటివరకు 9,225 కోట్లు కేటాయిస్తే, కేవలం 5,713 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. దాదాపు 3,500 కోట్లు ఖర్చు పెట్టకుండానే మిగిలిపోయాయి. కేటాయింపులు మాత్రం చాలా గొప్పగా చూపెడుతున్నారు.

ఖర్చు పెట్టడానికి వచ్చేటప్పటికి నిదులు విడుదల చేయనటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్రప్రభుత్వం ఉంది. సంక్షేమ రంగం సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితిని ఈ ప్రభుత్వము సృష్టించిందని నేను తెలియచేస్తున్నాను. స్కాలర్‌షిప్‌ల కోసం గతమూడు సంవత్సరాలుగా వికలాంగులు ఆందోళన చేస్తే వారందరినీ జైళ్లలో వేసే పరిస్థితి ఉందా లేదా? చేతివృత్తుల మీద ఆధారపడి ఉన్నవారికి రాజీవ్ అభ్యుదయ పథకాలు పెడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. బలహీన వర్గాల వారికి రు. 1,300 కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు కాని కేవలం రు.10 లక్షలు నామమాత్రముగా ఖర్చు పెట్టారంటే మీకు బలహీన వర్గాల ప్రజల మీద ఏ విధమైన శ్రద్ధ ఉందని ప్రశ్నిస్తున్నాను.

మీరు మాట్లాడుతూ గత ప్రభుత్వం 65 శాతము నాలుగుసార్లు పెంచామని చెప్పారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారే బస్సు చార్జీలు పెంచారు. నిత్యావసర వస్తువుల విషయంలో కూడా ధరలు ఏ విధంగా పెరిగాయో కూడా ఈ ప్రభుత్వం చెప్పవలసి ఉంది. పెరిగిన ధరలకణుగుణంగా మీరు బస్ చార్జీలు పెంచారా లేదా?

మైనారిటీల గురించి మాట్లాడవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వము తన రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీలను ఏ విధంగా వాడుకుంటోందో కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మైనారిటీలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని అర్ధరాత్రి జీవో తెచ్చిన పరిస్థితి ఈ ప్రభుత్వానిది. అంత దొంగతనంగా అర్ధరాత్రి జీవో తేవలసిన అవసరం ఉందా? మీరు చేసిన తప్పు వల్ల చాలామంది మైనారిటీలు వాళ్లకు రావలసిన ఫలితాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్న మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. మున్సిపల్ ఎన్నికలప్పుడు మీరు మొదటిసారి ఇచ్చిన రిజర్వేషన్లు , మున్సిపాల్టీలో పేర్లు వేసి పాంప్లెట్లు కొట్టారు. మీ ఊర్లో 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పారు. రెండోసారి కోర్టులు కొట్టేశాయి. అయినా అన్ని పక్షాలతో మాట్లాడారా? అందరిని కాన్సిడెన్స్‌లోకి తీసుకున్నారా? దానిని ఒక చట్ట రూపంతో తీసుకురావడానికి ప్రయత్నం చేశారా? ప్రభుత్వము ఆ విధమైన ప్రయత్నము చేయకపోవడం దురదృష్టకరం . రెండోసారి ఇచ్చిన రిజర్వేషన్ విధానం కూడా కోర్టు చుట్టూ తిరిగే పరిస్థితి.

ఇంకొక విచిత్రము ఏమిటంటే ముస్లింలలో కులాలు లేవు. ముస్లింలకు హిందువుల వలె చాలా కులాలు ఉండవు. ఇవ్వాళ ముస్లిం రిజర్వేషన్స్ విషయంలో విభజించు – పాలించు అనే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ఇంటిపేర్లు ఉన్నవారికి రిజర్వేషన్ వర్తిస్తుంది. ఏ సయద్‌లో, పటాన్‌లో అయితే వారికి రిజర్వేషన్ వర్తించదు. ఇది ఏమి విధానం? ఎన్నికల ముందు మీరేమి చెప్పారు? ఎవరయితే ముస్లిం మైనారిటీలు ఉన్నారో వాళ్లందరికి కూడా రిజర్వేషన్స్ ఇస్తామని చెప్పి ఇవ్వాళ విభజించి – పాలించు అనే విధంగా ఎందుకు చేస్తున్నారు? షబ్బీర్ అలీ గారు, ముఖ్యమంత్రిగారు ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీలకు ట్రాన్స్‌కో లో రిజర్వేషన్ ఇచ్చారు. దానిలో ఎనిమిది మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. దానికి పెద్ద ప్రత్యక్ష ప్రసారాన్ని టెలివిజన్‌లో ఇప్పించారు. విచిత్రమేమిటంటే, ఎనిమిది మందికి రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం వస్తే , ముస్లిం కమ్యూనిటీకి సంబంధించిన వారికి ఏడుగురికి కూడా ఉద్యోగాలు వచ్చాయి.

ఈ రోజు మైనారిటీలకు కానలసినది విద్యాప్రమాణాలు అందించడం. మహిళలకు గౌరవం ఇచ్చినా, చైతన్యం కలిగించినా ఆ ఘనత స్వర్గీయ ఎన్‌టిఆర్ గారికి, తరువాత నారా చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది. స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో, స్వశక్తి మీద నిలబడే విధంగా వారిని ముందుకు

నడిపించిన ఘనత తెలుగుదేశం పార్టీది, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిదే. ఈనాటి ముఖ్యమంత్రిగారు ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తామని చెపుతున్నారు. మీ ప్రభుత్వ లెక్కలను సభ ముందు పెట్టమని నేను కోరుతున్నాను. మీ నాలుగు సంవత్సరాల పాలనా కాలంలో ఎంత మంది మహిళలను లక్షాధికారులను చేశారు? పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నామని ప్రచారం చేసుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహిళా గ్రూప్స్‌కి ఇచ్చే రివాల్వింగ్ ఫండ్ ఎంత ఇచ్చారు? పావలా వడ్డీ పేరుపెట్టి దాని ప్రచారాన్ని చేసుకుంటూ, గతంలో ఇస్తున్న డబ్బును నిలిపివేసి, కొత్త పేరుతో కొత్త పథకం క్రింద ప్రచారం చేసుకుంటున్నారు. కాని ఇది ఆచరణలో మహిళలకు ఉపయోగపడటం లేదు.

ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చాము. ఆనాటి ప్రతిపక్ష నాయకులు గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చిన తరువాత తెల్ల కార్డులను రద్దు చేస్తారని చెడు ప్రచారం చేశారు. మేము గ్యాస్ కనెక్షన్స్‌ను తెల్లకార్డులను దృష్టిలో పెట్టుకొనే ఇస్తున్నామని చెప్పాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వాళ్లకు గ్యాస్ సిలెండరు ఉందని, కిరోసిన్ కోటాను తగ్గించిన మాట వాస్తవమా? కాదా? ఈ నాడు సిలెండర్లను బ్లాక్‌లో కొనుక్కునే పరిస్థితి వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మా జిల్లాలోని మాచర్లలో జరిగిన ఒక సభకు వచ్చారు. అప్పుడు అక్కడి మహిళలు ముఖ్య మంత్రి గారిని అయ్యా, గత ప్రభుత్వము ఉన్నప్పుడు మా మహిళలకు గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చేవారు, మీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్యాస్ సిలెండర్లను ఎందుకు ఇవ్వడం లేదు అని నిలదీయడం జరిగింది. అక్కడి నుండి వచ్చిన తరువాత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ప్రకటించారు తప్ప ఈరోజు వరకు ఒక్కరికి కూడా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరగలేదు. ఈ ప్రభుత్వము వారు ఎన్నికల ముందు ప్రతి గ్యాస్ సిలెండరు మీద రూ.100 సబ్సిడీ ఇస్తామని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని, మేము కలసి పనిచేస్తున్న ఎన్‌డిఏ కు కూడా ఓటు వేయద్దని రాజశేఖర్ రెడ్డిగారు రాష్ట్రంలోని మహిళలకు లేఖలు వ్రాయడం జరిగింది. మీరు గనుక ఓటు వేస్తే అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతాయని చెప్పారు. ఈనాడు గ్యాస్ ధర మీద రూ.100 సబ్సిడీ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారులందరూ కూర్చొని దీనిని అమలు కాని హామీ క్రింద తీసేసే పరిస్థితి వచ్చింది. ఇంతకంటే దారుణం ఏమైనా ఉందా?

ఇవ్వాళ సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వారు బ్రతకలేని పరిస్థితి వర్చింది. చివరికి వారు పండుగలు కూడా జరుపుకోవడం మానివేశారు. నిత్యావసర వస్తువుల ధరల గురించి పెద్ద పెద్ద హెడ్‌లైన్స్ వస్తున్నాయి. ఇది వంట నూనె కాదు మంట నూనె అని, ఉప్పు కాదు నిప్పు అని అంటున్నారు. ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టమేమో కాని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పేపర్లు చదవరట. నిత్యావసర వస్తువుల ధరల విషయములో ప్రజలు గగ్గోలు పెడుతుంటే ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవాలా? వద్దా? అని నేను అడుగుతున్నాను. ఈ బడ్జెట్‌లో రోశయ్య గారు ధరల నియంత్రణ కోసం కేటాయించింది రూ.32కోట్లు. ఈ రాష్ట్రంలో మీ లెక్కల ప్రకారం తెల్ల కార్డులు 1,80,00,000 ఉన్నాయి. సగటున చూస్తే ప్రతి కుటుంబానికి రూ.16 మాత్రమే వస్తుంది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు ఏడు సార్లు పెరిగాయి. మన ముఖ్యమంత్రిగారికి డబ్బున్న సంపన్నులంటే చాలా ప్రేమేమో తెలియదు కాని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు చూసిన తరువాత విమానాలు వాడే ఇందనం మీద 25 శాతం ఉన్న సర్‌చార్జిని 5 శాతానికి తగ్గిస్తామని చెప్పారు. సంతోషమే. మరి సామాన్యుల పరిస్థితి ఏమిటి?

సా.5.10

సంతోషం. మరి సామాన్యుల పరిస్థితి ఏమిటని నేను అడుగుతున్నాను. ఈవేళ ఒక సామాన్యుడు స్కూటర్ తొక్కేవాడో, ఒక బస్సులో వెళ్ళే వాడో , వాడికి ఆ ఫలితం దక్కవలసిన అవసరం లేదా? మీరు ఎందుకు ఈ అమ్మకం పన్నును తగ్గించరని నేను ప్రశ్నిస్తున్నాను. విమానాల్లో తిరిగే పెద్ద వాళ్లకు తగ్గిస్తారు కాని, రోజు వారీ కష్టపడి బతుకీడ్చేవాడికి ఆ రాయితీ ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వదని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం సంపన్నుల కోసమా, లేకపోతే డబ్బులు లేని పేద వారి కోసమా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ధరలు ఏ విధంగా పెరిగాయో ఒకసారి చూడండి. నూనెల ధరలు ఈరోజు రూ. 100 లకు చేరుకున్నది. ప్రతి వస్తువు ధర పెరిగిపోయింది. మరి దాని గురించి ప్రభుత్వం పట్టించుకోదా అని అడుగుతున్నాను.

స్థానిక సంస్థలకు అధికారాలన్నారు. ఇదే సీట్లో కూర్చొన్నాడు ఆయన. అన్ని పక్షాలు కలిసినపుడు చెప్పారు నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలి సంతకం స్థానిక సంస్థలకు అధికారాలిచ్చే ఫైలు మీదే అన్నారు. ఏ అధికారాలు ఇచ్చారు అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, 73,74 రాజ్యాంగ సవరణలు ఏవయితే ఉన్నాయో, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఈనాడు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నది. వారి పార్టీకి చెందిన కేంద్ర మంత్రి మణి శంకర్ అయ్యర్‌గారు ఈ మధ్య ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిమిత్తం వచ్చినపుడు అన్నారు -- మీరు ప్రభుత్వం దగ్గర బిచ్చం ఎత్తుకోవద్దు, మీరు ప్రభుత్వం మీద పోరాటం చేయండి అని చెప్పారు. ఎందుకంటే మీకు ఇవ్వవలసిన హక్కులు ప్రభుత్వం ఇవ్వడం లేదు, కాబట్టి ప్రభుత్వం మీద పోరాటం చేయమని వారి కేంద్ర మంత్రే చెప్పిన పరిస్థితి. ఈవేళ స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన నిధుల్ని ఇందిరమ్మ పథకం, ఇందిరమ్మ కార్యక్రమాలకు తరలించే పరిస్థితి. అధ్యక్షా, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చిన్న చిన్న పంచాయితీలు ఏవయితే ఉన్నాయో, వాటికి కావలసిన కరెంట్ కాని, మంచి నీటి ఖర్చులు గాని ప్రభుత్వమే భరించేది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయితీలకు ఇస్తున్న నిధులన్నింటిని తరలించడంతో, ఈవేళ కరెంట్ బకాయిలు కట్టలేదనే పేరుతో ట్రాన్స్‌కో వాళ్లు గ్రామాల్లో కరెంట్ తీసేస్తున్నారు. మంచి నీటి సప్లయ్ కనెక్షన్లు తీసేస్తున్నారు. ఇదెవరి పాపం అని అడుగుతున్నాను. మీరు స్థానిక సంస్థల్ని బలోపేతం చేయవలసిందిపోయి, వాటిని మరింతగా నిర్వీర్యం చేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది తెలియచేస్తున్నాను. మా హక్కులు మాకు ఇవ్వండి అని ఎంపిటిసిలు అడిగితే వాళ్ల తాళిబొట్టుల్ని పోలీసుల చేత తీయించిన ఘనత మీకే దక్కింది. ఇదేనా ప్రజాస్వామ్యం అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వంలో జరగవలసిన కార్యక్రమమేనా అని నేను ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, ఇంకొక విచిత్రము. ఇందిరమ్మ గ్రామాలని చాలా ఆదర్శవంతంగా చెపుతున్నారు. అసలు ఈ ఆదర్శం ఎక్కడా లేదు, ఈ దేశంలో మా దగ్గరే ఉందని చెపుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు అక్కడ కూర్చొని చెపుతుంటారు. బహిరంగ సభల్లో చెపుతుంటారు. అయ్యా, ఎవరు ఏ చొక్కా వేసుకున్నారని కాదు, పసుపు చొక్కా వేసుకున్నా, ఎర్ర రంగు చొక్కా వేసుకున్నా, ఏ చొక్కా వేసుకున్నా మేము అందరికీ ఇస్తామన్నారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను. మీరు ఈ మధ్య ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేశారు. ఇన్‌ఛార్జ్ గ్రామ పంచాయితీలు ఏవయితే ఉన్నాయో, వారు ఎవరైతే కావాలని కోరుకుంటున్నారో వారిని మీరు వేస్తారా? లేకపోతే మీకు ఉన్న అధికారాన్ని వినియోగించి ఇన్‌ఛార్జ్ మినిస్టర్లకే సర్వాధికారాలు అప్పజెప్పి, మీకు అనుకూలమైన వాళ్లను, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలను

ఇందిరమ్మ కమిటీల్లో వేస్తారా? ఇది రాజకియం కాదా? మీరు వల్లించే ఆదర్శాలు ఏమైపోయాయి? మీరు చెప్పే నీతులు ఏమైపోయాయి? ఎందుకంటే అధ్యక్షా, మూడవ పేజిలో ఉన్న దాని ప్రకారం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మున్సిపాల్టీ వార్డులకు, పంచాయితీలకు ఈ పథకాలు వస్తున్నాయి. కాబట్టి ఈ ప్రభుత్వం మేము ఎందుకు వారికి ఇవ్వాలని చెప్పి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లను ఆ కమిటీల్లో వేస్తోంది. ఇందిరమ్మ ఆదర్శం అని చెప్పే మీరు, నీతులు వల్లించే మీరు ఇలా రాజకీయం చేయడం వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. అయ్యా ఇదేమి అన్యాయం అని ప్రశ్నించిన అయ్యన్నపాత్రుడుగారి మీద కేసులు పెట్టిన మాట వాస్తవం కాదా? ఆదిలాబాద్‌లో ఒక గిరిజనుడు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉండి ప్రశ్నిస్తే, వారి మీద దౌర్జన్యం చేసిన మాట వాస్తవం కాదా? మీరు చెప్పిన గ్రామ స్వరాజ్యం ఎక్కడ ఉంది? బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం ఏదయితే ఉందో మీరు దాన్ని గ్రామ స్థాయిలోనే అణచివేసిన మీరు బాపూజీ గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడ ఉందని అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈనాడు ఇందిరమ్మ గ్రామాల గురించి చెప్పారు. అధ్యక్షా, ఈ సభలోనే చర్చ జరిగింది. అంకెల గారడీ చేస్తున్నారు. అసెంబ్లీలో ఏమో 11 లక్షలని చెపుతారు. కాని ఎకనామిక్ సర్వేలో మాత్రం 5 లక్షలే ఉంటాయి. అధ్యక్షా, నేను అడుగుతున్నాను మీరు ఇంత ప్రతిష్టాత్మకంగా హౌజింగ్ ప్రోగ్రామ్ తీసుకున్నారే, ఈ ప్రభుత్వం ఏమైనా సబ్సిడీ పెంచిందా? గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ. ఏడు వేల రూపాయల సబ్సిడీ ఏదయితే ఇచ్చామో, అదే సబ్సిడీని మీరు ఇచ్చారు తప్పితే, మీ బడ్జెట్, మీ ఆదాయం పెరిగినపుడు అది పేద వర్గాలకు అందే విధంగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ఎందుకు పెంచలేదని నేను ప్రశ్నిస్తున్నాను. అదేమిటి అంటే, మేము రూ. 50 వేలు ఇస్తున్నామంటున్నారు. రూ. 50 వేలు ఎట్లా అయింది అధ్యక్షా? గతంలో బ్యాంకుల నుండి రూ. 6 వేల లోను ఇచ్చేవారు. ఆ లోనును ఇప్పుడు రూ. 20 వేలు చేసి, మేము రూ. 50 వేలు ఇప్పిస్తున్నామని చంకలు కొట్టుకునే పరిస్థితి. మీరు వారిని మరింత ఋణగ్రస్తుల్ని చేస్తున్నారు. ఈనాడు అప్పుచేయనిదే ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. సబ్సిడినీ రూ. 50 వేలకు పెంచితే తప్ప, కట్టుకోలేని పరిస్థితి ఉంది. ఈ రోజు సిమెంట్ ధర ఎంత ఉంది అధ్యక్షా? గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు రూ. 100 నుండి రూ. 200 ఉండేది. కాని ఈనాడు స్టీలు, సిమెంట్, ఇసుక ధరలు 200 నుండి 300 శాతం వరకు పెరిగితే, మీరు ఇచ్చే డబ్బు ఏ పాటిది అని నేను ప్రశ్నిస్తున్నాను. అట్లాగే ఈ దేశంలో ఎక్కడా లేదు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అక్రమాలకు పాల్పడితే అధికారుల మీద చర్యలు తీసుకుంటారు. మరి ఇదేమి విచిత్రమో, ఈ ప్రభుత్వం Voluntary Disclosure Scheme అని పెట్టింది. అంటే దీని ప్రకారం చేసిన తప్పుల్ని అధికారులు ఒప్పుకోవడం అన్నమాట. అంటే నువ్వు ఎన్ని తప్పులైనా చేయి, మేము మాఫీ చేసేస్తాం అన్న పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ విధానం వల్ల దాదాపుగా రూ. 250 నుండి 300 కోట్లు దుర్వినియోగం అయ్యాయి. అధికారుల చేత సక్రమంగా పని చేయించుకోవలసిన ప్రభుత్వ యంత్రాంగం ఈ స్కీమ్‌ను పెట్టి అధికారుల్ని కాపాడుతోంది. ఇదే ఏ విధమైన పరిపాలన అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ఈవేళ మేము కోరుతున్నది ఒక్కటే. మీరు ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నారు. రాజీవ్ గృహకల్ప అన్నారు. సగం కూడా మొదలు కాలేదు. రాజీవ్ స్వగృహ పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అప్లికేషన్స్ పిలిచారు. ఇంతవరకు ఆ పథకం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఈమధ్య ఎప్పుడో కిషన్‌రెడ్డిగారు ఛాలెంజ్ చేశారు. హైదరాబాద్‌లో ఒక్క పేద వాడికైనా ఇల్లు కట్టించి ఇచ్చారా అని. ఎక్కడా ఇవ్వని పరిస్థితి. అధ్యక్షా, ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అయ్యా, మేము జలయజ్ఞం చేస్తున్నాము, జలయజ్ఞంలోనే ధనయజ్ఞం కూడా ఉంది, అయితే దాన్ని రైతులకోసం చేస్తున్నామన్నారు. అందులో కొంత వాస్తవం ఉంది అధ్యక్షా. అయితే వారు చేస్తున్న ధనయజ్ఞం రైతుల కోసం కాదు, కంట్రాక్టర్ల

కోసం. వాళ్లకు కావలసిన వ్యక్తుల కోసం, వారికి సన్నిహితంగా ఉండే ప్రజాప్రతినిధుల కోసం, వాళ్ల బంధుపుల కోసం తప్పితే, ఈ ధనయజ్ఞం రైతుల కోసం కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, నేను ఒక్క విషయాన్ని అడగదలచుకున్నాను. పొన్నాల లక్ష్మయ్యగారు వెబ్‌సైట్‌లో పెట్టారు. మేము 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెప్పారు. మా శాసనసభ్యులు కొంత మంది వరంగల్ జిల్లాలో కొన్ని ప్రాంతాలు తిరిగినపుడు, అక్కడ వాళ్లు ఏమి చెప్పారంటే, అయ్యా ఎక్కడా మాకు ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదని. నీళ్లు రాలేదని చెప్పితే, ఆయన మాట మార్చాడు. మేము సామర్థ్యం సృష్టించామని చెపుతున్నారు. ఇదెక్కడి విచిత్రమో మాకు అర్థం కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో రూ. 35 వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత, మేము 12 లక్షల ఎకరాలకు సరిపడ సామర్థ్యం మాత్రమే సృష్టించామంటే, మీకు నీళ్లు ఎప్పుడు వస్తాయి అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఒక్క విషయం ఆలోచించాలి. ప్రభుత్వ లెక్కలు చూస్తే, 2006-07 లో ఈ రాష్ట్రంలో కెనాల్స్ ద్వారా ఇరిగేట్ అయింది 16.22 లక్షల హెక్టార్లు. 2000-01 లో 16.49లక్షల హెక్టార్లు. మరి ఏది ఎక్కువ అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 2000-01 లో 16.49 లక్షల హెక్టార్లు సాగుచేస్తే, 2006-07 లో 16.22 లక్షల హెక్టార్లు మాత్రమే కెనాల్స్ కింద సాగు ఎందుకు అయింది? మీ జలయజ్ఞం ఫలితాలు ఏమయ్యాయి? మీరు చెప్పిన లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు ఏమయింది? మీరు ఖర్చు పెట్టిన వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ మధ్యనే హరిరామ జోగయ్యలాంటి పెద్దవాళ్లు చెపుతున్నారు. ఎవరికి ఎంత పర్సేంటేజ్ వెళ్లుతున్నది చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగారి పేరు కూడా చెప్పారు. వారికి 5 శాతం వెళ్లుతున్నదని చెప్పారు. ఇంకా చాలా మంది పేర్లు చెప్పారు ఎవరెవరికి ఎంతెంత శాతం వెళ్లుతున్నదీ. అధ్యక్షా, నేను అడుగుతున్నాను ఆర్థిక మంత్రిగారిని. ఈ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, ప్రజా ధనాన్ని కాపాడవలసిన వ్యక్తిగా, ఈ విధంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం కాబడుతుంటే, దాన్ని కాపాడవలసిన బాధ్యత ఆర్థికమంత్రిగా మీ మీద లేదా అని అడుగుతున్నాను. ఒక నెట్టెంపాడు కావొచ్చు, ఒక కల్వకుర్తి కావొచ్చు, ఒక దేవాదుల కావొచ్చు, ఒక తెలుగు గంగ కావొచ్చు . ఎక్కడ అవినీతి లేనిది? కాలువల్లో నీళ్లు లేకపోయినా అవినీతి ధారలు మాత్రం ప్రాజెక్టుల్లో పారుతున్నాయని తెలియచేస్తున్నాను.

సా . 5 . 20

ముఖ్యమంత్రిగారు చాలాసార్లు చెప్పారు . నేను మడమతిప్పే వ్యక్తిని కాను వెనుకను తిరిగే వ్యక్తిని కాను అని చెప్పారు . నేను ఛాలెంజ్ చేస్తున్నాను . మేము ఇక్కడ మాట్లాడుతుంటే, మీరు కావాలని మాట్లాడుతున్నారు, అని మా నోళ్లు మూయించే పరిస్థితి ఉంది . మీరు మడమతిప్పని నాయకుడయితే, మాటమీద నిలబడే వ్యక్తియితే మేము ఛాలెంజ్ చేస్తున్నాము . ఈరోజు లోకాయుక్త దగ్గర వున్న ఎల్లంపల్లి రిపోర్టును బహిర్గతం చేయండి . ఖచ్చితంగా ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని తెలియజేస్తున్నాను . కాకపోతే స్పీకరుగారి దగ్గర ఫైల్స్ పెట్టండి . ఏ విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారో నిరూపించడానికి టిడిపి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని నేను తెలియజేస్తున్నాను .

ఛైర్మన్ : ప్లీజ్ కన్‌క్లూడ్

శ్రీ డి . నరేంద్రకుమార్ ః అదేవిధంగా రోశయ్యగారు ఒకమాట చెప్పారు . అధికారం అనేది , రాజకీయం అనేది అధికారం కోసం కాదు, డబ్బుల కోసం కాదు అని అన్నారు . అది వాస్తవం కాదు . రాష్ట్రంలో ఏమి జరుగుతోంది ? భూసమారాధన జరుగుతోంది . మొన్న ఎక్కడో ముఖ్యమంత్రిగారు కౌన్సల్లో అనుకుంటాను, నిరర్థక ఆస్థులు అమ్మక ఏమిచేస్తాము అన్నారు . నిరర్థక ఆస్తులు అంటే ఏమిటి ? వాటిమీద విలువ లేకపోతే, వాటివలన ఎటువంటి ప్రయోజనం లేకపోతే అటువంటి వాటిని నిరర్థక ఆస్తులు గా పరిగణిస్తారు . కానీ ఈ హైదరాబాద్‌లో గానీ, రంగారెడ్డి జిల్లాలో గానీ ప్రధానమైన నగరాలలో గానీ ఉన్న భూములు కోట్ల విలువ చేసే భూములు నిరర్థక ఆస్తులు కావు . వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద లేదా ? నిరర్థక ఆస్తుల పేరుమీద వారికి సంబంధించిన వారికి ఈయొక్క భూ సమారాధన చేస్తుంది ప్రభుత్వం . రోశయ్యగారిని అడుగుతున్నాను . వాటిని కాపాడాల్సిన బాధ్యత ఆయనకు లేదా ? వేల కోట్ల విలువచేసే భూములు నాము మాత్రపు ధరకు ఇస్తుంటే ఆర్థికమంత్రిగా ఆయన చూస్తూ కూర్చుంటే ఈ రాష్ట్రంలో ప్రజాధనాన్ని ఎవరు కాపాడతారు అని నేను అడుగుతున్నాను . దేవాదాయ భూములు కూడా వదలని పరిస్థితి . రంగారెడ్డి జిల్లాలో దేవరయాంజిల్ భూములు చూశాము . అదేకాక భూముల క్రమబద్ధీకరణ పేరుతో పుప్పాలగూడలో కాందిశీకుల భూమి దాదాపు 500 ఎకరాలు దానిని వాళ్లవాళ్లకు కట్టబెట్టడం జరిగింది . కోకాపేట భూములు అక్కడ దళితులు ఉన్నారు . దళితుల గురించి చాలా చెబుతున్నారు . పేదవాళ్లు సాగుచేసుకునే భూములను ఆ పేదవారి నుండి బలవంతంగా లాక్కుని వాటిని సొమ్ముచేసుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంటే ఇంతకంటే సిగ్గుచేటు ఏమిటి అని అడుగుతున్నాను . నాదర్‌గుల్ భూములు సుమారు 600 ఎకరాల పైబడి భూములు, ఎప్పుడో వారసులు లేనిదానికి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారసులు పుట్టుకువస్తారు . భూములు మావని అంటారు . ప్రభుతం అక్కడ వున్న భూములను తాకట్టుపెడితే, అక్కడ వున్న రైతుల దగ్గరకు మా నాయకుడు వెళ్లి ధైర్యం చెప్పి ఇవి మీ భూములు ఎవరూ లాక్కోడానికి వీలులేదు అని చెబితే కనీసం ప్రభుత్వం వైపునుండి స్పందన ఏమిటి ? ప్రభుత్వం పేదవారికి అండగా నిలబడాల్సిన అవసరం లేదా ? ఈ విధంగా వందల కోట్ల రూపాయల విలువ కల భూములు ధారాదత్తం చేయడం నిరర్థకమైన ఆస్థులుగా పరిగణిస్తారా అని అడుగుతున్నాను . ఈ రోజు అవుటర్ రింగ్‌రోడ్ పైన సిబి ఐ ఎరక్వయరీ వేశారు . అవి నాయకుల పొలాలచుట్టూ తిరుగుతుంటాయి . ఎందుకంటే మీ నాయకుల భూముల విలువలు పెరుగుతుంటాయి కాబట్టి అవుటర్ రింగ్‌రోడ్ నాయకుల చుట్టూ తిరుగుతూ ఉంటుంది, భూముల విలువ పెంచేవిధంగా ఇది ఉంది తప్ప సామాన్యుడు ఏమైనా ఫరవాలేదు అనే పరిస్థితిలో ఉన్నారని తెలియజేస్తున్నాను . హౌసింగ్ ఎపి ఐ ఐ సి, హుడా ఏదనా కావచ్చు, పేదప్రజల, సామాన్యుడి సంక్షేమాన్ని పక్కనపెట్టి, రియల్ ఎస్టేట్ సంస్థలాగా, రియర్ ఎసేట్ వ్యాపరుల్లాగా, దళారుల్లాగా పనిచేస్తున్నారు తప్ప సామాన్యుడికి ఉపయోగకరంగా ఈ సంస్థలు లేకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను . ఇంకా దురదృష్టం ఏమిటంటే, డిల్లీలో ఉన్నపెద్దలు చెప్పారు, నానక్‌రాంగూడా లోని ప్రైమ్ ఏరియాలో 15 ఎకరాల భూమిని ఒక హోటల్‌కు ఇచ్చారు . ఎందుకంటే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో పేదవాడు పట్టాలు కావాలంటే, ఈ ప్రభుత్వం దానిపైన నిషేధం విధించి పేదవాడికి సెంటుభూమి కూడా ఇవ్వలేదు గానీ చుట్టుప్రక్కల వందల వేల ఎకరాలు దోచిపెట్టడం ఇది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను . ఎస్‌ఇజడ్‌ల పేరుతో వచ్చని పంటపొలాలను ఇందాక మిత్రుడు కిషన్‌రెడ్డిగారు చెప్పారు, గ్రామాలకు గ్రామాలను తీసివేసే పరిస్థితి వస్తున్నది . కేంద్రంలో సాగుభూములు తీసుకోవద్దు అంటారు . ఇక్కడ రాజశేఖర రెడ్డిగారు ఆ సంస్థలు ఏదికోరితే అది,

వాళ్లు ఇక్కడ కాలుపెడితే చాలు అక్కడ భూములు ఇచ్చే పరిస్థితి ఉంది. ఆ విధంగా ఎస్ ఇ జడ్‌ల పేరుతో ఆ విధంగా పేదవారి, పేదరైతుల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. రోశయ్యగారిని ఒక్కటే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో 97 వేల ఎకరాలు ఇచ్చారు. కనీసం రెండు లక్షల కోట్ల విలువైన భూమిని ఈ ప్రభుత్వం ధారాదత్తం చేయడం జరిగింది ? ఎవరికోసం అని అడుగుతున్నాను. ఈ డబ్బు రాష్ట్రఖజానాకు వచ్చి ఉంటే ఇవ్వాల్సినవారికి ఇచ్చేవాళ్లం, ఆ బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. భూములు ఆక్రమించుకుంటున్నారు. చివరకు భూమిలోని ఖనిజాన్ని కూడా దోచుకుంటున్నారు . ఒక్క సెంటుస్థలాన్ని కూడా వదిలిపెట్టని దురదృష్టం ఈ నాడు ఉంది. చివరకు భూమిలోపలకు వెళ్లి ఖనిజసంపదను దోచుకునే దాంటో ఈ ప్రభుత్వం కొంతమందికి గుత్తదారుగా వ్యవహరిస్తోంది. ఏదయితే ఈ ఓబుళాపురం మైన్స్ ఉన్నాయో గాలి జనార్థన రెడ్డిగారు గానీ ఆయన బ్రాహ్మణిస్టీల్స్ పెడతాడట. ఈ మధ్య ఎవరో చెబుతున్నారు . వారు చెబుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ దేశంలో వున్న ఏ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీని తీసుకున్నా దాదాపు 10 లక్షలమంచి సామర్థ్యం ఉన్నవారు ఎవరూ లేరు. ఆయన ఒకేసారి 10 లక్షల సామర్థ్యంతో బ్రాహ్మణి స్టీల్స్ పెడతామని అంటున్నారు. అంటే విశాఖ స్టీలుప్లాంట్ కంటే పెద్దది. ఎక్కడనుండి వచ్చింది. పైగా చెబుతున్నారు ఒక్కరోజు ఆయన ఆదాయం వింటే కళ్లు తిరుగుతాయి. రోజుకు రు. 5 కోట్లు అంటే నెలకు రు. 150 కోట్లు. ఇందాక ఒక మిత్రుడు సూచించాడు. మేము లెక్క వేయడం కాదు. ఆ లెక్కలు మీ ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. చివరకు ప్రభుత్వానికి కట్టేది రు. 25 లు . మైనింగ్ ద్వారా అక్రమంగా కోట్లు సంపాదిస్తున్నారు. చివరకు డబ్బు మామీద ఖర్చుచేసారట . ప్రజలు అనుకుంటున్నారు మేము కాదు. అక్రమంగా సంపాదించే ఈ సంపాదన, తనవాళ్లకు కట్టబెట్టే ఈ సంపాదన, తన రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకునే విధంగా ముఖ్యమంత్రిగారు ఉన్నారు. అలాగే ఎక్కడో ఒక కంపెనీ బాబ్లీ ట్రేడ్ అని చెప్పి వారికి ఒక తీరప్రాంతమే రాసి ఇచ్చారు. విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం తీరప్రాంతం రాసిచ్చి ఇల్లినాయిస్ ఖనిజాన్ని తీసుకోమని అంటున్నారు. జింపెక్స్ కంపెనీకి బారైట్స్ రాసిచ్చారు. రసాల్ ఖైదా కంపెనీకి విశాఖలో బాక్సైట్, చీమకుర్తి ఈ హౌస్‌లోనే జరిగింది. జింప్యాక్స్ మిక్స్‌బైవేస్ కంపెనీ రు. 45000 లకు మేము ఆనాడు అధికారంలో ఉన్నపుడు కోట్ చేస్తే దానిని ఈ రోజు రు. 4500 ఇచ్చి రు. 10 వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడానికి ఈ ప్రభుత్వం దోహదపడింది. ఇందులో ఆర్థికమంత్రిగారికి బాధ్యత లేదా ? వారు స్వయాన ప్రకాశం జిల్లాకు సంబంధివారే. ఎందుకు మాట్లాడరు అరకులో గిరిజనులను బయటకు నెట్టి జిందాల్ కంపెనీకి కట్టబెడుతున్నారు. పాతరోజులలో మనం చూశాము, రాజులు, సామంతరాజులు, పాలెగాళ్లు అనేవిధంగా ఈ ప్రభుత్వం తనకు కావలసిన వాళ్లకు ఎక్కడ ఖనిజం ఉంటే అక్కడ వాళ్లకు ఖర్చుపెట్టడానికి దోహదం చేస్తుంది. లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రానికి రావలసిన ఆదాయం తనవాళ్లకు వెళుతుంది అనేవిషయం గుర్తుంచుకోవాలని నేను తెలియజేస్తున్నాను. విద్యారంగం గురించి మాట్లాడితే పాఠశాలల్లో ప్రాధమిక పాఠశాలలు పెయ్యికైగా మూసివేశారు. టీచర్లు లేరు. పాఠశాలలు మూసివేస్తున్నారు. డ్రాపవుట్స్ పెరుగుతున్నాయి. 10వ తరగతి ఉత్తీర్ణత చూస్తే టిడిపి అధికారంలో ఉన్నపుడు 85 శాతం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 75 శాతానికి పడిపోయింది. డిపెప్ నిధుల విషయం చూస్తే ఆ కమిటీకి మీరే ఛైర్మన్‌గా వున్నారు. ఆ నిధులు దుర్వినియోగం అయతే, సరసాదేవితో పాటు సుబ్రహ్మణ్యం, ముఖ్యమంత్రిగారికి నీడగా వుండే వ్యక్తి ఎవరైతే ఉన్నారో,

ఆయన కోటి రూపాయలు నేను ఇచ్చానంటే కనీసం దానిపై విచారణ చేయుంచాలా లేదా ? ఎందుకు చేయడంలేదు అని ప్రశ్నిస్తున్నాను .
సా.5.30

జరిగిన ఈ కుంభకోణం వల్ల చివరకు ఈ రాష్ట్రానికి రావలసిన సర్వశిక్షాభియాన్ నిధులను కేంద్రం విడుదల చేయకుండా నిలిపివేసిన పరిస్థితి వచ్చింది. దానికి మీ బాధ్యత లేదా అని ప్రశ్నిస్తున్నాను. ఇందాక రోశయ్య గారు అడిగారు. మిత్రులు మాట్లాడినపుడు ఎయిడెడ్ కాలేజీలకు మేము ఏమి చేసామని అడిగారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎయిడెడ్ కాలేజీలలో పోస్టులను ఫిలప్ చేయకుండా, అక్కడ వున్న లెక్చరర్లను ట్రాన్స్ఫర్ చేసి అక్కడ వున్న పేద విద్యార్థులు ఆధారపడిన ఎయిడెడ్ కాలేజీలను మూసివేసే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదా అని నేను రోశయ్య గారిని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం విద్యను అమ్మే ప్రయత్నం చేస్తోంది. ఈ మధ్యన కాన్సెప్ట్ స్కూల్స్ పెడుతున్నారు. మన ప్రభుత్వ పాఠశాలలకు బిల్డింగులు కట్టడానికి, ఆట స్థలాలు ఏర్పాటు చేయడానికి డబ్బులు వుండవు. కాని కాన్సెప్ట్ స్కూల్స్‌కు ఎకరాలకు ఎకరాల స్థలాలు ఇచ్చేస్తారట. ఎవరి కోసం ఇస్తున్నారని అడుగుతున్నాను. ప్రభుత్వ స్కూల్స్‌ను, హాస్టల్స్‌ను మెరుగుపరచడం ప్రాధాన్యతగా భావించడం లేదా అని అడుగుతున్నాను.

అట్లాగే వైద్యం కూడా. ఈ పిహెచ్‌సిలలో డాక్టర్లు లేరు, మందులు లేవు, మెరుగైన సదుపాయాలు లేవు. ఈ మధ్య ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. దానిని మేము ప్రశ్నించడం లేదు. అదేదో ఈ రాష్ట్రంలోనే చేస్తున్నామని చెబుతున్నారు. కాని మనకు పొరుగున వున్న కర్నాటక రాష్ట్రంలో కూడా వుంది. మీరు ప్రధానమైన ఆసుపత్రులకు, గ్రామీణ ప్రాంతాలలో వున్న హాస్పిటల్స్‌కు ఇవ్వవలసిన నిధులను ఇవ్వకుండా, డాక్టర్లు లేకుండా మూసివేసిన పరిస్థితిని తీసుకువరావడం నిజం కాదా అని అడుగుతున్నాను.

ముఖ్యమంత్రి గారు చాలా సార్లు చెప్పేవారు. ప్రచారం కోసం చంద్రబాబు నాయుడు గారు కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నారని చెప్పారు. ఇందాక కిషన్‌రెడ్డి గారు చెప్పారు. ఈ అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి గారు మాట్లాడితే పెద్ద పెద్ద అడ్వర్‌టైజ్‌మెంట్స్ పేపర్లలో వస్తాయి. ముఖ్యమంత్రి గారు మాట్లాడినా కూడా ఫ్రంట్ పేజ్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్స్ వస్తాయి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, గతంలో మేము అధికారంలో వున్నపుడు, ఫ్రంట్ పేజ్‌లో పెద్ద పెద్ద అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఎక్కడ వచ్చాయో చూపించమని అడుగుతున్నాను. కావాలంటే మీరు చూడండి. ఫ్రంట్ పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ లేని రోజు వుందా అని అడుగుతున్నాను. రాజభవంతి లాంటి స్టుడియోను రు.3 కోట్లు పెట్టి కట్టుకున్నారు. మీరు ప్రచారం కోసం కోట్లు ఖర్చుపెడుతున్నారు. కాని మమ్మల్ని అంటున్నారు. మీది దేవుడి పాలన అంటారు, ప్రజలు మాతో వున్నారని అంటారు. అది నిజమైనపుడు వందల కోట్ల రూపాయలను ప్రచారం కోసం ఖర్చు పెట్టవలసిన అవసరం ఏమిటని అడుగుతున్నాను. ఈ ప్రచారం కోసం ఖర్చు పెట్టే డబ్బులు ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాల వారికి ఇస్తే, వారి సమస్యలు పరిష్కారం కావా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ఎన్నో పథకాలకు రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ గారి పేరు పెడుతున్నారు. గతంలో ఎన్‌డిఎ ప్రభుత్వం కాని, మేము అధికారంలో వున్నపుడు కాని ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టిన పరిస్థితి లేదు. ఆ రోజు వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన స్కీమ్‌ను పట్టణ ప్రాంతాలలో ప్రవేశపెట్టడం జరిగింది. అటువంటి

స్కీమ్‌కు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేరు మార్చవలసిన అవసరం ఏమిటి ? వాల్మీకి చరిత్ర ఏమిటి, అంబేద్కర్ గారి చరిత్ర ఏమిటి, గతంలో అమలు అవుతున్న పథకాలకు పేర్లను ఇప్పుడు మార్చవలసిన అవసరం ఏమిటని అడుగుతున్నాను.

ఎయిర్‌పోర్టు విషయానికి వస్తే, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఎన్‌టిఆర్ గారి పేరు వుంది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు రాజీవ్‌గాంధీ గారి పేరు వుంది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును మార్చినపుడు, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఎన్‌టిఆర్ గారి పేరు తిరిగి వుంచవలసిన అవసరం వుందా లేదా అని అడుగుతున్నాను. ఎయిర్‌పోర్టుకు స్థలం ఇచ్చింది మేము, ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కారకులం మేము. ఈ రోజు మీరు వచ్చి దానికి మీ ఇష్టం వచ్చిన పేర్లు పెట్టుకున్నారే, అది న్యాయమా అని అడుగుతున్నాను. స్వర్గీయ ఎన్‌టిఆర్ గారి పేరు తిరిగి పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆ రోజు వున్న పేర్లను కొనసాగించాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, చివరగా శాంతిభద్రతలు. ఈ రాష్ట్రంలో మనకున్న శాంతిభద్రతల పరిస్థితిని గురించి ఒకసారి ఆలోచించాలి. మనం వేల కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నా, లేక ఎంతో అభివృద్ధి జరుగుతోందని చెబుతున్నా, శాంతిభద్రతలు లేనిదే ఏ దేశంలో కాని, ఏ రాష్ట్రంలో కాని, అభివృద్ధి సాధ్యపడదని మనకు తెలుసు, అది వాస్తవం . మరి ఈ రోజు ఏమి జరుగుతోంది ? ఆనాడు టెక్నాలజీకి కేంద్రంగా మన హైదరాబాదు నగరం మారింది. మరి ఈనాడు నేరగాళ్లకు అడ్డాగా హైదరాబాదు నగరం మారింది. పట్ట పగలే హత్యలు చేస్తున్నారు, పట్ట పగలే కిడ్నాపులు జరుగుతున్నాయి, పట్ట పగలే దోపిడీలు చేస్తున్నారు.

మొన్న ఈ మధ్యన అసెంబ్లీ ముందు నుంచి ఒక వ్యక్తి డబ్బు తీసుకెళుతూ వుంటే దోచుకున్న పరిస్థితి వుంది. ఎక్కడకు పోతోంది ఈ రాష్ట్రం ? మీ నేర పరిశోధనా కేంద్రం వారే నేరాల సంఖ్య బాగా పెరిగిపోతోందని చెబుతున్నారు. మా రాజకీయ పార్టీ కార్యకర్తలు ఎంతో మంది కక్షలకు బలయ్యారు. పరిటాల రవి గారి నుంచి, ఒక సామాన్య కార్యకర్త వరకూ అనేక మంది బలిదానమయ్యారు. మా బలిదానం ఊరికే పోదు. ఖచ్చితంగా ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాము. ఖచ్చితంగా ప్రజల సహకారంతో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెబుతున్నాను. ఈ మధ్య ఈ సభలో ఆయేషా మీద చర్చ జరిగింది. ఆయేషా మీద ప్రశ్న వచ్చింది. ఆ హత్యపై మా పార్టీ తరపున మేమందరమూ మా అభిప్రాయాలను చెప్పాము, వాకౌట్ చేసాము.

ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడారు ? ఆయన మాట్లాడుతూ ఎన్నో విమర్శలు చేసారు. నేను అనకూడదు కాని అది నోరా లేక ఇంకేమైనానా అనేది అర్థం కావడంలేదు. ఆయేషా తల్లికి మేము అసెంబ్లీ టికెట్ ఇస్తామని అన్నామట. ఆమెను అసెంబ్లీ లోపలకు తీసుకువస్తామని చెప్పామట. ఈ మాటలు మేము అనడం లేదు, ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒక రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా వున్న, ముఖ్యమంత్రి స్థానంలో వున్న, ఈ సభా నాయకుడి హోదాలో వున్న వ్యక్తి మాట్లాడవలసిన మాటలా అవి ?

ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఆమె ఎంఐఎం పార్టీ వారితో వెళ్లింది, మేము తీసుకెళ్లలేదు. ఆమె పరిస్థితి గురించి, జరిగిన సంఘటన గురించి మీ నియోజకవర్గానికి సంబంధించిన వారికందరికీ తెలుసు. ఆ తల్లి అడగని నాయకులు లేరు. మిమ్మల్ని, మీ ఎంపి లను కూడా ఏ విధంగా అడిగారో మీకు తెలుసు. ప్రతిపక్ష పార్టీగా మమ్మల్ని కూడా అడిగారు. ఎంతో మందికి చదువు చెప్పిన ఆమె నడిరోడ్డు మీద నిలబడి న్యాయం

అడిగితే, ఆమె తరపున పోరాటం చేయడం తప్పా అని అడుగుతున్నాను. దీనిని తప్పుదోవ పట్టించింది ముఖ్యమంత్రి గారే తప్ప ఆ సంఘటనను మేము ఏనాడూ రాజకీయం చేయలేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆ విధంగా మాట్లాడడం చాలా దురదృష్టం . ఈనాడు మనం చూస్తున్నాము, మీకు తెలుసు, ఇక్కడున్న వారికందరికీ తెలుసు. హైదరాబాదులో ఒక సెంటు భూమి సెటిల్‌మెంట్ చేయాలన్నా, ఇద్దరి మధ్య తగాదా వున్నా మేము పులివెందుల వాళ్లమనో, ముఖ్యమంత్రి గారికి సన్నిహితులమనో ప్రత్యక్షమవుతారు. వివేకానందనగర్ కాలనీలాంటి చోట్ల కూడా ఖాళీ స్థలాలు వుండే అక్కడ బోర్డు పెట్టేస్తారట. ఇది పులివెందుల మార్కు ప్రజాస్వామ్యమా ? ఈ విధంగా తలవంపులు తీసుకువచ్చే పని చేయడం కరెక్ట్ కాదు. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక సామాన్యుడు పార్కుకు వెళ్లి సేద తీరాలంటే, బాంబులు పేలతాయి. ఎక్కడకైనా వెళ్లి టీ త్రాగుదామనుకుంటే, గోకుల్ ఛాట్‌లో బాంబులు పేలతాయి. ప్రశాంతత కోసం మసీదుకు పోయి సమస్యలను మరచిపోవడానికి కాసేపు ప్రార్ధన చేసుకుందామంటే అక్కడ బాంబులు పేలతాయి.

అధ్యక్షా, ఒక చిన్న విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. గతంలో మేము ఈ సభలో సభ్యులుగా వున్నాము. ఆ రోజు హోమ్ మంత్రిగా మాధవరెడ్డి గారు వున్నారు. చాలా చర్చ జరిగింది. ఎక్కడైతే ప్రార్ధనా స్థలాలు వున్నాయో, అక్కడ సర్వేలెన్స్ అవసరమని చర్చ జరిగితే, ఆ రోజు సర్వేలెన్స్‌ను మేము ఏర్పాటు చేస్తే, మమ్మల్ని తీవ్రంగా విమర్శించారు.
సా.5.40

ఆరోజు హోమ్ మినిస్టర్‌గా మాధవరెడ్డిగారు ఉన్నారు. ఒక్కటే చెప్పారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలి, కాపాడవలసిన బాధ్యత మా మీద ఉంది కాబట్టి ఆ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని గట్టి ప్రయత్నం చేశాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి చేశారంటే, ఇక్కడున్న షబ్బీర్ అలీగారు చెప్పారు. మేము అన్నీ తీసివేస్తామని అన్నారు. కెమెరా మొదలైనవన్నీ తీస్తామన్నారు. అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వారి రాజకీయం కాదు. అమాయకుల ప్రాణాలు బలికొనే రాజకీయం చేయవద్దుఅని కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు ఇంటి నుండి బయట వెళితే తిరిగి వస్తామని లేదు. ఎంత వరకూ వచ్చిందంటే, హత్యలు చేసిన వారు వస్తారు, నేను హత్య చేశాను, హత్య చేశాను అంటూ ఆ విధంగా ఈ ప్రభుత్వంలో హత్యలు కూడా ఆత్మహత్యలు అవుతాయి. శవాలను కూడా మానభంగాలు చేసే పరిస్థితి ఉంది. ఈ విధంగా పరిపాలన ఉంది. ఈ ప్రభుత్వం అయిన వారికి అండగా, కావలసిన వారికి చుట్టంగా ఉంది తప్ప పేద, బడుగు ప్రజలకి సంబంధించిన సమస్యలను ఎక్కడా పట్టించుకోలేదు. ఈ బడ్జట్‌ని సమర్ధించడం లేదు. ఇది కేవలం సంపన్నుల కోసం ఉద్దేశించినట్లు ప్రభుత్వ పథకాల మేరకు తమకు కావలసిన వారికే ఇచ్చే విధంగా చేస్తున్నారు. పెరిగిన ధరలకు నిరసనగా, గిట్టుబాటు ధరలకు కేటాయింపులు లేనందుకు నిరసనగా, బడుగు, బలహీనవర్గాలు,పెరిగిన జనాభాకు తగినట్లుగా బడ్జట్ కేటాయింపులు లేనందుకు నిరసనగా, నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటినందుకు నిరసనగా, ప్రజా ధనాన్ని కాపాడవలసిన ఆర్థిక శాఖామంత్రి ఆయన సాక్షిగా జలయజ్ఞం ద్వారా ధన యజ్ఞం జరుగుతూ ఉంటే దానికి సాక్షిగా ఉన్నారు. భూ సమారాధన జరిగి 2,000 కోట్ల భూమిని స్వాహా చేస్తూ ఉంటే దానికి సాక్షిగా ఆయన మిగిలి పోయిన పరిస్థితి, ఎస్ఇజడ్ పేరుతో రైతు భూములు, పచ్చని భూములు లాక్కుంన్నందున, జిందాల్ లాంటి కంపెనీలు గిరిజనులను బయటకునెట్టి కంపెనీపేరు కోసం పని చేస్తున్నందుకు, మాకు

న్యాయం చేయండని గంగపరం మత్స్యకారులు అడిగితే పోలీసుల కాల్పులు జరిపి ప్రాణాలు తీసినందుకు, సెంటు భూమి అడిగితే ముదిగొండ కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలు తీసుకొన్నందుకు, ఎక్కడా కూడా బడ్జట్‌లో పేద వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన కేటాయింపులు లేని కారణంగా ఈ బడ్జట్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ప్రత్యేకంగా ప్రస్తావించే అంశం, స్త్రీ,శిశు సంక్షేమ మంత్రిణిగారికి సంబంధించింది. ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో ఈ రోజు 1.47,000 మంది సామాజికంగా, ఆర్థికంగా అణగారిన అంగన్‌వాడీ వర్కర్స్, కార్యకర్తలు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. షుమారు 15,000 మంది వచ్చారు. వారు రోడ్డు మీదన పడుకుంటున్నారు, తింటున్నారు,సార్కారు ఏదైనా కనీసం ఇరుగు పొరుగు రాష్ట్రాలలాగా రు.1,000 వర్కర్‌కి, రు.500 ఆయాకి పెంచాలనీ, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారంతా ధర్నా చేస్తున్నారు. దీనితోబాటు ప్రపంచబ్యాంక్ పుణ్యమో, మెథావి పుణ్యమో తెలియదుకానీ, ప్రైవెటైజ్ చేసే పరిస్థితి వచ్చిందని మరీ బాధ పడుతున్నారు. ఇతర రాష్ట్రాలలో ఉన్న పరిస్థితి, ఇప్పుడున్న పరిస్థితిలో పెన్షన్, ఇతర సౌకర్యాలు అక్కడున్న సౌకర్యాలు లేదనేది పెద్ద ఎత్తున ఆందోళన చెంతున్నారు. వీరు బజారుపాలవుతున్నారు. అలా అక్కడే స్నానాలు, భోజనంచేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది. ఆడపిల్లలకు సంబంధించిన ఉసురు తగిలితే ప్రభుత్వానికి ప్రమాదం. దీనిని తక్షణమే పరిష్కారం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు ఆందోళన చెందుతూ ధర్నా చేస్తున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఎక్కడో 15.2.08న ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన దానిని ఆధారంగా చేసుకొని ప్రైవెటైజ్ చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. దానిని నేను ఖండిస్తున్నాను. అసలు ఆ ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ దృష్టిలో లేదు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న హానరోరియంను వర్కర్స్‌కి రు.1,000, ఆయాకి రు.500 చెల్లించాలని గత ప్రభుత్వ హయాంలో కూడా వారు ఆందోళన చెందారు. ఆ రోజు వారికి మద్ధతుగా నేను ప్రతిపక్షంలో ఉండి అక్కడికి వెళ్లాను. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు విడతలుగా వర్కర్స్‌కి రు.400, ఆయాకి రు.200 పెంచడం జరిగింది, కానీ పెంచింది సరిపోదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వారు చేస్తున్న ఆందోళన దృష్టిలో పెట్టుకొని కాదు, ఇది చాలా ముందు నుండి ఉంది. ఈ ప్రాసెస్ గురించి ఆలోచిస్తున్నాము. పొరుగు రాష్ట్రాలలో అధ్యయనం చేసి వీరికి సరైన వేతనాలు అక్కడ ఎంత చెల్లిస్తున్నారో, దానికి తగ్గకుండా ఈ ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయం తీసుకొన్నది. దగ్గరలో ఉన్న రాష్ట్రాలలో మా అధికారులను పంపించి అధ్యయనం చేయించి ఏ విధంగా అక్కడ ఉన్నదానికి తగ్గకుండా వేతనాన్ని పెంచడానికి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. నా దృష్టికి మరొక విషయం వచ్చింది. ఇళ్లు లేని వర్కర్స్, ఆయాలు ఇళ్లు ఇవ్వాలని నా దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా అది పరిశీలిస్తాము. ఎలిజిబిలిటి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా,మరొకటి చెబుతున్నారు. వారి మీద హెరాస్‌మెంట్ పెరుగుతోంది. మమ్ములను ఏదో కారణాలతో ఎక్కడికి పడితే అక్కడకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని కూడా అంటున్నారు. అటువంటి విషయాలు స్పెసిఫిక్‌గా మా దృష్టికి వస్తే వారి మీద విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 5.47 p.m. to meet again at 8.30 a.m. tomorrow, i.e. Thursday, the 28th February, 2008)